UNIVERSAL LIBRARY
OU_204255
UNIVERSAL LIBRARY

# Peeps into Hindu Societ

(Kannathalli)

# కన్నతల్లి

# ERRATA

| Chapter | Page | Line | Error | Correct form |
|---|---|---|---|---|
| తొలిపలుకు | 1 | 4 | గుణశిలములు | గుణశీలములు |
| I | 9 | 4 | అన్నటు | అన్నట్లు |
| | | 16 | త్ల | తల్లి |
| | | 20 | దురవధ | దురవస్థ! |
| | 12 | 3 | వధువు | వధువుకు |
| II | 17 | 8 | కొటి | కొట్టి |
| | 18 | 11 | బెట్లుటకు | బెట్టుటకు |
| | 19 | 3 | సమీప్యమున | సమీపమున |
| | 21 | 24 | నేత్రో త్సవము | నేత్రోత్సవము |
| | 24 | last but one | హైందవశాస్తజ్ఞుల | హైందవశాస్త్రజ్ఞుల |
| | 26 | footnote (b) | thane | than a |
| III | 28 | 14 | కీర్తివల్లికపు | కీర్తివల్లికను |
| IV | 39 | 2 | తల్లి | తల్లి |
| V | | 12 | దుర్నదతకు | దుర్నడతకు |
| | 40 | 18 | ఇందుకు దాహారణములు | ఇందుకు కారణములు |
| | | 20 | బహిష్టావస్థ | బహిష్టావస్థ |
| VI | 43 | last line | స్వీకరించుచుందురు | స్వీకరించుచుందురు |
| | 47 | 4 | స(రక్షణ | సంరక్షణ |
| VII | 56 | 16 | కొడ...... | కొడవారు |
| | 58 | 8 | తమచ్చవచ్చిన | తమకిచ్చవచ్చిన |
| | 59 | 11 | లచు | లనుచు |
| | 60 | 5 | సేకభవించుట | సేక్రీభవించుట |
| | 61 | 11 | రాతిగుడియలున్న | రాతిగుండియలున్న |
| | 62 | footnote | పాతకు | పాతకులం |
| | 63 | | లేకబోపుటచే | లేకబోవుటచే |
| | | footnote line 11 | తత్వసారమూ_ | తత్వసారమూర్తి |
| VIII | 65 | footnote | abondon | abandon |
| | 68 | ... | he | The |

| Chapter | Page | Line | Error | Correct form |
|---|---|---|---|---|
| VIII | 68 | Footnote | involve himself | involve himself into debts. |
| IX | 74 | 5 | భ[illegible] | భక్త్యై |
| | 75 | 4 | భర[illegible] | భ[illegible] |
| | 76 | 12 | నజ్జొట్టినటి | నజ్జొట్టినట్ల |
| X | 81 | footnote | Sep. 1932 | Sep. 1929 |
| | 83 | 15 | ఒప్పగించియు | ప్రసాదించియు |
| | 86 | 19 | పోతున్నట్లాపు | పోతున్నట్లా[illegible] |
| XI | 88 | 16 | గారపడినము | దారపడినము |
| | 92 | 10 | వగుటము | వగుటచే |
| | 99 | 7 | ఆకెాలములో | ఆకాలములో |
| XII | 106 | footnote | తినచో | తినినచో |
| | 110 | 4 | పరిరము | పరికరము |
| | | 17 | మగినారు | మరిగినారు |
| | 112 | 8 | మధోగతి బోవా | మధోగతిని బోవా |
| | | 15 | ప్ర[illegible]డినదినమున | ప[illegible]ంపవ దినమున |
| XIII | 115 | 8 | సభవించుట | సంభవించుట |
| XIV | 124 | last one | సహాజనిదమైన | సహజసిద్ధమైన |
| | 125 | 2 | సంభవించునటులుండ | సంభవించు[illegible]లుండ |
| | | 6 | ము [illegible] | ము[illegible]రు |
| | | 8 | ల్ల | చిల్ల |
| | 130 | footnote line 19 | క్షేమ వినా | క్షేమవినా |
| | 132 | footnote 8 | అప్పుడి | అప్పుడీ |
| | | footnote 13 | గొటును | గొట్టును |
| | 135 | 1 | త్రిరవిదులు | త్రివిధాలు |
| | 136 | footnote 10, 11 | మనము చేయు రాలను దేవునిగా భావించి చేయుటకంటె | మనము రాలను దేవుని...పూజచేయుట కంటె |
| | 137 | footnote line 11 | జగత్పృష్టి | జగత్సృష్టి |
| | 139 | last one | tish work | this work |

| Chapter | Page | Line | Error | Correct form |
|---|---|---|---|---|
| XIV | 140 | 16 | పిరికకథ | పిరిక్కీకథ |
| | 141 | English lines | please don't read as they are to be deleted from this page. | |
| XV | 142 | 3 | లవితంతువులు | బాల వితంతువులు |
| | 143 | 15 | దుస్థిర | దుస్థర |
| | 148 | 17 | తెల్లవారిసతివాత | తెల్లవారిసరిగావాతే |
| | | 24 | మనపెక్కువగ | మనకెక్కువగ |
| | 150 | 6 | యనమానము | యనుమానము |
| | | 12 | కండలో | కుండలో |
| | | 18 | మ్రొక్కగానట | మ్రొక్కగానుట |
| | 153 | 13 | చూడబడుచుండు | చూడబడుచుండును |
| | 155 | 4 | కార్తికమకు | కార్తికమునకు |
| | 158 | 6 | రణము | మరణము |
| | | 10 | బిగించినన | బిగించినను |
| | 161 | 5 | మీదుట్టి | మీదుకట్టి |
| XVI | 164 | 15 | దోట్ప | దోడ్పడి |
| | | last line | మనోబలమాపును | మనోబలమానుపు |
| | 165 | 4 | స్థాపిచిన | స్థాపించిన |

# OM ! OM ! OM !

' Oh Lord, forgive me my error. Oh Thou incomprehensible, Thou art the father of the worlds that move and stand the Adorable, the greater guru ; None is equal to Thee nor surpasses Thee. In the three worlds Thy glory is unrivalled. Therefore I bow to thee with my body and ask of Thee my Lord adorable this favour ; bless me. Bear with me (for all my faults) as father with the son, friend with friend, the beloved with the lover.' OM ! OM ! (*Gita*)

# Peeps into Hindu Society

## ( కన్నతల్లి. )

BY

Kambhampati Seetharama

---

SUBHADRANIKETHAN

---

MARRIPUDI

GUNTUR DISTRICT

(SOUTH INDIA)

1933] [రు ౧-౦-౦.

విజయవాడ:
వాణీముద్రణాలయమున
ముద్రితము.
1933.

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.

Dedicated

To

My Beloved Mother

# LATE SUBHADRA

చార నియమముల వలనను, శాస్త్రధర్మములనంబడెడి యశాస్త్రీయ మైన హాస్యాస్పదమగు యనుమానముల వలనను, భ్రష్టగు చుండుటచే వానిని సవరణజేయుట సత్పురుషులందఱికిని సమమగు సద్విధి. కనుక సంఘము కలుషిత మగుటకంటె, నిర్మలమై యితరజాతులవారికిని, ఇతర దేశముల వారికిని, ఆదర్శముగ నుండుటెంతో ఘనముకదా!

ప్రపంచోన్నత్యతకుగాని క్షీణగతికిగాని వివిధదేశీయులే హేతు భూతములు! కావున ఆర్యావర్తము యొక్క మంచి చెడ్డలకు భారతీయులే బాధ్యులు. కాన యువతీ యువకులందరు సమానభార బాధ్య తలవహించి శ్రద్ధతో మిళితమగు నిజమైన కృషిసల్పి సంఘపరిస్థితులను మార్పొందునటులజేసి స్త్రీలను విద్యావంతులుగజేసి అర్థాంగియను పద ము సార్థకపడునట్లొనరించి దేశమున శాంతి నెలకొల్పి సుగుణశీలముల కలవాటుపడిన సుభద్రాదుల సజ్జీవితములనే అనవరతము మనోబింబ మున స్థావర జంగమ స్వరూపములుగ గనుబడునట్లు జేసికొని తనువులు వెళ్ళ తీసికొని, ముక్తిమార్గమును కనుగొని, దేవునియందైక్యము జెం దండి, పారిశుద్ధమగు మనస్సుతోను దేహముతోను.

జననిప్రేమాతిశయముల జాటుటకు సర్వజన శ్రేయోభిలాషి యు, సుజనమిత్రయు, నిర్మలచిత్తయు, దేశభక్తిమతయు, పతియే గతి యనిదలచెడి సతీలలామయు, సత్సహవాసము సంపత్కరమనిజాటునట్టి యు,అకళంక ప్రేమమూర్తియు, అపారదయామయయు, వేయేలఅవాం జ్మానస గోచరమగునట్టి సుగుణలక్షణములుగలిగి సుస్వరూపమును దా ల్చిన సుందరి యనదగు సుభద్ర జీవితము వ్రాయుచుంటిని. సుభద్ర చరిత్ర సుచరిత్ర. చరిత్ర పవిత్రమైనచో శ్లాఘాపాత్రముగదా!

ప్రస్తుతకాలమున దెనుగు వాఙ్మయ మందఱికిని దెలియగలందు లకు పెద్దలగువారు సహితము గ్రామ్యభాషనే ప్రేమించుచుండిరని దెలి యుచున్నది. కాన నేను సహితము సర్వజనరంజక మగునట్టి సులభశైలి యైన గ్రామ్యభాషలోనే నాజిన్న చిన్నయూహాల ప్రవేశపెట్టు చుంటిని.

గర్తపురి,
ఆంగీరస మాఘ శుద్ధచతుర్దశి. } RAMA.

# విషయసూచిక.

(౦)


౧. జననము-బాల్యదశ.

౨. గుణశీలములు

౩. త్రిస్థలనివాసము-స్వానుభవములు-తీర్థయాత్రలు

౪. అమ్మ

౫. స్త్రీజన్మ

౬. ప్రస్తుతకాలపు స్త్రీలు-స్త్రీసంఘమునకు సందేశములు

౭. హిందూ వివాహాదులు

౮. కడుపున పుట్టిన వారు-దత్తులు

౯. మాతృఋణము-మాతృప్రేమ-తల్లులు

౧౦. కడపటి వారము-అవసానదశ

౧౧. మరణదివసము-భారతీయుల కాంగ్లవిద్య

౧౨. ఉత్తరక్రియలు

౧౩. ఎక్కువకష్టములు

౧౪. సంఘపరిస్థితులు

౧౫. సంఘపరిస్థితులు

౧౬. సుభద్రానికేతనము.


:౦:

# Peeps into Hindu Society

# కన్నతల్లి

---

## 1 జననము—బాల్యదశ

రాముడు స్వగ్రామముజేరుట - తల్లి మరణావస్థ - తల్లుల మాధిక్కృత - ప్రేమ - తల్లిదండ్రుల కాచరింపవలసిన విధులు - సుభద్రజననము - దేశముయొక్క దురవస్థ - స్త్రీల కనాదరణ - సుభద్రవివాహము - వివాహసంబంధ పాచారవ్యవహారములు - చిన్నతనము - గుణశీలములు.

రెండుమాసములు పూర్తియైన దిరువది వత్సరములునిండి. రామున కప్పుడే మునించినది శని మహాదశ. అదేమి కర్మమో యీతని కెప్పుడును కష్టములే. కష్టములు పలు విధములని లోకవిదితమైన విషయమే. కొందరు తెలిసినవా రష్టకష్టములను నామధేయముక్రిం దెనిమిది విధములుగ విభజింతురు. కాని యీతనివలె కష్టములు పడు వారల దృష్టి పథమందింకెక్కువయని నేర్పరులైన చదువరులు గ్రహింపవచ్చును. యేదెట్లున్నను, ప్రస్తుతము మన కథాంశమున చర్చింపబడు కష్టము నదితరముల వంటిదికాదు. ఇతడేడు గంటలకు పొరుగూరినుండి స్వగ్రామముయొక్క బహిర్భాగమును చేరునప్పటికి ముఖవర్చస్సునందు చెప్పరాని భేదము కనుపించెను. భేదమేమి అంధకారగోళము నందున్నట్లుండెను. దీనికి కారణమెదురుగావచ్చిన తండ్రి

యొక్క విచారకరమైన ముఖచిహ్నములే. అదివరకే తనతల్లి కెటులు న్నదోయని పరితపించుచు, అడుగులు తడబడ కాలికొద్ది నడచుచు, వంతెనదాటి నాలుగైదడుగులు వచ్చునసరి, తండ్రి గుడ్లనీరు గ్రుడ్లకుక్కుకొనుచు అగుపడగనే రామునకు ప్రాణములు పైనపోయినవి. ఒకరి కొకరు మాటాడలేకుండిరి. ఉత్తరప్రత్యుత్తరము లంతకన్న లేకుండెను. కాని కంటికి నేలకేకధారగ రోదనముచేయుచు చేతిలోని మూటక్రిందపడవైచి, యింటికి పరుగిడగా పట్టరానిదుఃఖములో మునిగిపోవలసి వచ్చినది. ఇంకేమి యమ్మ! అమ్మలేదు. ఆమ్మ కప్పుడే కాలభట దర్శనమాసన్న మగుకళ లగుపడుచుండెను. స్థానభ్రష్టత్వముగల్గినది. మంచమునుండి కుళ్లపై బరుండబెట్టబడిన దా మహాతల్లి. ఆహా యేమి యీ ఆని దౌర్భాగ్యము! కాలవైపరీత్యము గదా! మంచివారి నెప్పుడు నెక్కువ కాల ముండనీయడు భగవంతుడు.

అమ్మాయని పిలుచుకొనుటకైన నోచుకొనలేదు రాముడు. ఎక్కువ నోములునోచి ఎక్కువ ఫలము లిమ్మనిన నెటులొచ్చును? ప్రపంచములో మానవమాత్రునకు తీపియైనపదార్థములలో నేక వస్తు సంచయములో తల్లిగదా ప్రప్రథమము! ఈ విషయము నామోదించనివారుండరని నాదృఢనమ్మకము. ఉన్నచో మూర్ఖాగ్రేసరు లనబడుదురుగాని వేఱుగాదు.

తల్లియెట్లు ప్రధానమో, పూజనీయమో, ప్రేమింపదగునో, యాధిక్యతకెట్లు పాత్రురాలో యీ వాక్యములనుండి బోధపడగలదు. తల్లి తండ్రి † జననీజనకులు అందురుగాని, తండ్రి తల్లి, జనకుడు జనని అనియనరు. మఱియు, ఉపనిషత్తులలో మాతృదేవోభవ! పితృదేవోభవ! యని నుడువంబడినది. ఇంక తల్లికెట్లు ప్రాధాన్య మొసంగబడెనదో యీ క్రింద చెప్పబడు దానినిబట్టి విశదపడగలదు.

"గురుడును, తల్లియుఁ దండ్రియుఁ
బురుషుఁడు, విద్యయును, దైవమును దాతయు నాఁ

† Our parents are our greatest earthly benefactors.
Hence honour thy father and mother.

బారి నేఁడు గడయుచున్నా
హరి నను రక్షించుఁగాత ననవరతంబున్."

ఈ యిద్దరిలోఁ దల్లిని ముందుగాఁ బలికి, యావల దండ్రిని కవి పల్కె. తల్లి నవమాసములు మోసి, కనినపిదప, తన బిడ్డయొక్క పురీషాదులను కడిగి యాశిశుప్రాణము తనచేతిలో నిడుకొని పోషించును. మఱియు నాయిల్లాలు తన బాలుని కంటికి దిగవిడిచిన పిల్లి మ్రింగుననియు, పైనడించిన పక్షి యెత్తుకొని పోవుననియును దిగులుపడుచు నాబొట్టెను మంచిప్రేమతోఁ బెంచును. తండ్రి యింతపనిచేయఁడు. ఈ కారణముచేత తండ్రియందు ప్రేమపూర్వకముగను, భక్తిపూర్వకముగను, విధేయతాపూర్వకముగను ఉండఁగూడదనిగాదు నా భావము. తండ్రికిగూడ పిల్లలపై ప్రేమ తప్పక యుండుననియే యర్థముచేసికొనం దగు. సర్వమతములందును, సర్వబాలురు తమతమ తల్లి తండ్రుల యెడ విధేయతగలవారై యుండవలెనని వాకొనబడుచున్నవి. అట్లు చేయనివారు ఘోరనరకమున కేఁగుదురనియు, అట్టివారి ముఖము చూచినను బ్రహ్మహత్యాది దోషము లాపాదించుననియు బౌద్ధుడు నుడివినాడు. ‡ తల్లి దండ్రులనుఁ బూజించినవానికి స్వర్గ మరచేతిలో నున్నది.'

తల్లిదండ్రుల విషయములో ప్రతివారును యీ దిగువ సూత్రముల నాచరింపవలెనని నరసింహా శతశిల్పిగారు జెప్పుచున్నారు.

తల్లిదండ్రులకు నిద్రలేచినతోడనే దండమిడుము.
తల్లిదండ్రులను సేవించుము.
తల్లిదండ్రులను కష్టపెట్టకుము.

కావున తల్లియను ప్రియమైన పదార్థమును విడనాడవలసినప్పుడుండు దుఃఖమునకు మేరయేమి? వేనోళ్ళతోనైన యింతింతయని జెప్పనలవియా? తల్లివలె లోకమునఁ బిల్లలను కాపాడువారింకొకరు

---

‡ Father, Mother, child are the human trinity—Bartol.

గలరనిఁజెప్ప నెవరికైన వాక్కువచ్చునా? తల్లిప్రాణముగదా, కుమారునకు యితరుల * లెక్కయందెక్కువ వయసు వచ్చినను, ఆతడు కొద్ది ప్రాయము గలవాడనియు, బాగోగులింకను వంటబట్టలేదనియు, అందులకు చిన్నతనమే కారణమనియు, మంచికోరునది కనుక పలుకుచుండునది! ఇతరుల కట్లుండునా? అందువలననే దల్లియన పుత్రునకుగాని, పుత్రికకుగాని కంటికి రెప్పవంటిది. రణరంగమునజొచ్చు భటుని కవచమువంటిది. తల్లియన అట్టి విశేషాంశములు గలిగిన జీవమొకటైనను, లేచిపోవునన్న వినువారికిని, చూచువారికిని గూడ ప్రాణముజల్లుమనక తప్పదు. ఎట్టిబాములనైన బడవచ్చుగాని మాతృశోక మనుభవించుటంత ఘోరమింకొకటి లేదనిఁ జెప్పఁదగును. పెద్దలీవాక్యమునుఁ జూచి ఆక్షేపణ గావింతురేమో! దీనికి వారుఁజెప్పు కారణము, కడుపున బుట్టినవారి చేతులమీదుగ తల్లిదండ్రులు దాటిపోవుట యుక్తమని జెప్పు ధర్మసిద్ధాంతమే! సరియె దీనినొప్పుకొందము. అట్టివారుమాత్రము తల్లులను గోల్పోయినపుడు, కన్నీరుకార్చి కటికరాళ్ళవలె, పుక్కిడిపురాణముల నాధారపడియుండెడి మిట్టవేదాంతములతో, స్థూపరూపములను దాల్తురా? ఈవిషయమున యించుకైనను చదువరులు వ్రాయసకానిపైగినియ కుందురుగాక!

వ్రాయబూనిన హంశమునింక బయల్పెచ్చుకుంటుట భావ్యము కాదు. ఇందు మృతురాలైన దొకదొడ్డయిల్లాలు. దక్షిణ హిందూ దేశమున కృష్ణాతీరమందు 'కొల్లూరు' గ్రామమీమెఁ బుట్టినిల్లు. పోకి పెద్ది వారి యాడుబడుచు. శాండిల్యస గోత్రీకులైన కంభంపాటివారి కోడలు. ఆమె తల్లిదండ్రుల కామె యొక్కతైనను, సుపుత్రిక గనుక సుభద్ర యను నామకరణము చేయబడినది. ఈమెజీవిత మెక్కువ భాగమశాశ్వితమగు తనువులకొచ్చు కష్టములకు లోనైనను, చదు

---

* Thou wilt scarce be a man before thy mother (Beaumont & Fletcher.)

The Sweet speaking ('Subhashini')

వుట కింపై, నీతిదాయకమై, అత్యద్భుతమై, అసమానమై విరాజిల్లు చుండుటచే బట్టి వ్రాయు సాహసమును బూనినాను. పరమేశ్వరుడీ చరిత్ర మును రసభరితముగచేసి సానుకూలము గావించుగాత !

జీవితము వ్రాయుట "కడుపులోనే హంసపాదు" అన్నట్లు ప్రారం భమందే సంశయము బాధించుచున్నది. సరియైన జననవత్సరము నిర్ణీ తముగ దెలియవచ్చుటలేదు. దీనికి కారణమేమనగా పెద్దలెవరును దగు శ్రద్ధతో జననవిషయము వ్రాసియుంచలేదు. జనసంఘములో సాధార ణముగ నూటికే పదిమందికో తప్ప, మిగిలిన వారికి వారివారి జనన మెప్పుడో తెలియదు ఈ కారణము చేతనే జ్యోతిష శాస్త్రముయొక్క విలువను గుర్తెరుంగుటకు వీలులేకుండ యున్నది. ఇదేమిచిత్రమో నాకు తెలియదు. మరణదినము మాత్రము 'తద్దినములు' అనునవి సంవత్స రమునకొకసారి యేర్పాటు చేయుటచేకాబోలు జ్ఞాపకముండును. వ్రాసినను యీబిడ తండ్రితోనే ఆసంబంధమగు కాగితములు పోయి యుండుననుటకు శంకయేల ! అదియునుగాక ఆకదానికి తల్లి చని పోయిన పుట్టినిల్లు తలవాకిలి అను లోకోక్తి నూరక బుట్టినదా? కనుక యెవరిని బట్టినదా శ్రద్ధ యీపెవిషయమై! పోనీ తండ్రిలేకున్నను, తల్లి యైనను ప్రసాదింపబడలేదా తల్లి! రామునివలెనే యీపెగూడ చిన్నప్రా యముననే, షణ్మాసిరువద్దెనవయేట మాతృవియోగావస్థకు దూరురా లాయెను.

ఈ సంగతి యటుండనిండు. ఆహా ! దేశముయొక్క దురవస్థ! దురాచారము! అనాదరణ! స్త్రీలపట్ల. దీనికితార్కాణ మీదేశములో ముఖ్యముగ బ్రాహ్మణ వంశములలో మగశిశువుద్భవించిన పుడున్నంత గౌరవములో, శ్రద్ధలో, ప్రేమలో, ఆడశిశువని మంత్రసానినోటి వెంబడి గాలిరాకపూర్వమే ఆపాటి† ఆదరణలో పీసపాలులేదు. ఈసందర్భమును

---

† "I have no doubt that there is more rejoicing over the birth of a son in India than over the birth of a daughter"——Earnest Wood.

సోదాహరణముగ నిరూపించెదను. ఒకయింతి ప్రసవించినపుడు ఆడశిశువనగనే అదివరకే తనయులు నలుగురైదుగురుండుటచేతనో, లేక మొగవియ్యములు బొందుట కవకాశముండదనియో, యింటివారందరును గొల్లున యేడ్వమొదలు పెట్టుచుండెడివారు. నాకిప్పుడీవిషయ మెంతో హాస్యాస్పదముగను ఆశ్చర్యముగను గన్పట్టును. ఈవిధమున యించుకైన ఆదరణలేకపోగా జననఘడియల లక్షణములచే గాబోలు ప్రతిశిశువును జీవాట్లకుగూడ లోనుగచేయుదురు. చీవాట్లేనన వరాన్వేషణమనునదియును, వరదక్షిణ యనునదియును, మున్నగు సమస్యలు సమర్థించలేకనే వేఱుకాదు.

యేమట్లన్నను స్త్రీ యగుటచేతనో, జననకాల విషయము శ్రద్ధవహింపబడకుండుటంచేసి సరియగునది గ్రంథస్థకంము బాటులోలేదు. ఇక ఊహాప్రపంచమందు వెదుకులాడగ పెద్దలు జెప్పినమాటలను బట్టి యీమె బుట్టుక హాయనశకము 1870 అనియు, 73 అనియు, కొంతమందిచే, 71, 72 అనియు చెప్పబడుచున్నది. తుదకు దృఢమైన వత్సరము 1870 కు వెనుక, '73 తరువాత కాదని స్పష్టపడుచు వలసియున్నది.

యీకన్నియ దినదినప్రవర్ధమానముగ రుక్మిణీదేవి బాల్యమును వలపుకుదెచ్చు నటుల ముద్దుల మూటగట్టు బాలాకృష్ణముగనుండెను. కొలది కాలములోనే శాస్త్రసన్నిహిత వివాహవయ ‡ స్కురాలయినదనుటకు సందియ మేమి?

---

‡ "స్త్రీలకు వివాహాపేక్ష యంకురింపకముందే- అనగా 8 మొదలు 10 సంవత్సరములవరకు వివాహకాలము నిర్ణయింపబడినది. అందులో 10 సంవత్సరములకు వివాహముచేయుట సర్వోత్కృష్టము. ఇక పురుషులలో బ్రహ్మక్షత్రియ వైశ్యులకు క్రమముగ యిరువది, యిరువదిమూడు, యిరువదినాలుగు ఏడులు వివాహమునకుయుక్త కాలమని స్పష్టము. శూద్రులకు 25వ సంవత్సరము నిండినకాలము. పురుషులకు వివాహమిచ్ఛాధీనమేగాని నిర్బంధముగ జేసికొనవలెనని విధించియుండలేదు. కాబట్టి బాల్యదశలో వివాహములు చేయుట శాస్త్రసమ్మతముగాదు. స్త్రీలు, యుక్తమగు వయః

శివ†య్య గారెక్కువ వేదశాస్త్ర విద్యలయందు ప్రవేశము లేనివాడైనను లౌకికవృత్తియే జీవనాధారముగఁ జేసుకొని తనువువెళ్ల దీయుచున్నను జెడుపేరు రాకుండ సద్వంశజుడనిపించుకొనవలెననియో లేక స్వభావసిద్ధముగనో, పెద్దలన్నను, బ్రాహ్మికవిద్యలన్నను, అట్టివిద్దెల గడించినవారన్నను మిక్కిలి గౌరవముచూపుచుండెడివాడట. అదియునుంగాక ఈకాలములోవలె షుమారరశతాబ్దము క్రితముహూణవిద్యాభ్యాసమంత ప్రబలముగ లేక బోవుటచేత వేదశాస్త్రములన్న యభిమానమింతంత కాదు. కావున వీరు తనపుత్రికకు తగువరుని నిమిత్తమించుకెత్నము చేయ రామకోటయ్యగారు యుక్తవరుడుగ కనుపించెను.

వీరధ్యయనపఠనము (యజుర్వేదము-క్రమాంతము) గావించిన పిమ్మటనుండి "రామకోటావధాన్లుగారు" అని వ్యవహరింపబడుచుండిరి. చాలగొప్పవారనిఁ జెప్పదగును. కారణమీయన గుంటూరుజిల్లాలోగల బహుకొద్దిమంది అధ్యాపకులలో పర్వతమువంటి పండితుడు. వేదఖని యని నుడువదగును. కావున యట్టిమహాత్ముని కడుపునఁ జనించుట రామాదుల పురాకృతపుణ్యమే. వారిమూలముననే నఁ బెద్దలు గొప్పవారని సర్ రోజర్ వలె గర్వించుటకు వారిసంతతి కెంతో సంతోషము కలుగజేయు యవకాశమిచ్చినందులకు పరమాత్మకు వందన సహస్ర మర్పించుచున్నాడు రాముడు.

అప్పుడే మనువప్రయత్నముగ తటస్థించినది. ఇకసన్నాహ మేమి చేయునవలా దినములలో? ఇచ్చెదమనుటయు చేసికొనెద మనుటయుఁద క్క. ఇప్పటివలె పరిణయములప్పుడు శోభా సమాచారములుగావు. పెండ్లికెజ్ఞమునకన్న యెక్కువ అట్టహాసముగనున్నది. వరుని వెదకుటా

---

కాలము-అనగా 16 వర్షములలోపుగా రజస్వలలైనను, వారికప్పుడు వాతాది దోషములుండునని రోయించి, పెద్దలు 16 సంవత్సరములువచ్చిన పిదప గర్భాదానము చేయవలయునని నియమించిరి." ఎనిమిది విధములగు వివాహములలో బ్రాహ్మ్యదైవ ప్రాజాపత్య వివాహములు శ్రేష్ఠములని నుడువంబడినది.

## సుభద్ర తండ్రిగారు.

కచావు. కారణమేమన వరుని వధువు తండ్రిచూచిన చాలదు. తల్లిచూడవలెను. తరువాత మేనమామ. పిన్నమ్మట పినతల్లులు ఇంకవీరంతా చూచినవధువు పాపము విధవలప్పలు యిత్తెదు లుండెదరుగదా! వారో! పినతండ్రులు పెదతండ్రులో! మిత్రబృందమునుమాటఏమి? యావన్మంది సపరివారముగ చూడవలె. పిల్లగాడందముగయుండవలె. వయస్సు కొద్దిపాటిగనుండవలె. * నవనాగరికతా పద్ధతుల నతిక్రమించి యుండవలె. బోడికుంకాక్షి బ్రాహ్మణచదువులు, కంకపిలకలవలె రాగిడులుండకూడదు. నూనూగుమీసములు, పిల్లతో యిష్టాగోష్టి, చేయుచు, అత్త

---

* ॥ ఇంగ్లీషు చదువుకొనినవాడు కావలయును. క్రాపింగుండవలయును. చక్కనివాడు కావలయును. పదియెకరముల పొలము, ఒకయిల్లునుండవలె. అదియున్నవారికిది యుండదు. ఇది యున్నవారికది యుండదు. త్రిమ్మరిగిరాటులో ఒకనికొంతు రేవవాడు 2000, కట్నము. 500, లాంచనములు 2 వందలు ఆడబడుచులకు అత్తలకు 116 లు, కాళ్ళకడుగు చెంబు పగ్గరాలు మఱీనూఱు ఆపైన సున్నుదోరణములకు మఱీనూఱు. ఇట్లునూర్లతో నూరివేయును. పెండ్లిచేసిన సంవత్సరమును, పెద్దలుపోయిన సంవత్సరమునొక్కటియే యనుసామెత సార్థకమగుచున్నది. అన్నిటికంటె గొప్ప విషయమొకటున్నది. సభూవరుడు లెన్నడును పరస్పరము మెఱిగిన వారుకారు. పరస్పరేచ్ఛలేదు." ధనమిచ్చువారిని గొనుచున్నారు. వాడింకను ధనమునకొఱకు కోళ్ళవలె చెరలాడును. కోమటి వలె బేరములకుదురును. అంటుకత్తెవలె పిగింపులు పోవును. "(కృష్ణా పత్రికనుండి)

"A greater choice of marriage would be permitted. Early marriages would not be necessary and girls might be properly educated. In India mere children are often united. Thus early marriages often tend to degeneracy. The great concern of a Hindu father is not to educate his children but to marry them. This is largely occasioned by a false religious belief. Marriages are not to be contracted by the hands and eye, but with reason and the hearts. Take your wife in the solemn and beautiful words of our marriage service 'for better, for worse, for richer, or poorer, in sickness and in health, to love and to cherish till death you do part' (Doctor Murdoch.)

మామలతోనైనను సరే భాయ్‌భాయ్‌అనుచు ఉండవలె. అప్పుడు గదా వరుఁడు † తగినవాడో లేదో తీర్మానించుట.

ఇఁక పురుషుల విషయ మాలోచించెదము. పాశ్చాత్య దేశీయులఁ బద్ధతిననుసరించి, మన మగవారుకూడ, వివాహమునకు బూర్వము చేపట్టనున్న పిల్లలను చూడమొదలిడినారు. ఇది శ్రేయస్కరమనియు, ఉత్తమోత్తమమనియు నాయభిప్రాయము. కారణము తిరుగుడు పెండ్లిండ్ల కవకాశము లేకుండ జేయుటయే! శివయ్యగారు మాత్ర మిటువంటి హేళనఁబద్ధతుల నవలంబింపక లగ్ననిశ్చయముగావించుకొని అల్లుఁడునల్లనివాఁడనియైనఁ దలఁపక సుముహూర్తము నందీ సుభద్రకు పాణిగ్రహణమహోత్సవము సల్పిరి. నల్లనివాడైతే శ్రీకృష్ణుని వంటివాడనిఁ దలంచుచు, అడిగినవారిని తృప్తిపరచుచుండువాఁడు. ఆశ్చర్యమాశ్చర్యము! నిజమయిన వివాహమున కిదియే నిదర్శనము. కారణమేమన పెండ్లిలోగానవచ్చు నిజమయిన సంపూర్ణఆనందవాహి నిందేగానవచ్చెను. ఈసందర్భములో నారాయణదాసుగారిట్లుఁ జెప్పినారు. ఈ జన్మమందు పెండ్లికన్న ముచ్చటైన దింకొకటిలేదని ప్రశంసించి యుండిరి. మరియు 'అష్టవర్షా ద్భవేత్కన్యా' యను ధర్మసూత్రమునకు వడ్లగింజ మొనంతైన భిన్నములేకుండ జరిగింపబడెను. ప్రస్తుత హిందూదేశ బ్రాహ్మణులుసహితము కన్నియలకు ద్వాదశ త్రయోదశ వర్షములకుగాని వివాహములు సలుపకూడదుగదా! సరే అగ్నిదేవునికి వాయుదేవుఁడు సాయపడెనన్నట్లు శారదాబిల్లు మనవారి సదభిప్రాయములను మరింత సమపరచినది.

తరువాత యీయమ్మ చిన్నతనమునుగురించి వ్రాయుట కెక్కువవిషయములు లేకున్నను అసలు వ్రాయకుండు టుచితముగాదు. అదియుగాక చిన్నతనముగదా మానవునకు సంతోషమయినకాలము!

---

† ఈ లక్షణములు గలవానికి కన్యనీయవలెను.

"విద్యాచార బంధుశీల లక్షణ సంపన్నాం దద్యాత్"

(గౌతమ సూత్రము)

చింతయనునది లేక, హాయిగ ఆటపాటలందు కాలముఁబుచ్చుచు, యింపుగ సొంపయినపిట్టకథల నాకర్ణించుచు,చెలియలతోగూడి వెన్నెలరాత్రులందు కట్టుకథల వేసికొనుచు, ఒయ్యారపు నడకలతోదాగిలిమూతలాడుచు, పెద్దలు సంపాదించినదానిని కడుపార నారగింపుచు, వాయిద్యములకు శ్రోత్రము లనరువిచ్చుచు,గారబముతోఁ బెరుగుచు, సుఖముతప్ప కష్టమనసెట్టిదోఁ దెలిసికొన నక్కఱలేనిదినములు. అట్టి శృంగారమయిన యీబిడ చిన్నతనముపై యించుకైన ముచ్చటింపకున్న ఆమె నాపై ఆగ్రహావేశురాలగుట కవకాశముఁ గలుగదా? అయినను ఆమె ఆగ్రహమనినను,‡ కోపమనినను, అహంకారమన్నను యెట్టిదో యెరుంగని మానవురాలు· ఇందణుమాత్రమయిన యసత్యప్రగల్భము లేదు. ఇందుకుసాక్షు లష్టదిక్పాలురును, ఇంద్రాదిదేవతలు. కారణమేమై యుండునని చదువరులు శంకింప నవసరములేదు. యేలనన, ఆపెవంతు † క్రోధమితరుల కావేశించిన దెన్నియో రెట్లుగ!

బాల్యముగదా చెలిమి నేర్పఱచుటకు బీజోత్పత్తి! చెలిమి లేక స్నేహితము అనువిషయమై స్త్రీపురుషాదు లెక్కువశ్రద్ధవహింపవలెను. కారణమేమన ఒక్కొక్కసమయములో బంధువులకన్న నిజమైనమిత్రులే ఆపదయందు దాదుకొని వారిచెలిమిని చాటుదురు.ఇంగ్లీషు కవీంద్రు డిట్లు

---

‡ తనకోపమే తనశత్రువు.

“ క్రోధము అల్పునిగ జేయును. అగాధమున బడవేయును. హృదయమును దగులబెట్టును. నీచస్థానమొసంగును. అన్యాయమును పురిగొల్పును. ధనమును నశింపజేయును. తప్పుడుసాక్ష్యమును జెప్పించును. కారాగారమునకు దారిజూపును. రక్తమును గారింపజేయును. అపకీర్తికి కారణమగును. ప్రాణమోసముజేయును. పరాభవమునకు హేతువగును. పిచ్చివానినిగ మరల్చును. అతిదుఃఖమునకు కారణమగును. మహాప్రవాహము. అగ్నివంటిది. జలప్రళయము. సన్నిపాతము వంటిది."

నుడివినాడు. † "Friends like books, must be few and well-chosen" అట్టి బాల్యావస్థలో యీ యమ్మకు ప్రాణసమానమయిన చెలికత్తె ‡ సావిత్రమ్మయను చిన్నది. మఱియు యింక పెక్కులుగలరు. కాని యీపెతో యెక్కువమైత్రియును, మక్కువయునుగలదు. కారణమీ యిరువురి గృహము లొకేచోట యుండుటచేతను, సంబంధ బాంధవ్యము గలుగుటచేతను. నిజమైన చెలిమియన వీరిరువురిదే! ఒక కంచమున దిని, ఒక మంచమునఁ బరుండువారనుటఁ దగును. ఈతల్లికిఁ జిన్నతనమునకాని, తరువాత అత్తవారింటి కొచ్చినప్పుడు కాని విరోధులనువారే కానరాకుండిరి.

దీనికి హేతువేమై యుండనోపు? ఈపెకు సచ్చిదానందమూర్తిఁ బ్రసాదించిన వాఙ్మాధుర్యము, † శాంతబుద్ధి. శాంతమునే గదా గాంధిమహాత్ముఁడార్యావర్తమునకు స్వాతంత్ర్యము సంపాదించుట కాయుధముగా గైకొన్నది! ఎందరో గయ్యాళిగవ్పగచ్చికస్త్రీలీమె సాధుత్వమునకు వారి సహజగుణ స్వభావములచే కళంకముఁ జేయబూ

---

† Friendship is the jewel of human life. A friendless man is much to be pitied, especially as it is probably his own fault……
LILLY.

‡ గుణవంతురాలు, చిన్ననాటనే భర్తను గోల్పోయినను యీకాలపు యువతులవలె గాక యత్తమామలకును, బావగార్లకును, పరిచర్యయొనర్చిన యుత్తమురాలు. పరోపకారమే మానవధర్మమని యెంచు సాధ్వీమణి. దైవమునెడ భక్తిశ్రద్ధలుగలది. అతిథిసత్కారమునందు శబరిని బోలునన్న నతిశయోక్తిగాదు. సదాచార సంపన్నత గలదియైనను, మూఢవనితగాదు. లౌకిక వృత్తిలోగూడ నేర్పరి. ఈబిడ తన తల్లులవలె వేదాంత మందలి తత్వరహస్యములను స్వీకరించి ఆచరణమందుఁ బెట్టికొని ప్రవర్తించు స్త్రీ రత్నము.

† 'తనశాంతమె తనకురక్ష దయచుట్టంబౌ'
'శాంతమున సకలకార్యము వేమా!
'శాంతమే భూషణము, దురితమే మరణము'

నుకొనిరిగాని 'తాటాకు చప్పుళ్ళకు, కుందేళ్ళు భయము జెందునా' యను నటుల యేమియు తనస్వతహాసుగుణములనుండి చలనము కాలేదీజనని. బంగారు మెచటనుండిననేమి ? అగ్నిచే శిక్షించిననేమి ? ముత్యపు చిప్ప సముద్రములో దాగియున్ననేమి ? వాటికాంతి, రూపురేఖావిలాసము భగవంతుండు కరుణించిన పరిశుభ్రత యేమగును? ఈ సుగుణద్వయమే యాపె జీవితము నెక్కుడుగ ఖ్యాతివహింపజేసినవి. ఆకారణముచేతనే బైబిలులో 'Peace turneth away wrath' అని చెప్పబడియున్నది. ఈ సూత్రము మానవకోటి యున్నంతమటుకు ప్రబలిననే గాని దేశముయొక్క యోగక్షేమమునకు భంగము కలుగకుండనుండదు. ఇక రెండవది వాక్కు. వాక్కునందు స్వారస్యము, మాధుర్యము లేని యాతనితోగాని యామెతోగాని మాటైన మాటాడక నుడివను దురుగదా !

# 2 గుణశీలములు.

"కులము ఘనముగాదు గుణము ఘనంబురా"

కృతజ్ఞత- కృతఘ్నత- షేక్స్పియరు సందేశము- ఆదరం- అద్వాని లక్షణములు- తల్లిప్రేమానురాగములు- రామునిమాతృవియోగపరితాపము- మరణానంతరమీ దేశమువారివిపరీతాచారములు- సుభద్రి గుణశీలములు- సుభద్ర పరలోకగతురాలైనపిమ్మట రామునిగృహస్థితి- వసంతఋతువర్ణన- ప్రకృతినాధారము జేసికొని జీవించుచున్న పక్షిజాలములయెడపరమాత్మచిద్విలాసము- సుభద్రిసుగుణశీలవతియను ప్రశంస- తల్లిపైప్రేమగలమానవుని లక్షణవిధానములు- యీకాలపు పూబోండ్ల యందచందములు- స్త్రీవిద్య- సోక్రిటీసు సత్సందేశము- గుణశీలములు- సతీపతుల విధానములు- సర్జాన్ లబ్బకు- హెూమరుగార్ల సందేశములు- సుభద్రికును, ఆర్నాల్డు, వేమనయిత్యాది మహాపురుషులకును గల పోలికలు.

# గుణశీలములు.

## ౧

ఈ యిల్లాలుయొక్క గుణశీలములలో మఱియొకదానిని వ్రాతును. చేసిన మేలు మఱువకుండుట మాంధాతమణి. ఇక్కడ వేమన గారొక సంగతి జెప్పినారు. 'మఱువవలదు మేలు మహిలో' విశ్వాసము, కృతజ్ఞత వెలిబుచ్చు నాతిరత్నము. భగవంతుని సృష్టిలో మానవసంబంధ బాంధవ్యపు వ్యవహారముల నించుక పరిశీలన గావించగ, చేసిన ఉపకారమును మఱచి, పైన ఉపకారముచేసిన మహాత్మున కపకార మొనర్తురాయని వేచియుండు కృ † తఘ్నుల నెట్టివారని జెప్పదగు? అట్టివారి నెట్టి శిక్ష విధించిన చాలునని యను బుద్ధి పుట్టించును?

ఈ హంశమును విశదముగ వ్రాసినగాని యీబిడ చరిత్రలో నొక పాలు బాగుగ దెలియదు. గావున విరివిగనే వ్రాయబూనుదును. ఈ యింటి దానొకప్పు డనుభవించిన దెఱంగున యిఱుగు పొఱుగుల వారెప్పుడును సర్వదా భాగ్య భోగ్యములతోను, పాడిపంటల తోను తులతూగుచుండు వారగుటంజేసి, చిక్కని చల్లయు, అప్పుడప్పుడు పెరుగు సహితము పోయుచుండెడివారు. 'తాగి లేదనరాదు వారు పాపమున్నప్పుడెల్ల మంచి చల్లే పోయుచున్నారు' అని అనుచుం

---

†'Blow, blow, thou winter wind,
Thou art not so unkind,
As man's ingratitude.

Freeze, freeze, thou bitter sky,
That dost not bit so nigh
As benefits forgot:
Though thou the waters warp,
Thy sting is not so-sharp
As friend remember'd not.'

William Shakespeare

జెడిది. అదేమి చిత్రమో ఆమె మంచితనమే. విశ్వాసమే యీపాటి ఉపకార మాకాపురము పొందునట్లుజేసినవి! ఈయమ జీవిత హాఖరు భాగములో (అవసానదశలో) గుణశీలములకు మెచ్చిరయే వారింటి ప్రక్కనున్న సాధ్వీమణియగు ఒక చెలికత్తె, అంత్యదశలో, కష్టములలో నిమగ్నమై, రోగముచే పీడితయగుచు, తుదకొకతూరి భర్తగాని, కడుపున బుట్టినవారిలో నొక్కరుగాని, దగ్గరలేక ఖిన్నురాలై లేచితివా లేదా యని యడుగువారు లేని సందర్భములో, అపార ప్రేమచే, హృదయనాళములనుండి ప్రీతిచే 'అమ్మా' యని బిలచుచు, నిజమైన జననికి జేసినట్లు పరిచర్య చేసినదనియు, అంత్యదశలో అట్టి సాధ్విని జూడనోపకబోతినిగదా యనియు, సుభద్ర యిహలోకమును వదలిబెట్టుటకు కొలది దినములకిందటివఱకు మఱొకమాట జెప్పుట కోపికలేక జెప్పుకున్నను, యీ విషయము చెప్పలేక చెప్పలేక బహు దుస్థరముతోనైనను, మెల్లగ, తన్ను చూచిపోవుట కొచ్చినవారితో అని కన్నీరుబెట్టుకొని విశ్వాసమును బయల్పుచ్చుచుండెడిది.

ఆదరణకానకట్టవంటి దీయమ్మ. ఆదరణకైగదా ప్రజలలో కలహము లుద్భవించుట! కలహములమాటటుండనిండు. ఆదరణయొక్క విలువగాని ఫలితములుగాని యీవిధముగనుండును. పిల్లవాడు పారాడుచు పఱుగులెత్తుట కెత్నించుచు క్రిందపడును. ఏడ్వ మొదలుబెట్టును. అప్పుడు తల్లిగాని, అయినవారుగాని, నాయినా పడ్డావమ్మా, లేదులే హుష్ కాకీ, నువ్వు కాదుపడ్డది. మొదలగు బుజ్జగింపుబలుకు లనుటతోడనే యేడ్పుచాలించి, ఎప్పటివలె సంతోషముగ నుండును. మఱియు ఆదరణకు తల్లివంటిది లోకములో నింకెవరును లేరని నొక్కివక్కాణింపగలను. పిల్లలు బారుగూండ్లకు విద్యగడించుటకై బోయినపుడు వారుతమయొద్ద లేకపోయిరిగదా అనియు, శలవు లెప్పుడొచ్చునా అనియు వారెప్పు డింటికొత్తురోయనియు, వచ్చెదురను యాసతో, సంతోషపడుచు చెప్ప నశక్యమగు కుతూహలముతో దారులనెదుఱు జూచుచు, యిరుగుయమ్మలతో బిల్లలొచ్చెదరని జెప్పుచు, కబురు తెలియగనే, యీపూటొస్తా రాపూటొస్తారని అన్నమువండి, అనువైన

అనుపాకముజేసి, మధ్యాహ్న మెండపాటివేళ రొట్టెముక్క కాల్చిపెట్ట వచ్చునని పప్పునానవేసి, పిండి దడిపిబెట్టి, ప్రక్కయింటివారు బోసిన చిక్కని చల్లపిల్లలకు బోయవచ్చునని దాలిగుంట సమీపమున మూత బెట్టి, భర్తకుభోజనమిడి తానీ రైలారైలొచ్చిన దనుకొనుచు, ప్రొద్దు వంకజూచుచు షుమారిన్ని గంటలై నదిగదా, యిక వచ్చువేళయి నదని తలచుచుండునది! పిల్లలింటికొచ్చినపుడు తల్లి మనోల్లాసమునకును, ఆనందమునకును మేరలేదు. ఈపై జెప్పిన విషయమున కతల్లి సుమంతైనను భిన్నముగ వర్తించెడిదిగాదు. కావున రామునకామె లేకుండుట పట్టరాని దుఃఖమునకు గారణమైనది. తల్లి లేకుంటచే వచ్చు దుఃఖ మీవిధముగ నుండునుగదా! తల్లి కాలముజేసినతరువాత చదువుకొనుటకు గర్తపురికేగి పరీక్షలై యింటికొచ్చుటకు రెండుమూడు దినముల క్రిందటనే యాతనికి గుండెలలో బండబడినటుల దిగులు జనించెను. బయలుదేఱు ఘడియలు సమీపించినకొలది, ఆ విచారమెక్కువాయెను. ఇక బండియెక్కునపుడొచ్చిన దుఃఖముతో ముఖమంతయు విచారబాష్పములచే దడిసినదనుటయందేమి యనుమానమున్నది? ఊరుచేరి వాకటిలో నడుగుబెట్టుసరికి, కడుపు బ్రద్దలయినటుల లోపలి నుండావేశమువలె, ‘అమ్మా’యని యేడ్వవలసివచ్చినది. ఇంక ‘వచ్చావునాయనా’ అనేవారెవరున్నారు? తల్లులుపోయినతరువాత పిల్లల కాదరణ జేయువారెవరు? చావలేక బ్రతకటం, ఏడ్వలేక నవ్వటం’ అనునట్లయినది బ్రతుకుసమాచారము. ఆదరణయన జ్ఞాపకమొచ్చినది. నేనెఱిగిన ఒకకుటుంబమం దన్నదమ్ములలో యెప్పుడో దప్ప, ప్రతినిత్యమును తగవుండకుండ ఉండెడిదికాదు. యేవిషయమో? ఆదరణ. పెద్దవాడెప్పుడును ఆతని తల్లిపై, తమ్మునకెక్కువ నెయ్యి మొదలగునవి వేసి పెట్టుచు, కడసారికొడుకని, బాగుగ పెంచుతున్నదను దోషారోపణతో పోరాటముసల్పువాడు. దీని నిజానిజములు పరమాత్మకెరుకైనను, త‡ల్లి ప్రేమ లోకాపవాదములకు వేఱైనను, అందరిపై సమమైనను, ఆమె యింక కొన్ని వత్సరములపాటుండకుండ లేచిపోయిన దాలోకమునకు?

6 ‡ Our parents' love can last our lives.—Brow

ఇంకేమిచేయగలడు? ఎందుల కీచదువు? ఎందుల కీఆశయములు? మనోగోళ మనేకములగు వ్యాకులములచే జిక్కువడినది. ముందుజూచిన నుయ్యి, వెనుకచూచిన గొయ్యి. కన్నతల్లిలేనిదొక ఘడియగూడ నుండుట కసాధ్యముగనున్నది. కల్పవృక్షమువంటి దైనను కన్నతల్లి మృతురాలైనపిదప యాపెకు జేయుబనులేపియులేవుగదా! మఱల నెథావిధిగ యెవరికడుపుబాధ వారుచూచుకొనెదరు. ఏమిమాయ! ఏమితాంత్రికము!

ఒక తను†వింటినుండి (యిహలోకమునుండి) లేచిపోగానే, ఆక్రందటి నిముసమువఱకుగల అత్యంతానురాగము, ప్రేమపాశములు విడిపోయి, మమకారత్వమేర్పడి, శవమునకు నిప్పంటించివచ్చిన కొన్నిక్షణములకే యింటనున్న విధవలచేగాని, తదితర ముదుసలివారిచేగాని పాకముచేయించి అందరిని భోజనములకు లేవదీయుదురు. మన దేశమున యిదియేమివింత? వింతయా? రోతయా? ప్రాణముపోవువఱకు గలప్రేమంతయు యిపుడేమాయె? అప్పుడే ఆసంగతిమఱచి, ఆకలిదప్పులకాగజాలమను భయముతో కడుపులుకాల్చుకొనుచుంటిమి? స‡హగమనము చేయరాదా భక్తిప్రేమలు నిజముగ మిక్కుటమైనచో! అదికూడ దందురు. మనోనిగ్రహమొనర్ప లేక బోవుటచేతను, సంసారమందలి సుఖములనంబడు సుఖములు బాల్గొను యుద్దేశ్యము జేతను.

ఈతల్లి అల్పసంతోషి. 'గుణయుతునకు మేలుగోరంతచేసిన, కొండయౌను వానిగుణముచేత' ఆపెచేసికొనలేని పనికెవరైనందోడొచ్చిన సంభరపడును. తన యింటికి పండుగదినములలోగాని, తదితరసందర్భము

---

†ప్రజలకు చూచుటకు మరణానంతరము శరీరము అందలిప్రాణము (జీవుడు) సర్వము నశించినట్లు అదృశ్యముగ నుండును. కాని ప్రాణము (జీవుడు) వెళ్ళి, మకరందము గ్రోలబడిన పుష్పమునుండి గ్రోలబడని పుష్పమున కెట్లు తేనెటీగ జనునో అదేవిధముగ క్రొత్తబొందియందు ప్రవేశమగును.

‡సహగమనమనగా భర్తతో భార్య ప్రాణత్యాగమొనర్చునది యని కాదిక్కడ గ్రంథకర్తభావము.

లలోగాని యెవరైన ముత్తయిదువుల కొచ్చినను యల్లుడుగాని చుట్ట పక్కములుగాని మనుమ లెవరైనగాని యింటికొచ్చినచో ఉత్సాహ పడును. స్త్రీజాతియం దిట్టివారరుదుగదా! అరుదైన విషయమున బిరుదొందదగు. ఈమె ఆ వంశమునకంతకు నగదుగాని మణిగొందు గాదు. "కొండంత దేవునికి కొండంత పత్రి పెట్టగలమా! అనుచు స్వల్పవిషయములకే సంతసిల్లుచుండెడి రామునిమాత మాయమాయెను. జీవిత మెంతో యగమ్యగోచరముగ నున్నది. కాలచక్రపు వేగమెంతోగాని అప్పుడే నాలుగుమాసములైన దా విగ్రహస్వరూప మీతని కన్నులకగపడి. కలలోనైనను కానరా దా కన్నతల్లి. భూతములు, పిశాచములు, మఱి యేవేవో రాత్రంతయు నిద్రాభంగము చేయుచుండును గాని ఒక రేయియైనను మృతించిన పిమ్మట మాతృ దర్శనా కుతూహలుడగు రాముని కోరిక నెరవేఱలేదు.

గ్రహణాది సమయములలో సూర్యచంద్రులకు కళంకమొచ్చు చందమున యీ జనని కాలమొందుటచే ఆగృహమున కొక విధమైన చిన్నబుచ్చుకొనిన ముఖముతో పాఠశాలకేగు బాలునికైవడి కళావిహీనత యేర్పడినది.

"గుణవతియగు గృహము చక్కగనుండు, చీకటింటదివ్వె చెలగురీతి
దేవియున్నయిల్లు దేవార్చనగృహంబు।విశ్వదాభిరామవినురవేమా"!

ఈవిధమున గృహమునకు గృహిణిగదా భూషణము! అట్టి భూషణము జారిపోయినది. హారములోని వైడూర్యము బోయిన యెంత తేజస్వంతముగ అది పరిణమిల్లునో అటులాయెనే రామవృత్తాంతము! మణిని గోల్పోయెను. సుభద్ర బ్రతికియుండగ యింటి యావరణలో వన్నె వన్నెలుగ వివిధవృక్షములును జిగిర్చి ఫలించుటకు ముందుగ బూతబూచి అక్కడక్కడ కొన్ని పిందలువేసి ఆపెకు నేత్రోత్సవము సల్పుటకుగాను ఆమె ముందుగ కొంత జాగ్రత తీసికొనెనది. మఱి యీమె యంతర్ధానమైన తరువాత వసంతఋతువు వలపోవుట బాడికాకుండుటచే యెప్పటిరీతి కాలానుగతిని పక్వఫలములై యీ యేటికి తిండికి లోపముండదని వాటిపై గంపెడాశపెట్టుకొని సమీ

మున వృక్షశాఖలలో గూళ్ళు నిర్మాణము జేసికొని నివసించుచున్న పక్షిజాలముల కింత యాహారము కల్పించబడెను.

౨

పగవారైన పట్టుమని నోటితో ఒకతూరియైనను విషముగ నిరూపించియుండలేదు సుభద్రగుణశీలముల విషయము. దానికెమూరు లోకమంతయు ఏకగ్రీవముగ 'మహారాజు' అని వ్యవహరించుచు వచ్చిరి. ఎంతపుణ్యజన్మమోగాని, ఆపె యెట్టిలోటుపాటులతోను మాత్ర మీ ప్రపంచమందు జీవించియుండలేదు. కాపురముజేసిన నలువదైదు వత్సరములును అందరిని కన్నబిడ్డలపోల్కిగా చూచుచుండెడిది. ఎవరైన మృతినొందినారనిన వారి నాదరించనిదిగాని, కన్నీరుగార్చి చేతులదుడు వనిదిగాని, యేపనియు జేయునదిగాదు. ఈమెకుగల నిదాన మింతంత గాదు. అదెట్లనగా 'అప్పుడనేమాట ఆరునెలలాచియనవలె' అనుచుండెడిది.

దేనెలొల్కు మృదుమాధుర్యమైన బల్కులతో భాషణభూషణలు జేయుచుండెడిది. ఆ తల్లిబోయినతర్వాత గడచిన యర్ధసంవత్సరము నిమిషమువలె బఱుగెత్తినను, యీా నిమిషమున నా పెకు సంబంధించిన విషయమేదైనను ఎవరైనను ఎప్పుడైనను దలపుకు దెచ్చినను జ్ఞప్తికొచ్చినను రామువిమనము కలవరముజెంది, కనుంగవనుండి బాష్పధార జల్లున గొప్ప మేఘాడంబర ప్రతిఫలమువలె కురియుచుండును. సాధారణముగ తల్లిపై నుండవలసిన నిజమైనప్రేమ యన నిట్టిది గదా! ఇయ్యది లోకవిదితమైనదనుటలో యేమియు అసత్యములేదు. మఱియు ఆబిడ పవిత్రవర్తననుగుఱించి నే జెప్పదగుదునా? ఐననామె సుగుణముల ఖనియైనతఱి, నే గొన్నిటినైన బేర్కొనకుండుట నాకు బాడిగాదు. ఈమె పెద్దలయందును పండితులయందును, పామరుల యందును శ్రోత్రవారియందును, సమబుద్ధితో మెలగురీతియే మెప్పుకు కారణము. ఎంతోభయభక్తులతోను అడకువతోను నమ్రతతోను పేర్మానురాగము లుట్టిపడునట్లు ప్రవర్తించెడిది. ఇట్టి సత్సాంప్ర

దాయకములవంటి గణసంచయమే ఖ్యాతికి హేతుభూతములుగదా! స్త్రీజాతికి! వీధిపె ‡ త్తనము తెలుగని నిష్కళంకమైన "నిర్మల"యను పారితోషికం బొసంగబడుట కర్హురాలయిన దీ యమ్మ.

ఈమెకుగల ఓర్పు, సహనమును గుఱించి సూచించియుంటిని. ఈమాత్రఁ బూర్వకాలఁబద్ధతుల నతిక్రమింపక పతిని కష్టపెట్టుట కిష్ట పడనిసతి.
ఇందులకు చక్కని తార్కాణమామె మృత్యురాలగుటకు కొలది కాల ముక్రితమువఱకు, పూర్వకాలపు పెద్దల * నగలనే ధరించుచుండెడిది.

నగలావశ్యకములా, అనావశ్యకములా? యిటువంటివాటిని జర్చింపుచు నగలవలన నష్టములు పలువిధములనియు నగలు లేనిచో గూడ సుఖజీవనములు జేయవచ్చుననియు నగలకు వెచ్చించురూకలను విద్య గడించుటకు వెచ్చించిన బాగుండుననియు యింక యిట్టివెన్నియో మంచి సందేశములను గొన్ని జెప్పినారు గ్రీసుదేశపు మహానుభావులు సోక్రటీసను తత్వమూర్తి. ఈ కాలపువారి నగలకును ఆకాలపువారి నగలకును భూమ్యాకాశాదుల కున్నంత వ్యత్యాసముగలదు.

---

‡ "పాలుగిండ్లను పనులులేక పోవరు మెపుడుక్"

యీ కాలపు పూబోండ్లు, నడవడిచేత ముఖ్యముగ పెత్తనములచే కాలము యొక్క విలువను గుర్తెఱుంగక దానిని వృధచేయుచు, వాటివలన వ్యభిచారాది కుబుద్ధులచే ఎట్లు వశీకరణమగుచుండిరో విశదమగుచున్నది. స్త్రీకిగానిఁ పురుషునికి గాని లోకమున నడవడిగదా ప్రథమము! అట్టి నడవడికెంత యాధిక్యత గలదో, మనమెంత ప్రాముఖ్యత వహింపవలెనో స్మైల్సు (Smiles) మహాశయునియొక్క గొప్ప గ్రంధరాజము ("Character'') నుండి బోధపడగలదు.

'Women think that, if they are loaded with jewellery, their husbands will have more respect for them and treat them better. More over if byGod's will they become widows their jewellery will be a great comfort to them.

Women will always want jewellery, not common sense. Give them in reason, and if you can do it without borrowing'.

అప్పుడేవియో మితముగ, రాగిడి, చంద్రవంక, అందెలు, పులిచేరి పట్టెడ, పలకసరులు, బులాకీ, గోట్లు వగైరా కొన్ని పేర్లతో వస్తువులుండెడివి. కాని యిప్పుడట్లుగాక, దినమునకొక, స్త్రీకొక ('లోకోభిన్నరుచిః' యను దానినిబట్టి గాబోలు) విధముగ క్రమ క్రమముగ కమసాలి వారిని ధనవంతులుగజేయు నగలు బయలుదేఱినవి. ఇంక మన దేశమేమి యభివృద్ధిజెందినదో, ఎందులకు నాగరికత హెచ్చినదని పొఱబడి యనుకొనవలెనో దోచకాగ్రహమెచ్చుచున్నది. సోక్రటీసు ఎప్పటివారు? షుమారు రెండువేల సంవత్సరముల క్రితపు వ్యక్తిగదా! ఆనాడాయన హైందవస్త్రీలనగల విషయమై మండలించుచు సందేశము జెప్పినప్పుడెట్లున్నదో, యీనాడును, "ఉపనయనమునాటిమాట ఉన్నది సుమీ" యన్నట్లున్నదే! నిజముబల్కినచో యింకను దురవస్థకు వచ్చినది నగలవిషయము స్త్రీ సంఘము. నగలుజేయించని బురుషులకు గతులులేవు. ఈ కాలపు నగలకిచ్చు కూలినిగుఱించి కూర్చొని ఒక మాటనుకొనిననే కుళ్ళవలసి వచ్చుచున్నది. 'చంపస్వరాలు' [చివరకు వీనిమూలముననే దీనస్వరాలవుచున్నవి.] బాదమూకులు, తాటాకులు, పుల్లాకులు యిత్యాదులుగాక 'లోలాకులు' అని క్రొత్తగ ఉయ్యాలలవగిది ఊగులాడునవి చెవులకింపని పెట్టుచుండిరి. అవి యింపో లేక కంపో నాకు బాగుగ తెలియదు. ఇవిగాక గోవర్ధనగిరి గొలుసులు, కాళ్ళకు పట్టాగొలుసులుగాని పనికిరావట. ఇటునంటి వెన్నియో ఉండినగాని యీ రోజులలో పడుచువారుగాని ముసలివారుగాని మొగుళ్ళయి బ్రతుకుట కాస్కారము లేదు.

"Virtue has its own reward" అను సామెత ననుసరించి యీయామె మంచిదనమునకు మంచినే ప్రసాదించినాడు ప్రతిఫలముగ శ్రీమన్నారాయణమూర్తి. ఈమె సువాసినీమరణముజెందిన దన్నదాని కంటె గొప్పయేముండవలె! స్త్రీ, భర్తయుండగ పరలోకగతురాలగుట ధన్యగదా. విశేషమైన సంగతి హైందవశాస్త్రజ్ఞుల సూత్రముల ననుసరించి? లేనిచో. అవశ్యకముగ నియమింపబడిన పాడు వైధవ్యమను

కారాగృహవాసపు కఠినశిక్ష ననుభవించి దీరకదప్పదుగదా సంఘ సభ్యులు సమర్థులైనంతవఱకు!

ఈజనని సుగుణ*శీలము లింకను బెక్కులుగలవు.

ఆమె సుగుణసంపత్తియొక్క ప్రతిభ సుప్రశస్తమైనది. ఇక పెద్దలన్నను, భర్తయనినను, వినయ నదుభయంబుశేర్పడ బలుకునది. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అని శరీరారోగ్యమును కాపాడుకొనుట కతిజాగ్రతతో నుండెడిది §తినుబండారాది విషయములలో. పని పాటలయందు దెక్కువ నిపుణతగలది. బుద్ధిమంతురాలు. పారిశుద్ధముగ నుంచుటలో పారిజాత పుష్పమువంటిది. ఇయ్యది బాహ్యసంబంధమగు నదికాదు. వాక్కునందుగూడ వాక్కునందేగాదు అంతస్సునందు సహితము.

చా†తుర్వర్ణ్యములయందును సమబుద్ధిగల స్మార్త స్త్రీరత్నము

---

* "మిరపగింజజూడ మీదనల్లగనుండు,
గొఱికిజూడ లోన చుఱుచుఱుమను
సజ్జనులగువారి సారమిట్లులనుండు..........."

§ సమస్తప్రాణులకు భోజన పదార్థములుగూడ సాత్విక రాజస తామస గుణము లననుసరించి యుండును. కాని అవన్నియు మఱచి మనము యిష్టానుసారముగ కాఫీ క్లబ్బులలో విందులారగించుచున్నాము. ఆహారశుద్ధిలేనిది మనశ్శుద్ధి గలుగదు. అందు లకాహార నియమము ముఖ్యము. వుల్లి మొదలగు మత్తుపదార్థములను వాడరాదు. అందువలన నారోగ్యము చెడును. నేడు నవనాగరికులు సనాతన ధర్మపరాయణులను ధిక్కరించుచు వారుజెప్పు మాటలకు విపరీతార్థములుచేయుచు వితర్కవాదములు చెప్పుచు చెడిపోవుచున్నారు.' మనసంఘ మంతకంతకీ విధమున క్షీణించుచున్నది.
( త్రిలింగ పత్రికనుండి )

† "చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మవిభాగశః।
తస్యకర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్॥"
(భగవద్గీత - జ్ఞానయోగము 13)

హి‡తవిధానములు గలుగవలసినపుడు అత్యనుపమానమైన సమర్థత జాటుచుండెడిది. సుభద్ర గృహకృత్యములందు సంచరించెడిరీతినిబట్టి దీర్ఘదర్శియనిగూడ దెలియగలదు.
వాగ్వాదాది దుష్కార్యములం దెన్నడును యీ కాలపు పడతులవలె భాగస్థురాలై కాలముంబుచ్చెడిదిగాదు తిమ్మరుసుమంత్రి రాజ్యమం దొనర్చెడు చందమున ఆమాత బ్రతికియున్నంతవఱకు యింటిలో ఎన్ని న్ని కల్లోలములున్నను వాటిని బోగొట్టి శాంతి నెలకొల్పిన నేర్పరి. ఆమెబిడ్డల మాటడుగుదా చెఱుగరు. ఇట్టి సుగుణముల సుస్వరూపిణి యగు సుందరి బ్రతికియుండగ రామాదులనుభవించిన గృహైశ్వర్యముల దలపోసినపుడెల్ల దిగ్భ్రమమును అచ్చెరువును బుట్టుచుండును. ఈమెయందు మూర్తిభవించిన పాతివ్రత్య ప్రభావమే తుద కామెకు సువాసినీ మరణ పారితోషికము లభింపచేసెనని చెప్పదగును.

విద్యాగంధమెఱుంగని యాడువారికలవాటైన ప్రవీణతా హంశమగు కొండెములుచెప్పు దుఱలవాటెఱుగకె, అట్టివారనిన అసహ్యపడుచు, ఆ అమ్మ మాయామందిర విగ్రహ స్వరూపిణిమాత్రము కాదని యనిపించుకొని మెప్పువడసినది. ఇంతయెందులకు? లోకమునకంతకాదర్శనగు యామె జీవితమునకును డాక్టరు * ఆర్నాల్డు జీవితమునకును జాల హంశములందుఁ బోలికలుగలవు.

జీవితములో సరియగు సతి‡గ సంచరించి,

---

‡ 'One good mother is worth a hundred School masters'.

* Doctor Arnold's character:—
'To be just, honest and truthful, he ever held to be the first aim of his being' with all this there was intense sympathy with his fellows, the tenderest domestic affections, the most generous friendship, the most expansive benevolence.

‡(a) 'A good wife is a helpmeet, not in material things only, but in those of the mind also'.
(Sir John Lubbock's conception)

(b) 'A man cannot have any greater blessing than a good wife, or any greater curse than a bad one. (Simondes's conception).

పతి*కిని సుతులకును సంతోషప్రాయముగ జేసె నా కాపురమును. యీ కాలపుయువతులవలె యెట్టికష్టతమమైనపని చేయవలసివచ్చినను అ*సత్యములాడి యెఱుగదు. ప్రపంచమున మానవకోటితరించుటకు వారు కొన్నిదానములుఁ జేయవలయునని యందురు. అందన్నిటిలోని కన్య దానముఁ జాలదొడ్డదని నుడువుదురు పెద్దలు! ఈ ముక్తిదాయకమగు సూత్రమును సులభముగ గ్రహించి సుభద్ర ప్రతినిత్యము బ్రాహ్మణ శూద్రులకు మధుకరము బెట్టుచుండెడిది హృదయఁబూర్వకముగు ప్రేమతో. ఇక యెప్పుడును కాపురము జేసిన కాలములో ఒకరిఋ ‡ ణ మున పోయినదని యనిపించుకొనలేదు. ఈమె మంచితనమును గుఱిం చిగాని సుగుణసంపత్తిని గూర్చిగాని దలపోసిన వేమనయోగి చిహ్న ములు కొన్నిగనుపడుచున్నవి.

‘పిలిచిన బల్కకుండు మఱిపిల్చిన నేమరకూరకుండు దన్
దలచిన నెవ్వరేమనిన దన్నను గాదని నవ్వుచుండు’

---

(c) " A continual dropping in a very rainyday and a contentious woman are alike."

(d) " It is better to dwell in a corner of the house top, than with a brawling woman in a wide house."

* Duties of the Husband:—

‘ Thou art to be a Father and Mother to her,
And a Brother: and with great reason,
Unless the state of marriage should be,
No better than the condition of an orphan’

(Homer.)

‘దొంగమాటలాడ దొఱకునా మోక్షంబు
చేతకానిమాట చెల్లదెపుడు......’

‘అప్పుదీయరాదు హరిహరాదులకైన’
He who goes a borrowing, goes a sorrowing’

# 3. త్రిస్థలనివాసము - స్వానుభవములు తీర్థయాత్రలు.

సుభద్ర త్రిస్థలనివాసము - శుచిగనుండనిది రుచింపదనుట నామకరణసందర్భమున దేశముయొక్క ఆచారము - తల్లులప్రేమ సుభద్ర గుణశీలములు - సంఘమందు దాదుబిడ్డల యధికారము - తన ఘనగుణ సంచయముచే సుభద్ర మానవకోటి కాదర్శప్రాయమగు జీవితమునుగడుపుట-యాత్రలు- కపటయాత్రికులు (Bogus Pilgrims) సుభద్రగంగాభిషేకము - స్వతంత్రము స్వర్గతుల్యమను ప్రస్తావన.

షేక్స్పియరను యింగ్లీషుమహాకవి చరిత్రంతయు నెట్లు ముఖ్యముగ మూడుస్థలములకు సంబంధించి యుండెనో, అదేవిధమున యీ యమ్మ జీవితమంతయు ముచ్చటగునట్లు త్రిస్థలనివేశముపై నాధారపడినట్లుఁ జెప్పదగును. మొదటిది 'కొల్లూరు' ఇది యీయమఁ బుట్టినిల్లు. యిచటనే యీమె పసిడికుండు ముద్దులను బడయుచు పసితనమును గడిపినది. ఇంతలో బాల్యదశ ఎటుబోయినదో! ఇక రాముని నోములుపండె. పరిణయమందు నాతని దండ్రిని భర్తగాఁ బడిసి పుట్టినింటికిని, వానియింటికిని యశంబుగూర్చి మరి కీర్తివల్లికను దశదిశలఁ బ్రాకునట్లు జేసెను. రెండవది 'మజ్జిపూడి' ఇది యీ యువిదకు త్తిల్లు. యిచట 'సద్గుణవతి' యనియును; సుజనమిత్రయు ననునట్లు అకళంక సాధ్వీమణిగవర్తిల్లెను. 'గృహిణి' యనుపదమును సార్థకముఁజేసి నదీబిడ. శు ‡ చిగా నుండని దీమెకు పచింపదు. ఇక మూడవది 'గర్తపురి' యిది యీసాధ్వి యప్పుడప్పుడు, కడుపునఁ బుట్టినవారు కాపురముండుటచే, వారినిచూడవచ్చు ప్రదేశము.

---

‡ శుచి, శైత్యంతఁజెప్పిన జాలును మనహైందవులకు? ఏమి అశుభము? ఎంతఅసహ్యము? ఎంతచికాకు? కోత! అందులకుకొందఱు నిర్దాక్షిణ్యముగ, మనలను హీళనారూపముగఁ దిట్టిఁబోయుచుండిరి? వశురాలల మాటయు, దొడ్లలోని అగమ్యగోచరపు మాటలటుండనిచ్చి, అగ్రిజాతు లనబడుచుండు బ్రాహ్మణాదుల గృహములందుగూడ వడమటిండ్లు, కచేరిసావిడులు, మొదలగున

పురమునకొచ్చి, షుమారు షోడశ వర్షప్రాయయగు తఱి, ఆతల్లి గర్భవతియైనది. యింతలో *కామాక్షమ్మగారు భద్రాద్రిపోయి వచ్చినది. అప్పుడే ప్రసవవేదన. క్షణములోనే సీతమ్మ† జనించినదనుట కాలస్యముండునా? ఈశిశు ప్రుభవించిన మూడు సంవత్సరములకు విశ్వనాథుఁ డుదయించె ఆతల్లిదండ్రుల గర్భవాసమున. ఈయమ్మ కన్నకాన్పు లన్నిటిలో, రాముడు జననమందినదే తుట్టతుదది. ఏఘడియలలో నుద్భవించెనోగాని, అప్పుడు, మొదలుఁబెట్టిన దీమె కతిమూత్రవ్యాధి. ఈ పాడుశత్రువే చివరకతని యధోగతిని ద్రొక్కియాపెను మ్రింగివేసినది. ఈ రోగముచే యింటనున్న వారందరును విసిగితి మనియనుకొనుటయేగాక, ఆపె దానితో కృశించి కృశించి, తిన్న యన్నము, త్రాగిన నీరు వంటఁబట్టక, విసుగుజెంది, 'నేపోయిన మర్నాఁడుపోతుంది నాబాధ' అనునది. ఇక యామెకు ముప్పదేండ్లొచ్చి నప్పటినుండి, నలువది వర్షములవరకు విశ్వనాథునికి విద్యగఱపుటకై గాపురముండి అత్తింటికామడదూరపూరిలో. తర్వాత చిట్టచివరకుఁ బుట్టిన తనయులకు జదువు చెప్పించుటకై కొల్లూరులో పండ్రెండేండ్లు కాపురమున్నారు. ఆకాలమూపెఁ బాలిట కజ్ఞాతవాస మనవచ్చును.

---

వికూడ షుత్కబొమ్మలతో గలగూరగంపగ, చీమలు దోమలు ఈగలు మొదలగువాటితోను పిల్లిపుణ్యాన మూలలంబడి చేసిన గుమశంకపైనుండివచ్చు దుర్వాసనలతోను చీదరగానుండును? ఇంతెందులకు? కొంతమంది చదువుకొనువారి పెట్టెలనుపరిశీలన చేయునపుడు నాకెంతో కోపమొచ్చెడిది. అసహ్యపడుచుండెడివాడను. కావున శుచి లేనిచో రుచిలేకట్టుండుననిఁ జెప్పవచ్చును.

* కామాక్షమ్మ - సుభద్ర అత్తగారు.

† ఇక్కడ మనదేశమునగల యాచారమొకటిఁ జేర్కొనవలసియున్నది. ఏపుణ్యక్షేత్రమునకైనను బోయి యాత్రజేసివచ్చిన తర్వాత అక్కడ దేవుళ్ళపేర్లు పెట్టుదురీ పుట్టినవారికి. భద్రాద్రి వెళ్ళివచ్చినదిగాన అక్కడ అమ్మవారి పేరైన సీతమ్మ అని యీ శిశువుకు నామకరణముఁ జేసిరి. ఇదేవిధమున యింటజని పోయినఁ బెద్దల పేర్లనుగూడ పెట్టుదురు. ఇప్పుడిప్పుడు బ్రతికియున్నవారి నామధేయములను సహితము పిల్లలకుపెట్టుట మొదలిడిరి.

కారణమేమన యిప్పుడాసుదతిఁ బలుబాములు బడవలసివచ్చినది. వీరిది కొంచెము, బూర్వీకుల కాలమునుండి, సామాన్యపు సంసారమగుటచే, బాడుగలు భరించలేక, యేదియోకొద్ది వసతులుగల గృహములందు నివసించుట తటస్థపడగా, రోగముచే బలహీనముఁ జేయబడుచున్నను, బిడ్డలుద్యోగములుచేస్తారు, ఊళ్ళేలుతారు, తమరినిసుఖపెడుతారు, అను సంతోషముతో, తల్లియైనందుకు, దానిని తనవిధిగఁ బాటింపుచు, తన కున్న పని తినకున్న మానదనుచు దూరపుబావులకేగి నీళ్ళు చేదికొని వచ్చి, యింట బాచిపని జేసికొని, ప్రొద్దుఁబోయి అకాలమగునేమో భర్తగారికి దేవుడి నైవేద్యసమయమని త్రొక్కిసలాడుచు, వెకవెకలు పకపకలు చేయుచు పరిహాసములాడు పడుచుల పల్లడసములను సఱకు గొనక, భయభక్తులతో, వంటకములనుఁ జేయుచుండెడిది. ప్రాతస్సమయమున నే, సూర్యుడుదయించిన గంట గంటన్నరకు రామసోదరుల కిష్టమగుఁ బదార్థములతో చల్దు † ల నారగింపఁజేయుచుండెడిది. ఈ అమ్మ జన్మంతయు కష్టనిష్ఠూర్యముల కనుభవసిద్ధియైనది. ఆయుర్దాయ భాగములో షుమారు మూడవవంతున కెక్కువకాల మతిసారగుణముచే బాధితురాలాయెను. కావటికుండల వంటి వనబడు కష్టసుఖములేవియు కాపురముండకఁబోయినను, యీ జనని నెంతఁబొగడిన దీఱు నామె సహనమునకు, నేర్పరితనమునకు! తానాడు బిడ్డతనమున కదర దరిపడి, లెక్కకుఁగూడ ఒక్కపర్యాయమైనను కోరంటిగముఁ బెట్టుకొనుగదు. ఇప్పటి ఆడుబిడ్డలెట్లు, యెన్నియో వత్సరములక్రిందటి సంగతు

† చల్దులు:—ప్రాతర్భోజనము. రాముని జనని వారిఆరోగ్యమునుఁ గాపాడుటకు ప్రొద్దునఁ బూట మృణ్మయపాత్రలో అన్నము వండిపెట్టుచుండెడిది. కాని చల్దన్నమున్నదినమున, చిన్నతనముచేత, దానిని దినుటకిచ్ఛగించక దిట్టుచు, కొట్టబడుచు, చదువుమాని, ఆపూటకు కడుపునాయకట్టుకొని బడిలోని కేగువారు. వీరన్నముదినని హేతువుచే యీయమ్మకేమియుఁ దోచునదికాదు. బడికివెళ్ళిన గంటకు తండ్రివచ్చి అన్నముతినలేదు. పిల్లలని తీసికొని వెళ్ళేవాడు. తల్లిదండ్రుల యీపే కులీవిధముగ నుండునుగదా!

లను, పూర్వాచారపద్ధతుల ననుసరించియుండెడి మంత్రసానుల దెప్పుళ్ళ వలె నిష్ఠురోక్తులం దులనాడుట ప్రతివారికిని తెలిసియే యున్నది.

సుభద్ర లోకులందరివలెగాక, బ్రతికినన్నాళ్ళేకరీతముగ వెళ్ళ బుచ్చుకొనినది. మఱింతోడలుం దెలియకుండ, పరమాత్మయను లీలా మానస విగ్రహస్వరూప మొకటున్నదను యూహయే బొడమకుండు నట్లు చేయు మదాంధ కారత్వమనెడు భాగ్యభోగ్యములతోగాని, పాడిపంటలతోగాని, "అన్నమో రామచంద్ర" యనుచు పూటకుం బిడిచెడు మెతుకులులేక, క్షుద్బాధ దప్పుల కాగజాలక దీన వదనస్వర ములతో, నిల్చుటకు నీడలేక, కట్టుటకు బట్టకాని, కుడుచుటకు కూడు కాని లేక యల్లాడుచుండవలసిన క్లేశభాసమాచారమైన దుస్తరమగు, దారిద్ర్యముతోగాని, ఎట్టి క్లిష్టపరిస్థితులను గుర్తెఱింగిన యింతిగాదా సాధ్వి. అయితే చిన్నతనమందు మాత్రము కొద్దికాలము వరియన్నము లేక, జొన్నన్నము తినినదందురు కాని, సరియైన ఆధారము లేవియు గూడ లేవు. మహారాజుల వంశమందుద్భవించిన రాచకన్నియవోలె మహా వైభవములతో వెళ్ళంబుచ్చుకొనినదా † తల్లి.

సుభద్ర యిప్పటివారివలె, గొప్పలకుం బెనుగులాడి, లెక్క కెక్కువయాత్రలు చేసినదికాదు. కాని "కడుపే కైలాసం, వాకిలే వారణాసి" యని యనుచుండేది. ఇంతమాత్రమున మానవకోటి నీపెను నిరసించవలసిన పనిలేదు. జన్మమెత్తిం బుణ్యక్షేత్రముల కేగని యా ఘటమేటికని త్వఱపడియనుట కెంతమాత్ర మవకాశమీయ

---

† అప్పుడామె తండ్రి వారి వూరికి కరణము. అప్పుడిప్పటివలెగాదు, కరణమన్నను, ఏ చిన్న ఉద్యోగస్థుడన్నను, వైద్యమనిషియన్నను, విద్యావంతుడన్నను, పల్లెటూరివారందరు కడు మర్యాదతో, భయముతో, నమ్రతతో నుండువారు. మెట్టచేలలో రుచికరమగు, భోజనమున కుపయుక్తమగు శాకాహారములు ఒడలువంచి స్వయంకృషిచేసి పండించుటచే, అందు గొన్ని యీయనకు దెచ్చిపెట్టువారట.

# 4. అమ్మ

అమ్మ అమృతతుల్యము - అపార దయామయ - నిష్కల్మష ప్రేమస్వరూపి - అమ్మ ప్రాశస్త్యత - అమ్మపదవాడుకలో సంఘపు దురలవాటు - తల్లులులేని పసివారల దుర్గతులు - తల్లులున్నయిండ్లు తల్లులులేని యిండ్లు - మాతకును, సంతతికిని, యితరులకును గల సంబంధ బాంధవ్యములు - తారతమ్యములు - తల్లి ప్రేమానురాగములందసమానయని నిరూపణ - తల్లిలేనప్పుడొచ్చు దుఃఖపరితాపము.

> " A mother is a mother Still,
> The holiest thing alive"
>
> Coleridge.

అమ్మ అమృతతుల్యము. అమ్మ శబ్దమతి పవిత్రము. అతి ప్రశస్తము. జగత్తున అమ్మకంటె ఆప్తులెవరుందురు? అమ్మకంటె ఆదరించువారెవరు లోకమున? అమ్మయా లేక వేరెవరైన గలరా అనువుగ బిడ్డలను పెట్టిపోతలతో కనిపెట్టియుండునది? అందువలనఁ బెద్దలగు వారు యనుభవశాలులగుటచే "భోజ్యేషుమాతా" యన్నారు. అమ్మ యను పదమెంత ఎక్కువగ వాడబడుచున్నదో ఎవరికి దెలియకున్నది? నీచమగుదానిని గూర్చిగాని, అమంగళమగుదాని విషయమైగాని, ఎక్కడను, ఎవరును పొఱబడిగూడ యనకుండుట కెంతో పాటుబడుదురే! అట్టి సందర్భమున యీపదమా అమర్యాదకు లోనగునది? కాదు. కాదు. అమ్మయనుటలో దోషమేయున్న పక్షమున, మనలో సాధారణముగ తల్లినిమాత్రమేగాక, బంధుకోటిలోని స్త్రీలనుగాని, తదితరస్త్రీలనుగాని ఏ మమ్మాయని వాడుట సంభవించదు. ఇది లోకవిదితమైన విషయమే. మన కేమికావలసియున్నను "అమ్మా" యని బిలుచుచుందుము. ఇక పసిపాప మన పెట్లీపదముపై మాత్రమె

లీనమైనదో ఎవరును ఎరుగని క్రొత్తసంగతికాదు. ఇదేవిధమున మానవులు రోగగ్రస్థులైనను, తుదకు కాలిలో ముల్లువిరిగినను, తలనొప్పి వచ్చినను అమ్మాయని మూలుగుదురు. ఎవరైన కొట్టవచ్చినపుడు కూడ అమ్మయనునదితప్ప వేఱొక శబ్దము రాదు నోటివెంట. కలలో సహితము భయంకరమైన సమాచారములను చూచినట్లుగాని, అనుభవించినట్లుగాని యున్నచో భీతావహముచే, అప్పుడుగూడ యీ "అమ్మా" అనే అఱచుచుండు టలవాటైనది. మార్గమధ్యమున డస్సినపు డమ్మాయని నిట్టూర్పులు విడుచుచుందుము.

ఇక యీ శబ్ద మెంత శ్రావ్యమైనదో జూడవలెను. పాపము మహమ్మదీయ సోదర సోదరీల కరుణకు దూరమైనను, హైందవులకు పరమపవిత్రమై దైవసమానమైన గోవు నోటినుండి నిత్య మిండ్లలో యేదియో శ్రవణానందమగు స్వరమొక టానందసాగరమున బొఱలింపజేయుటలేదా? అదేమి? శబ్దావలోకనము జేసినకొలది అవ్యక్తమైన సందర్భమొకటి వెలువడుచున్నది. అందుగూడ అమ్మ పదమొచ్చినది.

ఈ విషయమున వీలయినంతవఱకుఁ దగు శ్రద్ధవహించి వారి పిల్లలను శిక్షించి తాము బుద్ధితెచ్చుకొని యిదివఱకువలె మహావమానముచే జిక్కుపడకుండుటకు ప్రయత్నము సలుపవలెనుండీ! ఇచట లోపమేమన మన దేశములో ప్రతి కులమందును పిన్నవారేమి పెద్దవారేమి యుక్తాయుక్త విచక్షణలేక మూఢాగ్రేసరులవలె విద్యగడించినవారైనను పశుపులవంటి విద్యాహీనులవలె క్రోధ మనెడిశత్రువు చేజిక్కి బోరాటములందు బాల్గొనుచు ఆయాసమయములలో నోటికివచ్చినట్లు తిట్టకూడని తిట్లు తిట్టుకొనుచు గంగాది మహానదులందలి పరమపావనమై మూర్తీభవించిన మహాతల్లులపై నెంతెంతో దొంగబట్టలను బెట్టుకొనుచు వారిపై నేదేదో నిష్కారణముగ దోషారోపణలతో వాదులాడుచుందురు. ఇక్కడ అమ్మశబ్ద మపశబ్దమాయెననుటలో దప్పేమిగలదు? యిది ఎంత అగౌరవము? నీచము? అవిధేయత? నమ్రతకవమానము! శాంతికి భంగము! దేశమున కయోగ్యత!

కీడు! అయ్యో మనలను కన్నట్టి ఆ మహాదేవి, మహాలక్ష్మి, సుగుణాల వల్లి, నిష్కల్మషమానసి యగు మాత నీ విధమున ప్రేలవచ్చునా? వాంఛానిగ్రహమైన సాధింపజాలని వారలెందుకు? అట్టివారి బ్రతుకేటికి?

యీ ప్రపంచములో గొందఱు కనుబడగనే తల్లులు లేనివారగుదురు. కొందఱికి పసితనమందే చనిపోవుదురు. ఈ చర్య లనేక [illegible]కములు. అట్టివారి నెవరో యే అమ్మో [illegible] పెంచవలెగదా! సరే ఆ బాలుడుగాని బాలికగాని ఊహవచ్చిన తరువాత ఎవరిని మనోల్లాసముతో [illegible] పిలుచుచు లేతెదవులపై చిరునవ్వులు చిందులాడుచు, [illegible]గ యాటలాడుచు తప్పటడుగులు వేయుచు ఎవరిపై [illegible]యును? ఎవరిని కౌగిలించుచు ఎవరిచాటున దాగిలిమూతలాడుచు ప్రేమ యుట్టిపడునట్లు జేయవలయును? ఎవరి [illegible]లకు డీలుకొట్టుచు బుజ్జగింపులు చేయబడుచుండును?

రాముడు బాల్యమునందాత్త [illegible] దుర్వస్థకు లోనుగాక బోయినను, సరిగ వింశద్వర్షములు నిండినవో లేదో, అప్పుడే తటస్థించిన దమ్మయను శబ్దోచ్చారణ విరూపమై. వాచిపోవలసి వచ్చినది. ఇక నింట ప్రవేశించినపు డెవరిని అమ్మయని సంబోధించవలె? ఎవరికి జనువుతో కేకలిడుచు జెప్పవలె మనోగతములు? అమ్మ లేనివారల గతు లిట్లుండుగదా!

అమ్మగదా మంచిచెడ్డలు నేర్పునది; కోపపడునది! కొట్టునది! పెట్టునది. తిట్టునది. ముద్దిడునది! గారబముతో పెంచునది! శ్రీకృష్ణుని బాలక్రీడలలో యశోదకృష్ణుల ప్రసక్తుల పరిశోధింపు డెంత సంతోషముగ నుండునో!

శుభకార్యములందు మంగళహారతుల సమయములలోను, ఎంత జంజాటములతో ఎటువంటి జనవాటములలో నున్నను, ఎంతటివారికైనను అప్పటికప్పుడు 'అమ్మ' గదా తలపుకొచ్చి దేహము పులకరించి ఎదురు వానజల్లులవంటి కన్నీటి బాష్పములచే ముఖబింబము మునిగి పోవునది!

"అమ్మ"యని పిలుచువారులేకగదా, లక్ష్మి తాండవ మాడుచు సరస్వతి వీణపై గానమాధురితో బ్రహ్మానందము నలువుచు, 'నిత్యమంగళం, పచ్చతోరణం' అనునట్లు కళకళగా నందతిని పరవశులుగ జేయుటకుమారు, కొన్ని యిండ్లు శోభకుదీసిపోయి, దయ్యములకొంపలవలె, తేజోవిహీనముగ గనుపట్టుచున్నవి? మఱికొన్నియమ్మలులేకనే దుస్థితికి లోనైనవి? ఈ తెగలోనివి రామునిగృహచ్ఛిద్రములు. అమ్మగదా కుమారుడూరినుంచి వచ్చినవెంటనే యన్నము దిననది, దిననిది పొట్టకై జూచి ప్రశ్నించుటయు, గ్రహించుటయు, వాని యాకలిదీర్చుట కెత్నించుటయు చేయునది! మఱియు పిల్లల నాకలి కనుగొని కడుపునిండ యన్నముపెట్టునది! తల్లిగాక యితరులకట్లు దెలియునా? దెలిసిన నట్లు బెట్టుదురా? బెట్టనిచ్చగింతురా? కావుననే 'యేనుగంత తండ్రి... ఏకులబుట్టంత తల్లి........' అనిజెప్పుదురు. కావున యీ విధమున, తల్లిప్రేమానురాగములలో అసమానురాలని నిశ్చయింపదగును.

తండ్రి విద్యగఱపించి వ్యవహారములుచేసి, ధనము సంపాదించి యింటపడవైచి, యింటివారందఱును సుఖముగనుండిన సంతసించును. అయితే అమ్మ సంబంధముమాత్రము తదితరులతో వుండుదానివంటిది కాదు. ఆమె నవమాసములు సమస్తశ్రమలకోర్చి తనగర్భమునందు శిశువును మోయుచున్నది. ఆశిశువు భూపతనమైన తరువాత, తనకు కలిగిన సంతతికెట్టిలోపమున్నను తల్లి నిరసించదుగదా! జ్ఞానియైనను, మూఢుడైనను, సౌందర్యవంతుడైనను, లేక కురూపియైనను, అవయవస్ఫూర్తికలవారైనను, లేనివారైనను, మరెట్టి లోపాలోపములు గలవారైనను తల్లికవన్నియు పట్టునా? పట్టినయెడల 'కాకిపిల్ల కాకికిముద్దు' 'తీగకు కాయబరువా'? "కన్నకడుపు" మొదలగు మాటలులోకమున బుట్టునా? అమ్మకును సంతతికిని యీవిధమున యేర్పడిన సంబంధము సామాన్యముగ వదలిపోవునదికాదు. ఎంతమూర్ఖుడైనను, ఎంతఅజ్ఞానియైనను, ఎంతయిష్టుడైనను, ఎంత నీచుడైనను, తన్నుకన్న అమ్మను గూర్చి తనజన్మలో తుదకొకపర్యాయమైనను మంచిగ తలచకపోడు.

అట్లుదలచకపోవుట స్వాభావికము. సను స్తబంధములను త్రెంపుకొనిన వాడు యో‡గియనబడును. కాని నిజముగ యోగియనదగినవాడు లోకములోగలడాయని సంశయము బొడముచున్నది.

ఎట్టి బంధములనైనను త్రెంపుకొనవచ్చునుకాని మాతృబంధములను మాత్రము త్రెంపుకొనుట కెట్టి మానవునకైన దుర్లభమే. అట్టి అమ్మను సన్మానించనివాడధముడు. కనుక అమ్మ మృతినొందిన దనిన ఎట్టి సంతాపము కలుగును? అయ్యోయెంత ఆపుకొనినను ఆగునా? సముద్రతరంగములకైనను అడ్డుండునేమోగాని తత్సంతాపాఖ్యతరంగముల కడ్డుండనేరదుగదా. అందుకని ఇంత దుఃఖమొచ్చినదేయని ఊరక పొక్కినందువలన లాభమేమి? ఎట్టి †దుఃఖములు సంప్రాప్తించి

---

‡ 'యోగికాడు లోనుబాగుకాకుండిన' — వేమన

"The yogi who can see this trinity of His at one and the same time, and see that while existing in Himself He exists in the hearts of us all, while existing in Himself, He exists outside us all, and exists in Himself self-contained and self conscious, time without end, he is the true yogi'.

..........................................................................

He is the foremost amongst those that worship Brahma"

(From the autobiography of
**Devendranath Tagore)**

"రాగవిదూరమానస విరాజితులై పరమార్థతత్వసం
యోగనిరూఢభావ గుణయోగ్యులు యోగులు గాక ... ద్రిరో
ద్యోగవిహార హారిత వివేకులు కేవలభక్తిపూరణో
ద్యోగకళారహస్యవిదు లుగ్రజటాధారులయ్యు యోగులా?"

(గృహలక్ష్మినుండి.)

ఉద్ధరే దాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బన్ధు రాత్మైవ రిపురాత్మనః ॥
జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణ సుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥

(శ్రీమద్భగవద్గీత - అధ్యాయము 6. శ్లో. 5, 8.)

నను అణచుకొని, లోకమున సంచరింపవలయును. ‡ జ్ఞానమునే ప్రధానముగ జేసికొనవలయును. హాస్యాస్పదముగ జెప్పినప్పుడుగూడ తల్లికెట్లు ప్రాముఖ్యతకలదో దీనినుండి తెలియును. ఒక కవి యీ విధముగ వ్రాసినాడు. "తల్లుండవలయు, ఉల్లుండవలయు భోజనసమయములన్" ఇన్ని హేతువులచే తల్లియందత్యంత గొప్పతనముగలదు. వేయేల తల్లిలేని జీవనము సూదంటు రాయిలేని యోడ యాత్రవంటిది. చూడ కన్నులును, చేత కర్రయునైన లేని దీనుని ప్రయాణమువంటిది.

---

## 5. * స్త్రీ జన్మ.

మానవకోటివిభజన-స్త్రీలు-పురుషులు - మొదటివారిదుత్తమ జన్మ-ఈదేశమందు స్త్రీలు జన్మప్రభృతిలోనగుచున్నకష్టములు-స్త్రీల చతుర్విధావస్థలు-వారియెడ సంఘపనాదరణ - పతులులేని సతులదుర్గతులు-విద్యలేమి స్త్రీలదుర్గ్నదతకు హేతుభూతము. విద్యయనుతారకోపదేశముజేయుటత్యావశ్యకమని నిరూపించుట.

ప్రపంచమున భగవంతుని సృష్టిలో మానవకోటియంతయు రెండు † తెగలుగ భావింపబడుచున్నది. పురుషులు. స్త్రీలు. అందు మొదటిజాతివారి దుత్తమజన్మ. రెండవతెగ

---

‡ నహిజ్ఞానేనసదృశం పవిత్ర మిహవిద్యతే।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మనివిన్దతి॥
(శ్రీమద్భగవద్గీత - అధ్యాయం ౪ శ్లో. 38.)

* స్త్రీజన్మయనునది గతసంవత్సరము గృహలక్ష్మిసంచికలో ప్రచురింపబడియున్నది.

† 'పురుషఏవేదగుంసర్వం'
పుణ్యముచేసి పురుష పుట్టుకయును, పాపముచేసి పతితులుగను జన్మింతురని చెప్పుదురు.

వారి విషయము శోచనీయమైనది. కారణమేమనగా ఆడుజన్మ మెత్తుటకంటె చచ్చుటమేలని స్త్రీలే చెప్పుసంగతి ఇప్పటికైనను అందఱికి తేటఁదెల్లము కాకపోలేదు. గడచిన జన్మయందు వారెట్టి దుష్కర్మ నాచరించుచుండిరో గాని స్త్రీయై భూమిపై బడినది మొదలు, మఱల మృతులగువఱకు కష్టములనే నెక్కుడు పాల్గొందురు. ప్రప్రథమమున నొకావిడకు ఆడశిశువు నుత్పత్తిజెందిన వెంటనే యిరుగుపొరుగువారందరు "పుట్టినదమ్మా! ఆడదేపుట్టినదీ; ప్రాణము వేసారుచున్నది! కట్నాలుకానుకలిచ్చి ఒక అన్యుచేతిలోపెట్టి, పెట్టింది మొదలుకొని వారినాశ్రయించి, చిన్నమాటలు, పెద్దమాటలు పడుతుండాలి. ఇప్పుడు దీనికి కానుపు రాకుండావుండి, యీపిల్ల పుట్టకుండావున్న...నిజముగ ఆడుపిల్ల పుట్టుటపాపమే!" అని ఎవరికిఁదోచినట్లు వారు నిష్ఠురోక్తులను బలుక ప్రారంభింతురు. ఆపిల్లపెరిగి పెద్దదై ఐదారువత్సరముల ప్రాయముగలదైనప్పటినుండి, నగలు, నాణెములు నిమిత్తమో, పదిపదకొండేండ్ల యీడువచ్చినమీఁదట వరాన్వేషణార్థమైయో తల్లిదండ్రుల నిద్రాహారములులేకుండ నిడుములపాలుఁజేసినవారగుదురు. వివాహానంతరము వారిజీవనములు బహుకష్టతమమైనవనిఁజెప్పందగు. దేహమునకు స్వేచ్ఛ, శుభ్రత, మనశ్శాంతి, సుఖము, మొదలగునవి ఉండనేవుండవని చెప్పవచ్చును. ఇందు కుదాహరణములు ముఖ్యముగ వారికుండు చతుర్విధావస్థలే. రజస్వలావస్థ, బహిష్ఠావస్థ, గర్భిణ్యావస్థ, ప్రసవావస్థ. బాల్యవివాహములచే నైననేమి, మఱిదేనివలననైననేమి చిన్నతనములోనే బిడ్డలనుగని, వారినిపోషించుటెరుగక వారకాలమరణముఁజెందుటచే, వారికై జింతిలుచు, మనస్సున కాందోళనలుగలిగి దేహమునకు నిజమైన సుఖమనునదెట్టిదో కనుగొనలేకున్నారు. దీనికితోడు వారిని వైధవ్యమావరించుట, దానివలన వారికిసంభవించు అమర్యాద, కష్టముఁ మరింతజాలికరము. వైధవ్యమాడువారికి శాపమువంటిది. అదెట్టి పాపమోగాని భర్త చనిపోయినదిమొదలు, వారిముఖమైనను చూడదగినదికాదని ఎప్పుడైన వారు తమకు తటస్థించినపుడు "విధవ" యని నీచముగను, కడు కఠి

నముగను పలుకుదురు.ఇదియేకాదు. వారికింక అగౌరవము,అనాదరణ గూడ చేయుదురు. సంఘబహిష్కృతులుగ గావింతురు. కడుపు కన్నమైనను తిన్నగ పెట్టరు. చిన్నతనమునుండి కడుప్రేమతో, శ్రద్ధతో నూనెరాచి పెంచినట్టి శిరోజములను (హిందూమతాచారముల నవలంబించియు, కాకులవంటి లోకులకు వెరచియు) తీయించి ముసుగువేసి మూలకూర్చుండబెట్టుదురు. అదివరకు నోరైనమెత్తలేనివదినలు, మరదళ్ళు వారింట నీపెనుంచుకొనవలెనన్నను, లేకపోయినను రాపాడుచుందురు. అందుకనే యీదురవస్థపడలేక మనపూర్వులు కొందరు "సతి" యను పద్ధతినాచరించి, భర్తచనిపోగానే వాని చితిపై, భార్యగూడ పరుండి ప్రాణత్యాగము చేసికొనెడిదట. కాని యిప్పుడీ యాచారము, నవీననాగరికతకు ప్రతికూలమని భావింపబడి, తొలగింపబడినది. ఇంతియగాక స్త్రీకి చిన్నతనమున మాతాపితరుల నిర్లక్ష్యము చేతను, కాపురమున కరిగినది మొదలైహికసుఖము కొరకును "నామొగుడని, నాపిల్లలని" మురిసిపడి మంచిచెడ్డల విచక్షణచేసి తనయొక్క జన్మసార్థక్యతనొందు తెరంగు కనుంగొను జ్ఞానముఃబడయు విద్యాగంధము లేక మూఢవనితలై, కామక్రోధమదమాత్సర్యములను వాహినులందు మునిగి అంధులగుచుండిరి. అట్టివారిదుస్థితి యిప్పటికైనను ప్రజలెవ్వరును ఇంతనాగరికత ప్రబలినను కొంతవరకైనను "విద్య"యను తారకోపదేశంబు చేయించు కించుక పోగొట్టుటకు తగుయత్నములు చేయకుండుట చాల యాశ్చర్యకరముగ తోచుచున్నది.

---

# 6. ప్రస్తుతకాలపుస్త్రీ*లు

## స్త్రీ సంఘమునకు సందేశములు

పురుషులపై స్త్రీల ప్రభుత్వము - సుభద్ర గుణశీలములు - పెద్దవిధవల నూతనసంఘము - అద్దాని వికృతచర్యలు - స్త్రీల అమానుషమగునట్టియు - సాహసమగునట్టియు చిత్రకృత్యములు - బాల వితంతువుల బాములు - గృహస్థాశ్రమమున స్త్రీపురుషుల సంబంధ బాంధవ్యములు - విధులు - స్త్రీ "అర్ధాంగి"యనుటకు భారతసందేశము - పతిపై సతి నగ్రస్థానముకోరగూడదనుట - స్త్రీలు సనాతన ధర్మ విరుద్ధముగ నాచరింపకూడదనియు, పురుషులను తాము సహధర్మచారిణులుగ నెంచికొనవలెననియు ప్రశంసించుట - ప్రతికూల దాంపత్యపు కష్టనష్టములు - (వేమనసందేశముతో) పతిభక్తి - అద్దాని ప్రశస్తి - పతివ్రతాశిరోమణుల ప్రభావము - ఉపవాస విషయమున స్త్రీల దురాచారము - ఉపవాసోపయోగమును గుఱించి గాంధిమహాత్ముని సందేశము.

ఈదేశపు ప్రస్తుతపరిస్థితులను పరిశీలించినచో "స్త్రీదేశ మనందగు". కారణము పురుషులందరు యిక్కడ స్త్రీల తీక్ష్ణకిరణములచే నణగద్రొక్కబడుదుమేమోయనియు, పరదేశముల కరగి దాస్యవృత్తి చేసికొనవలసివచ్చునేమోయనియు లేక పరివ్రాజకత్వమునుబూని అర

---

* "స్త్రీణాం స్వభావతో మాయా" దీనిభావమునుబట్టి స్త్రీలను నమ్మరాదు. అందరినిగాదుసుండీ.

"స్త్రీలకు భూషణము—మానము.
స్త్రీలకు నీచము—భోగము.
స్త్రీలకు శ్రేష్టము...జ్ఞానముచే కలుగు యానందము"

ణ్యముల కరుగవలయునేమోయనియు భయపడ వలసివచ్చుచున్నది. మనసంఘపు స్త్రీలు పురుషులపై జేయు ప్రభుత్వమును గురించి అసహ్యపడి ఆంగ్లేయులిట్లు వ్రాసినను దోషము లేనప్పుడు దోషముమాత్రమేమున్నది? మన యాడువారు ఇతరదేశ స్త్రీల పద్ధతుల శీఘ్రముగ నవలంబించిరిగాని మంచినైతే నేర్వలేదు. "స్త్రీల నడతవలన సిగ్గుపోయె" కనుక సిగ్గుదెచ్చుకొని సరిగయుండి ప్రపంచౌన్నత్యతకు తోడ్పడరాదా గృహకల్లోలములు లేకుండ శాంతి నెలకొల్ప? ఏమి అసామర్థ్యులా! అబలలా! అటులైన అన్నివిషయములు వారికేల కావలయును! ఇదియేమని ప్రశ్నించిన, ఆకలిగొన్న క్రూరజంతువులవలె ప్రవర్తించుదురు. అదేమివిచిత్రమోకాని "నాతికి మానంబు తోడవు" అనునది మైమఱచి స్త్రీలు సంచరించుచుండిరి.

ఇక స్త్రీలకొక దురలవాటు గలదు. ఎల్లప్పుడును ముక్కుమూసికొని జపతపములనుజేస్తేనో యేదియోవిధమున, డబ్బు వదల్చికొనుటకు మొగుళ్ళనువేపుకుదిని, చాటుగనో మాటుగనో దాగుచేసిన పైకముతో, ఉపదేశములనుజెప్పుచు లౌకిక సభాధ్యక్షులనందగు బోడినందులఖోలు కలలతో, సదాభోగ భోజనములం దాసక్తితో పైకిమాత్రమేదో మంత్రోచ్చారణ సలుపుచున్నట్లు, లింగార్చనలను వాటిని చేయుచు కాలము బుచ్చెడివారి నింటజేర్చి వారియొద్దనుండి తత్వరహస్యములనెడి పరరహస్యములను స్వీకరించుచుందురు.

---

‡ 'I suppose, it is well known that in the sphere of the home the rule of the woman is paramount. I doubt if the Hindu-husband very often expresses any opinion as to the food he would like to eat or anything of the kind, for he takes what he is given and generally does what he is told to do in the home.' **Earnest Wood.**

Mr. Rama (author) thinks that it is quite unworthy of both the sexes. Let not women any longer be addicted to the vice of reigning over their husbands, but keep up the prestige and selfrespect through observance of the Laws of Pathivrathya Dharma'

మనతల్లి (సుభద్ర) మాత్ర మిటువంటి పటాటోప శిరోమణి గాదు. యామెపద్ధతి "ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?" యను లోకోక్తి కనుగుణమై వర్తిల్లెడిది. దీనికి తోడాస్త్రీ పుణ్యస్త్రీ† గనుక యెక్కువగ పతిపై భక్తితోనుండెడిది. భర్త వూరిలోలేని సమయములో తలదువ్వుకొనుటకుగాని, కూరవండుకొనుటకుగాని, క్రొత్తబట్ట కట్టుకొనుటకుగాని వెఱచి నీతికిక్కట్టువడి ప్రవర్తించెనిదాతల్లి! ఆహా కలికాలపు మహిమామెయందు రవంతైన కనుపడదు.

స్త్రీలలో "విధవవారు" అను ప్రత్యేకసంఘమొకటి స్థాపన్నైనది పెద్దవయనువారిలో. అది సరియైన నియమములమీద సాగింపబడుచున్న బక్షమునయెట్టి ఆక్షేపణయులేదు. కాని దానికిభిన్నముగ జరుగుచున్నప్పుడేమనవలయును? వారు చాటుగ కామోద్రేకమునణచుకొనుటకు తెరువులు జూచుకొని, ఒకరుకాకనేకమంది §పరపురుషుల వెంబడి దిరుగవచ్చునుగాని రెండవమారు వివాహమాడి ఒక పురుషునితో నియామకముగ కట్టుపడియుండుట దప్పా? తములములను వేసికొనవచ్చును. కాలానుగుణముగ లేనిపోని స్వలాభకరమగు సూత్రములచే విధవారైనవారు పైకెంతో యాచారవ్యవహారములతో మిట్టిపడునట్లగు పడుచు రాత్రిసమయములందు నవీన సువాసినీకళల వాంఛలు పవము దీరక, టోపా మొదలగు జుట్టుపెట్టుకొని, చీరెలు రెవికలు ధరించి

† "తనయునిని పరదేశికి
వెనిమిటికిని నొక్కరీతి భోజన మిడయా
వనితను పుణ్యాంగనయని
ఘనులందురు కుందవరపు కవిచౌడప్పా!"

"ఏభంగిన్ భుజియించునో పతిమ్మంచె భంగిరంజింతునో
యేభంగిన్ గులకీర్తి వాగలుగునో యేభంగివర్తింతునో
యేభంగిన్ మతిరాక యుండగలదో యేణాక్షులందంచు నా
యాభంగిన్ మతియించుచుండు దగుఁ బుణ్యస్త్రీకి నెక్కాలమున్."
(గృహలక్ష్మి సంచికనుండి.)

§ "పరపురుషగమనంబు ప్రత్యక్షనరకంబు"—వేమన.

రమించుచుండుటయు, తిరుగ నూతపెట్టినయన్నము దోషాపహారమని రాత్రులందును, మఱుసటినాడును, పులిహారల మెక్కుచు మడితో తీసి పెట్టినవని క్రిందటి దినపు బిండివంటల బీల్చివైచుచు ఎవరైన చూచినప్పుడు లోకమున లేని నూతనపద్ధతుల సహా తామవలంబించి నట్లు నటించుబోడుల నేమిచేసిన మాకోటివారి కసిదీఱును? చెప్పున దొకటిఁ చేయునదొకటి. చెప్పునది చేఁబోలు- పోవునది పొన్నూరు. వినునవి విష్ణుకథలు, దూరునవి దొమ్మరగుడిశెలు ఇలాంటి పటాటోప వ్యవహారములేవియు శాస్త్రములలో క్రొత్తగా కనిపెట్టబడిన యంత్ర సహాయమున వెదకినను గానబడవుగాబోలు. ముందరి జుట్టుసంగతి, యువతుల గూడకట్టుసంగతి, జడలు ముడులు వేసికొన్న తెఱంగును, శోభనములలోనే గర్భవతులైరను వృత్తాంతమును సదా నర్మాలక్షేప ములకు పనికివచ్చు విషయములు మాత్రము సవిస్తరముగ పెద్దయక్షర ములతో లిఖించబడినవి! ఈ కాలపు బెద్దవిధవలలో కొందఱికక్క రలేని విషయములు లోకమున లేనేలేవు. సోదరీమణులైనవారు జేయు అక్రమకృత్యము లిట్టివని జెప్పనలవియా? గృహములం దల్లకల్లోలము లను వైషమ్యములను బుట్టించుదురు. చాటుగ నింటనున్న వస్తువుల నమ్మివేయుదురు. సరిపడనివారిని మందులుపెట్టి చంపివేయుదురు. చేసీ చేసే కాపురములను చెల్లాచెదరగావింతురు, పక్షపాతబుద్ధులతో మెల గుచుందురు. వారి కెప్పుడును పరదూషణే. పరుల వృత్తాంతములే మోక్షదాయకములా అన్నట్లు అనుక్షణము స్మరణజేయుచుందురు. విద్యావాసనలే కవివేకులై పామరితనముగ మనదేశపు కట్టుబాట్లకు పైకిమాత్రము ప్రవర్తించు విధవవారు కఠినస్వభావముతో భర్తలు పోయినవారిని పట్టుపట్టి అంద వికారిణులుగ గావించుటకుగాను తలలు గుండ్లుచేయించుటచే వారాకోపముతో "అత్తమీదకోపము దుత్త మీద" అన్నట్లు మొగవారికిని, ఆడువారికిని, వారికంటె చిన్నవారై నను సరే జుట్లు సొగసులు ఎందులకని హృదయమందు కసిచేతను, ఓర్వలేని తనముచేతను ఎప్పుడును ఆచారమను పేరటికి కస్సుబుస్సులు అక్కరలేని సందర్భములలో సహితము కల్పించుకొని, తుదకు కొన్ని

సందర్భములు ప్రవహారణ సంస్కారములతోను, పెక్కులు జీవాట్ల తోను ముగియుచుండును "తలలు బోడైన తలపులు బోడులా"? దీని కంతయు కారణ మెవరు? బెద్దలును, తల్లిదండ్రులును వితంతు వివాహ బహిష్కరణమును. ఇచట వితంతు వివాహము లాచరింపకుండు టెంత యధర్మమో నిరూపించెదను. ముప్పది ముప్పదైదు వర్షముల ఈడుగల దంపతులకు పదమూడు పదునాల్గు వర్షముల బాలికలుండి వారు పిన్న నాటనే భర్తలను గోల్పోయిరనుకొనుడు. ఇక వారి కాశమ్మ బోశమ్మ లు, వారు వీరు పాపమని పెదవులు విరుచుదురే కాని మఱల నుద్వాహముచేయ ప్రోత్సహించక వారికర్మమునకు వారినే బాధ్యులుగ జేయుదురు. ఆ బాలిక తల్లిదండ్రులు తను గర్భవాసమున బుట్టిన చిన్నదాని కిట్టి యవస్థ సంభవించినదని వారు భోగించుట మానిరా? మానెదరా? లేదు లేదు. అంత పెద్దవారై రసికాక్షలంపటలో చాలవరకు వాంఛలుడిగినవారే యిట్లు మనోనిగ్రహ మొనర్చలేని సందర్భమున ప్రపంచమండలి సుఖమెట్టిదో నెఱుంగని కోమలమైన యబలనా నదుపు బెట్టుట వెఱ్ఱికుక్కలవలె! బెట్టినను వీలగునా! అటుల ఎంతకాలము కట్ట ‡ ములలో పెట్టగలుగుదురు? కనుక వారు పరపురుషప్రియులగుట యం దేమి దోషముగలదు! దోషమనుకొనువారును, వారిఆరోగ్య మును కాపాడదలచికొనినవారును, చిరాయువులుగ చేయదలచినను, వారికి వివాహములు మరల తప్పకజేయువలెనుసుండీ. ఇది ప్రస్తుత మతి శీఘ్రములో దేల్చవలసిన సమస్య. "Procrastination is the thief of

---

'Passion is like the mountain stream. It refuses to be enclosed in the place of its birth; it must seek an outlet.'

Dr. Rabindranath Tagore.

‡ 'పోతుటీగనైన చేరరాకుండ పట్టగలుగుదురేమోగాని దర్శనస్పర్శన సంభాషణాద్యష్టవిధరతులలో వీరాపగలిగిన దొక్కటియే. గర్భాదానము చేయుచుండుటయే. పండితులు కన్యకు రజస్వలయైన వెంటనే గర్భాదానము చేయవలయునని బోధించుచున్నారు. కాని యీ సూత్రమును పాపము వితంతువులకు బోధించుట కాలంగము చెప్పదగును!"

time" కనుక ఆలస్య మమృతంవిషం. దీనికి స్త్రీపురుషులందరేకీభవించి కృషిచేయవలెను. లేనిచో కార్యసాధన బహుదుర్లభము. గృహస్థాశ్రమమున స్త్రీపురుషుల సంబంధబాంధవ్యములు, విధులు, ఒకరిపై నొకరాధారపడుట, నిత్యకర్మానుష్ఠానములు, ప్రేమ, శి*శు సంరక్షణ, యిత్యాది విషయములు ఈ క్రిందవిధమున జెప్పబడినవి.

పూర్వము మన పెద్దలు స్త్రీ పురుషునికి అర్ధాంగియని జెప్పిరి. శంకరుని అర్ధనారీశ్వరునిగా అభివర్ణించిరి. వీనినిబట్టి స్త్రీనివారు పురుషునితో సమానురాలినిగాచూచుచుండిరని తెలియగలదు. కలియుగమున పదివేలేడులు చన నెల్లరు స్త్రీ పరాధీనులై స్త్రీలు గృహమున కధిపతులుగను, పురుషులు స్త్రీలకు భృత్యమాత్రులుగను నుందురని యున్నదట! దీనినసత్యము జేయుడు. అకార్యకరణములకులోనై గృహకార్యములను నిర్వర్తింపక స్వైరిణులై పురుషుల గణింపక, వారిని కడు నిడుములపాలగునట్లుజేసి, సంసారము నరకప్రాయముగదోచునట్లొనరించి జీవితము దుఃఖ భూయిష్టముగ జేయకూడదు. నెంతస్వాతంత్ర్యమునొందినను, స్త్రీలు దానినిదుర్వినియోగముజేసి సనాతన ధర్మవిరుద్ధముగ సంచరించరాదు. †పాతి

---

* Children are a great, but none the less a delightful responsibility.'

" There is no justification for bringing poor little children into the world whom you cannot keep decently in reasonable comfort and not too precari-ously. Let them grow up in Sunshine of love, if their childhood is blest with the genial warmth of affection, they will better endure the cold of life. Mathew Arnold"

† 'అనుకూల్యమైన యంగనగలిగిన నరికి నరికి పరము సౌఖ్యమును'
'ఆలు మగని మాట కడ్డంబు వచ్చెనా, యాలుగాదది మరగాలుగాని యట్టి యాలువిడచి యడవినుండుటమేలు"
"మాటవినని యాలుమగనికి మృత్యువు" (వేమన.)

ప్రత్యేకధర్మములను నీతిని విడనాడరాదు. పురుషులకు తాము సహధర్మచారిణులుగ నెంచికొనుచు ధర్మబద్ధులై వ్యవహరించవలెను.

ఇక స్త్రీలు గమనించవలసిన ముఖ్యాంశమగు "పతిభక్తి"‡ని ప్రశంసించెద.

పతిని విడువరాదు, పదివేలకైనను, పెట్టి జెప్పరాదు పేదకైన,
పతినిదిట్టరాదు, సతిరూపవతియైన.

స్త్రీలు పుణ్యపదవికి పోవలెనన్నచో పాతివ్రత్యమహిమచేతనే పోగలుగుదురు. అందుచేత నింతి పతికి భక్తి నెంతనవచ్చునా యన్నారు పెద్దలు."విద్యావిహీనః పశుః" గావున స్త్రీలు భర్తలనెన్ను కొనుటలో చంద్రవదనవలె జాగ్రతదీసికొని, విద్యగడించిన వానినే బతిగా బడయవలయును. విద్యలేనివరుండు నవమన్మథుడైనను పశు తుల్యుడు గావున వానిని కోరకుడు. భర్తనెన్నుకొన్నది మొదలాతడే తనయావజ్జీవమని సంకల్పించుకొనవలసిన విధి స్త్రీలది. మీరు వారికి క్రింద జెప్పబడినట్లు సుగుణములుగలిగిన * భార్యలు గండు. నిరంతర పతిసేవయే ముక్తిసాధనమని గుర్తింపుడు.

---

‡ "తల్లియుం దండ్రియు స్మృతియు దైవసమానులు, పిరిపట్లన వల్లడ భక్తిగల్గి చరియించుము............"

* 'A wife is *half the man*, his *truest friend*
A loving wife is a perpetual spring
Of virtue, pleasure, wealth; a faithful wife
Is his *best aid in seeking Heavenly Bliss*;
A sweetly-speaking wife is *a companion*
*In solitude*; *a father in advice*;
*A mother in the seasons of distress*
A rest in passing through life's wilderness."

అట్టిదానినే ఆవశ్యముగ పరిశీలింపవలసినది. పతిభక్తికి మించినది సతికిలేదు. పతిభక్తియే సతికి మోక్షసామ్రాజ్యము. పతియే దైవమనియు, పరబ్రహ్మస్వరూపమనియు, సద్గతియనియు దలచుచు, మనోవాక్కాయకర్మల నతని సేవించుడు. అట్లుగావించుటే పరమభాగవతసారముగా మదినెంచుకొనుడు. ఈవిధమయిన పాతివ్రత్య*ధర్మములు నాచరించుటే సుజనసమ్మతము. మఱియు దానివలన జాల ప్రభావంబు గలదు. అదెట్లనగా, భర్త యనుగ్రహముగల భామలకెందును, ఎట్టియసాధ్యంబు గనుచు లేవు. కాన ఎన్నికష్టములు కలిగినప్పటికిని, సావిత్రివలె నాథునిపదంబు లేమరక చిత్తమున నుంచుకొని సర్వదా భజింపుడు. అతని మనంబు సదానందంబుతో రంజిలునట్లు జేయుచుం బ్రొద్దుపుచ్చుట పతివ్రతాలక్షణమై యున్నది.

నాతికి పతియేగతి. సతికిపతిలేకపోయిన సద్గతి యెట్లు సంభవించును? కనుక స్త్రీలకు భర్తప్రాణములకంటె తీపియగువస్తు వేదియునులేదు. సాధ్వీమణులందఱు భర్త పదారవిందములుదక్క తదితరములోల్ల కూడదు. పాతివ్రత్యశీలమే భావిపరమూనధిగనెంచుకుని పరమపతివ్రతలనిపించుకొనుట కెల్లింపుడు. దీనిని గమనించుటకు స్త్రీయొక్క ధర్మమెక్కుపకాల మత్తవారింట (మగనితో†) నుండుటయే. పురుషులిడుములుపడునప్పుడు దగ్గరనుండిసుపచారము లాచరించవలసినవారలు భార్యలే. భర్తనామమే భార్యకు భగవంతునిధ్యానించు జపమంత్రము.

* ఆ పాతివ్రత్యమనునది పూర్వపుణ్యాలభ్యము. కొందఱు చెప్పినను దానికి బాహ్యకారణ మనుకూల వధూవర సంఘటనమని అనుకొనకతప్పదు. అట్టిసంఘటనమే ఉత్తమ వివాహము. ఆ యుత్తమ వివాహమే సంసారమహావృక్షమున కనుకూలబీజము! ఇది సర్దుష్టమయినగాని యీవృక్షము చిరకాలస్థాయిగ్గు శాఖలచేతను, బూవులచేతను, కాయలచేతను బెంపారనేరదు. కావున నీ విషయమున తల్లిదండ్రులు కడు జాగరూకతతో నుండదగును.

(స్త్రీజన కల్పవల్లినుండి.)

† "ఎట్టి సాధ్వులకున్న నంబుట్టినింట బెద్దకాలముంట దగదు"

(భారతము)

“మగని చరణారవిందములను హృదయమున నిల్పి నిర్మలమతియై శాంతశమదమాది సద్గుణంబులంగూడి మహాత్ముడగు భర్తచే పతివ్రతాలక్షణముల శ్రవణానందముగ వినుచు, పతికిజేయు యుపచారకర్మమువలన కలిగినట్టిఫలమును పొందుచు, మరొండెద్దియును, మదిని గోరక, భర్తృప్రీత్యర్థమై, నిష్కామియై, యెవతెచరించునో, అట్టి స్త్రీరత్నము మహాద్యష్టసిద్ధులనుమించి భగవంతులం దలవన్ని భవిష్యజ్జీవితమునేగాక, స్వర్గలోకద్వారమును గూడ దెరువగలదు. ఇక చుట్టములు దొంగలు సుతులు ఋణస్థులు. సతీపతులు సంసారకారణభూతములు. ధనమస్థిరము. దేహములతి చలనములు. జీవము క్షణభంగురము ఇతరులు కార్యార్థులు. కావున నిహలోకసంబంధమున, నొక్క పతినే సేవించుట పరమ పతివ్రతా లక్షణలక్షితము”. చతుర్విధ పురుషార్థములలో మోక్షము ప్రధానము. అట్టిదానికి స్త్రీలకు నాథుని సేవయే పరమావధి. మార్గదర్శిని. కైవల్యపదవి ముంగొంగు బంగారమగును. యేయువతి భర్తసరసీరుహము లేమరకభజింపుచున్నదో ఆయమ త్రిలోకముల జయింపగల్గుచున్నది. గాన “పతిభక్తి’ యే “నిర్మలానురక్తి” యని యనేకపతివ్రతల ప్రభావం బుగ్గడించుచున్నది. ఈవిధమున “పతిభక్తి” మహిమంబు లనంతములు. మర్యాదయు మెండు. గావున యో భాగ్యసోదరీమణులారా మీరు పతివ్రతాశిరోమణులై, లోకములో సతికదగిన పతియును, పతికిదగిన సతియును దొరకుట దుర్లభమనుదాని నబద్ధమని నిర్ధారణజేసి, దేశోద్ధారణకు బాటుపడ వేడుకొనుచున్నాను.

ఇంకొక దురలవాటు గలదు మనదేశీయులకు. ముఖ్యముగ స్త్రీజాతికి. అది ఉపవాసములకు† సంబంధించినది. “దృష్టిశివుడుమీద,

---

† “ఉపవాసము మనోకాయములరెంటిని పరిశుద్ధముశేయును..... మనము దశమినాడు గాక, ఏకాదశిరోజు మాత్రమేల యుపవసించవలెనో నేను జెప్పలేను. కాని, పక్షమునకొక రోజైన నుపవాసముండుట చాలమంచిది. ఉపవాసమువలన కాయ మనోశుద్ధులు రెండును సమకూడును”—మహాత్మా గాంధీ.

చిత్రం చెప్పాలుమీఁద" అన్నట్లు ఆత్మారాముని బాధపెట్టి, బల్లిని చంపి పిల్లికిపెట్టిన చందమున ఉపవాసములనుచు, అట్టిదినములలో రుచికరమగు పదార్థ విమర్శనలు జేయుచు ఎప్పుడు ప్రొద్దుకుంకునాయనియు, తెల్లవారునాయనియు వేచియుండి తుదకసలు భగవంతునిపై భక్తి శ్రద్ధ లిసుమంతయులేక పొట్టలు పోఁడుచుకుందురు ఉప*వాసములు చేయనివారయ్యో అని మనస్సంతయు దేవునిపై బఱపుచు ముక్తిని జెందుదురు.

---

# 7. హిందూ వివాహాదులు.

చిన్నతనమందు తల్లి సర్వస్వముగనుండుట - స్తన్యపానలాభములు - ఈకాలపు యువతుల శిశుసంరక్షణావిధానము - చిన్నతనమందు తల్లుల వెంబడి కాలము బుచ్చునపుడు పిల్లల మనోల్లాసము - సుభద్రతో రామునకు పెండ్లి కలుగుట - పడవ ప్రయాణముల పసందు - వివాహవిశేషములు - సుభద్ర మరణానంతరము రాముని

---

* పూర్వమొక యూరిలో నిరువురు బ్రాహ్మణసోదరులు గలరట. ఇందొకాయ నెప్పుడును దేవళమునకరిగి దేవతాసంబంధమగు పనులనుజేయువాడు. రెండవ బ్రాహ్మణుడనవరతము వేశ్యాలోలుఁడై దానియింటనేయుండి దానికి పరిచర్యజేయువాడు. దైవకైంకర్యము లాచరించువానికి చిత్తమంతయు తన సోదరుడేదో గొప్పసుఖమనుభవించుచున్నాఁడనియు మరియేమేమో వేశ్యాసంబంధ పాలోచనలు జేయుచుండువాడు. కాని యీ వేశ్యాలోలుడెప్పుడును విచారగ్రస్తుడై సంచరించువాడట. అయ్యో నేనిట్టి పాపకార్యములకు దూరపడనైతినే, మాసోదరునివలె సత్కర్మాచరణ నవలంబించి పరమాత్మసేవజేసి మోక్షమార్గమునకు బ్రయత్నపడకుంటినే యని పరితపించుచు పశ్చాత్తాప పడుచుండువాడట. తుదకు భగవంతుఁడు వీరిమనోహృదయముల వీక్షించి, వేశ్యసేవ జేయుచున్నను యీ బ్రాహ్మణునకే ముక్తినొసంగి, రెండవవానిని తనసేవజేయుచున్నను అది మనఃపూర్వకముగను త్రికరణ శుద్ధిగను లేని హేతువుచే నధోగతిని బడద్రొబ్బెను.

దుఃఖము-యనుభవములు - గృహస్థితి - పున్నమదేవి తనఘనసుగుణ రాసిచే సుప్రశస్తమగు జీవితము నీతిదాయకమగునట్లు గడిపి మానవ కోటి మనంబుల రంజిలచేయుట - తులసి మహాత్మ్యము (ప్రౌఢకవి మల్లన సందేశముతో.)

చిన్నతనమందు స్తన్యపానము లభించుట యొక సుకృతము. అట్టి సుభాగ్యమందఱికి లభించునా? తల్లి పాలులేక నేగదా ప్రస్తుతకాలపు యువతీయువకు లందఱునిస్సారులై నిర్బలులవలె యెట్టి చిన్నిపని యైన జేయ సాహసింప నొల్లక నసమర్థులై బలిష్ఠులమని మనోగర్వము చేనైన విఱ్ఱవీగుటకు వీలులేక, ప్రపంచక సమస్యల నొక్కదానినైన నెదుర్కొనలేక వాటిని జూచి విసికి వేసారుచుండిరి! ఇదంతయు అంగడి పాలమహిమ. ఇప్పుడిప్పుడు కొందఱు స్త్రీలు నవనాగరికతాదేవి తమనే యావహించిన చందమున, సతులతోగూడి విహరించుట, రతి సుఖముల ననుభవించుటందెట్టి సుకుమారమును కనుగొనకపోయినను మందులు పుచ్చికొనియును సార్థకపడక తుదకు గర్భిణులై పిన్నవయసున బిడ్డలను గన్నప్పుడు సిగ్గుపడి తమయొద్ద పాలున్నను, బిడ్డల కిచ్చుటభావ్యమువయు తమయౌవనసౌష్ఠవమునకును, బలమునకును, సౌందర్యమునకును భంగము వాటిల్లునని భీతిచే వారిని[బిడ్డల] చేతులార దాదులకో, జంతుజాలములకో, డబ్బాపాలకో నప్పగించి నిర్బలులగావించి వారి జీవితములను వ్యర్థభంగురములుగను, దుఃఖభాజనములుగను జేయువారి కెన్నడైనం జేటువాటిల్లినమాత్ర మేమిలోపము? దేశమునకు ద్రోహముజేయునప్పు డెట్టివారిని నప్పగించుటలో? కొందఱు స్త్రీలు, బిడ్డలు బలాత్కారముగ పాలుత్రాగుదురని తమచనుమొనలకు కుంకుడురసము రాచి, పాలుచేదుగనుండునుగనుక త్రాగకూడదని పిల్లలను బెదురుపెట్టుచుందురు. ఇట్టివారా నిజమైన తల్లులన్నచో! ఈలోపమెవరిదందురు? తల్లులదే! కారణమేమన, వారు క్రమముగ సర్వావయవ సంపూర్ణ వికసితులై యుక్తవయస్సునందు కనుక సంసార సుఖమును మితిమీఱక బాల్గొనుచు భోగభోజనాద్యనేకమగు నియమముల నతినిష్ఠగ నాచరించిన పక్షమున ఉదరములకు స్థానబలి మెందుల

ఉండదు స్థనములందు? అప్పుడు బిడ్డలకు బాలకై కలువేల వచ్చును? ఇక పసికూనలు పండలగుట కవకాశమేమున్నదాయుర్వృద్ధి కసమానమైన శక్తిగల అమ్మరొమ్ము గుడిచినపుడు?

చిన్నవారికి తల్లులవెంబడి పెండ్లిండ్లకు బోవు టెంతో మనసుకుత్సాహకరమగు విషయము. అట్టివి రాముడెన్నియో జేయకున్నను ఆ ఆనంద మనలెటుగని యసూయకుడు గాడు. కారణమప్పు డతని మనస్సొక నిర్మలకాసారమే. శరత్కాల వెన్నెలదినపాకాశమే! శాంతి భవనమే. సంతోషమునకు సముద్రమే. ఆటకారామమే. ఉత్సాహ పూరేగింపుల కునికిపట్టే. నిదానమునకు నివురుగప్పిన నిప్పే. ముద్దులకు మూర్తే. మన సుభద్ర కప్పు డాతనిపై (రామునిపై) యున్న ప్రేమ మీరూహించినగాని నేజెప్పినగాని యసంపూర్తి యనుకొనవలెను. అందుచేత అనుమానముండకూడదు. అప్పుడే ఆచిన్నతన మెటుపోయినదో! సంతోష మెటుపోయెనో! పెండ్లిండ్లకు వెళ్లునపు డన్ని రకము లనుభవములను బడిసినాడు రాముడు. పడవప్రయాణములు పసందుగానుండును. అపసందుకు నగకు మెటుగుబెట్టినట్లు, వాటిని (పడవలను) నడుపువారు వివిధకళల నీనుచు "గంగమ్మ తల్లికి సెంగల్వ పూదండ', ఓడెల్లిపోతుంది, మారాములవారి ఓడెల్లిపోతుంది - ఐలాసా అనుచు పాడుపాట లరటివండ్లారగించినట్లోడలోని వారినందరి నానందాంబుధియందు ముంచును. కాని ప్రయాణికులుమాత్రము, యీయంబుధిలో మునిగియుండి ఆయంబుధి సంగతి మైమఱచి యుంటుటచే మాయావిగ్రహుడు, రెండుసాగరములొకచోట కలసియున్నప్పుడు మూడవది లేకున్న బాగుండదని విచార సాగర మను మూడవది అజాగ్రతగనున్న బిల్లల లోతు నీటబడవైచి ప్రాణము లపహరించి, పెద్దలను దుఃఖమున ముంచి యివ్విధమున త్రివేణి సాగర సంగమ మొకదానిని కల్పించి, యిందు మూడవదాని మూలమున కొంతవడికి, విరక్తికల్పించి, భగవచ్చింతన జేయునటుల జేసి దాని పుణ్యప్రభావమును జాటును భక్త్యాశ్చర్య శృంగారాది రసములు మిళితమై యుండగ రాధాకృష్ణుల చందమున!

# కన్నతల్లి

పడవలపై మాత్రమే గాదు హిందూసంఘమువారు పెండ్లిండ్లకు పోవుట పేలిపోతు. రండోలు, తాషా మొదలగు పురాతనవాయిద్యములతోను, పొన్నుస్వామి సన్నాయి, బ్యాండు, గన్ సెట్టు వగయిరా నూతనమేళములు ముందువెనుకల నడచుచు మధ్యలో నన్నెవన్నెల జీరెలును, వివిధపుష్పములు చిత్రింపబడిన గుడ్డలో ప్యారిస్ (Paris) దేశపు నూతన యభిరుచుల ననుసరించి కుట్టబడిన స్తనాలంకారములును ధరించి, కొద్దికొద్ది వయసువ్యత్యాసములతో యెత్తునందుమాత్రము జాతరదేవళ్ల శిరముల పగిదుండి, మధ్య నల్లగ, బండముఖములతో యౌవనము నాకున్నదని తనంతటతాను జెప్పికొనుటకు మెత్తి మెరిపించు రంగులతోను, జిడ్డునూనెలతోను, ఒకవైపున జుట్టు పాయ తేగివచ్చి ముఖపు ముడతలో పడియుండగను తోటక తోటక మనుచుండు తాళము త్రొక్కపడుచు, పేనుకొఱుకుడు తలతో పేకవలె పెత్తందారి బోగముది మధ్యకలలో కొచ్చేదానిమాదిరి కళ్ళకెదురుగ కనపడుచు. ఒంటెద్దు రెండెద్దు బండ్లమీదుగ గూడ బోవుదురు బహు సరదాగా డొంకలలో బోరగిలినప్పుడు "బోబో"యనుచు.

ఇక్కడ పెండ్లిండ్లను గురించించుక ప్రశంసించెద. హైందవ సంఘములో ముఖ్యముగ నాంధ్ర పరగణాలో, ఇతర దేశస్థుల వాటివలె నుండవు పెండ్లి సమాచారములు అంతమాత్రమున యిక్కడన్నియు ఒకవిధమున నుండునని యూహింపవలదు. కొన్ని ఐదుదినములు జరుగును. కొన్నిటి నొకదినములో జరుపుదురు. అప్పుడు సహితము హిందూశాస్త్ర విధ్యుక్తముగ, ప్రక్రియనంతను జరిపినామనుటలోగాని, అవుసరమనుచు, ఖర్జూరాది ఫలములనుగాని, నారికేళములనగాని, తాంబూలాదులనుగాని ముఖ్యముగ ముందు దక్షిణలనుగాని, వస్త్రములనుగాని, తండులాదులనుగాని తీసికొనుచు, పెండ్లికికావలసిన మంత్రకధ నంతను తంత్రకథగచేసి, యిప్పటికాలపు పరీక్షలకు బోవువారికి సహాయపడుచున్న పుస్తకములవలె, క్లుప్తీకరణముగును. మన సంఘపు పెండ్లిండ్లలో చాల చమత్కారములును, శోచనీయమగు హాంశములును గలవు. వాటినన్నిటిని సవరణచేయవలెనుగాని, సటకు కొన

నట్లూరకొనిన, "మొక్కై వంగనిది మ్రానై వంగునా?" అనునట్లుగును. పెండ్లివారొక నూరుమందైతే (బీదవారింటికి తర్లివచ్చుట) † శకటాదుల నెక్కివచ్చి, పల్లెటూరైనచో, వూరిబయటను పత్తనమైన ఒకవీథియందును, దిగుదురు ముందు ఎందులకు? వరాలనాయినలకు పరపూజలు చేసినగాని వధువులు వరించరను నంకచే. అప్పుడు పెండ్లికుమారైవైపు వారు కొందరొచ్చి, కానున్న అల్లుని, అలకల మొలకజూచుట కెంతో మోజుపడుదురు. వాని పదప్రక్షాళనము గావించి పసుపుకుంకుమలచే నలంకరించి క్రొత్తబట్టలను బెట్టుచుండగనే ప్రారంభమయినవి గుసగుసలు. మనవానివైపు వారిలో వస్త్రవిమర్శన.

తరువాత ముహూర్తము, ముహూర్తమునాడు మూలుగు ప్రారంభమగును మూడునాలుగు విషయములకై. పెండ్లికుమారున కిచ్చెదమని జెప్పిన కట్న మనంబడు లంచము, ఆవూరిలో తోటిపెండ్లికొమరున కిచ్చినంత లేదనియు, పట్టువస్త్రములు బరంపురమువి కావనియు, రాత్రిసమయమున (స్థాళీపాకసమయమున) పెండ్లికూతురువారు, పిల్లకు పట్టుమని యేబైయ్యేసి కాసులవి వక వందగట్టి వస్తువులు పెట్టలేదని తెరువాత యేపక్షమువారిలోనో వరుని మేనత్తకొడుకు పినతల్లి కూతురు చెంతనున్న చెలియలతో, కోరికతో, కోరి కోటయ్యాను దర్శించుటకని జెప్పి, ఒకని వెంబడి, లేచిపోయినదనియో లేక

---

† శకటాదుల నెక్కుటలోఁగూడ పెద్దవారగువారును, పూర్వాచార పరాయణులగువారును గొందఱు, దున్నపోతులను గట్టుటచే (ఎద్దులు చిక్కక) వాటిని గట్టిన బండ్లను తా మెక్కఁగూడదని యందధిష్ఠించుటను నిరాకరించుదురు. ఇక పిన్నలగువారు దున్నపుఁద్రోల బండ్లెక్కిన నవి సరిగ లాగవనియును, డొంకలలోఁ గూలవేయు నేమోయనియును, మనమున నూహించి పైకిమాత్రము పెద్దలమాటలనే విషయమునం దిప్పుడుమాత్రము జవదాటనట్లు నటించి, తాము సహితము వాటి నెక్కుట లేదనెదరు. ఇట్లుచేయుట మహిషములను గట్టిన శకటముల నెక్కిన యమధర్మరాజులగుదురను యప్పూహతో వెకవెకలు సల్పుదురు.

వధువు పింతాతమరదలు బహిష్టయి, దగ్గరకొచ్చినదనో, వియ్యంకుని బావమరది పెండ్లాము రొమ్ముమీద బొల్లి ఉన్నదనో ఒంకపెట్టి ఒలుచుకొని తినుచుందురు. ఇక పాణిగ్రహణము, †తలంబ్రాలు. ఆశీర్వచనము. బ్రాహ్మణులకును, బ్రాహ్మణ బ్రువులకును, విధవలకును, సంసారులకును, పండితోత్తము లనంబడుచు, ఆశీర్వచనపు పనసలు మాత్ర మగత్యమున కపస్వరములతో వల్లనవేసిన పామరులకును, బాలురకును, సంభావన. అనంతర వలకలు. పిమ్మట పిండివంటలతో భోజనములు. మన పెండ్లిండ్లలో, ఐదుదినములు, (రెండుపూటలు) ఔపాసనాద్యనుష్టానములు జేయించుదురు కేశవనారాయణయనుట కభిమానపడి ఉచ్చారణే నూతనముగ పరిగణించుపడుచు వారిచేతను, పసివారిచేతను. రెండవదివసమంతవిశేషములు గలదికాదు. మూడవనాడు సదస్యమనునదిజరుగును. ఇదిట్లుండగ ప్రతినిత్యము సాయంసమయమున మేజువాణీ చేసెదరు. ఇది కొన్నిరోజులు కన్యదాత యింటియందును, కొన్నిదినములు పెండ్లివారికిచ్చిన విడిదిలోను, జరుగుటకలదు. ఈ కార్యక్రమ మెక్కువభాగము సరససల్లాపసభ (first sittings) యనవచ్చును. గొంతసేపు మటు కాడవా వధూవరులను తమమధ్య గూర్చుండబెట్టి, ఒకరికొక రానుకొనుచు (ముఖములు వారిచ్చవచ్చినటుల ద్రిప్పికొనుచున్నను) వారి ధోరణిలో వారున్నను, దూరముగ వేంజేసిన పురుషవిగ్రహముల నుత్సాహమునకై వాయిద్యమండలి విద్యాప్రవీణత చాటుట కెత్నింవ అదిమాత్రము 'వీరియందు దోషమున్నను, లేకున్నను, స్వాధీనముతప్పి రాగముపాడుచుండ యింతలో ఆడువారు తమకాలస్యమైనదని, మేళమాపకపోతే వీలులేదని ఒకపడుచు, లక్ష మొగుళ్లనైన వేపుకుదినగల శక్తిసామర్థ్యములుగల గయ్యాళి

† శుభప్రదముగ, శృంగారముగ, వధూవరులొండొరులపై, వ్రతత్వరగా పండె పుగుర్రముల పగిది, తలంబ్రాలు పోసికొనుచుండ, పెండ్లివారు (ఉభయపక్షముల వారు) తర్పణములు జేయుచుందురు. తిట్లతోను, గుసగుసలతోను, మధుపర్కములు మంచివిగావనుచు.

చిన్నది 'మేజువాణీ యాండువారికేనని తెలియక కాదా యెంతజెప్పినను మూర్ఖులవలె వినరైరి వీరు' అనిపురుషులకై, చేతులుమూతులు త్రిప్పుచుండ, వారికి (పురుషులకు) వీరిపై మాత్రమేగాక ఆరాగముపై సహితము విరాగము జనించి లేచిపోయెదరు. అనలుసమయమిది. ఇక ప్రారంభించుదురు. వరుని ఆటలు పట్టించుదురు గొంతెతడవు. అటులనే వధువునుగూడ, మేజువాణీ సభామధ్యమున, ఒక పీటపై, హంసలల్లుట కెత్నింప బకాకారములుదాల్చిన బొమ్మలను జక్కగానల్లితిమనుకొని, తమ బనితనమును జాటుచు యెవరల్లినారనినచో 'యీపెయె' యని ప్రశంసింపబడుటకుగాను దానిని పీటపైన పఱచి దాని సామీప్యమున నధిష్టించునొకతె. దానిపైన, మింగుటకు మెతుకు లేదు. మీసములకు సంపెంగనూనె అన్నట్లిదివఱకుగాని, వివాహానంతరముగాని, తిండికి లోటున్నను, తీర్చినను, తీర్వలేకున్నను, అప్పోసొప్పోదెచ్చికొని తెచ్చిన అత్తరుబుడ్లు పెట్టెలను, సాంబ్రాణీ కడ్డీల గ్లాసులను గంధపుగ్లాసులు వగైరాలను పెట్టుదురు. కరువో కాలమో అని 'సరిగ జరుపుటలేదు నడవళ్ళు' అని అనుచు తెగమెక్కుచు, మేళగాళ్ళు వాయిద్యముల నాపినారుగనుక, అది ఒక పెండ్లియిల్లువలె లేదనుచు తా మూ కొఱతదీర్చెదమని వింతగొలుపు ధ్వనులతో మేజువాణీజేయు దాబా ప్రతిధ్వనించునట్లు సిగ్గులేక ప్రవర్తించుదురు పడతులు గొందఱు. ఇవ్విధముగ సుగంధాది లేపనము లుంచబడిన పీటచుట్టు వేంచేయుదురు మన వేణీ సమాజసభ్యులు. (స్త్రీబృందము) ఈ మేజువాణీ వధువువారలకు ప్రాణసమానముగ నుండును. కారణము మీ రూహింప దగుదురు గదా! క్షణకాలములో, దైవకార్యములందుగాని, అమ్మవారి నోములలోగాని, 'పాడవమ్మా' అని ఎంత బ్రతిమాలి భంగపడినను, 'నాకు రాదమ్మ- అబ్బ- అక్కడ మా బావగారున్నారమ్మ! మావారు కోపపడతారోయ్! (యింటిదగ్గిర తనవారిని తానే కోపపడుచును, కొట్టుచును యున్నను) గొంతు పొంగుపోయినది ..మఱచిపోయినా - యేమిపాటల్లే - సరోజిని బాగాపాడు... శారదపాటే

శ్రావ్యముగాని మాదేముంది! నాకు వీణమీఁదగాని విస్తారము...అను చుండు వారప్పుడుమాత్రము, పెన్నిధిదొరికిన పేదకుండు నుత్సాహమువలె, తమనెవరో చక్కిలిగింత పెట్టుచున్నట్లప్పుడప్పుడు శారీరమునటు నిటుపోకునకుగాజోలు త్రిప్పుచు "బావగారు మీకింతబడాయి యెందుకంఛి" అని అది అనకముందే ముందుపెండ్లికుమార్తె మీద పాడవద్దా, అని సిద్ధముగ వేచియున్న వరుని యప్పగాని, చెల్లెలుగాని, మఱదలు పాటో లేక వదినా నీకిదితగునా? అని అనుచు పాడును. తరువాత తమకిచ్చవచ్చిన పదార్థములతోనే మద్రసోపేతముగ తిండి తినుచు వల్లువంగకున్నను, పెండ్లివారి వడ్డనలపై ఒక్కటందురు. ఇంతలో పుష్పవతియను నొక కోమల చిన్నగా, పెండ్లికుమారుడు తనకు భర్తగ యుండినచో బాగుండుననిఁ దలచికాబోలు, ఆయనకు తానక్కడున్నట్లు దెలియజేసుకొనుటకు "ఏమి పెండ్లికొడుకు బి- ఏ- లు- ఎం- ఏ- లు- అనునదిపాడి కొంతదవ్వు చిరునవ్వులతో వెళ్లవుచ్చుదురు. ఇట్లుచేయుచుండగనే "అబ్బకూర్చునారేమ్రా ... బంతులాడించారా? అని బారెడునోరుజేసి అరచుదానిమాట వినబడగనే, ప్రారంభింతురు చెండ్లాట ఒకొక్కప్పుడు మాత్రము జక్కని పాటలచే. "అష్ట భార్యలతోడ కృష్ణుడు చెండ్లాడెనే! శ్రీరుక్మిణితోడ చెండ్లాట లాడుట కింత సిగ్గాయెనా శ్రీకృష్ణా!" మొదలగువాటచే. అప్పటి ఏమైనదీ మేజువాణి? ఇప్పుడున్నది మంచికథపట్టు. పిల్లచే పిల్లవానికిని పిల్లవానిచే పిల్లకును, గంధముపూయించి, తిలకము దిద్దించి (అదివర కెన్నడును నుదుట తిలకము దిద్దకున్నను) అత్తరు రాయించి తాంబూలములనిప్పించి పన్నీరుచే, వీరుమాత్రమొకరొకరిపై తమ ముఖబింబములు కనుబడకపోవునేమోయని, కొంచెము మాత్రమే జల్లుకొనినను, దగ్గరలోయున్న యువతుల వదనములు వర్షముచే దడువబడినట్లుగా మారి, నేత్రయుగ్మము కనబడక నూతనదంపతుల కించుక నేత్రావధానమున ప్రేమ వెల్లడిజేసికొనుట కవకాశముగల్పించుదురు. ఇత్తెఱంగున ముగియును పై సందర్భములు,

మూడురోజులు గడచి నాల్గవదినమునాడు బూజము బంతియుని

జేయుదురు. అప్పుడు మఱల సరసల్లాపసభ(Second sittings.)ఉండును. బావగారు క్రిందకూర్చొనిన మన్నెపోతారు, బావగారికి దీపారాధన చేసినారా? ఏమొచ్చినదో రాలేదో ఆయనకు వడ్డించారా? ఆయన దీపములో నూనెఉన్నదా? అనాడదివటులకు వలెనే ఊరేగింపు చేయుదురు. ఉపరి మఱియొక క్రొత్తసంగతున్నది మన ఆచారములలో గమనించవలసినది. యెదురుకోలని. అప్పుడు పెండ్లికూతురు నొకపాలకియందును, పెండ్లికుమారుని యొక పాలకియందును ఉంచి రెండువైపుల నుంచి రెండు ఎదురుగావచ్చును. అలకలుండును నలకలచే, మోదకబోవుటచే. అలకలకు డబ్బుతో నలుగు పెట్టినపిమ్మట భోజనసమయమున ఎంగిలిహారతులను వాటితో ఏడుపించుకుఅందురు. ఇక వరసలాడుచు, వంటకములుబెట్టి కొట్టుకొనిన తర్వాత, వెంటనే వధువు నొకాయన యెత్తుకొనవలెనని తనకీజన్మలో వివాహయోగము, స్త్రీమృదుదేహ స్పర్శనాభాగ్యము లేనేలేదని నిశ్చితుడై యున్న బావడొకడీకన్య నవలీలగ నాతురతతో నెత్తుకొని శారదాబిల్లు వివాహపు కన్యఅయినచో మఱింత బాగుండెడిదని తలచుచు, దృష్టియంతయూ మెకోమలశరీరముపై బరపుచు. వీరికెదురుగ ఆ పాలకీలోనుంచి, ఎత్తలేక ఎత్తలేక మూడొందలపౌనులు బరువున్న పెండ్లికుమారుని భుజములపై బుల్లబ్బాయిని యెత్తుకొని నట్లు హిడింబాసుర సంబంధీకుడనదగు యుపాత్రునిచే ఎత్తుకొనబడి వీరివురు నెదురుబడుదురు. ఇంతలో ఒక చిత్రము జరిపించుదురు. అదేమిటో నాకుదోచదు. వివేకము గల్గిన చదువరులే గమనింపుడు. దూరముగా రెండు పక్షములవారును కూర్చుందురు. ముందొకపక్షమువారిలో ముదుసలాయ నొకాయన బయలుదేఱును రెండవపక్షము వారియొద్దకు. వచ్చి యీవిధమున జెప్పును. తాను జనకునిపంపున జానకిని దశరథ సుతునకిచ్చుట కిచ్చపడినట్లు చెప్పుట కొచ్చినానని (యేదేదో) అసంబంధము చాలా బాగుండునని చెప్ప మొదలిడును. శ్రీరాముడు ధనువును విరువవలెనని తరువాత పాణిగ్రహణము జరుగగలదనిజెప్పి అప్పుడు పెండ్లిజేసెదరు మఱల' (నాల్గవదినమున) ఒకతూరి అనగానాల్గు దినములక్రిందట సూత్రధారణజరిగియుంటే.

ఈకాండ ముగిసినతర్వాత కన్యదాత యింటికిరాగానే పేర్కొనవలసిన దొక్కపేర్ల విషయము. పెండ్లివారందరు ముత్తయిదువులేగాక విధవలుగూడ పేర్లు జెప్పునపుడు వినుటకు మనసుపడి నానుటంచు బయలుదేరుదురు. వీరియవివేకతకుదోడు వధూవరులదిగూడ శోచనీయమే! కారణమేమన తామిరువురు, నేకభవించుట కొప్పుకుందురన్ని విషయములలో. పేరుజెప్పికొనుటకు మాత్రములజ్జాభావమును సూచించుచుముందు తానుగాదనుచు వంతులు వైచికొనుచు మెల్ల మెల్లగ నొండొరులనామములు జెప్పికొనుటలో సిగ్గేవున్నచో, ప్రేమయేపైకి పొక్కకుండయున్న ఒకమారుగాక నాలుగుమారు పర్యాయములు జెప్పుదురుగా!

అయిదవదినము నాగవల్లియనునది జరుగును. పెండ్లివారంతటికి తలంబ్రాలేర్పాటుజేయుదురు. అద్దాని నతిక్రమించి నడచుటకెల్లించు వారితో యిట్లనుచుందురు. 'నాగవల్లి పీడపడను. అట్లుపోసికొనవలె' ఇట్టి పిచ్చిపలుకులెందులకో దోపదు. ఇప్పటికే తలపట్టును పెండ్లివారికి. ఆరవదినమున ‡వప్పగింతలు సల్పుదురు 'వకవైపున మాకదంటికి

---

‡ వప్పగింతలనుబూర్వమొక సంగతున్నది శోచనీయమైనది. ఆదిపాన్పునుగుటించి. హిందూసంఘములో రజస్వల కానికన్నియలనుపరిణయములు సల్పుచున్నను భర్తతో కాపురముజేయుటకు వీలుండినట్లు (రజస్వలైన కన్యలనువలె) యున్నదో శోభనమను దానిలో జేయవలసిన పాన్పునదొకటి యేర్పాటుజేసెదరు. అంతటితో కాలేదక్కడ వ్యక్తత. బావమరిదిచే వక్కలనుపెట్టించి, పెండ్లికుమారునిచే నమలించి, అందుగొంత వధువునదీసికొని తినమందు రందటియెదుట. మిథునవడియముల అట్టహాసముజేతురప్పుడే. వీటికిబదులు మినప వడియములట్టహాసము (వేపటము)చేసినచో, తినుటకైన రుచికరముగనుండునుగదా! ఈసందర్భములోగూడ బట్టలుకట్టపెట్టుటగలదు. పెండ్లిప్రారంభమునవరుసను వధువుతోడ బుట్టినవాడు బట్టలుబెట్టుమను బ్రతిమాలుచు, సాపమువేరేసామాగ్రి లేక బరువైన తాటాకుగొడుగు తీసికొని కాశీకేగుచుండగ ఆపి. ఇప్పుడో, యీపాన్పురుణమున వరుడు తననూతనబావమఱదికి వస్త్రములివ్వవలెను. సరికి సరి అయినది. ఈవిధముగ యీహాంశము ముగియును, తమకురావలెనని హక్కుతో పోట్లాడి గట్టిగ యడుగుచున్నమంచము మంచిదిగాదని,

బట్టలుపెట్టలేదు సరేగదా' వక్కగాను వక్కతోడబుట్టిన చిన్నదుంటే (ముప్పదితొమ్మిదేండ్ల ముసలి ముఖముది) పట్టు పీతాంబరమన్న బెట్ట లేదే! పోనీ ఆడుబిడ్డలారుగురికైన అసాక్షిగ కొల్నాటి చీరెలుపెట్టి నారు, ఏమిదరిద్రం కాలుకుని పోతుంది! కానులద్దలేదే! అనియను చుండగను, పిల్లనిన్నిదినములనుండి పెంచి తుదకత్తవారను యడవి మృగములపాలు జేయుచుంటిమేయని యేడ్వ మొదలిడి, *వప్పగింతపా టలుబాడుచు, అందు గొందరు ముసళ్ళువచ్చి, వరుని, తల్లితోను, తల్లిలేకున్న యప్పలతోను, తాము పూలలోపెట్టినట్లు పెంచినామని, వీరుమాత్రము పూలలోనేయుంచమని జెప్పుదురు, కంటదడిపెట్టుకొను చున్నఁ దల్లిదండ్రులటులుండగను మేళగాండ్రు సహితమప్పు డదే మిటో జిత్రముగనందఱిని, రాతిగుండెయలున్నవారినిదక్క దుఃఖము నించుక బొల్గొనునట్లు, వాయిద్యముజేయుచుండగ. ఇట్లు ముగియును మన పెండ్లిండ్లు.

---

జంపకానారంగు వెలిసిపోవునది పట్టుకొని వచ్చినారను తకరులతో వీరిట్లుండగను కర్జూరములెప్పటి కప్పుడు తక్కువేయుచున్నవనియును, వక్కలువత్తనివిగాని పంకిరావను శాస్త్రములలో ఉన్నదని తానువత్తి వత్తి పరి పరి జెప్పుచున్నను, మేడ చూరదెచ్చినారను యాజ్ఞికుడు యాచించుచుండగను.

*వప్పగింతలలో బట్టలుపెట్టుట యాచారమున్నదని జెప్పితిమి. అదికాగానే దం డాడింపని మఱొకటిగలదు. పైనజెప్పిన ఎదురుకోలప్పుడు జేసినట్లు వధూవరుల నిద్ద రెత్తుకొని యింత (నల్లమసిగాపుండ) ఎత్తునమసియనందగు గులామను భస్మముచే నొండొరులపై ముఖములు కండ్లును, మూసికొనుపోవునట్లును, (బహుశా ఒకపక్షము వారిపై నొకరికా ఐదుదినములలో యేర్పడిన కసిదీర్చికొనుటకేమో), గుడ్డలన్నిటి కిలేచెంగాయరంగు వేయుటయును, పల్లెములుఁబుచ్చుకొని జల్లిఁచుచును ఒయ్యారపాట లతో నాడుచూ మొగవారే, ఆడువారు పాటలు పాడుచుండగను, జాలమంది విష యమునుజూచిన విశేషముండునని దలచి, జుట్టును, యీ ఆటజరిగేపందిరికిని, దడిగట్టి నట్లరిగట్టుగ.

తల్లియే తన సర్వస్వమని దలచుచుండిన రాముఁడు మాతృవియోగముచే, సుభద్ర- సుఖసుప్తురాలైనప్పటినుండి బెంగపడి బేలైపోయినాడు. స్మశానవాటిక ప్రక్కగ జనుచుండు నపుడెల్ల, హోమముఁజేయుచున్నప్పు డగ్ని ప్రజ్వరిల్లుచున్నపగిది హృదయమందు రుద్రభూమిపై రౌద్రవేశ ముదయించి, తనమాతను, ఆమెవంటి సాధ్వీమతల్లులను, భస్మీపటలము గావించినందులకు, విచారసాగరమునమునిఁగి కదలలేక మెదలలేక స్మృతిదప్పిన దన్నట్లుండును కొంతవఱకు. ఇక యీ బెంగెటుల దీరును? ఎటుల దీనికి శమనగలుగునండీ! ఆమె సంబంధపు వస్తువుల జూచినపుడుగాని, ఆయమఛాయాపటము వీక్షించినగాని, మాత్ర మించుక శాంతించు నీతని హృదయపరితాపము. అయితే తదితర సమయములందు మాత్రమట్లుగాక అయ్యదెంతో దుస్థరముగ గనఁబడుచు దుఃఖప్రవాహమొక కొండలమధ్య వడివడిగ ప్రవహించు గంగను బోలును. దీనికి గారణ మప్పటి గృహస్థితియే కొంతవఱకు. ఇదివఱకు రాముని గృహస్థితెటులున్నదో పరికింపుఁడు. పాడితోపాటు గృహనివేశన స్థలములో పదారు వర్షములక్రితము వఱ కింపుసొంపులతో యెల్లప్పు డరటిచె ట్లెమరకుండ వుండెడివి అరటి చెట్లన్న యేమగు నప్పటిసంపద? అప్పుడా యింట దాతృత్వమతి ప్రబలముగనున్నది. ఇదివాస్తవమనుటకా యరటిపండ్ల నెంతో జంహ్వసార్థకముగ యీరగించిన గ్రామస్థులేసాక్షి. యీరామమందన్ని * విధములగు పుష్పజాతులు, మఱియు ప్రజలీజిల్లాలో సామాన్యముగ దిను ఫలజాతులవృక్షజాలము లుండెడివి. ఆపూర్వసంప దిప్పటి కేదోవిధముగ సూచీకృతమగుచున్నది. రంగురంగుల బిళ్ళలు, మల్లెలు ఇవినరేగదా తులసి యనుదినముజక్కగ భక్తిశ్రద్ధలచే నతి§పావన హస్తములచే పెంపొం

---

* రాముని తండ్రిగారనుదినము దేవతార్చనా వైశ్వదేవములు జేయువారు. గాన బుష్పముల యవసరమనవరతముండెడిది.

§ హస్తము లెవరివోయని పాఠకు సందియపడుట నాకిష్టములేదు. పున్నమ్మ గారివి. యీమెయిప్పుడు సజీవురాలె. యీమెను పదునొకుదవయేట భర్త కాలగతి

దింపబడుచుండెడిది. తు ‡ లసీ మహాత్మ్యమేమనిగాని గుణగతములు గాని, యేమనినావంటి అసమర్థుడుచెప్పిన జాలును? అపూర్వవర్ణనా సామర్థ్యములుగల కాళిదాసాది మహాకవులకైన కష్టమనదగుహంశము!

---

కొందెను. సంతతి లేకబోవుటచే సవతివంటి సతి అయినది. గొడ్రాలుకాదు. కారణ మేమనగ, యీమెకొక పుత్రికపుట్టి, ఆపెయు యీమెవ వైధవ్యమావరించినవయసున పసి పాపనిపై దుఃఖశమనమునకా యనునట్లు విడిచి మృతురాలాయెను. ఆపాపనా ధారము జేసికొని సకల కష్టములుపడి, చదువు సంధ్యలుగఱపి వివాహముజేసి, చేతి కక్కరకొచ్చునని పంచప్రాణములు వానియందు బెట్టుకొనియుండగ, అనూయాదేవి పోయి చెప్పిపంపినట్లుగ, అకాలమరణమొచ్చి యాతనిజంపి, యీబిడ నధోగతిపాలు జేసినది. పరాకాష్టగలస్త్రీ. పదునైదువత్సరము లేకపట్టున (సర్వమువర్జించి) యోగా భ్యాసముగావించిన కాంత. సుభద్రా కుటీరము నాదినుండి కనిపెట్టియున్న దీబిడే. సుభద్రానికేతనమున కంటువాటినదనవచ్చును. భర్తచనిపోయినను అత్తింటి వారికిజేసి మెప్పువడసిన సతీలలామ. సదాచారసంపన్నురాలు. మనోనిగ్రహవేత్త. తత్వసారమూర్తి. పాపమీపె నగముగ్రుడ్డది. మనోవర్తిలో పొట్టకుదినక చేసినమంచి పనులిన్నన్నికావు వ్రాయవచ్చుటకు. మట్టిపూడిలోని దేవాలయమునునిల్పి బాగుజేయించి దేవుడనిన కొంచెమైనను గుర్తెఱుంగునటుల జేయగలిగిన మహత్తుగలిగిన మహాయి ల్లాలు. స్త్రీసంఘమునకు రత్నమనందగు. లోకములో యీకాలమున ముఖ్యముగ నందరిట్టివారు కానందుట లోటుయెగాని వేఱుగాదు. యీపెకిప్పుడు 82సంవత్స రముల వయస్సు.

‡ "శ్రీతులసీవన శ్రీవీక్షణము తులా
పురుషదాన సమగ్రపుణ్యమొసంగు
శ్రీతులసీ ప్రదక్షిణ మశ్వమేధాద్య
శానేక ఫలమిచ్చు నతిశయముగ
శ్రీతులసీతీర్థసేవ గంగాతీర్థ
శతగుణంబులనిచ్చు సంతతంబు
శ్రీతులసీదళాంచిత ధారణము నిఖి
లావనిదత్త సౌఖ్యంబునేయు

పుష్పమేవిధమున సంపూర్ణముగవాడి, యెండిపోయి దాని సువాసన సాంతముగ గోల్పోవు సమయమాసన్నమగుకొలది దాని పరిమళమెట్లు క్షీణచంద్రునిబోలి యగుపడుచుండునో, అదేవిధమున, ఆయమ్మ మృతినొందుకాలము సమీపించుటంజేసి గాబోలు ఆయింటి పాడిపంటలు, శోభ, సర్వము పూర్ణముగ, శూన్యమాసము ప్రవేశమైనదా అన్నట్లు క్రమక్రమముగ నేమియులేక దొడ్డంతయు పాడుబడిన బీళ్ళవలె గడ్డిచేతను, పిచ్చిచెట్లచేతను, నిండబడి వెలవెల బోవుచున్నది.

---

తులసిపూసల జపమాలికల జపంబు
లొకటి కోటిగుణంబులై యొసరుచుండుఁ
దులసికిఁ బ్రముగ్గువెట్టిన జలజముఖుల
ఇందిరాదేవి సామీప్య మందఁగలుగు"

శ్రీధకవి మల్లన్న.

# 8. కడుపునఁబుట్టినవారు - దత్తులు.

"సుపుత్రః కులదీపకః"

తల్లి మరణమునినను, తల్లియనినను లెక్కసేయనివారు. నాస్తికులు - ఆస్తికులు - ఆస్తికనాస్తికులు - యిత్యాదుల లక్షణములు - పెంపునందు సొంపుగలదను యుపూహతో దత్తతల నతియాతురతతో జేసికొనుట - వివాహసంబంధపు విడ్డూర్య విశేషములు - అనాలోచితముగ ద్రవ్యము వెచ్చించుట - కననివి కడుపులు గావనియు, గొడ్రాలికి ప్రేమయుండుట సంభవమనియు స్పష్టీకరించుట - బాల్యవివాహములచే బాలబాలికల బాధలు - వివాహమునకు యోగ్యమగు కన్యలకుండవలసిన లక్షణములు - నిజమగు వివాహమును గుఱించి జేమ్సుఫెలరు మహాపురుషుని సందేశము - దత్తతలందలి కష్టనష్టములు - యవశిష్టములు హైందవుల దత్తతలు మార్పొందవలసినదిగ సందేశము.

లోకములో తల్లిమరణమునినను, తల్లియనినను లెక్కచేయని, కడుపునఁబుట్టిన పుత్రులుగూడ కలరు. అట్టివారిపలుకులీవిధముగ నుందును. ఒకయింటియందలి నిదర్శనమిచ్చెదను. పూర్వాచారపరాయణత్వమందుగాని, సదాచార సద్వృత్తులందుగాని అణుమాత్రమైన నమ్మకములేని, నాస్తి † కమతస్థుడాయని సందియము బొడమునట్లుండు మహానుభవుఁడుగలడు. అదివఱకు తమయింట బందుగుని మాసికములు పెట్టించుచు తద్వారాపఱిచయము గావించుకొని యున్న అవధాన్లు

† Upadesarathnamala-Verse ii

"Having distinguished (1) the Nastikas, (unbelievers) (ii) the Astikas (God-believers) that adopt the good way (ie) Prapatti or exclusive dependence on God of the divine science, and (iii) the Astika-Nastikas (hypocrites) abondon the first and the last classes as fools, and always follow the middle class, (Astikas)"

వారని ఒకరికొకరు బిలువబడుచున్న స్థూలబ్రాహ్మణ త్రయముతో ఆయన తల్లికి జబ్బుగనుండగ యిట్లు జెప్పినాడు "అవధాన్లుగారూ ఇది వఱకువలెనే యికముందుకూడ మాకేవిధమైన యిబ్బంది జరుపగూడదు సుండీ! మాకుగూడ అవసరముగానే ఉంకునట్లున్నది. మీకు తెలియనిదేమున్నది? పెద్దదై పోయింది...ఇంకఉన్న యేమిప్రయోజనము లేండి? ఏమో ఇంతటన్నైనపోతే... జీవించదు. అవుసరం తప్పకుండ వస్తుంది. త్వరలోనే కనిపెట్టి... వస్తుండాలి"

ఆహా! ఇట్టి ఘోరకృత్యముకన్న మఱొండు తలచుటకైన నలవియా? ఇట్టివారేనా బిడ్డలు? బిడ్డలుగాదు గడ్డలు! అందుచేతనే అడ్డాలొచ్చేవరకు బిడ్డలుగాని గడ్డాలొచ్చినతరువాత బిడ్డలగుదురా! చేతి కఱ్ఱర కొత్తురా? పెత్తనమున తల్లిదండ్రులను విశ్వాసముతో బోషించుదురా? లేదు. పోరాటములు చేసి యెప్పుడుపోవునాయని, బోయవాని బోడిటక్కులుచేసి ద్రోహులై సంచరించెడి తనయులను నిత్యము సాధారణముగ ప్రతిగృహమందు జూచుటలేదా? యిట్లుచేయుట ప్రతి వ్యక్తి అంతర్యమునకును సరిగనున్నదిగాబోలు! ఎట్లు ప్రాణముప్పుచున్నదబ్బా! ఎప్పుడైన యెక్కడైన, యెట్టి కష్టమైన సందర్భము చెవులబడినంతమాత్రమున కన్నీరు రాకమానదే! మరియు పై చరిత్రాంశకథను గుఱించి యింక నేమి జెప్పిన దీరును? దిండిబోతన్నను, అతికాముడన్నను, కాఠిన్యమేమియు గానరాదు. ఆరోగ్యశాస్త్ర పాఠములనుదిన ముపన్యసించుచు, పితృకార్య సందర్భములందు యిచ్చవచ్చినటుల మెక్కవచ్చునని బలవంతముగ కర్మకాండ యధోచితముగ వీరియిష్టాను సరిణి చేయింపవచ్చిన వారాధ్వర్యముక్రింద జరుపుచుండిరి.

'కనసివి కెడుపులుగావు' అనువిషయమందరికిని దెలిసియేయున్నది ఐనను 'లలాట లిఖితా రేఖా, పరిమాష్టునశక్యతే' అను లోకోక్తిని బట్టి ముందుజరుగనున్న కర్మనుబట్టి బుద్ధులు బుట్టుచుండును. మనదేశమున తదితర దురభ్యాసములకు తోడుగా మఱొక దురాచారముచే నానావిధమగుదుండగములకు లోనగుచున్నారు. తర్వాత కర్మలో

ఉన్నది. జన్మలో కావాలికాబోలు అనుచుందురు. సంతానమునకై సలసలతో పరితాపపడు హైందవులదత్తతసమాచారముల నెంత సవరణఁజేసిన మాత్రము సరియగును? సంతులేకపోవుటచే ఉన్నదంత యెవరు తిని సంతోషించెద రనియు సుతులు లేకబోవుటచే గతులుండవనియు, అనుచు దానికిగాను వేనవేలు సా†ధనోపాయములు చేసెదరు కాని సఫలప్రయోజనమని గుర్తెఱింగి. తుదకు మొగవారున్నయిండ్లలో అన్నిటి కతియాత్రమును బడబడలాడు యాడువారి దుస్సలహాలకు మారాడుటకు వీలులేక జ్ఞాతులలలోని వారిని గాని యితరుల పిల్లలను గాని తీసికొనివచ్చి దత్తహోమము చేసికొందురు.యిది పలువిధములు. కొందరు పిల్లలు పిన్నవయసున నుండగనే తీసికొనెదరు. కొందరు వారు ద్వాదశ త్రయోదశ వర్షములవారైన పిమ్మట దత్తత చేసికొందురు. యీ దత్తతలు సాధారణముగ మొగవారున్న యిండ్లలోకంటె మొగవారుపోయి, దిక్కులేక, దివాణములందు దివాకరుని కిరణప్రసరణ తప్ప పదచలన లేక పాడుబడ్డ కొంపలలోని యాడువారున్నచోట్లలో యీ పెంపుడుసమాచారము లతిమెండు.పెంపు ప్రారంభము సొంపుకు! పెంపుచేయగానే ఉపనయనముచేయుదురు. ఇక పెంపుడుచేయువారిలో ముప్పాతికమంది దత్తత,ఉపనయనములతో బాటుఁ బెండ్లిగూడ చేయవలయునని సకలయత్నములు సలిపెదరు. తత్ప్రయత్నములుగూడ సర్వసాధారణముగ సఫలములేయగుచున్నవి. అప్పుడు వేఱువిచారణేది యునులేదు. మితిమించిన ఖర్చులు చేసి బాగాడబ్బు వినియోగించుదురు.

---

† మహాక్షేత్రముల కరుగుట సంతర్పణలు చేయుట, వేల్పుల మ్రొక్కుట ప్రదక్షిణములు చేయుట యిక పెక్కులు చేయుదురు. కొంతమంది శరీరశాస్త్రజ్ఞులు (Physiologists) వీటి నన్నిటి హేళనజేసి, వారివారిశరీరావయవ కర్మాణ లోపములనియు, వారి దుర్నడతచేతనయు గతియందు పొరబాట్లచేతనయు, అతి సంభోగముచేతనయు, యిత్యాదిహేతువులచే గర్భధారణ కవకాశములేక పిల్లలు బుట్టుటలేదని వక్కాణించుచుండిరి. ("స్త్రీజనకల్పవల్లి" గర్భధారణ.)

యీవిధమున మనవారుడబ్బు* విలువతెలియక త్రెళ్ళిట్లాడుచున్నారు.

పిల్లవానికంటె,కుదర్చిన పిల్ల గుప్పెడు కాదుగదా ఐవారుగుప్పె ళ్లున్నను, పిప్పళ్ళుబస్తావలెనున్నను, చిరుబొత్తైనను, ఒకరికొకరికి యీడు జోడుకాకున్నను, *వివాహమనెట్టిదో వధూవరులలో నొకరికైన కొంచమైన, అప్పుడుకాదుగదా తరువాత కొంతకాలమునకైన గోచరింప లేకున్నను, వారిరువురిని కాడిక్రింద దున్నలను గట్టినట్లు పట్టి, ముళ్ళు

---

* Dr. Murdoch's comment.

" he people of India are generally thrifty, but at marriage ceremonies, they spend money like water. It is well known that common sense and prudence leave the native, whether educated or uneducated when he has any social ceremonies to perform. On such occasions, he is sure to go beyond his means and involve himself."

† "ఎప్పుడును తలవాకిట నిలుచుట, ఏడ్చుట, అబద్ధమాడుట, మిక్కిలి నిద్రించుట, ఎన్నిపిలిచినను పలుకకుండుట యిట్టి లక్షణములుగల కన్యలను, కపిలవర్ణముగల చిన్నదానిని. భర్తకంటె పొడవుగ నుండుదానిని, రోగముగలదానిని రోమములులేనిదానిని, మిక్కిలి రోమములుగలదానిని, ఎక్కువ మాటలాడుదానిని పింగళవర్ణముగలదానిని, దుష్టస్వభావము గలదానిని, దుష్టవాక్యముల నుడువుదానిని తల్లిదండ్రులపోలిక లేనిదానిని, ముఖమున రోమముగలదానిని, పురుషాకారము గల దానిని స్వాభావికముగ మిక్కిలి పొడవైనదానిని, మిక్కిలి పొట్టిదానిని పెండ్లాడ తగదు."

* "Marriage" says Jeremy Taylor, is divine in its institution, sacred in its union, holy in the mystery, sacramental in its signification, honourable in its appellative, religious in its employments it is advantage to the societies of men and it is "holiness to the lord."

Tertullian says "Marriage is happiness" together they pray, together they worship, together they fast, together in difficulties in adversities, in refreshments. Neither hides anything from the other, neither, is a burden to the other.

వేయించెదరు, మూటలుగట్టుకుందుకు ముష్టిముండాకొడుకులు పెట్టిన ముహూర్తమందు. యీ విధముగ మనవారు పెద్దలైనను బుద్ధిలేక పసి వారినిగూడ పడతులపాలు చేసి, వారి సర్వస్వమును భ్రష్టుగావించుచు జీవితములనుఁ జెడగొట్టుచుందురు. వీటి యుక్తాయుక్త విచక్షణే లేక పోయెను అదేమి పాపకర్మమో! ఒకరు చేయగానే యింకొకరు దాని మంచిచెడ్డల విమర్శింపక, గొఱ్ఱెదాటుమాడ్కి నందఱుం జేయుచుండిరి. యింత పశుప్రాయ తేలనో దోపకున్నది! యీ పెంపులో సొంపుగలదని పొరబడిచేసికొని తరువాత కంపుగలదనియందరును స్వానుభవముమీద జెప్పుచున్నారు. నిజమునకు కడుపులో లేనిది కావలించుకొనినమాత్ర ము ప్రేమయుండునా? గొడ్డాలికి నిజముగ ప్రేమానుభవముండి, గర్భ ముదాల్చి, నవమాసములుమోసి, బిడ్డనుగని ఆ బిడ్డను బెంచు వారికుండు యనురాగము, చెప్పనలవిగాని రక్తబాధ్యత ప్రేమ, ప్రాణము, ఉండునా? వేయేండ్లు తపస్సుఁజేసినను ఉండదు. పట్టికల్ల! కావుననే, వారు, ఎవరోగన్నబిడ్డలను వారి జనకస్థానపు బందుగులనందరికి దూరముచేసి తీసుకొనివచ్చి యిచట నానా యిక్కట్లకు లోనుజేతురు. చెండుదురు. చంపుదురు. బాదుదురు. మొత్తుదురు, నూతులలోదించుదురు. వాతలుపెట్టుదురు. పీకుదురు. తిట్ట రానికూతలతో వానినాడిపోయుదురు. వాని పెద్దలకు పెట్టిపోతలు చేయ కున్నను. వారిని సర్వదా దూలనాడుచుందురు. అయితే వానికమిత ముగ మితిమించిన మృష్టాన్నభోజనములతో కటికవాడు తాను పం డుగలకు తెగవేయనున్న జంతువులను పెంచినతెఱఁగున బెంచుదురు. అందుచే వారల కత్యంతమగు మాంద్యమేర్పడి చదువు సన్నగిలును. ఇంతలో కావలెనని ఏరి కోరి చేసినకోడలు - (కులమింటికోతి) పుష్పవతియగును. అంతట మనుమలు, మనుమరాళ్ళుఅని మురిసి మురిసి మిట్టిపడుదురు. సరిగ ఆరాళ్ళుపుట్టడము, ఇక రాళ్ళుపెట్టివారు (దత్తకు మారులు) వీరినికొట్టటము మిగిలినవి. అప్పుడుగాని, చమ్మగ, కమ్మగ, నుండవు. దీనికి కారణము, బుద్ధిహీనతచే, దూరపాలోచన లేక పెంపుడుచేసికొనుటయు, చేసికొనిన తరువాత వారుజూపు యనాదరణ, వారి యనాదరణకు విసిగి అమితాగ్రహులై వీరినుండి తమకు వ్యవ

హార రీత్యా రావలసిన యాస్తిని దీసికొని వేరే గాపురముండి యీ దత్తతల్లులకు మనోవర్తి యిచ్చి, యివ్వక, వేపుకొనితిందురు. వారుమటుకుమింటలు ద్రొక్కుచు చెప్పుడుమాటలకులోనై పుట్టిగట్టుకు రేగుదురు చదువుసంధ్యలనాటిలో నేసన్యసించి, లోకములో పెంపుడు యిచ్చినంత, వచ్చినంత,పుచ్చుకున్నంత,రోత యింకొకటిలేదు. బ్రతికి నన్నాళ్ళు స్వేచ్ఛగ, తమకు యన్నపానాదుల కెట్టి లోపమున్నదని అనుకొన నక్కరలేకుండ బ్రతుకకుండ, చేతిలోని చెంబుసతలవారికిచ్చి వారియిష్టముతోనిచ్చు నడపడనితిండికి పిసినిపలె నాశ్రయించు టందలి అసహ్యత అకళింపుకాలేదా ? ఉభయపక్షముల వారిని నీచమే. దుర్లభమే. సంబంధబాంధవ్యములు నడచుట కష్టతమమే. అయితే అంతమాత్రమున యీ దత్తతలలో మాత్రము గొన్ని స వ్యముగా జరుగలేదాయని నన్నేల ప్రశ్నింపవలె? అవి చాల అరుదు. ఇట్లు దరువాత వచ్చు బలుబాములకొరకై యీదేశమందు పురుషుడ వసానదశయందు, మృత్యువువాత పడనున్నాహిందు బచ్చుతటి వానికేదియు దోచకుండ,తుదికప్పుడైన† భగవన్నామము వాడనలేకపోయినను వానిని వినజేయుదమని యైనను తలంచనివారింకరును, యిరుగుపొరుగు వారిని వారివారి బసులనుండి జెడగొట్టి తీసికొనివచ్చి నానా గడబిడలతో తాకటమారి తాంత్రికులచే యేదో నాయినా “శాస్త్ర కాగితము వ్రాయండి”. అని యేమ్చలలో పెద్దపప్పుగా యీ ముక్కని కాగితము వ్రాసి బిగతీసికొనిపోవుచున్నవాని చేతిని పోగయిన జోగులందరుగలసి పట్టి లాగి వ్రేళ్ళసందున కలము బెట్టి వాని గొంతులో ప్రాణ పిరిపోయాయున్నను, లేక గొటగొటలాడుచున్నను, పీరు దస్కతుచేసెదరు. లేదా ముద్రవేసెదరు. యీసందటిలో వ్రాయువల

† “అధిభూతం క్షరోభావః పురుషశ్చాధిదైవతమ్।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాంవర”॥
“అన్తకాలేచ మామేవ స్మరన్ముక్త్వాకళేబరమ్।
యఃప్రయాతి సమద్భావం యాతి నాస్త్యత్ర సంశయః॥

(భగవద్గీత ౮వ అధ్యాయము ౪, ౫ శ్లోకములు.)

సిన ముక్కలు కొన్ని మఱచుట సంభవించును. అంతటది బూడిదలో పోసిన పన్నీరగును. అంతట వారసులు వీరికి కాగితము గట్టిలేదనియు, తమకు గొంత కట్టబెట్టనిచో దత్తత కర్తృత లేదనియు భయపెట్టుచు బింకెములు గొట్టుదురు. వీరికి పెరపెకలు! చిన్నవయసులో సహితము పెంపుడుకుమాళ్ళు వచ్చి మొట్టకపోదురేమో, ఆస్తి పరారుచేయకుందురేమో, అంతట పరాధీనదాని నదివఱకు కష్టపడి నిల్పిన, యింట నున్న ముసళ్ళమరణము నిశ్చయము కాకపోవునేమో, వంశావళి పెంపుచేసి నుద్ధరింపకపోవునేమో పితాళ్ళను తీసికొని వచ్చి యిన్ని నీళ్ళు పోయకపోవునేమో, యింత పెద్ద కుటుంబమున్నా యని యనిపింపక బోవునేమో, పెద్దకుబోతనబడకపోవునేమోయనియు, పశుప్రాయుని దెచ్చి పశుతుల్యునిగ జేసి, అంగవికారముగు పడతిని వారికి వప్పగించి వాడు పెట్టు కష్టములను నష్టములను భారముతో భరించుచు వాని ననుక్షణము తిట్టిపోయుచు వారిచే దగిన ప్రాయశ్చిత్తాదికర్మలు చేయింపబడుచు, పెంపుళ్ళు దెచ్చుకొనుచుండిరి. ఈ పెంపుడు దెచ్చిన వారు, వానినింత విద్యావంతునిగ జేయుట తను విధిగ పరిగణించి, నెక్కువగ ప్రయత్నపడరు. కాని తమవలె సంతానహీనులగుదురను భయముచేతనేమో, ఇంత వంశవృద్ధి జేయుటకు మాత్రము దోడ్పడుదురు. ఇదేవిధమున కొందఱాడుపిల్లలను గూడ పెంపకము చేసికొందురు. అబ్బ యింతటికైన తెలివిదెచ్చుకొని యిట్టి వ్యవహారములందు మెలకువతో ప్రవర్తించుట శ్రేయస్కరమని నాయభిప్రాయము.

## 9 మాతృఋణము - మాతృప్రేమ - * తల్లులు

"తల్లియె వేదము, శాస్త్రము
తల్లియె, జపమును తపంబు తల్లియె గురువుం
దల్లియె, సకలము తల్లియె"

మాతృఋణము తీర్ప నశక్యము- మాతృప్రేమ యసమానము-
తల్లిఋణము తీర్చుటకెవరును యెత్తింపకుండుట- ఎత్తించినవారిలో

---

* "తల్లి కడుపులఁ బుట్టు లెందరో జనించి
తల్లి ఋణమును దీర్ప యత్నములఁ జేతు
రందు కొందఱె సత్కీర్తి నందఁగలరు!
యశము గన్నను లేకున్న హాని లేదు.
తమ ప్రయత్నముల ముదంబు గాంచి
పెద్దవారలతో బాటు పిన్నవారిఁ
గూడ ప్రేమతోఁ జూడ చేయు [illegible]ము.
ఒకఁడు సత్కృతు లొనరించి యొప్పుగాఁ[illegible]
వలయు క్రొత్తల కారణముల నొసఁగి
హాయి లిచ్చును [illegible] కీర్తి [illegible]సుతుఁడు
వచ్చియును రాని మాటలు పలికి యొకఁడు
[illegible]
[illegible]ల [illegible] పుటలఁ [illegible] నొకఁడు దిద్ది
మణికిరీటమున [illegible] చి మాన్యుఁ [illegible]
పులకలతో భక్తితో గూర్చి కూర్చి
[illegible] పాదాల కడఁ బెట్టు [illegible]యుఁడొకఁడు
వలదు పొమ్మను నె తల్లి? వారియెడల
నుపేక్ష నుజూపకుండునే? మణులనియు
శక్తి యొందఁ నుండును? భక్తిలేదె!"

... ... ...

గొందఱుమాత్రమే సత్కీర్తినొందుట-తల్లికిసంతతిపైయుండు ప్రేమానురాగములు- సంతతికి తల్లిపై యుండు భక్తిప్రేమలు- తారతమ్యములు- తల్లులను పోషింపనివారి గతులు (వేమనసందేశముతో) తల్లిచేయు పనులు- సంతతిని సాకు విధానములు- (వెంకట పార్వతీశ్వరకవుల సందేశములతో)- తల్లికంటె వేఱుదైవము లేదనుట- "నమాతుఃపరదైవత"- తండ్రికన్న తల్లియేమిన్న- ద్రోహులగు తల్లులచర్యలు- తల్లుల గొప్పతనము, శ్రద్ధ, యనురాగము, సకాలశిక్ష దేశౌన్నత్యతకు, ఖ్యాతికి ముఖ్యకారణములు- (శివాజి జీవిత నిదర్శనముతో) తల్లుల యాధిక్యత- గౌరవార్హత-

లోకములో నెట్టిఋణమైనను తీర్పశక్యమగునుగాని మాతృఋణమును దీర్పలేము. అటులనే యింకొకటి గలదు. అది చాకిఋణము. తల్లియు, చాకియుచేయుపని, సేవ, ఉపకారము యింకొకరుజేయరని అందరికిని దెలిసియేయుండును. కాని అట్టి అపారప్రేమమయమగు అమ్మఋణమించుకైన దీర్చుటకెవ్వరొదక్కలవ† నైన దలవరుగదా! అందుచేత, తల్లి, పుత్రులెట్టివారైనను సదాచార సంపన్నులుగాక దుష్టులైనను వారిని నిరసనభావముతోగాని, అప్రియ వచనములతోగాని పెట్టిపోతలయందు బక్షపాతముతోగాని, అలక్ష్యముతోగాని, అశ్రద్ధ వహించి వారివారి మంచిచెడ్డల నేమరపాటుననైన కనుగొనుట మరచునా? తనుకన్నవారికై తల్లులు ప్రాణముల ధారవోయు టెవరెఱుంగరు?

ఇక తల్లికి తన తనయులయెడగాని, తనయులయెడగాని ఉండు

† "To a mother a child is every thing; but to a child, a parent is only a link in the chain of her existence"—Lord Beaconsfield.

ప్రేమ*కింకొకటి సమానమని యెవరైన చెప్పి సమర్థించగలరా? ఇతరులెవరైనను పెట్టిపోతలతో పోషణచేసినను వారికి తల్లికున్నంత ప్రేమయుండునా "ప్రేమశుద్ధిలేని పెట్టుపోటు" యని చెప్పబడినది. మఱియు ప్రేమతోను, ఆదరణతోను పెట్టిన పట్టెడైనను పిడికెడైనను గింజలు ప్రేమశుద్ధలేని పెట్టుపంచ భక్షపరమాన్నములతో గూడిన మృష్టాన్న భోజనము కంటె. అదెట్లనగా,

"గంగగోవుపాలు గంటెడైనను చాలు, కడివెడైననేమి ఖరముపాలు" అని నుడువంబడినది వేమన మహాశయునిచే. అసమానమైన

---

కంటికి రెప్పవలె నన్ను గాచినమ్మ..............................
యష్టకష్టాల నానోఅనుభవించి-పెంచి చేసితివమ్మ నన్ పెద్దవాని
చిరునగవు నాదు మోమున జిందులాడ- అమ్మ మోమును, హాసమునను దంతయయ్యె.
ఏడ్పు వినగానె రయమున నెగిరివచ్చి - యొడిని జేర్చుక పాలిచ్చియూరడించి
యున్న యోతల్లి దాని దూషించుకొనియె-స్వల్పరోగమునను గొంటుబాధ పెట్ట.
గలిన పథ్యంబులన్ కడుగాసి జెందు నగలుగు దేవుల ముడుపుంగట్టియుంచి
తనకె వ్యాధివచ్చినమనం జిదనుచు మ్రొక్కు మోము మోమున జేర్చుచు ముద్దుగొనుచు.
ఎట్టులున్నది చెప్పు మీయిప్పుడు బాబు? యనుచు ప్రేముడి నాలికించు నమ్మ బుణము
నెటులు తీరియింతునే నాటికేని గాని! అక్క అందరు దరిజేరి యదియు నిదియు
కావలెనటంచు నడిగి చీకాకుపెట్ట. "నాకు సుఖమిచ్చుచో" యని నాన్నకును గ
నందరికి నన్ను జూపుచు అసలై - చిన్నగల్లు నా బాబు ఓర్పుగ ఉండు
ఉన్నతోద్యోగములు చేయు సూర్యునేలు- నన్ను కోర్కెలు తీర్చునా చిన్నికన్న
యనుచు మురిసిముద్దాడు నీ యమ్మ ప్రేమ- నెటులు పాత్రుడనైదునో యాట్లు గతేలు!
లోపములు ప్రేమదృష్టిచే లోప మొందక-నన్ను జూడ సంతోషంబు మిన్నుముట్ట.
గర్వమొందెడు జన్మ నిచ్చిన కన్నతల్లి - కెట్లు సార్థకమొనరింతు నీదు ప్రేమ!

... ... ... ... ... ... ... ...

(కొల్లూరు ధర్మరాయ కవి గారు.)

ప్రేమమూర్తియగు మాతపై దయగాని, భక్తిప్రేమలుగాని, లేనివా డధమాధముడు. అధముడనబడుటకు కారణము లేకపోలేదు. తల్లిదండ్రులను, దైవసమానులు. దైవతుల్యులేగాదు *గురువులుగూడ. తల్లిదండ్రులమీద భక్తిలేనివాడు, దైవభక్తియు, గురుభక్తియు లేనివాడగుచున్నాడు. అట్టి నీచుడు నీచగతులే యొసంగబడుటకుగాని పరాత్పరుడన్యలోకముల నిచ్చుచున్నాడు. రాముడు మాత్రము సుకృతముచేతనేమో మాతృఋణ మించుకైన దీర్పలేకపోదునేమోయని మనమున కుందుచుండువా డామె యవసానదశలో తన సర్వము నాపెయేయని మనమున గట్టిగదలంచి, నాపెకు గావలసిన పరిచర్య లొనర్ప సమకట్టుచు, నిద్రనుసహితము విడనాడి. ఇట్టి సుప్రశస్తమగు యువకాళ మీకని కచ్చినందుల కా దైవము నెంతని నుతించవలె! మాతృసేవా సుభాగ్యమబ్బి జన్మసార్థకహేతువమరినను, [illegible] వహించిన [illegible]చెంత గూర్చుండియుండెగ, రాముడు తల్లిఋణము నేమిచేసి దీరునబ్బాయని ఆపె జేసిన దానినంతయు మఱపోయ దొడంగెను.

"తల్లికిం దనయులనెడ నెంతవాత్సల్యము! వారన్నము దిననిది పేరు దినకుందురు. ముసలితనమునందు తల్లిదండ్రులను పోషింప త్యజించినవాడు కాననంబున విహరించు క్రూరమృగములైన సింహములు, పులులకంటె మిగుల నీచుడని యెన్నబడునుసుమీ! కృతఘ్నులలో పరమ కృతఘ్నుడు" దీనితోడు తల్లికంటె అన్యదైవ మొకటిలేదని యీ క్రింది పద్యములవలన దెలియగలదు.

"తను గర్భమునదాల్చి, । నాంటినుండియును
గణనచేయంగలేని । కష్టాలంగడచి
నవమాసములుమోసి । నన్నుంగన్నట్టి

---

"తల్లిదండ్రిమీద దయలేనిపుత్రుండు పుట్టనేమివాడు గిట్టనేమి" వేమన.

"తల్లిదండ్రులన్న తన మొదలిగురువులు"

†తల్లికంటెను వేఱు । దైవంబుగలదె ?
గ్రహణముల్పుట్టిన । కాలంబులందు
ముందెవ్వడో పుట్టు । పుత్రుని మేన,
మొఱ్ఱియో తొఱ్ఱియో । పోపచూపున నెదు
భయమును, రోగిని । పగిది మంచమున
బడియుండి భగవంతు । బ్రార్థించినట్టి

యమబాధపెట్టినే । నవనిపై బడగ.
ననుజూచి కష్టమం । నయుగూడ మఱచి
ప్రక్కనుంచిననాకు । బాలిచ్చినట్టి

ననపనుల్మాని, ని । ద్రను దిండిమాని,
నాయేడ్పువిని నంత । "నాతండ్రి!" యంచు,
నుడినడివచ్చిన । న్నొకొట్టిననికె

నా కొట్లు నాకొట్లు । నాతిట్లుగనక
మంచి మాహారముల్ । మంచిబట్టలును
నెంచినా...చి తా । నిక్కట్లుపడెడు

నాయీముదాచి దుం । డగములుదాచి,
యెవరేని యగ్గింప । నెపను బొంగియును,
దచ్చినాకెన్నియో । నగదుడిచ్చిపోయు
ప్రొద్దున నను దిద్ది, । బువ్వనుబెట్టి,
పుస్తకాలిచ్చి, మో । మున రక్ష యుంచి,
ముద్దిడి, బడికంపి, । పూర్ణమా ప్రేమ
నెప్పుడు నేవత్తునో । యింటికి మఱల
నంచునా బడిపైపై । యఱయుచునుండు

---

† "నాస్తి మాతృసమం దైవం, నాస్తి పితృ సమో గురుః"

దారినేఁ బడఁగాంచి । తాదవ్వునుండి
తొందఱపడివచ్చి చే । తులఁ దేవనెత్తి
"నేలపైఁ బడ్డది । నీవుకాదమ్మ"
యంచునఁ గొంగున దుమ్ము । నంతయు దులిపి.
'ఫూ' యని నాచేతఁ । దూఫాడిపించి
ప్రేమతో మెల్లగా । వీఁపుపైఁ జఱచి
వెంటనే నన్నంకఁ । బెట్టుక చన్న
తల్లికంటెను వేఱు । దైవంబుగలదె?

ప్రపంచములో ప్రతిమనుజునకును తల్లికంటె ప్రియమగు పదార్థము గాని, యిష్టమగు పదార్థముగాని వేఱొండులేదు. ఈ విషయము నకు వేంకట పార్వతీశ కవులు తల్లి † నిగూర్చి యిట్లువ్రాసినారు.

సీ॥ ఒడిగి పొత్తిళ్ళలోననే । యున్న వేళ
కన్నులైనను దెఱవక । యున్న వేళ
చిన్న చేతుల నాడించు । చున్న వేళ
ఉయ్యెలఁ బరుండి నిద్రించు । చున్న వేళ
ఊహయే లేక నవ్వుచు । నున్న వేళ
ఒక్క పలుకైనఁ బలుకలే । కున్న వేళ
ఆఁకలిఁ దాళలేక యే । డ్చెడు వేళ
ఎత్తుకొని, ముద్దులాడి, పా । లిచ్చి, పెంచి
కంటికిని ఱెప్పలాగున । గాచికొనుచు
నింత వానినిగాఁ జేసి । యెట్టి వేళ
నాదరించుచునుండు మా । యమ్మకంటె
నిమ్మహిని వస్తువింక నా । కేమిగలదు?

† అయితే లోకములో కొందరు తల్లులు సహితము ద్రోహము చేయుచుందురు. అట్లు ద్రోహము చేయబడినవారి కష్టగతులుగాని దుఃఖముగాని లేదు. ఈ క్రింది పద్యమునుండి తెలియగలదు.

ఇలు నసత్యమైన, తనయిష్టుడు మీరికి మూర్తమిచ్చినఁ
కల నిజంబు లేర్పడక భూపతి జంప జూచినఁ
పెల్లి విషంబు పెట్టినను, సాధ్వి సనాథులకమ్మ గానికఁ
వల్లభుఁడొల్లడన్న, ... ... ... ...

మఱియు "తల్లి" యెట్లు పూజ‡నీయయో గౌరవమున కర్హురాలో, విద్యాబుద్ధులు గఱపుటలో, వెయ్యమంది తండ్రులకంటె యెక్కుడవయని చెప్పబడుచున్నది.

తల్లులయందు మహాత్మ్యమే లేనిచో, గొప్పదనమున్నదనిఁ జెప్పుటభావ్యమైనచో, అబ్రహింలింకను, (అమెరికాదేశము) తామసుగ్రే, (ఇంగ్లండు) మహాత్మాగాంధీ, (ఇండియా) కొరియొలోనస్ (రోముదేశము) యింకమరెందరో యోధానయోధులు, వీరాగ్రేసరులు, శూరులు, కవిరత్నములు, దేశాభిమానులు, దేశసేవాధురంధరులు, సర్వత్యాగులు, నాయకులు, మున్నగు వారెట్లు భూమండలమున యవతరించి శ్రీకృష్ణునివలె విశ్వమునంతయు ద్రప్పాట కవకాశమేర్పడినది? యీ సందర్భమునకు శివా*జీ జీవితమును సదాదర్శముగా గైకొనవచ్చును.

---

‡ "The mother exceedeth a thousand fathers in the right to reverence, and in the function of education".

Laws of Manu. BookII 145.

* "If mothers are very pious and devout ladies, and if sons were to live with them and be brought up under their care the mothers have a large share in moulding the character of their promising young sons." We are told that Jijabai, mother of Shivaji literally fed him on the old Puranic and Epic legends of bravery and war and by her example and teaching did much to stimulate the zeal of her famous son in defence of Brahmans, cows, and caste the three principal objects of Hindu-Veneration. shivaji also fully realised the influenceof his mother on himself and as long as she lived he consulted her in all the great crisis of his career and if ever great men owed their greatness to the inspir ation oi their mothers Mr. Justice Ranade says, the influence of Jijabai was a factor of prime importance in the making of shivaji's career and the chief source of his strength.'

"తల్లి" ప్రే†మ యెంతంతయని చెప్పిన సమాప్తియగును? తృప్తిగలుగును? మేలయుండును? పిల్లిదాని పిల్లలను పెంచు విధమును బట్టి జూడ, తల్లికున్న ప్రేమ యితరులకు లేదని గట్టిగ చెప్పవచ్చును. కనుక అట్టి తల్లులయందు భక్తి గలిగియుండుట మనకు విధ్యుక్తధర్మమై యున్నది. మన దేశమున యే కారణముచేతనో నాకు దెలియదు. సరియగు శిక్షలేని హేతువేమో చిన్నతనమందు ప్రతియింట ననుదినమే‡దియో జాతరులవంటి అల్లరులు పెద్దలును, పిన్నలును, వయోవిచక్షణలేక తల్లులపై కేకలతో, తిట్లతో, ఆగబోగములను సలుపుచుందురు. పాఠకులారా అదత్యంత పాపమని గుర్తెరుగవలయును.

వేమనమహాయోగి యన్నిచట కొన్ని సందేశములతో, బలపరచుచున్నందున, చేతులు జోడించి నమస్కరించెదను.

"తల్లి కెదురుకొనుట, దండ్రి కెదురుకొనుట, యన్న కెదురు
కొనుట యరయ మూడుపాతకముల నెఱిగి వర్తింపగావలె"

తల్లినెట్లు పోషణచేయవలయునో, ఆమెయెడ నెట్లుప్రవర్తించవలెనో యీ క్రిందపద్యములవలన, దేటతెల్లము కాగలదు.

---

† ఆ. వె. "వచ్చిపోయిచూచు ♦ వారుగాకిడుములఁ
బడునె? తల్లిపోలెఁ ♦ బట్టిలోడఁ
దండ్రిచెప్పినట్లు ♦ ధర్మశాస్త్రంబుల
నంబగౌరవమున ♦ నధికయగుట".

(భారతము)

‡ హిందూదేశమున పల్లెలలోను, గ్రామములలోను, పట్టణములందు సహితము, యిరువదియవ శతాబ్దమొచ్చి నాగరికత యనంబడు నదెంతో ప్రబలిసదను కొనుచుండినను, వెఱ్ఱివేషములవలె, ధనము వ్యయపరచుచు, జీవహింస సత్యాగ్రహముతో నభివృద్ధిగావించుచు, అంకమ్మ, పోలేరమ్మ, నిడాలమ్మ, పచ్చలమ్మ ఇత్యాది ప్రజా కల్పిత దైవము లనంబడు వేల్పులను మూఢజాతులు చేయుటన్న మాటినిసిపనుసును. ఇందంత అమాయకత్వమును మానవలెను.

“ ప్రాకుచేసిన నర్తనల్ పదటగలిపి, కొత్తవర్తన జేతురు కోడెగాండ్రు కన్నతల్లిని విడనాడి కష్టబెట్టి, యన్యగాంతల బోషించునట్లు ”

మఱియు, ‘తల్లి’యెడ భయభక్తులుండవలయునను సూత్రము జీవితములో ముఖ్యమని గుర్తింపవలెను. అదిఁ దెలిసికొని యాచరణ యందుఁ బెట్టుకొనువారు ధన్యులు. కారణమేమన, వారికైహికా ముష్మికములు రెండును సులభముగ లభ్యమగును.

“తల్లిదండ్రులందు, దారిద్ర్యయుతులందు, సమ్మికస నిరుపేద
నరులయందు,
ప్రభువులందుఁజూడ భయభక్తులమరిన నిహము పరముగల్గు
నెసగు”

# 10 కడపటివారము - †అవసానదశ

రాముడు సుభద్రతో గడపిన తుట్టతుదవారము - మొదటాటు, అవసానదశ - సంఘసభ్యులానరించుపనులు - సుభద్రయందత్యంత భిన్నముగనుండుట - ఆ హెయూక్రపాముయుని చరణంబు లేమరక మనంబున సన్నిధాభజించుచు వివిధవారలపీనులకు విందుగావించుట - సుభద్రా సౌశీల్యములు కాశ్రయముకల్పించిజ్ఞానబింబమునిపుణ్యమూర్తియనిస్పష్టమగుట - అవసానదశయందీ దేశమందు పెండ్లిసన్నాహములు - విద్యలేమిచే, రోగులనుజూడవలసిన విధానము నతిక్రమించినడిచి, విషయము, విషమమైన పుకు విచారపడుట - అవసానదశలో అనుమానములు - చిత్రకావ్యక్రమము.

రామునకు తుట్టతుదపర్యాయము తల్లితోనుండుట తటస్థించిన దొక్కవారమునుదినములుమాత్రమే. జీవితములో భార్యనుగోల్పోయినచో భార్యను బడయగలుగుదురు. సంతానసష్టమైనచో భగవదనుగ్రహముచే మరల సంతానము గలుగును. ఇటువంటికష్టములకు శమనముండునుగాని, మాతాపితరుల వియోగ‡ గానష్టమునుబాదు. దుఃఖము మేర లేనట్లుండును. ఈవారముదినములైనను జననితోయుంచుక సంతోషముగ కాలముబుచ్చుట భగవత్కటాక్షముచేననే. అసలిట్టి యవకాశమే కల్పించనిచో భర్తనిమ్మనికోరి, మనోవాంఛకొనసాగించుకొనగలిగిన సావిత్రివలె రాముడు తనకుమాతృరక్షణ బెట్టుమని నచ్యుతు వేధించునని గాబోలిట్లేర్పాటు గావించినాడు. అయ్యో యీవారమెంత వేగముగ బరుగిడినదనిజెప్పుదుమీకు? అదియొక తోకచుక్క. వాయువి

---

భజగోవిందం భజగోవిందం
భజగోవిందం మూఢమతే
సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షతి డుకృఞ్ కరణే.”

†The last week that Rama was blessed to spend with subhadra., dated from 21st to 28th of sept 1932.

‡Parents we can have but once—Johnson

మానమే. దూరముగవచ్చుచున్న నాథునిజూచిన చిన్నవారి ప * రుగులనదగు నడకలే.

వేయేల, అదియొక విప్రవినోదుని జేతియందంతలో కనుపడి మాయమాయ నాణెములవలె నుండెను. రాముండు తన మనోభీష్టములను, జెప్పుకొనుటకును గారబముతో నెప్పటివలె నల్లిచే సాకబడుటకును వ్యవధానమెక్కడ? దుష్టగ్రహములు జేరి నతని దుఃఖమున దొర్లించుట కింతయో వసీగ, వ్యాధిగ్రస్థునిజేసి ఆ ఐదారు దినము లంతలో నదృశ్యమగునట్లు జేయగ, యేడవ దివసమొచ్చిన దేడ్పుతో. యేడ్పునకుం గారణము సుభద్రకును, సుతునకు నెడబాటు కలుగుచుంటుట చేత. ఇక ఎనిమిదవ దివసమే మాతృప్రసాదమును జింహ్వాసార్థకముగ గ్రోలిన సుదినము సుభద్ర చేతులమీదుగ. ఆ పెదీవనలే, ఆ పెప్రేమరసపూరితమగు అమృతాన్నమే, నీనాడప్పుడు వ్యాధిగ్రస్థుడైనను, దీర్ఘాయుష్మంతునిగ జేసినవి! అట్టి సుదినమిక రాముని జన్మకు రాదు. అవసానదశలేక అంత్యదశయనునది ప్రతివారును అనుభవించ వలసి యున్నదిగదా! అది మరణాత్పూర్వము వారి క†ర్మల ననుసరించి కొంత కాల మనుభవించుదురు, శరీరస్వస్థత తప్పియు మనసు స్వా‡ధీనము లేకను, అపరిమితముగ వ్యాధిగ్రస్థులై చూచువారికిని, వినువారికిని, చేయువారికిని, విసగట గల్పించుచు. అయితే మనకథలోని యిల్లాలుయొక్క యవసాన దశానుభవములు మాత్ర మిట్లు లేవు.

---

* "జిన్నివారి జిన్నినడకల్, మొగుడుచూస్తేవడివడి నడకల్."

† 'కర్మ' అనుదాని యందు విశ్వాసముగల వారు, కొందఱు, పునర్జన్మయందు (transmigration of souls) నమ్మకముండి, అద్దాని ననుసరించి తమకు సంభవించునట్టి కష్టసుఖములన్నియు పురాకృతమని గొందరును, యీజన్మలోని దీ జన్మలోనే యనుభవించుదురని యితరులును, అనుచుందురు. కష్టములొచ్చినపుడు దుష్కృతమని, సుఖము సుకృతము వలనని జెప్పుట కలవాటుపడి యున్నారు హైందవులీ దేశమున. దీని నిజానిజములు మీరే నిర్ధారణ జేసికొన వలయును.

‡ మనస్సు స్వాధీనము లేక మనోనిగ్రహము మన సంఘములో నూటికి కాదుగదా, వెయ్యింటికొకరికి గూడ లేదనవచ్చును. ఆ హేతువు చేతనే దుష్కార్యముల

ఇక యీదేశములో అవసానదశయందుచేయు పనులనేకములు. అవసానదశలో వివాహసంస్కారముచేయు వప్పగింతలవలె వారివారి యాప్తులకు యాస్తి వ్యవహారములనుగురించి చెప్పుదురు. జెప్పలేకున్నను జెప్పించుదురు. ఇవన్నియు దుస్తరమైనచో అవ్వక్తి మరణించినను బ్రతికినప్పటివలెనే చీవాట్లకు లోనగును. ఆదేమి యోగాని మన సంఘమువారు భగవచ్చింతనచేయు విధమునే తెలిసికొనక పశుపక్షి జాతులవలె, తినుట, తిరుగుట, పోరాటములు సల్పుట, శక్తియున్నంతవరకు ఆర్జనజేయుట, సంసారసుఖమునూత్ర మెన్నిరోజులకు గూడ తనివి దీరునట్లనుభవించుట, ఒకతూరైన నిర్వాణ సాధనా సక్తిలేక యెప్పుడో, ఎక్కడో, ఓరగిలబడి పెద్దదువలె, జ్ఞానము ప్రసాదింపబడినను దానిని సద్వినియోగముజేయక నోరుదెరచుకొని ప్రాణము విడుచుదురు. ఇట్టి పాపకర్ములను భగవంతుడుమాత్ర మూరక పోనిచ్చుటలేదు. తగుశిక్ష నీప్రాణ మున్నప్పటినుంచియే విధించు చున్నాడే గొప్పవ్యాధిచేతనో పీడితులజేసియు, వారికప్పుడు తగు పరిచర్య చేయని అవిధేయతా శిఖామణులగు సంతానము నొప్పగించియు. యెంతకాలమదివఱకు కాపురముజేసి సర్వ కష్టసుఖముల ననుభవించియున్నను, యేవిధమైన వాంఛగలిగియో లేక దారపుత్రాదులపై మోహముడుగకనో భగవంతునిపై మనమును తదేకముగకాదు గదా నిసుమంతైన ప్రసరింపలేరైరి. అటులగాదు సుభద్రమాత్ర మాపై

---

బాల్గొని, చుట్టలు సారాయి త్రాగి, రోజున కాగు పర్యాయములు కాఫీ అలయముల కరిగి, అన్నము రుచించక, కాలకృత్యము లకాలములో నాచరించుచు జారత్వమందు 'శిఖామణి' బిరుదొంది యేపనియైనను సరియగు కాలమునకు, నియమితరీతి సవ్యముగజేయు టెఱుగక యితర దేశీయులచే హేళన గావింపబడుచు నానా యిక్కట్లను బడుచుంటిమి. శరీరారోగ్యమైనను సరిలేక. ఈదురవస్థయందు యు మనోబలిమిలేక ఆత్మబలిమిలేక. ఆత్మబలిమి అభివృద్ధికై పాటు పడినచో, విశ్వామిత్రునివలె, యే ఒక్కదేశమునేగాక, ప్రపంచమంతయును, శ్రీమన్నారాయణ భగవానున్నైనను మన యిచ్చవచ్చినట్లు స్వాధీనము చేసికొనవచ్చును.

యవసానదశలో. ఆదశ ఆమె నావహించినదాది కొంతమంది తదితర రోగులవలెగాక, సర్వసంగపరిత్యాగము జేసి సర్వదా దేహములో దారుణమగుచున్నను తనకు ఆకృపామయుని చరణంబు లేమఱక మనంబున నిలుపుకొని, చెవియొగ్గి కనువారలకెంతో ఆనందమయముగ నుండునట్లు చేసినది!

ఈ దశావిశేషములింకను గలవు. మన సంఘములో అన్ని మతములవారిలోను, సమానముండక, కనిపెంచి మసిపూసికొనిన చందమున, పురుషుడైనచో వ్యక్తి స్మృతిమాటటులుంచి వారికేవలమాత్రముగ నైనను యొక్క ప్రభాగము వ్రాయకపోయిన పుత్రులచేతను, సమును చీర సారెలతోనుంచి తేల్చివేసిన కుమార్తెలచేతను, నగనాణెములతోను, స్వతంత్రము లేను, అచ్చుపోసి విడిచిపెట్టిన ఆబోతువలె, గమనింప వలసిన గృహస్థాశ్రమ ధర్మమని మితిలోనుంచినాగనిన క్రోధముచే సతిచేతను, ఇదేవిధమున యెడయోనెపమున అందరిచేతను నిందితుడగుచు బాహ్యముగమాత్రము పాపము నిట్టూర్పులకు నిస్సారుడగుచుండును. ఇవ్విధముగ పోషణ భూషణలకుమారు, అంత్యదశంతయు దూషణతో సమాప్తమగును. రోగి జన్మరాహిత్య మార్గము గాని తన పాపోచిత కర్మయొక్క పశ్చాత్తాపపరివేదనగాని లేక, దేహబాధల కోర్వజాలక ఓపికున్నప్పుడు, గృహాభిరక్షములకై చింతించుచుండును. సృష్టి స్థితి లయాది హాంశముల నాలోచింపక.

సుభద్ర లోకులందరివలెగాక తానొక ప్రకృతి స్వరూపమేమో యనునట్లును, సాక్షాద్భగవన్మూర్తి యనునట్లును, జీవితమంతయు గడిపిన విధముననే అంత్యదశగూడ వెళ్లబుచ్చుకొనినను తనవారిని మోసపుచ్చుట కిష్టపడలేదు. కారణమేమన తానొక జ్ఞానబింబము గనుకనే. తన అసమానమైన దివ్యజ్ఞాన ప్రసాదంబుచే ఆశ్రయులకొక ఆశ్రయము గల్పించనిది తాను వారిని విడిచిపెట్టుట క్రమవిధి కాదు గనుక అద్దాని మార్గము జూపుట తన కర్తవ్యమని భావించెను.

తల్లిప్రేమ యిట్లుండునుగదా యని తెలియునట్లు, ఒకవైపున నారాయణ దివ్యనామోచ్చారణసల్పుచు రాముని నెట్లు జూచుచుం

డిరోయని అత్యాదరణతో పల్కుచుండునది వివాహము కాబోవు నప్పుడని కొనకనికి పెట్టెలోనున్న చాపు † కట్టపెట్టిన దీమాటలతో. "నా చేతిమీదుగ నే నివ్వడమైపోయినది. దీనిని పెండ్లికుమారుని చేసి నపుడు అమ్మమ్మయిచ్చినదని కట్టుకోమనండి"

ఈవిధముగ మృదుమధురోక్తుల బల్కునదిగాని మచ్చు నకుగూడ ఆగ్రహావేశురాలై, స్వతంత్రం గలవారినైనను, కలి వారి యందంతరివలెనే ప్రవేశం కాలేదని గ్రహించియు, ఒక్క కఠినపు మా టైనను అని యెఱుగదు ఆహా! యేమిశాంతసహనములు! ఎట్టి సాధు వాజనని! మనసంఘములో అవసానదశ శాంతియుక్తముగ నుం డదు. పై జెప్పబడిన వ్యవహార సందర్భముల మూలముననో లేక వ్యాధితయగువ్యక్తిపోషణకొరకైగాని (తల్లిదండ్రులకైనను వంతులతో) పోరాటములు జేయుచుందురు. వంతులు వేసుకొనిగూడ రోగికౌషధ సేవ సరిగజేయించరు. అదెటులో జరిగినను హిందూసంఘములోని విద్యయున నెట్టిదో యెరుగని యాడువారు రోగులకు పథ్యపానములు పెట్టుటయందెంత జాగ్రతవహింపవలెనో గమనింపక వారిచ్చవచ్చిన టుల యాహారపదార్థములబెట్టి తుదకు ప్రాణముపోయిన దరువాత అయ్యో చేతులారా తీసికొంటిమే.........పెడితిమే......పాయ్యే కాల మొచ్చెగాబోలు యెన్నడు తిననివాడు.........అదిపెట్ట మన్నాడమ్మా.........మింగడాని కొచ్చిందిగాబోలు యీతడవ రో గము ఖర్మమమ్మా......ఖర్మము! అని అనుట మొదలిడుదురు. అవసానదశలో ధనికుని ట సంచిలోనుండి డబ్బులొచ్చునట్లు, వేన వేలు వేల్పులు జ్ఞప్తికొచ్చుటచే మొక్కుబడు లపరిమితముగసాగును.

---

† మనదేశములో ఒక ఆచారముగలదు. పెండ్లిసమయములకు ముందు వరుని బంధువులు వరుని, వధువు బంధుగులు వధువును, మంచిదిన మాలోచించి అభ్యంజన ములు చేయించి పెండ్లి కుమారునిను, పెండ్లికుమార్తెగను చేసి క్రొత్తవస్త్రములు పెట్టుదురు. ఇటులనే పెండ్లిలోను శోభనములలోను అనేకతరుణములందు వధూవరు లకు కట్నముగా నూతన వస్త్రములను కట్టపెట్ట యాచారముగలదు.

వారికింట ఒకమూల దీపారాధనలు, అఖండములు, గొబ్బరికాయలు గొట్టుట ఒకమూలజపములు, ఒకమూల ఆయుష్యహోమము, ఒక ప్రక్కన లేనారికేళములేతనయాహారమని జెప్పుచున్న కేరళశాస్త్రజ్ఞునిచే గ్రహస్థాన విమర్శనచేయించుట, ఒకమూల ముడుపులుగట్టుట, వివిధ జనావళిచేవిభూతులు, శరీరముపైగల వస్త్రమే, తుదకు శరీరమే బరువగుచున్నరోగికి తాయిత్తులు, సవాశేరు జనపనారతాడు, పసుపు, కుంకుమలు రాచినదురాయి త్రాళ్ళు మెడకును, గుచ్చుకొనుచు బాగుగలావైన వేరునొకదానిని చేతికిని, ఎడమకాలికొక వెండ్రుకలత్రాడును కట్టుదురు. ఇంకకాలేదిట్టివి. ఒక్క అవయవమైనను మెదల్పలేని రోగికి మెడజీవి పట్టనిచెప్పి, శిరోమధ్యభాగమున తలచివికి (క్షౌరముచేసి) ఆవ, ఉల్లి, వాయింట, ఆపెంట, యీపెంట వేసి, రసాదులతో పట్టు తయారుచేసి తగిలించుదురు. ఇంక మార్పొందవలసినవిజాలగలవు. అందొకటి జెప్పబోవు బిచ్చుపనియే. ఒకప్రక్క రోగి మరణవేదనలతో అంత్యదశలోయుండగ, మనవారప్పుడు దప్పితే పిల్లలకంతకష్టము అ......అంత(అంబోతంత) పిల్లం అమరదని, కోడలొస్తేగాని కొట్టబడుటకు కొట్లుటకు కోపపడుట కవకాశముండదని, మేటిమేళగాళ్ళుండరని, బోడిభోగమువారు బోడిపాలెమునుంచి వెళ్ళిపోతారని, అటోయిటోగా ఉన్నవారుండి, చూసి సంతోషపడకపోదురని వివాహాది కార్యములను జరుపుచుందురు వివేకములేక, సంతోషము కొట్టుకుని పోతున్నట్లాపులమిత వ్యధపడుచుండగ, దానినించుకైన గ్రహింపక. ఇంతలో రోగి కోరుటచేగాని, యెవరైన చెప్పుటచేగాని రోగిని జూడవలసిన పద్ధతినిగాని వారికి చేయవలసిన విషయములనుగాని నెఱుగక స్థ † ల మార్పులను చేయుదు రెక్కువ ప్రయాసగల్పించి, ఇక మృత్యువావహించి, కబళించుచుండగ, రోగ మెక్కువైనప్పటినుండి జేయని విధముననే యింటనున్న వారందరును (గొందఱికి కంటివెంబడొక్క

---

† స్థలమునుగూర్చి నమ్మకమొకటి గల దంత్యాదశలో స్వస్థలమున స్వగృహముననే మరణించు టెక్కువవిశేషమని దలంచెదురు అది పుణ్యపదవికి హేతువనిగూడ కొందఱు చెప్పుదురు.

బిందువుబడకున్నను) రోదన ‡ ము గావించుదురు. చదువరులారా సుభద్ర సుజీవితమునకు స్తమయమైనది నారాయణ దివ్యనామస్మరణతో. రామునితల్లి అవసాన దశాంత్యభాగము ముగిసి మరణమాసన్నమైనది.

---

‡ కాశీదేశములో మృతినొందినపుడు విలపించుయాచారము లేదట. పైగ హసించుదురట. జననసమయమునందుమాత్రము రోదనలుచేయుదురని తెలియుచున్నది. నిజముగ దీనియందెక్కువ యర్థముగలదు. కారణమేమన ఒకవ్యక్తిజననమైనదనగా పాపమొడిగట్టుటకేగదాయనియు, మరణమొందిన పాపవిముక్తైనదనియు భావము.

# 11. మరణదివసము-భారతీయుల కాంగ్లవిద్య.

సుభద్ర దీర్ఘవ్యాధిచే పీడిత యగుట- ‡అమావాస్య మహిమా ప్రశంస - రోగముతో నున్నపుడు హిందూసంఘమువారు జేయు పనులు - అనుమానములు - విచిత్ర విశేషములు - వైద్య మెఱుగనివారు సహితము, భేషజచూడాధారము జేసికొని భిషగ్వరులమని రోగుల నాశ్రయుల దుఃఖాంబుధి ముంచుట - వ్యాధితులైనపుడైన యీ సంఘమందు తల్లిదండ్రులకు వారి సంతతి పరిచర్య యొనర్పకుండుట - సుభద్ర మరణవేదన - రాముడు తల్లి సాన్నిధ్యమును బొంది దుఃఖసాగర తరంగములలో తల్లడిల్లుట - బంగరు తల్లి (సుభద్ర) జీవకళలా పరమాత్మయందైక్యమొందుట - రాముని మాతృవియోగ విచారదావానల ప్రజ్వలనము - ఆతడు తన తల్లిలేని భవిష్యజ్జీవనమున కెంతో పరితపించుట - మరణ సంబంధపు హిందూ సంఘపాచారములు - మరణదివసము - ప్రకృతి వికృతిగ పరిణమిల్లుట-భారతీయుల కాంగ్లవిద్య- అనుకూల, ప్రతికూల సందర్భములు.

రాముని జీవితములో ఒక యామము గడచినది మూడింటిలో. ఇరువదేండ్లప్పటికప్పుడే నిండి పైనొక్కటి సూత్రము మార్గశీర్షమునం దారవదినమున బరివేళమైనది. ఈ వత్సర మెట్టిదని నే వక్కాణించను? ఇల్లుగట్టిన యేడును, పెండ్లిచేసిన యేడును, నేటియో జరుగునందురు పెద్దలు. మన మాత యప్పటికే రెండు నెలలనుంచి వ్యాధి

---

‡ఈదేశములో, మనవారందరును, (వైద్యము తెలియనివారుగూడ) ఆయుర్వేద వైద్యశాస్త్రజ్ఞులును, రోగికి, అమావాస్య సమీపించినకొలది వ్యాధి హెచ్చగుననియు, ముఖ్యముగ అమావాస్యనాడతి తీవ్రముగనుండుననియు, అమావాస్య గడచినచో రోగికి నిమ్మళించుననియు, అనుభవముమీద చెప్పుచున్నామని, నమ్మకముతో ననుచుండెదరు. కాని దీని నిజము కొన్నింటియందు జరుగుచున్నది. మఱి కొన్నిటిలో వ్యతిరేకముగ సంభవించుటయును కలదు.

గ్రస్థురాలై, మంచమునుండి తుదకు కాలకృత్యముల నెఱవేర్చుకొనుటకైన లేవ నశక్తతతో కోటయనెడి తన శరీరము నాక్రమించుకొని శల్యగతమై యున్న శత్రువు చేజిక్క, యన్నమును పేరునకే యసహ్యపడుచు, ఫలమన్నను పచింపవనుచు, తన యాకలినంతయు, యిక ముందు తాను దాటిపోయిన తరువాత, తాను బెట్టినట్లు ఆ యపార ప్రేమతో బెట్టరనిగాబోలు రామునకు బెట్టినది! మాటలాడుటకైన ప్రొద్దుండని మార్గశీర్షమంతలో మాయమాయెను. ఇక మాటలాడుటకే సహింపని మార్గశీర్షమే యటు కఠినత్వమును బూని పెడమొగము బెట్టిన దేమో యన్నట్లు పోవుచున్నపుడు, పూవు గుచ్చుటకు వ్యవధిలేని పుష్యము నేనుందునాయముని, యెంత వేడినను పెడచెవిని బెట్టి, దానినే వెంబడించుచుండెను. పుణ్యపర్వవంటి పూర్ణిమగడచి, చంద్రకళలన్ని యన్నితిథులలో గానవచ్చునని, మన జననికి వ్యాధి అ*మావాస్య దాపుకొచ్చినకొలది నెక్కువగుచుండెను. ఆమెకు శరీరవ్యాధి ఎక్కువగుచున్నకొలదిని వీని మనోవ్యాధి బెరుగుచుండెను. యిటులో యిక మాత లేకుండ సంతోషముగా గడపుటయని, దుఃఖమగు దిగులుతో గూడిన యాలోచన లపరిమితముగ మనమున మథించ మగ్గింప చేయుచుండె రాముని.

---

*అమావాస్యమహిమ:— "త్రిలింగ" పత్రికలో హిందూమతోద్ధారక ఉపన్యాస కేసరి శ్రీయుత ప్రభాకర ఉమామహేశ్వర పండితులు గారిట్లు వ్రాసినారు.

"అమావాస్యయందు సూర్యచంద్రులగు మనతల్లిదండ్రులొక్కచోటునను చేరియుందురుగాన 'దర్శస్సూర్యేందుసంగమః' యను శాస్త్రము బల్కును. ఆదంపతు లిద్దరు ఆనాడు బ్రహ్మాత్మమార్గ మాలోచించుచుందురు. గాన, మనము సర్వప్రయత్నములుమాని మనకు కావలసిన కోర్కెలన్నియు వారికి నివేదించుట ప్రకృతముగ కార్యసానుకూలమునకు హేతువగును. ఆదివసమున బరబోధస్వభావముల శిష్టమనస్కుల చెటుల నొక్క మార్గమునకడిపింప గలిగినట్లు సుగుణ దుర్గుణముల నియమించు నశింపజేయుచుకొని యుండగల్గును.

సత్పురుషులు సద్గుణపుంజముల నభిలషించినచో వారికోర్కెదీర్పను మావాస్య సిద్ధముగనుండును. దుష్టులు దుర్గుణములు గోరినచో వారికిని తక్షణము తీర్చును. ఇట్టిసామర్థ్యము తక్కిన ఇరువదితొమ్మిది దినములకు లేదు.

మాఘమాస మారంభమయిన దామాతను సాయముచేయుటకు గాబోలు! అప్పుడామె శరీరస్థితి నివురుగప్పిన నిప్పుచందముగ నుండెను. రోగమించుక వెనుకంజవేసినట్లు గనుపట్టెను. కానియది లోలోన పెద్ద దగుచు మింగివేయుటకు దగు సన్నాహము జేయుచుండెను. అప్పటి కింక నౌషధసేవ జేయించుచునే యుండిరి. నాల్గుమాసములు నాల్గు రోజులలో నిండునా రోగమామెను కృశింపజేయుట మొదలిడె. మందులు తిని తిని పాపమాబిడ విసుగుజెందినది. రోగము జీర్ణించినకొలది శరీర మెక్కుడు శుష్కించి అస్థిపంజరావలోకనమున కాస్కారముగల్పించు చున్నట్లుండెను. దురవస్థ వాటిల్లిన దా ప్రాణమునకు. కన్నతల్లి కటిక ఉపవాసములున్నపగిది వుద్ధరిణ్ణెడుదకమైన గ్రోల లేకున్నప్పుడు గూడ కడుపు బ్రద్దలగునటులు తినుచు తన కఠినత్వమునకైన విచారింప లేకున్నాఁడు రాముఁడు.

సప్తమినాటుదయమున, యిండ్లలోనివారింక నేమ వాకిండ్ల పాచియైన జేసుకొనకమునుపే డక్క వాయించుకొనుచు వచ్చినాఁడొక బుడబుడక్కలవాఁడు. వీఁడావూరు బ్రవేశించి అప్పటికప్పుడే పదియారు దినములైనదట. అప్పటికే ప్రతినిత్యమందరికిని ప్రశ్నలుసరియగుసమాధానముతో చెప్పుచున్నాఁడని వినుచున్నాఁడు రాముఁడు. అందుచే వాఁడు గుమ్మములోనడుగిడుసరికి రాముడక్కడికరిగెను. వెంటనే వాఁడు సాక్షాద్దేవుడంపిన రాయబారివలె, ఆతనికిసంబంధించిన పట్టుకొమ్మ యొక

---

సమస్తశక్తులను లోబఱచుకొనిన యమావాస్య, మంచివారిచే లోకమునకు మేలుసేయించును. చెడ్డవారిచే కీడుచేయించును. ఆదివసమునసమస్త కార్యములకు బునాదివంటిది. ఆదినమునుండియే సర్వము పుట్టుచున్నది. ఉత్పత్తిస్థానమగుటచే లోకమునకు తండ్రివంటిదాయెను. కనుకనే శాస్త్రములందు పితృదివసముగా పరిగణింపబడెను.

అమావాస్యయందు ప్రపంచకార్యములనిలిపివైచి భగవత్కార్యనిమగ్నులమైతిమేని భగవత్సంకల్పశక్తి మనయందు ప్రవేశించును; ఈశ్వరానుగ్రహముబడయగలము. దేవుడుఅమావాస్యయందు సృష్టిసంకల్పము జేయునుగాన ఆయనకు వ్యతిరేకముగ మనము బయలువెడలి మేముగూడ సృష్టించెదమని డీకొనరాదు. ఆనాడు మనమెట్టి కార్యముచేసినను అదియొక సృష్టిగానేర్పడును. ఇటులదైవద్రోహము చేయుట బిడ్డలుగలవానికి దగదు.”

పైదారుదినములలో పడిపోవుననియు, దానితో నగాధమునకు, బోవ నున్నాడనియు, జెప్పి, వాడొచ్చిన పనిదెలిసి యింతధర్మము చేయగనే యంతర్ధానమయ్యెను. మఱునాడు మధ్యాహ్నమున వానిసోదరి ‡సోదెయడుగగా, వెఱ్ఱి వేదాంతముగనుండు దానియందు సహితము ఆ యింట రోగియై పీడింపబడుచున్న యొక వ్యక్తి బలి కాబోవుచున్నదని స్పష్టీకరించినది.

శుద్ధదశమి ప్రారంభమపసవ్యపులక్షణములు సూచీకృతములగుటకు. ఆసంజ సమయముననే యింటి కెదురుభాగమున నున్న వటవృక్ష శాఖాగ్రముపై యేదియో ఒక వికృతమగు పక్షికూర్చొని కూతలుకూయ దొడంగెను. మాట్లాడినంత వ్యవధిలో సంజసమయము నిశాసమయ ముగమారినది. కాని రామునకదివరకువలె చీకటివచ్చినప్పటినుండి సుఖసుప్తు లగుదుమను వాంఛలేక యెంతప్రొద్దైనను నిద్దుర యావహింప దయ్యెను. రాత్రి నడిజాముయినట్లున్నది. ఆతనిమాత్రము నిద్దురో ల్లకుండుట సహేతుకమైనను యితరులకుగూడ భంగముగలిగిన దొక విధమగు యరపులచే. ఆవీధియందైదారు శునకములు వాటికేదో గొప్పవిపత్తు సంభవించినట్లురోదనధ్వనివలె మొరుగప్రారంభించినవి. భయమును గల్పించు యీకుక్కలచే భోత్కారముగ బల్కబడు 'భౌభౌ'లు వినికెంతో కర్ణకఠోరమాయె నొకవైపున మనస్సున కీయరపుల హావభావములు స్ఫురించగనే.

---

‡ హిందూదేశములో సర్వసాధారణముగ ప్రతివారును సోదెయడుగుట కల వాటు పడియున్నారు. ఆర్ద్రాసింట అస్వస్థగనున్నను, రోగముచే బాధపడుచున్న ప్పుడును మనుష్యులెండిపోవుచున్నను, దిన్నయన్నము వంటబట్టకున్నప్పుడును, చేసినపనులు నెరవేఱకున్నప్పుడును భార్యాభర్తలకనుకూలము తప్పినప్పుడును, పిల్లలు పాలుత్రాగకున్నను, బఱ్ఱె పాలివ్వకున్నను, యడుగుట స్వాభావికమైయున్నది.

ఇవి-సోదెగాని బుడబుడక్కలవారు మొదలగువారుచెప్పు ప్రశ్నభాగమంతయు కేరళశాస్త్రము పగిదికాక కాకతాళీయముగ పదిగడ్డలువేసిన ఒకటైన దగులకుండునా' యన్నట్లు, యేదోకొంచెము నిజమగుచుండును. ఇక మనవారి శాగదాత్రము ఇంటనున్నది గొంతకానికి గట్టిబెట్టి అట్టిశానిని తెలుసుకొనే టంతవరకు.

ఈవిధముగ నవమి, ఏకాదశి తిథులు వెళ్ళినవి. వ్యాధి ఒక విధముగ నుండలేదు. ఐదారు దినముల క్రితమునుండి యాచార్య‡ గారు మందుచాలించవలెనని చెప్పి, యింటివంకకు గూడ జూచుటలేదు. ఆ కారణముచేత గృహస్వామియొక్క మందున్న కమసాలి వైద్యునకామె యప్పటి యవస్థను గురించి చెప్పగ ఆయన ఒక మూలికతో మందు వాడ ప్రారంభించెను. ఇక కామెకు మన్ను కలుప ప్రారంభమైనది. ఓపికున్నప్పుడు సావకాశముగామె తారకనామమగు రామమంత్రమునే జపించుచూ యెప్పుడు‡ యూలోచనలు లేక ఆనాడప్పుడు పగలు రెండుఝాములు కానవచ్చినది రాముడకస్మాత్తుగ అంక దేవరకు విశ్వవిరహాబాధ యెక్కువగుటకు మందు తెచ్చుటకుగాను దూరపాలోచన లేక మన యూరివాని వలె, తల్లి కెల్లుండనో దగ్గరలేకున్నచో యని, సంశయమునైన మనమున జొరనీయక, 'అమ్మా వెళ్ళుచుంటి'నని రెండుమూడు పర్యాయములు ఊపిరిమాత్రమున్న తల్లితో జెప్పి, రాత్రికొచ్చెదననుచు ద్రోహియై చరించె నాదినము నామె నొంటిగ విడిచిపెట్టి పోవుటలో.

---

‡ ఈ ఆచార్య గారికి రవీంద్రనాథ్ టాగూరు మహాపురుషునివలె వయోవృద్ధులగుటచేత గొప్పవాడనుటకు చెప్పుచిహ్నమువలె, పెద్దగడ్డము గలదు. ఇక టాగూరువలె ఇంగ్లీషు బెంగాలీ భాషాప్రవీణులునయి కవిశేఖరులలో ప్రపంచమునందంతను ఖ్యాతినొందయగ, వీరు వైద్యశాస్త్రప్రవీణులై సమానమైన మెప్పొందుచుండిరి. ఈయన నాదినుండి సభద్రాపటీరవాసులకు భిషగ్వరులు, వీరు బృందావన పురస్థాపకులు:—(Founder of Brundavan)

‡ మనసంఘములో స్త్రీలు (యీ సంగుణమునందరికన్న) జబ్బుపడినప్పుడైనను వూరుకుండకు నోళ్ళతో వాపోవకను, మొగళ్ళను వేపుకుతినకను. అప్పుడువారు భర్తలనువిధముగ స్తూరోక్తులను బలుకుదురు. 'ఆనాడది జేసేవా, యీనాడిది జేసేవా పేరమ్మకేమి చేయించకున్నదంటే, నాకేమన్న చేయించరా? తుదకు వైరాగివలె కడుపులోనున్న పిల్లకే దోషము దగులకుండ, యేదన్న కాస్త, 'కాస్త' కట్టించుకుందామంటేగూడ యివ్వకబోతిరే దమ్మిడీ పెరుమాళ్ళు! ఇక యింతాళనన్ను చూడరాచ్చారారేమి? మీరు చూస్తమటుకు నారోగము తగ్గుతుందా? అక్కడికేదులేదు రండి తగ్గితే తగ్గుతుంది. లేదా ధన్యురాలనైపోతాను. ఎందుకెక్కడుందీ ఓమటుకు? వట్టి వ్యర్థపు బ్రతుకు మొండెములాగును నగనాకేమి లేక మొగుడేసున్నదని! (మొద్దునంటి మొగుడుఅని మెల్లగ)

రాముడిల్లువిడచినది మొదలాతనిజననికి సంధిగుణము బుట్టినది. యిక జెప్పరాని బాధపడిన దనుటయం దసత్యముండునా? ఆయిల్లాలు మనసెంతవ్యథపడిపదో గద! అద్దానిని, నేనెట్లిప్పుడు శమనజేయుదు? కూ్రరుడై ప్రవర్తించె నాడామె యవసానదశలో. దానికి ప్రతిఫలముగ నారాయణుడీశిక్ష వేసినాడు. ఇట్లా రేయిపదిగంటల ప్రొద్దుపోయినది. అంతట పక్షము దినములనుండి గ్రామాంతరురాలైన వానిసోదరి వచ్చినది. అప్పటికే వాక్బంధనగావింపబడి మాటాడలేకున్నది. కనురెప్పయైనను నామె మెదల్ప లేకుండెను పలుకులస్ఫుటముదప్పినది. ఇక చంద్రాస్తమయమగు కొలది యమపురిప్రాంతమున కరుగుచున్నట్లుండెను.

ఆరాత్రి రాముని సిప్పలమనోరథమెట్లున్నదని జెప్పుదు? క్రిందటిదినమూరికి పోయినను, అక్కడకు వెళ్ళినదిమొదలు మాకు చింతచే మనము కుందుచు ఎప్పుడొచ్చుదునాయని సకలప్రయత్నములు సల్పెను. దానియది నిరర్థకమాయెను. శ్రమమును భరింపలేని దలనొప్పియును, మాత్రముగలిగెను. యెటులనో దరువాత ఆరేయిప్రయాణికుల జనస్థలముం దంద వలె నిద్దురబోవుటకెత్నింప, Coming events cast their shadows before అన్నట్లు తెల్లవారగనే దుఃఖభాజకమగు సాగరమున మునుగనున్న గారణముచే గాబోలువాని కొక్కనిముసమైన నిద్దుర రాలేదు. అయితేనమ్మఆలోచనలు మిక్కుటమాయె. మఱివ్వా డింకెన్నియో వక్రపాలోచనలు జనించెను. ఎప్పుడు దెల్లవారునా, యని దొంగఅపడుచున్న కొలదికాలము నిదానముగనున్నట్లు గనుపడుచుండెను. క్షణక్షణమునకు రాముడు దిగ్గునలేచి గడియారమువంక దృష్టి ప్రసరించి, అయ్యో ఎట్లు తెల్లవారునా? యింకను...... గంట లేనా? నేనెప్పుడు తల్లిప్రక్కన పరిచర్యసల్పుచు పదములొత్తుచుందును? మాఅమ్మ కెట్లున్నదో గదా!

యెటులనో ఆరేయిఒక యుగమువలె గడచినది. దివాకరుడు మాత్రమాతనిపై కరుణాకరుడగుటచే ఉదయమైనాడు తనస్థానమున తూర్పుమూల. అప్పటికారుగంటలై వానిగ్రామమునకుపోవుపొగబండి

బయలుదేఱుచున్నది. అంతనాతడందులో బసినాడు. గంటలో అతను దిగవలసిన స్టేషనువచ్చెను. వెంటనే వాయువేగమున గృహోన్ముఖుడాయె ఆరాముడు. నాడెంత దుర్దినమబ్బా! కటకటా కన్నులనీరు కాలువలు కట్టనున్నదిగదా! యేవైపునజూచినను దుఃఖమే! ఎటుపోయినను, విచారసాగరతరంగములడ్డమొచ్చుచుండె. ఏమియాలోచనచేయుదమన్నను విచారబాష్పములచేయెడ తెరిపి లేకదడియుముఖబింబమే! విచారవీచికలుదప్ప మనమున మఱొండు ప్రసరించుటలేదు. ఆదినమున ఎట్టిసంతోషములో నున్నవారినిజూచినను రామునకు దుఃఖము పొక్కిరింతలుగనుండె. దుఃఖపడుచున్నవానినిజూచి యీతడసలే కదలలేకుండె. జీవితమునకు కళంకమేర్పడినది. జన్మపాడైనది. జీవచ్ఛవమువలెనుండుట మొదలైనది. గారబమంతయు ఆరోజుననే గాలికెగిరిపోయినది. పెంచువారులేక పెద్దవాడైనాడు. పిలుచువారులేక పిరికిజెందినాడు. పలుకరించువారైన ఉండరు గనుక పందగ మారినాడు. జీవితమంతయు యంధకారబంధురముగ గడించినాడు. అడుగుతీసిఅడుగుబెట్టలేడు. మనస్సంతయు పిచ్చిచే పొరలింపబడుచున్నది. తల్లులుపోయినవారిచరిత్రలెన్నియో తలపుకొచ్చుచున్నవి. మాతృవియోగావస్థచే గష్టపడుచున్న మిత్రుల యనుభవములెన్నియో యీతనిమనోబింబమునకు కట్టినట్లాయెను. మాయవలె పగలు రాత్రిగా ఉన్నట్లుండెను. మార్గమధ్యమున నొంటరిగ బోవునపుడు బులినెదుర్కొనినట్లుండెను. తినబోవు విస్తరి తీసినట్లాయెను. తల్లిలేక తల్లడిల్లవలసివచ్చినది. యెంతటిదుర్వార్త యాదినమాతని జెవులబడెను! యెన్నెన్ని బిడుగులొక్కసారిగపడినను అంతకఠోరముగానుండునా?

యిట్టిఘోరమైన యాపత్కాలముసంభవించిన విషతుల్యమగు దినము శుక్ల † సంవత్సర మాఘశుద్ధ చతుర్దశి. పుణ్యము చేసుకొనినది కావున నేపుట్టెడుకుంకుమ పుట్టెడుపసుపుతో వెళ్లమారిపోయిన దాదినమున యాబంగారుతల్లి. ఆ అమ్మ మరణము మనమున ఎన్నియో యాందోళనములకు గారణమైనది. ఆ దినమాపుణ్యఘటము స్వర్గావ

† 12 th day of February 1930.

రోహిణము మధ్యాహ్నం సరిగా పండ్రెండు గంటలకు. ఊరిలోనెవరి ‡ మనస్సునకు గూడ కష్టముదోచకుండ మృతినొందినది. ఇంటివారికైన నయ్యాదినముపవాస ముండనీయకపోయెను. ఆహా ఆమె ఈలోకమున నివసించినపుడేగాక, యాలోకమునకు బోవునపుడుగూడ ఎంత ఉదార స్వభావమును జాటినది! ఆసుభాషినింటనాదినుండి బనిచేయుచున్న చాకలివారు, అప్పుసరముబట్టినపుడు గోడగొబ్బె పెట్టుట కొచ్చేకూలి వారు యింతింతయని చెప్పుటకలవిగానట్లు చింతించిరి. వారాపెమంచి తనము చేతనే ఎక్కుడుకాల ముండగలిగితిమని. ఆపె ఇంద్రపత్తనమునకు పయనమయినవార్త వినినపుడెంతో పరితపించిరి.

ఆనాడొకటాము ప్రొద్దెక్కుసరికి వాడింటికొచ్చినాడు. ఇక ఆనందముప్పొంగు అనురాగపూరితమగు సంభాషణలు యెక్కడకుపోయినవో! అయితే అమ్మకు స్మృతితప్పలేదు. "అమ్మా" "అమ్మా" "అమ్మా" నన్నవరికి.......... .......... అని రోదనము గావించుచుండ అప్పటికిని బూర్వప్రేమతో ఓదార్చుటకు మొదలిడెను గద్గదస్వరముతో, చేతులు నివుడుచు. అదియొక్క రెండు నిముషముల కాలము మాత్రము. అంతటితో సమాప్తమైనది రాముడుముద్దు మురిపెములు బడయుట యీజన్మకు తల్లిదగ్గర.

మానవునకు మరణము యీరెండు విధములలో నేదైన సరే ఉత్తమమనియు, ముక్తిదాయకమనియు పెద్దలు నుడువుచున్నారు.

"కాశ్యాన్ మరణాన్ముక్తిః అథవాపుత్ర * సన్నిధౌ"

---

‡ మన హిందూదేశమందొక (ముఖ్యముగ బ్రాహ్మణతెగ వారిలో) చిత్రయాచారము గలదు. ఊరిలో శవము బోవుదాక భోజనములు చేయగూడదట. వంటకైన జేసికొనకూడదు. చేసినను అది బయకిరాదు. ఆయమ్మమృతినొందిన దినము మాత్రమీ సూత్రము నెవరి నెంతమాత్రము బాధించలేదు. కారణమామె 12 గంటలకు అందరు భోజనములుచేసిన తర్వాత వారిమనస్సులను నొప్పించుట కిష్టముండక, ప్రాణము విడిచెను.

* "చక్కదనములేల సంపత్కరములేల, విద్యలేల, భూమివిరిపియేల పుత్రపదవికన్న పుట్టుసా పదలును, విశ్వ."

దీనినిబట్టి బరీక్షించినను పుత్రుడగు రాముడామె సమక్షమున అంతులేని ప్రేమ మూర్తియగు తల్లి శాశ్వత వెడబాటు జరుగుచుండ దుఃఖించినపుడు దుఃఖించినను, "నారాయణ" దివ్య నామస్మరణము నామెచెవియొద్ద ననదొడంగెను. ఇందు మూలమున పుత్రసన్నిధిని కాలగతిని జెందినదనుటలో మోక్షము సంపాదించిన దనియేగదా భావము! మరణమువంటి విషాదకరమగు పరిస్థితులలోనైనను "కఠినచిత్తుని మనసు కరిగింపగారాదు" అను నట్లు కొండటికి నేత్రయుగ్మముల వెంబడ బొక్కటైన నీటిబిందువు పడక, యిల్లుకాలి ఒకడేడుస్తున్న చుట్టసిప్పుకై మరియొకడు కాదకులాడు చందమున ముసిముసి నవ్వు నవ్వుచు, యేదియో మనోల్లాసమగు ఊహాపోహాలతో, సముద్ర తరంగములవలె యుబుకుచున్న ఉత్సాహముతో, యరువుదెచ్చుకున్న నగ వెలవెల బోవు రీతి, దొంగతనముచేసిన వాని ముఖ చిహ్నములు సూచించు నైఖరిని, వీధినాటకమునందు స్త్రీపాత్ర ధరించుటకు తయారుచేయబడుచున్న ఘటమువలె సరిగ చాతకాక దీనమగు కంఠస్వరముతో గర్భవేదనలాయను నట్లుండు బలుకు లప్పుడప్పుడు బయల్వెడుచుండును. నక్కటా! కడుపులోలేనిది కావలించుకొనిన వచ్చునా? మన చిట్టితల్లి స్వర్గస్థురాలైనపు డిట్టి వితర్క విడ్డూర్యములు జరిగినవనుట యందెట్టి యసత్య ప్రగల్భము లేదు.

ఇంకను ఆమె చనిపోయిన దిన మెంత కళాహీనముగ నున్నదో ప్రకృతి యెంత మార్పుజెందినదో నేనేమని చెప్పగలను? సుభద్ర స్వస్థానమున నెంతోకాలమునుండి యీడుజోడుగా పెరిగినవా యన్నట్లు పెంపుడువాటివలె వున్న ఉడుతలు, ‡నెమళ్ళును, శుకశారిక

‡ ఐదారేడులనుంచియే ఆ యింటికిరాబడ్డ నెమళ్ళు, సొంపంగ వాటి నకాల మృత్యువొచ్చి ఆకస్మికముగ నోటగించుకొని పోయినది. మన జనని కిప్పుడీ మరణము సంభవించవలసిన యోగమున్న హేతువుచే గాబోలును! సర్వదా, ఋతు ఋతువునకు వివిధ మార్పులనుజెందు వృక్షజాలములపై కెగురుచు, ఆనందవాహిని మనమున పొరలునపుడు మనోహరముగ, కుప్పిగంతులు వేయుచు, ముద్దులు మూట గట్టునటుల కూతలుకూయుచు పింఛమువిప్పి, ఆ యింటనున్నవారికిని, మాకును మాత్రమేగాక వాని ఉదారబుద్ధిని వెలిబుచ్చుటకా యన్నట్లు; దారిని బోవువారికి సహితము నేత్రోత్సవము జేయుచుండెడివి.

ములు, పిచ్చుకలు, వాయసములు మొదలగు నవన్నియు విచార
మును జాటిన వారి విధమగు అరుపులతో.

ఇక నిచట ఆంగ్లవిద్య భారతీయులకు దగునో, దగదో కొంచెము ప్రశంసించెద. చదువరులారా నాపై ఆగ్రహము బూనకుడు. నిజముగ భారతీయుల కాంగ్లవిద్య బనికిరాకపోవుటచేతనే, ప్రస్తుతము మన సుభద్రాస్వర్గారోహణ సమయమున పుత్రులు చెంతలేకుండుట తటస్థించినది. ఆంగ్లేయులవలె స్వతంత్రమేయున్నచో, ఆంగ్లవిద్య నభ్యసించినను యెట్టి లోపము నుండదు. పైగ నది శ్లాఘనీయమును, ప్రశంసనీయమును అస్వతంత్రులమగు మనము, అధోగతినున్న దేశమం దుదయించి పరదేశీయులవలె, నితరవిషయములం దుండ జాలకపోయినను వారి మాతృభాషయను నింగ్లీషును గడించుటచే గాదా, మనికింత హీనత, నీచము, అస్వతంత్రము! చూడం డెంత ఘోరకలియో లోకమున దీపియగు తల్లికాని, తండ్రికాని, భార్యగాని జబ్బుగ నున్నప్పుడుగాని, తుదకు మృతినొందినప్పుడైనను, దగ్గరలేకుండ దూరముగ నుండుట తటస్థించుచున్నది ! యేమి పాపమో పాపమా, అవివేకతా మన మావిద్యలో బ్రవేశమగుట! ఆ విద్యలో జొరబడుటచే ఆయా సంబంధములగు నుద్యోగములను, వారిచే నియమింపబడిన నియామకములకును, లోబడి చేయవలసియున్నది! అట్టి సందర్భములలో మనము కష్టమొచ్చినను సుఖమొచ్చినను స్వతంత్రించి యెట్లు చరింపగలము?

భారతీయులు వారివిద్యలగు వేదశాస్త్రములను జదివి, శాస్త్రోచితమగు సంపాదనలతో యింటియొద్దనే స్వతంత్రముగ గాపురములు జేయుచుండినచో తల్లి కొడుకుల యెడబాట్లవంటి యిక్కట్లు సంభవించునా? కేవలము జ్ఞానమునకైన మనవిద్యలు బనికివచ్చును. సంపాదనకు సహితము సరసముగనేయుండును మనమిపుడు మైమరచి నలక్ష్యభావముజూపుచున్న ప్రాచీన హైందవవిద్యలు. హిందూమత శాస్త్రములననుసరించి పితృకార్యములనుజరిగింపవలసినపుడు సహితము భారతీయులెక్కడైన ఉద్యోగములలోనుండుట తటస్థించినచో, పై

యధికారు లితర మతస్థులుగాని లేక యితర దేశస్థులుగాని అయిన చో, వారికి మన మతాచారములును శాస్త్రసూత్రములును దెలియు నిగారణము చొప్పున, మన కా దినములందు శెలవు నివ్వక మనలను మన మతకార్యములందిబ్బంది పఱచుచుండుట యెవరును ఎఱుగని విషయముగాదు ఈ విధమున భారతీయుల కాంగ్లవిద్య విషాకరముగనున్నది కొంతవఱకు. కొంతవఱ కెందుకనగా, మిక్కుటముగ ధనవంతులైనచో, వారు నభ్యసించినను, నుద్యోగములు చేయ నక్కరలేదు. అప్పుడు హైందవ విద్యలజదివినను జదువకున్నను యంత యనిపించదు. ధనావసరముండకుండుటచే స్థానభ్రష్టత్వము గలుగ నేరదు. అప్పుడట్టివారికి మాత్రమా†హూణవిద్య విషముగ పరిగణింపదు.

"అన్ని దెలిసినవా రమావాస్యనాడుబోయిన, యేమియు దెలియని వారేకాదశినాడు బోదురు" అను లోకోక్తిప్రకారము, యేకారణముచేతనైనను విద్య లభింపకపోయినను, యీకాలపౌయ్యా రపింతులవలె లెక్కకు గడబిడలపాటలోక వందన్నర రాకపోయినను మాసశివరాత్రి నుదినమున సుఖసుప్తురాలాయెనా నాకసౌధాంతర్భాగములందాయమ్మ.

చనిపోయినది 12 గంటలకాతల్లి. నాల్గుగంటల వఱకింటనే, రామునింక నొదిలిబెట్టిబోవుటకు నిచ్ఛగించక ఉన్నది. కాని దురదృష్టవంతుని యెవరు బాగుపఱచుగలరు లోకమున? ఇక యింటినుండి దేబడి, స్నానాదులు చేయించిరి. ముత్యమువంటి ముత్తైదుమరణము గనుక, చంద్రబింబమువంటి ముఖము నదివఱకు మనసువసి దెప్పించుకొనిన రాజమహేంద్రవరపు కుంకుమచే ఆ బ్రహ్మతేజస్సు మఱింత దేదీప్యమానముగ వెలుంగునట్లు, నలంకరింపబడెను. రాముడప్పుడు

---

† Western education is very costly while eastern education in the Study of Veda and Sastra is comparitively very very cheap,nay practically free of charge. So it is foolish of us all Hindu brothers and sisters to invest the little we have for English education especially in anticipation of remuneration.

వంచిన దల యెత్తనేలేదు. కన్నీరేకధారగ కార్చుచు. అప్పు డొకమారు తనయొద్ద తుట్టతుద కొకసారి బుజ్జగింపుటకు కూర్చు నియున్నదను కన్నతల్లివంక తేటిపాటి కడుపునిండునట్లు, అప్పుడైన కన్నులకఱవు దీరునట్లు చూచెను. ఒడలంతయు పులకరింతలచేతను చెమ్మటలవలనను, విచారబాష్పములచేతను తడియుచుండెను. ఎన్న డును సంజసమయమున చన్నీటిస్నానము చేయగూడదనుటచేతను చలిచేతను చేయనివాడా దినమున ఆకాలములో మలయుచు శీతగాలి వీచుచుండ చన్నీటిస్నానము గావించి, పైన కన్నులనుండి వచ్చశ్రు బిందువులచేతను దడువబడి గజగజ వడంకుచు, మంత్రము లనుటలో తడబడబుట్టినది పాపమాతనికి.

ఇట్టి సుప్రసిద్ధమగు సుభద్రతనువును తనివిదీరునట్లుజూడవచ్చిరి పలుతెఱగులవారు. అందును త్రైదువలొక వరుసలో నిలువబడిరి వీరం దరుయీయామె సువాసినీ మరణమును మంగళప్రదముగ సూచింప దొడ గిరి. వీరికెదురువరుసలో వెధవవారునిలుచుండిరి అమంగళప్రదమగునట్లా మెమరణమప్పుడు. మొగవారందఱొకవైపున మొగములు పైకెత్తి జూచుచుండిరి. మధ్యలో ఆయమ్మకును కుమారులకును ప్రాంతమందగ్ని ని స్థాపనజేసి నాగపరము చేయించేవారు. అది కంట బడగనే, కలిక ముబెట్టినట్లాయెను. కారణమేదియైయుండునో మీరు గ్రహించగలరని దలచెదను.

కొంతసేపటికి పాడెపై§ బరుండబెట్టుపడి, గుడ్డచే కప్పబడిన తదు పరి, గట్టిగ నిర్దయులచే త్రాళ్ళతో గట్టబడెను. అనంతరము పసుపు కుం కుమజల్లి దానిని భుజములపై నిడికొని పోవుదురు స్మశానవాటి

---

§ పాడెపై పరుండబెట్టినపుడును, చితిపై పెట్టినపుడును యింటిలో సాధారణముగ ననుకొను మందలింపు లిట్లుండును. "మొహాన మొద్దులుపెట్ట" "నీ పాడెకట్ట" "దుంపదెగ" మొదలైనవి. ఇటువంటి తప్పులను, దుఃఖభూయిష్టపు పలుకల నొడలుదెలియక మన గృహములందు జిన్నబిడ్డలు కోపమొచ్చినప్పుడెల్ల మంచిచెడ్డలు విచారింపక, యుక్తాయుక్త విచక్షణేజేయదలచక కఠినముగ అనుకొనుచుందురు. ఇది మిక్కుటమైన పొరబాటుసుమీ.

కను ముందు కుమారుడు మృణ్మయపాత్ర బట్టుకొని నడచుచుండగ. అచట ఎంతటివారైన భస్మీభూతులుగావలసిన దేగదా! అయితే ‡ఎంత దగ్గరవారైనను వెంబడించరు. తుదకు రామదాసు చెప్పినట్లు "పుచ్చిన వక్కైన వెంటరాదు పొయ్యేటప్పుడు" గుర్రిభూమియందొక జితి జేర్చి, దానిపైన శవమునుంచి దగులబెట్టుదురు. * ఈ అమ్మకు రామునిసోదరుడు స్వహస్తములతో నిప్పంటించవలె నన్నప్పుడు వారి కందఱకప్పుడొచ్చిన దుఃఖమునకు మేరలేకపోయెను. కన్నతల్లిని, పెంచినతల్లిని, ప్రేమతల్లిని, దగులపెట్టవలసినపు డెంత దుఃఖముజనించును! చపలము పుట్టును? స్తంభీకృతులగుదురు? మాతకు వానిభార్యిత నిప్పంటించిననే, పైన పేర్కొనబడిన సావిత్రమ్మ ఆ తల్లికి బంధువగుటచేతనేగాక, చిన్ననాటి చెలికత్తెగూడనై యుండుటచేత తాను వెంబడివచ్చునపుడు తీసికొనివచ్చిన మంచిగంధపు చెక్కలతోను ఎండిన తులసివృక్షములను చితిపై వేసి అంతటి పుణ్యము జేసికొనిన ఘటము నిట్టివానితో పంపవలె బొందితో కైలాసమున కని. ఇట్లా ప్రేమమూర్తిని మాయమొనర్చుట కేమోయన్నట్లు దహనసంస్కారములు గావించిరి.

---

‡ (a) "ఎక్కడిసుతు లెక్కడిసతు లెక్కడిబంధువులు సఖులు నెక్కడి భృత్యుల్ డొక్కబడిపోవువేళల, జక్కటికి ఎవరురారు సహజము వేమా!"

‡ (b) "తల్లిదండ్రులు......తనయులాప్తులు...ఘనము బంధువులెల్ల నప్పటికైన దాను దగగదగిలి వెంటగారు యముని దూతలు ప్రాణమపహరించుకపోగ మమతలో పోరాడి మాన్పలేరు బలగమందరు దుఃఖపడుటమాత్రమెగాని యించుక యాయుష్యమియ్యలేరు"

* దగులబెట్టుటకు శవమును జితిపై పెట్టబోవుచున్నప్పు డెక్కడినుంచియో, హోరము వేసినప్పుడొచ్చుగద్దలవలె వచ్చుదురు గొంతమంది ముష్టిముండాకొడుకులు. వారెవరని సందేహింప బనిలేదు. వారెవరో ఆరోగ్యవంతులై యుండియు, మాంద్యస్వభావులై, విద్యనేదియు గడింపక, తుంటరితనములచే దినుటకున్నదానిని బాడుచేసికొని, అర్ధంచేసి బొజ్జబోసికొనుటకు తెలివి తెల్లవారినదగుటచే శరముండిపేసములదాల్చి కాటికాపరులమనుచు ("కాటిపాపలు" అనివాడుటగలదు)బయలుదేరు

ఇక దహనసంస్కారములు ముగియగనే బయలుదేరును వాదనలు. అదేమిచిత్రమగు యాచారములో? ధర్మసిద్ధాంతులు మనుష్యునకొక్కరీతిగను, గ్రామమున కొక్కరీతిగను, సమయమున కొక్కరీతిగను, సందర్భానుసారముగను, మనుష్యులనుబట్టి ధర్మసూత్రములను చెప్పుచుందురు. దీని కుదాహరణ మొకటి చెప్పెదను. అందరు ననుభవములో కొకమారు పోవలసియుండును. ఏయింటనైనను యెప్పుడైన ఒక వ్యక్తి చనిపోవుట ఘటస్థించినపుడు, అప్పుడచట మరణమొందిన బొంది సంబంధీకు లెవరెవరెన్ని దినములశుచి పట్టవలె, స్నానముతో సరిపోవున దెవరికనియు, మైల కర్త కెంతవఱకనియు, కర్తప్రత్యామ్నాయిగ కర్మ జరుపువారి కెంతవఱకనియు, ఇత్యాదిప్రశంస లెప్పుడును, ఎప్పటికప్పుడు, విష్ణుకథలు క్రొత్తలౌచుండురీతి, వచ్చుచుండును. ఇదేగదా ధర్మశాస్త్రములను గురించి జెప్పువ్యాఖ్యానముల ప్రకృతి! అలాంటి వికృత కారణములచేతనే, నాస్తిక మతావలంబకుల కసలే మఱింత నమ్మకము లేకుండ బోచున్నది! నిజముగకూడ అవి అంత అవశిష్టముగ యున్నట్లు తెలియపఱచబడుచుండ యెట్లు వానిపై నాధారపడుట? ఇదేవిధమున పితృకార్యసందర్భములను బ్రాహ్మణులు సమయానుసారముగ రకరకములగు మంత్రములచేతను, శ్లోకముల చేతను సంపూర్తి గావించుచుండిరి.

---

తారీదేశమున. అప్పుడు వారుచేయు మొండితనమున కంతుండదు. ఆదంతయు మోసమేగదా? చచ్చియేడుస్తున్నప్పుడు వీరికి ప్రాణమెంత ప్రేమపూరితమై, శోకావహమైనను, ఆనష్టముతో బాటుకొన్ని కానులు యిప్పటికాలపు బెండ్లిసమాయలకిచ్చు పైకమువలె కట్నములు జరుపవలెనండి. ఇది నిజముగ యెంతకర్మము! వారి నదుపు పెట్టు వారుండినచో వారిట్లుజేయ సాహసింపనోపుదురా? యేదెట్లున్నను, యిప్పటి వరకు వారూర చావులు ఘటస్థించిన ప్రదేశములలో నెల్ల రాజుకంటె బలవంతుడు గనుక మొండివాడు వారు మొండితనమునే సాధనముగ జేసికొని కొన్నినిమిషములలో లెక్కలేనన్ని రూపాయలు గడించుచుండిరి.

# 12. ఉత్తరక్రియలు.

జీవుఁడు బొందిని వదలిన పిమ్మట దానికి జరుగు పరిచర్యలు-విధులు-కాటికాపరులపన్ను-కర్మ జేయించు వారిపన్ను-యస్థికల నొకనదిం గలుపుట - నిత్యకర్మ- వాయసబలి - ప్రేతస్పృష్టి కైజ్ఞాతి వర్గమునకు భోజనములు - సువాసినీ మరణముజెందిన వారికి దేశములో జరుగు పరిమళోత్సవము - సుభద్రోత్సవము - హిందువుల యనుమానములు - జ్ఞాతివర్గపువారి వపనసంస్కారాది విధులు - గరుడ పురాణము- బ్రాహ్మణులపన్ను - (డాక్టరు ముర్డాకుగారి యభిప్రాయముతో)- పండ్రెండు పదమూడవదినముల కార్యక్రమము.

ఇహలోకమును వదలిన వెంటనే పరలోక క్రియలను, ఉత్తర క్రియలు, సల్పుటమానవ విధ్యుక్తధర్మమైయున్నది. ఈ యాచార మొక్క దేశమందేగాని, ఒక తెగవారికేగాని, ఒక్కమతమువారికేగాని కాదు. ప్రజాసమూహమునంతకు ముఖ్యవిధియైయున్నది. అయితే యియ్యదొక్క విధముగనుండదు. ఎవరి దేశమతాచారముల ననుసరించి వారు నడచుచుందురు. కావున హైందవ బ్రాహ్మణ స్మార్తస్త్రీయగు సుభద్ర కాలధర్మము నొందినపుడునసహితము, యిట్టి ఉత్తరక్రియలను మరణానంతర కార్యక్రమమును జరుపబడినది బావమరదులచే.

చనిపోయిన వెంటనే తల క్రింద దీపారాధన చేయుదురు. తరువాత గాని, అనంతరముగాని రెండుకాళ్ళ బొటనవ్రేళ్ళకును, రెండు చేతుల బొటనవ్రేళ్ళకును క్రొత్తగుడ్డపీలికలను కట్టుదురు. ఇంతలో పుత్రులున్న పక్షమున వారు స్నానముచేసి చనిపోయిన వ్యక్తిసమక్షమునందు తడిపిన క్రొత్తవస్త్రమును గట్టికొని సంకల్పముచేసి, తదనంతరము, ఒక పురోహితునిచే మంత్రములు చెప్పబడుచు అగ్నిలో గొంచెము హోమముగావించి మృతినొందినవారి కిహలోకపు పక్షపాత వ్యభిచారాదిదుర్బుద్ధి దోషాదులవిముక్తి గలుగునటుల మంత్రపఠనజేసి అప్పుడా

శవమును † పాడెయందు దానిపై స్థాపనచేసి, ఒక క్రొత్తగుడ్డనుకప్పి, గట్టిగ యేమనకట్టు కట్టుదురు. ముత్తైదువులయినచో వసంతకుంకుమ, పుష్పములు, తమలపాకులు యిత్యాదులను శవముపై జల్లుదురు. లేనిచో యీసందర్భములు మాత్రముజరుగవు. ఇక వారి వారిఆచారముల ననుసరించి శక్తికొలంది కొందఱుమేళములుపెట్టి ముందు కుమారుడుగాని కుమారులులేనిచో యితరులుగాని, అగ్నిపుంచబడిన మృణ్మయపాత్ర బట్టుకొని ముందునడచును. ఆతనివెంబడివచ్చును స్వారిశవముంచబడిన పాడె ‡ విధములగువారిచే మోయబడుచు స్మశానభూమికి. స్మశానభూమికిగొంపోబడు మార్గమధ్యమున మూడుచోట్ల వాహకులాశవమును జలప్రోక్షణచేసిన స్థలమందుంచి ప్రాణమున్నదేమోయని శ్వాసను బరీక్షింతురు. దీనినే దింపుడుకళ్ళయాశ యందురు. ఈ ఆశచొప్పున కొందరు మరల బ్రతుకుటయుగలదు అప్పుడువారు గొన్ని ప్రాయశ్చిత్తాది కర్మలు చేయించుకొనవలెను డబ్బుకర్చుబడి. కొన్ని ఇతర దేశములలో యెవరైనను మృతినొందిన యేడ్చుటకుగాను మనుష్యుల నేర్పాటుచేయుదురట. అటులనే ఇక్కడ మోయుటకుగాను ఏర్పాటుచేయవలెను. దానివెంబడివత్తురింక తనితరాప్తులును, మిత్రకోటియును, తదేక

---

† "పాడె" యనునది శవమును బయటకుబెట్టునది హైందవులు. ఇట్టిదానిని ఆంగ్లేయులు, "కాఫిన్" అని పిలుచుదురు.

‡ ఈదేశమున మరణములు సంభవించినపుడు శవమును మోసికొని పోవుట కమితముగ డబ్బుగుంజుదురు. కష్టసమయ మందరికిని వచ్చునదనియెఱచి బీదవారిని సహితము డబ్బుకొఱకిబ్బందిపెట్టెదరు శవమును తీసికొనిపోయి స్మశానమునకు దగులబెట్టుటకే. ఇదిశవవాహకుల చరిత్ర. అయిలే మన సంఘములో ఇప్పటికి అక్కడక్కడ పట్టణములలోను పల్లెటూళ్లయందును పల్లెలందును గొందఱు శవమును బట్టినచో పుణ్యముండునను భావముతో యెంత పెద్దవారైనను పనిగస్వారిని మోయుదురు. దీనిజాతిజములెట్లున్నను, యీయుద్దేశ్యము కొన్నిచోట్లలో ప్రబలియుండుటచే, అక్కడనైన మరణమున కొంచెముకష్టము కన్న శవవాహకులకింక కలుగునాయెనేయని విచారపడవలసివచ్చి పల్లెడిల్లి పలులేకుండ పోవుటెంతయో విశేషమే!

ధారగా ప్రవహింపుచున్న కన్నీరడ్డమొచ్చుచుండుటచే రెప్పలు తెరిపిడి పడియు పడకును. గొందఱుమాత్రము, అనగా భర్తచనిపోయినపుడు భార్యయును ఆపె సంబంధీకులు గొందఱునుయింట్లయొద్దనేయుందురు. వెంటనే మంత్రాదికర్మలచే మృతినొందిన బొందిని చి † తిపై బెట్టి దగులబెట్టుదురు. పెద్దకొడుకుచే తలక్రింద చిచ్చుపెట్టించి నిర్దాక్షిణ్యముగ, దహనకర్మసమాప్తిఁయినది సుభద్ర సుచరిత్రలో. ఆనాడేగాని లేక మరుసటిదినముదయమునగాని స్నానాద్యనుష్ఠానంబులు జేసికొని బయలుదేఱవలె దహనసంస్కారములు సల్పిన స్థలమునకు. అచటస్థిసంచయనమనునది కావలెను. అనగా దహనముజేయబడిన తనువుయొక్క యెముకలను గొన్నిటి నక్కడక్కడ శాస్త్రనిర్ణీతముగ నెన్నికొని ఒక మట్టిపిడతయందుంచుదురు.

---

† చితిపై కుండపెట్టి నిప్పంటించిన దరువాత, కర్తయు, శవమును మోసికొనిపోయినవారును (బంధుగులుగాని, బాధ్యతపట్టిన మిత్రులుగాని) అదిపూర్తిగా దహనమగువఱకు దానికి కొంచెముదూరముగ స్మశానవాటికయందే కూర్చొను యాచారము గలదు. దహనము పూర్తియగుదాక నుండకపోయినచో, తుదకు కపాలమోక్షమగు నంతవఱకైన నుండవలెనట. సరే దహనమగుట చితికి పేర్చిన కట్టెల పచ్చిచేతగాని, నెమ్ముచేతగాని, లేక గాలిసరిలేకగాని, మబ్బుగానుండిగాని, తుప్పరపడుచుండినగాని, లేక శరీరతత్వముచేతగాని, మరణమునకు హేతువైనరోగలక్షణములచేగాని శవము త్వరత్వరగా అన్నిభాగములందును అంటుకొననిచో, మనవారికరిసర్చి వర్కు ప్రారంభముఁజేసి యీలా జ్ఞానశూన్యులై పలుకుచుందురు క్రూరయోగములనుగుణించి,చేతబడులను గుణించి. అర్ధాను లక్షణముచేతనే త్వరగ అది అంటుకొనలేదనియు, సరిగ మండుటలేదనియు సమాధానములిచ్చుచుందురు. అంతట ఊరుకొనక పోయిన వారుపోగా వారికై ఇంకకొంత మృతి తెరంగు కనుగొనుటకై యదివరకు కర్చుగాక మూలుగుచు పడిఉన్న డబ్బును గొంతవ్యయమునుజేతురు. పిమ్మట లేనిపోని యనుమానములతో కుతంత్రములయందు బాల్గొని తమతోబాటు మరికొంత మందినిగూడ గష్టములకును కయ్యములకును నొడిగట్టుటకు గర్తలుగఁజేతురు. ఈ విధముగనున్నవి మనసంఘపుఁబిచ్చియపూహాలు దురభిప్రాయములు. హాస్యాస్పదమగు నమ్మకములు!

ఈ కర్మవిధులన్నిటిని రామసోదరులుగూడ దుఃఖమానసులై సల్పిరి. ఇకయేమున్న దప్పుడే రెండైనది మాతయదృశ్యమై నేత్రములు మాత్రము పూడలేదు. కన్నతల్లి కనబడకపోయినను రెండవనాటికి జన నిసంబంధ మింకేమున్నది? పాపమీ అస్థి సంచయమే, ఇదియైన స్థితిమా! యీతనిమానసము మాటిమాటి కుప్పొంగకుండజేయుటకు నిత్యకర్మప్రా రంభించినారు మెటులనో. ఆనాడంతయు రోదుపులు పెడబొబ్బలతో వచ్చువారితోను, పోవువారితోను, గడచినది. ఇంతలో ఆతని యన్న పయనమై మన సంఘపాచారప్రకారమా యమ్మయస్థికలను నిర్మల కృష్ణవేణి కర్పించపోయె విజయవాడకీ వియోగమున కొకప్రక్క విచా రపడుచు. ఇక చనిపోయిన తరువాత ప్రతిదినము ఉరివెలుపలనొక తటా కసామీప్యమున తల్లిపోయిన బాధకైన సహింపనగునుగాని యెండకో ర్వలేమంచు వృక్షచ్ఛాయల నడ్డము జేసికొని ఆయమ్మకు తర్పణాది క్రమ మును కర్మకాండజెప్పి రందరును ఒకరిజేతిక్రిం దొకరు తిలోదకములను వదలుచు శిలపై పెద్దవాడధికారియై ముందు జరుపుచుండగ.

తల్లి బ్రతికియున్నంతవరకు నాపెకుజేసినదేదియు లేకపోయినను యిక కడుపునపుట్టినవారు చేయునదల్లా రెండుమాటలు. మొదటిది మరణించిన తర్వాత పండ్రెండుదినములును కర్మచేసి, యన్నమువండి వాయ ‡ సములకు వేయుట. రెండవది చనిపోయిన వ్యక్తిజ్ఞాపకార్థమై

---

‡ వాయసములు.

మన సంఘములో ఉత్తరక్రియలు (నిత్యకర్మ) జేయునపుడు అన్నముపండి ప్రేతతృప్తికై పెట్టుదురు. అప్పుడద్దానిని వాయసములొచ్చి తినినచో మృతినొందిన వ్యక్తికట్టి కోరికలును లేవనియు, లేనిచో యేదో మనోభీష్టము లుండుటచేతనే అన్నము దినుటలేదనియు భావించుదురు. మరియు అప్పుడు మరణించినవారి సంబం ధీకులు "ఏమికోరికుందమ్మా ఏమి నాయనా!...నీబిడ్డలను సరిగా జూడమనియా? నీభర్త నందరము విడిచిపెట్టూరకుంటామనియా? అమ్మను విడిచిపెట్టలేకనా ? నీడిక సహాభాగము యివ్వమనా? నుత్తియునుపరు పెట్టలేదనా? అమ్మాయికి నీనాను యివ్వ లేదనా? యేమిటి-చెప్పునాయనా అమ్మా...నీకేలోపముండెదు. చెప్పుతినమ్మ.." అనట మొదలిడదురు. ఇక్కడొక జిజ్ఞ. వారట్లనగానే ఆవాయసములు తిను

సంవత్సరమునకొకతూరి ఆతిథియందు పితృదేవతలకు పిండప్రదానము సల్పుచుందురు. సత్పుత్రులేయున్నచో తల్లిఋణము తీర్చుకొన దీర్చవలయునని జ్ఞానముండినచో, యెద్విధమగు కుతర్కవాదనలందును భాగస్వాములు గాకుండిన పక్షమున.

ఈవిధముగ ఆ పద్రెండవ దినమునను ప్రాతఃకాలమున పుత్ర సంతతిని పెట్టి పుట్టిన యీ యమ్మవంటి పుణ్యమూర్తులకు కర్మ జరుగును. ఇంతియేగా దీ దేశములో సంఘపాచార విశేషములును శాస్త్రప్రమాణములును విధులును. కాలధర్మమునొందినవారు ప్రేతలగుదురు గనుక వారికి తృప్తిగలుగునటుల, భర్తగారు సుభద్ర బోయినపుడా వూరిలోని జ్ఞాతివర్గపువారి నందరి ననుదినము బిలచి భోజనములు పెట్టించినారా పదిదినములు. ఎనిమిదిదినములు గడిచినవి. తొమ్మిదవ దినము ప్రారంభమై సూర్యుడంతకంతకు నెత్తిమీదికి చనుచున్నకొలది యెక్కువాయె జనుల ఉత్సాహపు బుకలాటలు, పొక్కిలింతలు. దేనివిషయమని పాఠకులెవరైన సంకోచింప నవసరమే లేదు. సుభద్ర సువాసినీ మృతినిగురించి యింతయా ఆవిషయమనిన, "నాకేమి పున సంఘముండు"? అని గ్రంథకర్త సమాధానము జెప్పవలెనా? సూర్యుడింతసేపులో మాయమాయినాడా భగవాన్నా నాడాకాశమందు స్త్రీసంఘమంతయు బికిపోతుండగ యజునకైన జెప్ప నలవిగానట్లు.

ఏబదిరువదిసంవత్సరములు గాపురము జేసినను నూకీ సుభద్ర భాగ్యమబ్బి, ముసలాయన ఉండగా పోనటుము పటసి చనువయోగదాననియు, యెంత అదృష్టవంతురాలో మా అప్పయని గొంటసనా, సిజ

టయు గలదు కొన్నిసందర్భములలో జెప్పుదురు. వాయసములు గనుక వెంటనే వచ్చి విస్తరిలో బెట్టిన యన్నమును తినుచో యేకోర్కెలేదుగాబోలు. బ్రతికున్నప్పుడు ఒకటి నెమ్మనములి... వేధించను లేదు. అట్లాగే యిప్పుడును యేవిలేకుండ పోయినవి. అని అనుచుందురు. పోయినవ్యక్తి వ్యాధిచే నెక్కువగ పీడింపబడినచో, అన్నివాంఛలుడుగున్నయు ఆకారణముచేనే యెట్టికోర్కెలుండవు. కనుక కాకులన్నముదినుననియు గొందరుజెప్పుదురు,

ముగ బ్రతికినన్నాళ్ళు బంగారపు పూజచేసికొని యేలా ఉన్నదో అలాగే వెళ్ళ మారిపోతుందావిడె అని గొందఱును, మహారాజమ్మో మహారాజు, మహారాజంటే యీవిడేగాదంటమ్మా, చూడండి లేక పోతే అలా మహాలక్ష్మిపోయినట్లు గౌరీలోకమునకు పోతుంది పుట్టెడు పసుపుతోను పుట్టెడు కుంకుమతోను అని గొందఱును, యెంకటివా రికి యిట్లు స్సించునమ్మా యింటికి చేసికొన్న మొగుడు బిడ్డలు అం దరు బాగుండగా, వారి చేతులమీదుగ దాటిపోవటం అని కొంద రును, ఆడదానికి కొకేమికావలె యే మాట చెవినిబడి, బ్రతికిన న్నాళ్ళు అల్లాడకుండ పోయిన మొగుడికోసం, తర్వాత పిండాకుడు పెట్టక, చుట్టకుందుకు గుడ్డయివ్వక యేడ్పించుకుని తిను పాపకర్మ మును ఒడికట్టుకొను యీ కాలపు దుష్టసుతులు పెట్టు ముప్పు తిప్పలు పాలుకాకుండను లేచిపోయింది స్వర్గానికి అని కొందరును, పోనీ పాపము నాలుగునెలలనుంచి మహాబాధ పడ్డదమ్మా యిల్లాలు, ఆవిడె బాధ విరగడై పోయినదని కొందఱును, ఆవిడెకేమిగాని అదృష్ట వంతురాలె ముసలాయనకొచ్చినవి తిప్పలన్ని అనేవారును, అయ్యో చూడు నిన్నసాయంత్రమునుంచే ఊపిరికొట్టుకొని, కొట్టుకొని యిన్ని రోజులను చితక్క తనప్రాణముగ జూచుచున్న తన ముద్దుల మూట యగు రాముడు దగ్గిర లేకబోవుటచే, వానిపైగల భ్రమచేగాబోలు, పోలేక పోలేక ప్రాణము తుదకు వాడొచ్చినదాక యుంచి పోయి నదినాడు అని కొందఱును, అనుకొనుచుండిరి. ఆరాత్రి గడచినది. పదియవదినము ప్రవేశించిన దొకవిధమగు పరిమళముతో. ఆనాడు సుభద్రోన్నయము సలుపబడె అత్యంతానందముతో మంగళప్రద మగు వసంతోత్సవమువలె పసందుగల పచ్చని పసుపుతో. హిందూ సంఘములో యిది యొక యాచారము. స్త్రీలు గనుక భర్తలకన్న ముందు మరణము జెందినచో, చని పోయిన పదవనాడు బంధువులందరును ముఖ్యముగ ముత్తైదులం దరును చాట పైచాటనుంచి ఒక్కొక్క రొక్కజోడుచొప్పున వాని యందు పసుపు, కుంకుమ, రవికెగుడ్డ, తాంబూలము, పుష్పము, నల్ల

పూసలు, మూసివాయనపు సామగ్రియు, దక్షిణసహితముగా నుంచి ఒక చెరువుదగ్గరకుగాని, కాల్వదగ్గరకుగాని కోనేటిదగ్గరకుగాని వత్తురు. అక్కడ రేవులో వీటినన్నిటిని అందరికి వాయనముల నిప్పించి, దరువాత యింటికి వచ్చినపుడు వాటిని చుట్టుప్రక్కల వారికొక రజకునిచే‡ యిప్పింతురు. ఆజనని ప్రసూతినొందిన పదియవదినము పన్నెండుగంటల కెట్లున్నదని నేజెప్పగలనంతె దుఃఖములో మునిగియుండుటంబట్టి? అది మిక్కిలి లోతుగాకబోయినను, సర్వదా పశువులచే అందలి నీరములు శుభ్రమగుచున్నను, దానిని తగు కట్టుదిట్టములయందు గ్రామస్థు లభిమానించి యుంచకబోయినను, రేవులో నె

---

† మనదేశములో ముత్తయిదువలు చనిపోయినపుడు చాటలు పంచిపెట్టించుదురొక రజకునిచే, చుట్టుప్రక్కల వారిండ్లలో. ఇతర సమయములలో మూసివాయనపు చాటలనోము-జేసికొన్నప్పుడు యింటివారే (స్త్రీలు) పోయి ఒక్కొక్కజోడును వాటియందుంచవలసిన రవికగుడ్డ హరిద్రకుంకుమాదులనుంచి, ముత్తయిదువులకు బొట్టుపెట్టి యిచ్చెదరు. లేదా వీరు వారిని వాయనము తీసికొని వెళ్ళవలసినదని కోరినమీదట వారేవచ్చి తీసికొనిపోవుట యుగలదు. మరణానంతరము మాత్రమట్లుగాదు చనిపోయినవాటిని పంచిపెట్టినచో అమంగళమనియు, యశుభమనియు యెంచి, యిరుగుపొరుగులవారు సతేరారు తీసికొనిపోవుటకు గొప్ప భయోత్పాతము గలిగి మనస్సులలో-నేమో జచ్చినవారందేదో భూతరూపమున యవతరించిరని యపూహపడి. ఇక పాపముల కన్నిటికి భైరవులున్నారనుచు గుణములకుననైనను, కులమునకు నీచులగు పాపమూరజకులను వీరమంగళమని యెంచునట్టి భీతాహాకృత్యము నెంతో యవివేకతతో తోటి సోదరుని ఇంకొకవంశమందు జనించుటచేతను తమ కూలి బత్తెముల కాసించిన హేతువు జొప్పునను యీ చాటలను ప్రతియింటిలోను పారవేసి రమ్మందురు ('పంచిపెట్టుట' అని గూడ అనరు అంత అశుభమట పదవాడుకలో సహితము) అప్పుడు, చాటవేయబడ్డ యింటివారు చావుచాట పడేసినారని పడుకోపము, జీకాకు, అనుమానము, తద్వారా రోగగ్రస్థులగుటయు యివన్నియు జెప్పుట కసాధ్యము. ఇట్లు బిచ్చినమ్మకములచే మనస్సు నింత దౌర్బల్యము గావించిన, తమకును, తమ యాశ్రయులకును, దేశమునకును ఆరోగ్యత, అప్రయోజనమే గాని వేఱుగాదని గుర్తింప ప్రార్థింపబడుచున్నారా బాలగోపాలము

అంట్లు మొదలగునవి నిర్భయముగ ఆరోగ్యవంతులమును, సుకుమారు
లమును అనుకొను నవనాగరికత ప్రవీణులమని మిడిసిపడే పడుచులు
దోసుచు తమకు తోటి పశువులకు జలమును మురికి చేయుటయందు
దోడ్పడుచున్నను, అందేమియు చిత్రముగబుప్పించు తామరగాని కలు
వగాని కనుపడకున్నను, పైకి సాధువువలె గనుపడి లోపలికి జనిన
కాలికి చుట్టవేసికొనుటకు దిట్టముగ నల్లుకొనిన కలువలతో సంబంధ
మేమియులేకున్నను, పావమొక యెకర మొకరన్నర వైశాల్యము గల్గి
యుండెను. దానికి నలుప్రక్కలను వేసవి రాగానే మాగాణి గడ్డవేసి
గట్లనెత్తుగా కనుపడునట్లు చేతురన్ని వైపులను రేవులుగా
యేర్పాటుచేసి. అందు తూర్పురేవులోనే ఆయమ్మకు తుట్టతుద పసుపు
కుంకుమిచ్చి పంపినది. ఈ తటాకమునకు దక్షిణమున పదిబారల
దూరమున అమరేశ్వరాలయ పెద్దరాతి మంటపమొకటి యుండెను.
ఆదినమున యీ సాధ్వీలలామ విశ్వాసము, ప్రేమ, మంచిదనము,
సుగుణ సంచయము పూరనందరిని పూరుకోనివ్వక కడపటి సారొక్క
పర్యాయము సంతోషముగా మిత్ర బాంధవకోటిమధ్య కొంతదవ్వ
కాలముబుచ్చెదనని కోరినట్లప్పుడా బాలగోపాలము, యిసుకవేసిన రా
లనట్లుగావచ్చి వారిచ్చువచ్చిన ట్లుచితాసనముల నధిష్ఠించిరి. దృష్టి
యంతయు రేవులో పెట్టిన పసుపుచే నలంకరింపబడిన చాటలవంకను,
దీనవదనములతో గూర్చున్న యన్నదమ్ముల వంకను ప్రసరించుచు.
ఇట్లుండగ రామసోదరత్రయ మొక పూజ ప్రారంభించినారు. అదియే
లక్ష్మిపూజ. అప్పుడు మృతురాలైనతల్లికున్నవి కొద్దినను అవియు
బురాతనపు వస్తువులైనను వాటిని పసుపు కుంకుమలతో భక్తితో
పీటిచే పూజచేయించిరి. ఆయ్యదంతయు చూచుటకెంత శృంగారమని
నేజెప్పి మిమ్ము ఆనమితానందమునం దుంచగలను?

ఇక మన దేశమందింకొక పద్ధతిగలదు. అదేదన, పదియవనాడు
కర్మచేయువారే గాక, మఱి మృతురాలైన వ్యక్తియొక్క జ్ఞాతివర్గమం
తయు (పురుషులు మాత్రము) వపనము గావించుకొని, చనిపోయిన
వారికి తిలలతో ధర్మోదకముల నిత్తురు. దీని తాత్పర్య మికనుంచి ఆ

వ్యక్తికిని వీరికిని సంబంధము తీరినదని. ఆదినమప్పటికే రెండుగంటల కాలమయినది. సూర్యుడు నడినెత్తిమీదినుంచిపోయి ఆనాడుగూడ కర్మయంత యదివఱకువలెనేజేసి, తుదకు కర్మనిమిత్యార్థము తీసికొని వెళ్ళిన పరికరము లన్నిటిని నచ్చటనే † దగులబెట్టుటయో బారవేయుటయో చేయుదురు.

మన దేశములోగల యింకొక ఆచారవ్యవహారమును జెప్పవలసియున్నది. మృతులైనవారికి సక్రమముగచేయు, నిత్యకర్మకుదోడు ప్రతిదినమును ఒక పురాణమును జెప్పింతురు. అద్దానిపేరు *గరుడపురాణము. ఈబిడ స్వర్గస్థురాలైనపుడు మాత్ర మీ బురాణమును జెప్పించలేదు. పదకొండవ పన్నెండవ దినములందు జరుగు షోడశము సపిండీకరణము, దానములు, సర్గానరోహణాది కర్మకాండ యంతయు సమయానుసరిణి, కాలానుసరిణి, వారివారు మంత్రకల్పకరణములతో, వారివారి పూర్వపరిచయానుభవములంబట్టి జరిపించుచుందురు నిమిష నిమిషమునకు డబ్బు తీసికొనుచు. పెద్దపెద్ద దానములు పురోహితము చేయించువారు తమ చేతిలోనే అక్షింతలు, నీళ్ళుతో సహా దానిని విశిచిపెట్టు నాయనా అనుచు. తీసికొనుట యాచారమని డబ్బు కాజేయుట మరిగినారు. ఇక ముసలిముండకు పసిడికంకణములను తెలి

---

† 'తట్టను తగులవేయుదురు.' దీనినే మన వారుసామెతగా వాడుదురు. అనగా యెవరైన ఒడలు తెలియక, కాపురపు తాహతుకుమించిన పనులను చేయునపుడు సర్వము నాశనము చేసికొనుచుండిరను భావముతో కర్మాంతమున సమస్తము తట్టతో సహితముగ తగులవేసి నాశనము చేసినట్లు చేస్తున్నాడని తాత్పర్యముతో మండిపడుచు మందలింపుచుందురు.

* ఈగరుడ పురాణమును మరణానంతరము జెప్పుదురు మనదేశములో. అయితే అన్నివర్ణస్థులవారును గాదు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు మాత్రమే యని తెలియుచున్నది. ఇక నాల్గవవర్ణము వారగు శూద్రులలో యెవ్వరికైనా మరణము సంభవించినపుడు వారికర్థబలముండి బుద్ధిపుట్టినచో వారీపురాణమును గాక, యేదియో కథలను జెప్పించుదురు. వారిలో కొందఱిప్పుడు. నాగరికతయు, విద్యయు ప్రబలుచున్నకొలది ధనముగలవారు కొందఱు బ్రాహ్మణునిచే యీ గరుడపురాణ కాలక్షేపమునే చేయించుచున్నారు. కాని యిది జాలఅరుదు.

గున మరణాది ఘోర విచార సందర్భములలో కూడ వీ రదేమిటో వారికి గొన్ని గొన్ని కట్ట†డులు గలవని లాగుచుందురు. షోడశపు బ్రాహ్మణార్థమునకు వచ్చు బ్రాహ్మణులను గుఱించిగాని, వారి బ్రాహ్మ్య మెట్టిదనిగాని, వారి నడత మొదలగువాటిని వ్రాయ నేరికి తరము?. అట్టి యపభ్రంశపు పనులు చేయువా ‡రాద్విజులు? వారి గుడ్డలుజూచిన రైలు యింజనులో పనిజేయువారి వస్త్రముల నతిక్రమించి యుండును కాటుకచాయలో. వారి దేహమంతయు మాలిసుచే యని గుఱ్ఱము వలెనుండును. నేత్రయుగ్మములో నిద్రాదేవిచే సర్వదా వరింపబడి, రసికుల గాఢాలింగనలవలె రెప్పలు మూయబడుచు, అప్పుడప్పుడుమాత్రము మలయుని శీతగాలికి కదలుచుండిరేమో వారన్నట్లు, తెరవబడుచుండును. ఇక ముఖ పంకచందము ముట్టించుకొని పోవును. దంతధావళ్యము మాత్ర మతి ప్రశంసనీయము. కొండలకుంకు బూడిదరంగుఛాయ. కర్మకాండకును వీరికిని మనకు హిమాలయ పర్వతపంక్తి యంతదగ్గిర. శుచియున్న వారి కెంత ప్రేమో పైవాటిని బట్టి తెలిసినది. ఇక రుచిగా దా కావలసినది. వీరు వచ్చునది పితృకర్మలకైనను, పాపమొడికట్టుకుందుమని కుందక నిశ్చయముగ, ప్రొద్దు పోవునని వలహారములుజేసి, తమలపాకు లాహరించి కర్మచోటు కొచ్చిన నప్పుడదంతయు సరిగ కడిగికొనక, అన్నము రుచింపక మూర్ఛాడుకొనిన తమతమ తాతాచార్ల వారిముద్ర దక్షిణ†మనిషి ఒకటింటికి రెండు మూడు నాలుగు రూపాయలను యిచ్చుదురో లేదో యనియు

---

† Dr. Murdoch (P. 114 'Quit you Like Men')
"The expenditure on Shraddhas although generally not so heavy is in some respects more demoralising".

‡ "సత్య మమరియుండ జ్ఞాన మమరియుండు,
జ్ఞాన మమరియుండ సత్యముండు
జ్ఞానసత్యములును సమమయిన ద్విజుడగు".

† ఒక్కొక్కప్పు డిదియే వారి అనుగ్రహము సరిగలేకపోతే పెద్దపన్నుగ మారును.

కంకతో రైలుకర్చుగూడ యిస్తామని చెప్పారువారు అని సూచీకృత భావములను బయలుపుచ్చుచు, అదనరకు మిక్కిలినదానికొచ్చు క్రేన్ను లకును, ఆవలింతలకును, నిద్రచే ఎప్పుడుశాంతి జరుపుదుమా యని వేచి యుండి, కొన్నికొన్నిచోట్లలో తొందరమీద ఉత్తరాపోసన మంత్రము రాకపోయినాసళ్ళుతిప్పి విస్తరిచుట్టుపోయుటగూడ మఱచిపోవుటయుగ లదు. ఇట్టివారిని బ్రాహ్మణులుగ బెట్టికొనిగదా మనవారు పితౄళ్ళ నుద్ధరింపజేయుదమని దలచుచుందురట? అహా యెంత అధర్మము! ధర్మవిరుద్ధము! పాపను మనదిగాగతిసంచరించిన మన పధోగతిగాదా? అందుచే తనే యిప్పుడిప్పుడు మాత్రము గొందరు దెలివిదెచ్చుకొని పిండముల నగ్నిలో హుతముచేయుచున్నారు అదియే పైనపేర్కొనబడిన దాని కంటె సర్వోత్కృష్టము సుండీ బ్రాహ్మణులు భోజనములు చేసిన దర్వాత పిండములను గంగలో కలుపుదురు లేదా గోవులకుపెట్టుదురు. అప్పుడు వాటిని శునకాది జంతువులు తాకినచో శ్రాద్ధము వృథా యని చెప్పుదురు పెద్దలు.

పద్రెండవదినమున, శాస్త్రీయముగ పితౄళ్ళనర్చనజేసి, వారి నుద్దేశించి బ్రాహ్మణులకు సక్రమరీతి భోజనములనుబెట్టిన దర్వాత యిష్టపంక్తిలోవారు భుజింతురు. అప్పుడు మనసంఘములో ఒకపద్ధతి గలదు సంభావనయిచ్చుట. ఆనాటి సాయంత్రము భోజనాదులైన తరువాత దేశాచారప్రకారము రామకృష్ణహమం దూరివారును, యాప్తులును సమావేశమైరి. దాసిభావ మేయన, వారిని అనగా భార్యను గోల్పోయి అపత్నీకుడై పండితుడైనను సభాపూజ్యాధికారము బోయి

† కొందఱు పితృదేవతలకై తయారుచేసిన పాకము ('పితృశేషము')ను పుచ్చుకొనమని నిషేధింతురు. అందులకు వివిధకారణములను జెప్పుదురు. దేవతార్చనపుకల మనియు, అది పుచ్చుకొనినచో, వారి భర్తలకు తాము స్నానముచేయక అన్నమువండిన పనికిరాదనియు చెప్పితీరుదురు. ముఖ్యులగువారు పుచ్చుకొనవలెగనుక అర్ధానికే భుజింతురు. ఏమైనను దీనిని తిన్నవారు మఱునటిదినము స్నానమాడి, తరువాత తద్దోషనివారణకై వారివిధ్యుక్త ధర్మానుసరిణి గాయిత్రిమంత్రముతో పంచాక్షరితో జపింపవలెనని యందురు.

ఔపాసన, వైశ్వదేవాదిక్రతువులకు వీలుదప్పిపోయి యున్నదై పెత్తనములో కష్టముసంభవించియున్న, వీనిదండ్రి నోదార్చుటకును, మాతృ వియోగ నిర్భాగ్యులగు సోదరత్రయమును దుఃఖసాగరమునుండి ఓదార్చుమాటలచే వడ్డున పడవేయుటకును, పెద్దలైనవారికి, చిన్నలను వచ్చినకష్టమునకు వగచిన ప్రయోజనము లేదుగనుక, కసిపెట్టి ఉండమని జెప్పుటకును, ఆశీర్వచనముచేయుట కొచ్చిరి పెద్దలందరు. ఇది యొకవింత గొల్పువిషయమే! దీని యుద్దేశ్యమేమి? పొర్లుచున్న దుఃఖమును కట్టువడునట్లొనర్చుటకా? లేక చచ్చుచున్న పామును మఱింత చావమొత్తుటన్నట్లే తెంచుటకా? ఈఆచార మెందులకో నాకర్థము గాక ఆశ్చర్యము మాత్రము గలుగుచున్నది. ఇంతలో పెద్దలైనవారును విద్యావంతులైనవారు ఒకటిరెండు పనసలు కొందఱుమాత్రము నట్లుండుటంబట్టి మెల్లగ చెప్పుచున్నను, మిగిలినవారు స్వరయుక్తముగ ఇతర సమయములందువలె శ్రవణానందము గొల్పునట్లు చదువుట ప్రారంభించిరి. రాముడు నప్పుడక్కడ పీటలపై కూర్చుండి యుండిరి. రామునికి తనయున్నలవలె ముందొక హరివాణమును, అందొక ఉదకపూరితమైన రాగిబిందెపాత్రము ఉద్ధరిణ్ణయు పెట్టినారు. వెంటనే ఆచమనముచేసి, కాల వంచికొని వారికర్మననుసరించి భగవంతుడు చేసిన శిరచ్ఛేదమునకు మానభంగము జరిగినట్లు కన్నీరు కట్టుగుడ్డను దడుపుచుండ అప్పుడప్పుడు వెనుకవైపు గోడకు దగిలించియున్న పటమునందవతరించి దర్శనమిచ్చుచున్న మాతనుజూచి మఱింత దుఃఖించుచుండెను. ఇంతలో యింకొక చిత్రపుసందర్భము జరిగినది వారికి మామలు క్రొత్తబట్టలు కట్టబెట్టిరి వాటిని గట్టబెట్టిరో, నంటగట్టిరో నేను జెప్పలేను. రామాయణములో పిడకల వేట అన్నచందమున యేడ్పులో నూతన వస్త్రధారణజేయమని జెప్పువారలజూచుటకు రామునకు క్రోధముమాత్రము కొంతనుటుకు జనించినదికాని అంతలో అది ఆపనివలెనే అవ్యక్తతని మనమునస్ఫురించి సమసిపోయినది. ఇటుల గడచినవి, ద్వాదశరాత్రములు. త్రయోదశదివసమున ప్రొద్దుననే యింటనున్నవారు అట్లాపోసికొనవలయునని అనుచు ముఖ్యముగ కర్మచేసినవారు అనగా పుత్రుల

నభ్యంజనముల చేయింతురు 'ఎట్లాగో కాస్త గోరెడుపెట్టి' అని. ఆనాడుదయము రాముడెట్లు తలంటి పోయించుకోవలయునో తెలియదు. తల్లి తనువులేక, తల్లడిల్లుచున్న రామునకిటువంటి భోగము లెందుకో యని మనస్సున గొప్ప యాందోళన పడినాడు. కాని వద్దని గట్టిగ ఆగ్రహావేశుడై నిరాకరించుటకు దనకు శక్తిలేక పోయినప్పటిలో. అదివరకు జనించెడి ఉష్ణమును సహితము అమ్మగడుపు చల్లగ, అత్తగడుపుచల్లగ, పదిమంది కొడుకులు పదిమంది కూతుళ్ళుపుట్టి ........ ......... వెయ్యికాలాలపాటు ............" అని అవాంఙ్మానస గోచరమగు ప్రేమమిళితమగు దీవెనలనుజేయుచు శిరము దనముద్దులొలుకు చల్లని హస్తము నుంచగనే, శమన గలుగునది ఆనాడెవరెంత శిరోమర్దన గావించినను చల్లదనము రాలేదు. దీనికి హేతువు గానరాక పోదు. మృతించిన మాతకైపడు అపరిమిత పరితాప దావానలమాజ్యము త్రాగు అగ్నిహోత్రునివలె, జ్వాలాపూరితముగ బాలసూర్య ప్రభోద్భటమువలె మంట మండుచుండ అద్దాని నప్పుడు పర్జన్యాస్త్రమే చల్లార్పలేదేమో యన్నట్లుండ వారి హస్తములా దానిని శమనచేయ నుంకించుట? ఆరోజున యింకొకసంగతిగలదు. అది యొకసంతర్పణ. దానినే వైకుంఠ సమారాధనందురు. దీనితో ముగిసినవా జననికికరామాదులు చేయవలసిన ఉత్తరక్రియలు.

# 13 ఎక్కువ కష్టములు †

జనని వియోగము - గృహదుస్థితి - కళత్ర వియోగము
మరణసమయమున రోదనవాదనలు - ద్రవ్యనష్టము -
విద్యాభంగము - శరీరరుగ్ణత - గృహచ్ఛిద్రములు - విరక్తిభావములు

"గురువులరాక, దాసిమృతి గుఱ్ఱపుదాడియు నల్లునల్కయుఙ్
పరసతి గర్భవేదన వివాహము విత్తులు జల్లుకాత్రియుఙ్
పొరుగున నప్పుబాధ చెవి పోటును వీధిని దొమ్మరాటయుఙ్
గలవు దరిద్ర మార్థికము గల్గ నొకప్పుడు కృష్ణభూవరా!"

మానవునకిట్లుగదా యెక్కువ కష్టములు సంభవించుట! లోకములో కష్ట‡సుఖములుగాని మంచిచెడ్డలుగాని స్వానుభవమువిూదగాని దెలియవు. రాముని కిరువది వత్సరముల వయసున జనని కాలగతినొందెను. ఆమెతోనే శోభ, అదృష్టము లక్ష్మిలేచి పోయినవి. ఇక గృహస్థితి దుస్థి*తికొచ్చినది. మాతృవియోగమునకై విచారమానసుడై కృశించుచు జిహ్వ కాదరణగ వేళపట్టున ఒక ప్రూటైన పిడిచెడు మెతుకులు పెట్టు వారులేక మూడుమాసములు ముప్పతిప్పలుబడి మూడుయుగములవలె గడపెను. ఇంతలో రాముని భార్య గాపురమున కొచ్చినది. అయితే దుఃఖము సమిసినదా? లేదు. కాని కొన్నికష్టము

---

† "Misfortunes never come single, but in battalions."

‡ కాళిదాసు.

"అధరస్య మధురిమాణం కుచకాఠిన్యం దృశోశ్చ తైక్ష్ణ్యంచ,
కవితాయాః పరిపాకం హ్యనుభవరసికో విజానాతి."

*మెండైన ప్రధాని లేక మెలగుటయెల్లన్, గొండంత మదపుటేనుగు తొండము లేకుండినట్లు దోచుర"

లీడేరినట్లు గనుపడినది ఇట్లు రెండు మాసములైన గడువకమునుపే, తగి లినకాలికే తగులునను చందమున వెనకవచ్చిన దుఃఖమునకుగార్చి నకన్నీరెండకమునుపే, మఱల కన్నీరు మున్నీరగునట్లు శత్రుమధ్య మందు నిస్సహాయుడై బాణములచే గొట్టబడు భటుని భంగి మఱియొక దుర్వార్త వినవచ్చెను. అయ్యది ప్రియురాలి మరణము నుగురించి. తల్లి కెడబాటు జరిగినట్లే, అర్ధాంగికిని తనకును గూడ పట్టు దాని వగ యేర్పడినదేమో అన్నట్లు, సంబంధము దీరిపోయెను. శ్రేయ సికొఱకు తెత్తోనేగాదా పూరిలో సంబంధము తీరినది. చిరకాల ప్రాణస్నేహితునితోగూడ వారికిగల అవిచ్ఛిన్నమైన మైత్రిని బరిక్షచేసి భంగపఱచిన దాక్షోమ లీ లోకమును విడిపోతూ. "ఇచ్చిన సంబంధము చచ్చిన తీరునని", వానికిని బిల్లనిచ్చినవారికిని ప్రాణము పోయిన మఱునిమిషముననే సంబంధపాశములు వీడిపోయినవి. కట్టుత్రాళ్ళు తెగిపోయినవి. మరణసమయములందు మనదేశములో అదేమి ప్రారబ్ధమో యేడ్పులలో సహితము నిష్ఠూర్యములతో సత్యాసత్య వివరములపై ఒకరిలోనొకరు తర్కించుకొనుచు పోరాటములు సల్పుదురు. కావలెనని బిల్లనిచ్చి పెండ్లిచేసి అమ్మాయి బాగున్నాన్నాళ్లు చెప్ప శక్యముగానంత ప్రేమ యుట్టిపడునట్లు సంచరించుచు అప్పుడల్లుడికి చీమకుట్టినను బాముకఱచినట్లనుకొనుచుండువారు తమపిల్లకు దైవసంఘటనముచే జబ్బుచేసి ఆయుర్దాయములేక ప్రాణముపోయినపుడు, మూఢత్వముచే, పశువులవలె మంచిచెడ్డల నాలోచింపక, కడుపులో మంట కొలది అనుకుంటేగాని ఆవేశము తీరదని చెప్పుచు ముండమోగనైన బ్రతుకక పోయెగదా నామబిడ్డయని శవముచుట్టు చేరినవారి సమక్షముననయనుచు రోదనవాదనలు సలుపుచుందురు. ఇట్టివాని నన్నిటిని యవివేకతనవలయునా లేదా? దీనికంతకును గారణము విద్యలేమియే! ఈవిధముగ యెవరో "ద్వీపదాన్తు" అని శాపముబెట్టినట్లుగ దెబ్బమీద దెబ్బ దాకినది రామునకు. లోకములో పురుషునకు హితముగనుండువారు తల్లికంటెను, భార్యకంటెను, వేఱెవరైనగలరా? చచ్చి యేడ్చునపుడు ముసలివారూరకుం

డరు. ఎప్పుడును పొదపెట్టుట కలవాటుపడియుండుటచే న‡ నప్రారంభింతురు. అయ్యది వినువార లందఱికిని ముఖ్యముగ పిన్నవయసువారలకు విసకటగనుండును. అప్పుడప్పుడ పరిమితకోపమునకుగూడ కారణమగును.

---

‡ ఎవరైన చనిపోయినపుడు, కర్మజేయువాడుగాని, కర్మయొవరి కర్తృత్వము మీద జరుగునో వాడుగాని చిన్నవాడైనచో, వపనము గావించుకొన వలసివచ్చిన పక్షమున వారు నవనాగరికతా బద్ధుల నాచరింపనిష్టులై, అంబష్ఠుని తన యిచ్ఛ వచ్చినట్లు వపనము గావించుమని జెప్పునేమోయని ముదుసలివారు, 'జుట్టుగొప్పదమంత' 'బాగాగొప్పదమంత' 'చిన్నదికాకుండ' 'గిరజాలేకపోతే రోసినట్లుంటుంది' 'కొనలు కత్తెరవెయ్యబోక' మీసాలుండనియమంటాడేమో ఉంచకూడదురోయి! 'చంకలవ్వి చేయబోక' అనుచు నెత్తిమీద చాతయుచాతగాక క్రొత్తగా క్షురకర్మచేయుట నేర్చుకున్న నాపితుడు (కమ్మరవారిచే సాపుకొట్టించిన నాటుకత్తితో దోకి వదలిబెట్టి చెక్కులుదీసిన బోడితల మంటబుడుచున్నను, నెత్తురు గారుచున్నను, "అబ్బా" యనిన మంగలితో మాటాడునేమోయని ఎలికనుతినవలెనని కన్నముదగ్గిర కాపువేసియున్న పిల్లివలె, అక్కడనే నిలవబడియుందురు. ఆహా ఏమి ధర్మములో యీ సంస్కర్తలు జదివినవి! మీసముల విషయము, చంకలువిషయము, గిరజావిషయము మొదలగు చిన్న వాంఛములనుగూడ శాస్త్రజ్ఞులు మఱచిపోకుండ చేర్చినారు. యీకాలమున బెద్దపెద్ద విషయములను గుఱించి వ్రాస్తుంటేనే యెక్కడెక్కడ భాండాగారములు బట్టనున్నవి పుస్తకములు బెట్టుటకు. అలాంటిదంత చిన్నసూత్రములుగూడ చర్చింపబడినవి దొంగలచే. దొంగలుకాకున్న మఱేమి? ఉన్నమాటలనిన అందరికిని కోపమే! దొంగలా మఱేమి? పచ్చిదొంగలు. వీరి కన్న భిల్లులును, ఘూర్కాలును నయము. ఇక బ్రాహ్మణులను జూచి బ్రాహ్మణేతరులు దూషించినను, ఖండితముగ వ్యాసములువ్రాసినను యేమిదోషమున్నది? న్యాయముగ మాట్లాడితే బ్రాహ్మణులు సరిగ వారివృత్తు†లలో మతాచార వ్యవహారముల నతిక్రమింపక సదాచారులై యున్నంతవఱకు వారికిదగిన గౌరవము లానంగెడి వారలే. బ్రాహ్మణులు కల్లు సారాయి చుట్టలు ద్రావి ఆస్తిని ధ్వంసముగావించి అల్లరిచిల్లర వ్యవహారములు చేయుచుచుండ శూద్రాది జాతుల కెంతనీచముగు ‡ మర్యాదలు ప్రబలినవో చూడుడు. బ్రాహ్మణుడుపోయిన హీనవర్ణస్థుడు మంచముపై నుండిలేవడుగదా! ఇదంతయు దేనికి? నేనొక దృష్టాంతరమిచ్చెదను. కృష్ణాతీరమందొక గ్రామములో ద్విజోత్తము డనబడుచు అధ్యయనపరు డొకాయన యెప్పుడును భార్యపై కిరాతకులవలె నుండు మ్లేచ్ఛులైన నుచ్చరింపగూడని కఠినపు మాటలను బూతుకవియాయన్నట్లు, యాకవిలాఘార, ప్రజ్వరిల్లుచున్న అగ్నిజ్వాలలుబోలె పరిపించుచుండును.

† భగవద్గీత ౧౮వ అధ్యాయము

బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణాంచ పరంతప।
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః॥ (౪౧శ్లో)
శమోదమస్తపశ్శౌచం క్షాన్తిరార్జవమేవచ।

దురదృష్టముచే, ముద్దులమూటయగు *ప్రేయసినిగూడ గోల్పోయి, ఖి‡న్నుడై నాడు రాముడు. అప్పుడు బంధుగులును, మిత్రులును వానికి కష్టములు గూడ రోగములవలె మనిషికి రాక మానకుండునా యనియు, కష్టసుఖములు కావడికుండల వంటివనియు, కష్టములే కలకాలము ముండునా యనియు, ఆరుద్రావలె విచారముచే కుందుట తగదనియు, ధైర్యము దెచ్చుకుని ఉండకపోయిన వీలులేదనియు, యీ లోకమందు జన్మయెత్తుటచే వచ్చిన నష్టము యీరీతిగనే ఉండుననియు, వేదాంత సంబంధమైన హితబోధలు జేసిరి. అంతరంగమునికి మనసుకు గొంచెము ధైర్యము వచ్చినది. కాని మనోనిబ్బరము

జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మస్వభావజమ్॥
(౪౨ శ్లో)

శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్।
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్॥
(౪౭ శ్లో)

‡ 'బ్రాహ్మణుల మతగౌరవము—గుండు రాఘవదీక్షితులగారి విరచితము'.

* ఈ యువతి నాటకము మొదలువచ్చి నాందివలెను, వర్షాకాల ప్రాకారమందప్పుడప్పుడు కనుపడి అంతలో మాయమగు నక్షత్రములమాదిరియును, యీ మాయాప్రపంచమున, జీవిత మొక లీలయని సృష్టీకరించినది. పాప మీబిడ తల్లిదండ్రుల కష్టాదెవ యొకతెయే. అందుచే వారి సర్వస్వ మీపెయేగదా! వారంత లక్ష్మీపుత్రులు గాకున్నను, అసలు దరిద్రమనస దెంతగిరివారై ఉన్న దానిలో నెమ్మ-పుగ తమ పుత్రికకే బెట్టి, పెంచి పెద్దదానిగ జేసిరి పూర్ణిమ నాటి చంద్రుని హాసించునట్లు. ఇక పదియవ వత్సరము పయి పడకమునుపు సుభద్రా నికేతనా వాసుడగు రామునకిచ్చి పరిణయము సల్పిరి. అప్పటికప్పుడే, యీ కాలపు తల్లిదండ్రులవలె గాక, వారుండునదొక పల్లెటూరైనను విద్య నేర్పించిరి, తగు శ్రద్ధతోను, స్త్రీలైనను విద్యలేకున్న జెడిపోవుదురనియు పతికిదగిన సతికావలెనను భయముతోను బాగుగ చదువుటయు, వ్రాయుటయు, గణితమందతి నిపుణతయు, వచన కావ్యములనవలీలగా వల్లనవేయుటయు, చేయగలిగిన సామర్థ్యము గలిగి యుండెడిది. వివాహమైనదాది, స్త్రీజాతికి సహజసిద్ధమగు రీతి మతింతె మనోగోళ మీపెను విస్తరించి సద్గ్రంథావలోకనము చేయదొడంగెను. కాపురమునకు పోవు పూర్వము మూడువత్సరములలోను మునిగిపోయినది ముఖ్యమైన మూ†డు గ్రంథములలోను. అవియే మన హైందవులకు ప్రాణసమానములుగదా! శ్రీ మహాభారతము, శ్రీమద్భాగవతము, శ్రీమద్రామాయణము. వీటిని విపులముగ జదివి యెచ్చటైనను, యేశ్లోకమునకైనగాని, పద్యమునకైనగాని యర్థము చెప్పుటలోగాని, కథాభాగ ను చర్చించుటలోగాని యసమాన పాండిత్యము బడిసినది. మరియు ఇట్టివేర

ము

దెచ్చుకొని దుఃఖశమనమునకు †గ్రంథావలోకనము చేయుచుండెడి వాడు. ఈవిధముగ కొద్దిరోజులు గడపిన తరువాత గర్తపురిలో వుండి "ధనమున్నదిగదా" జీవనము జేయవచ్చునని తలచుచుండ "మనమొకటి దలంచిన దైవమొకటి దలచును" అను సామెతగ (Man proposes, God disposes.) వాటి నన్నిటిని భగవంతుడు నీటిబుడగలుగ జేసెను. కారణము రాముని ధనమొక వైశ్యదేవర అపహరించి దిగమ్రింగినదని తెలిసిన దొకనాడు.

---

మగు విలువగ్రంథము లీక కొంతోయిష్టము. అందులో ప్రప్రథమముగ చెప్పవలసినది "భక్తవిజయము" యీ యింటి కొక్క—లోటు మాత్రము గలదు. ఆదెద్దన స్త్రీలకు సహాయముగ ప్రసాదింపబడిన గాత్రము లేకుండుటచే వీనులవిందుగా పాడగల్గిన నేర్పులేనిదై అందులకై చిన్నబుచ్చుకొను చుండెడిది. ఇంతలో, యిట్లుంతో పోయిన చిన్ననమును వెళ్లదీయగనె, ప్రజ్ఞానపహించిన యౌవనముతో ముచ్చటగ ముత్తెదువుతల్లి, తల్లిదండ్రులాపెను తన ప్రాణనాథుని చెంత చేర్చి ప్రేమయును ముత్యాలపు టొడలో ముంచి వేయదలచి, వారి కోరిక సిద్ధింప చేసికొనిరి. కాని యీశ్వరసంకల్ప మెటులున్నదోగద! రెండుమాసములైనను గడచినవో లేదో, యీ కోమలి కోరిన దాహుతి చేయుమని రుద్రభూమొక దినమున క్రోధావేశముచే వేచియున్నవన్నట్లు గభాలున, యప్రతీకప్పు డకస్మాత్తుగ మ్రింగివేసిన దీనతీతిలకము బోయవానిచే కొట్టబడి క్రిందపడిపోయిన తన దంపతి క్రౌంచ పక్షివలె, భర్తను, తనను దరించు మనను యాసతో, యాసించు మాతాపితరులను, దుఃఖమున ముంచి నరిగి శక్తిసంవత్సరములో కళకళలాడుచు నోములు నోచుకొనుచు పేరంటములకు బోవుచుండు ప్రాణములో యౌవనాడు. ఇట్లు కాలమృత్యువు వాతబడిన యీ త్రయోదశవర్ష ప్రాయురాలైన యువతికి భగవంతు డాలోకమున శాంతినొసంగుగాక!

---

†From childhood Rama has been religious minded so far as anything has been tolerably orthodox and reasonable. But where so ever anything is discussed to extremity, with inconsistencies or improbabilities, he acts a fearless critic in being reformatory and satirical. Divine engagements occupied half of his childhood. Often did he use to go in for contributions along with his friends, and involve himself into such sacred duties and performances as 'Saturday Bhajanas' and 'Sri Rama Navami' and "SreeKrishna jayanti." And regarding his philosophic temperament, it can be fully found in his Study of the lives and works of Rama Thirtha, Vivekananda, Ramakrishna Paramhamsa, Sankara and Ramanuja While 'Githa' and Sundarakanda (a part of Ramayana) werehis masterpiece subjects for prayers which occupy a couple of morning hours in his daily routine of work.

అపుడా యానముతో, శరవేగమున పరుగులిడుచు, రైలుమీదపడి ఆగ్రామము జేరి యచటగూడ గొంతతడవు గ్రామస్థులందరిచేతను దేవరకు కొలుపులుచేసి తిరనాల చేయవచ్చిన వారిచేతను నోదార్చబడి, ముందు మంచిదశవచ్చి బాగుండునటుల పెద్దలచే నాశీర్వదింపబడి ఆశీర్వాదఫలము, బాగుగానుండుట యటులుంచి, లక్ష్మిఅదివఱకే తొలగినహేతువుచే, చేతిలో కాసు* లేక సకలయిక్కట్లకు లోనై విద్యానష్టము గలిగినవాడై అప్పటినుంచి తిండికి పలుబాములు బడుచు, కతువులోనిదింత చెప్పరానియైన ఆవేశము తీర్చుకొనుట కాప్తులగువారు లేకుండుటచే లో లోనమ్రింగి, కుందుచు "త్రిపీడాస్థుదినేదినే" అన్నట్లు మూడువిధములగు గష్టములచే కాలము వెళ్ళదీయుచుండెను. వేళపట్టున యన్నపానాదులు లేక ప్రతినిత్యము. ఇక మిక్కిలి కష్టముగు నాలుగవవిషయము విద్యాభంగము.

ఈవిధముగ చతుర్విధ మహాగ్రహ ఫలముల ననుభవించుచున్నాడు రాముడు అప్పటికైన శనిదేవత కనికరింలేదు. లేక కర్మయే విమోచన కాలేదో! ఏదెట్లున్నను పాపులగు చెడుగ్రహములు షష్టాష్టకమందుండి వీనిని పీడింపుచున్నవి. ఇంకేవఱ కెటులనో మనోవ్యాకులతతోనైనను జీవచ్ఛవముగనుండి దన మొకయెడుగ నాయకునిరాక కెదురుజూచునాయకీవలెగడపినాడు. "గోరుచుట్టుమీదరోకంటిపోటు"

* "కాసులేనివాడు పీసమునకు కొఱగాడు"

భగవద్గీత:—

‡ దారాపుత్రాదులపై మోహముగలవాడును, వారికొఱకు దుఃఖించువాడును మోక్షమును పొందజాలడు.

+ Ancient India, like ancient Greece boasts of not two, but three great epics—The Mahabharata; based on the legends and traditions of a great historical war, is the Illiad of India; while the Ramayana describing the wanderings and adventures of a prince banished from his country may be compared to the Odyssey; and the third namely the Bhagavatha describing in detail all the phases of human and divine actions and activities of Lord Shrikrishna.

అనుమాదిరి శరీరబాధగూడ ప్రారంభమైనది. అస్వస్థత దీర్ఘరుగ్ణత వ్యాధి ప్రవేశమై అతిగా పీల్చి పిప్పిచేసి సాధింపవచ్చెనేమో యన్నట్లు కృశింపజేయుచుండెను. ఇట్లుగదా కష్టములొచ్చుట కష్టములలో ప్రపంచమందు. అయ్యో యెటుజూచినను దుఃఖమే! విచారసాగర మన్నివైపులను పెద్దతుపానుయొక్క కదలికచే పొఱలింపబడి పూరును ఉహామును ముంచివేయుటకొచ్చి అన్నివైపులను చుట్టవేసికొనునట్లు వాని నేమియు దోచని బిచ్చివానిని జేసినది. యేవెన్ని సంప్రాప్తించిన "నిండా మునిగినవానికి చలివుండదందురు." గష్టములచే మునిగితేలుచున్న వానికిక అంత గష్టమనిపించకపోయెను శరీరమందస్వస్థత యేర్పడినపుడు మాత్రము. కారణమేమనిన ఆతనికపుడు బుట్టిన విరక్తియే. యెవరైనను "అభావేవిరక్తిః" యని యనుకున్నను సరే తనను కష్టపడి కన్నతల్లి ప్రేమతో పెంచి, పెద్దవానినిగ జేసి తానాలోకమునకు బోయినపుడు జీవితభాగస్వామియగు కళత్రమే కళ్ళకగపడనపుడు ఎంతో మనోల్లాసముతో విద్యాప్రవీణుడ నగుదునని యత్నపడి ప్రారంభించిన పనికి విఘ్నము వాటిల్లినపుడు తనకు ప్రసాదించిన కొద్దిడబ్బుతో గొప్పగొప్పయాశయములను ఫలస్ఫూర్తి గావించదలచగనే విఫలమైనపుడు శరీరమందు రుగ్ణత యేర్పడినమాత్ర మేమనియు త్వరలో అమ్మకోసము బెంగపడిన తన్ను మఱల ఆమె దరిజేర్చి ముద్దుల మురియుచు మాతృదర్శన భాగ్య మబ్బునట్లు చేయమని దైవమును వేడుకొనుచుండెడివాడు. ఇప్పుడు మన రాముడు విత్తహీనుడగుటచే రిక్తహస్తుడై దుష్కర్మకు దుఃఖించవలసి వచ్చినది.

రాముని గష్టములనుగుఱించి జెప్పుట కంతులేదు. అంతులేదు గదాయని విసకట జనించునటుల వ్రాయ బూనుకొలేదు. ఇంకొకటి మాత్రము సూచించెదను. "కలిసిరానేడు కందిగూడగాదు" అన్నట్లు గష్టములలోనుండి అర్ధబలముగాని యంగబలముగాని లేని సందర్భములలో, పురుషునితోగాని స్త్రీతోగాని మఱింకెవరికిని బని ఉండదు. కారణ మది నెఱవేఱుట కవకాశము లేనిహేతువేమో. అట్టి దుర్దశా

పీడితులగు వారేదియన్నను, చేసినను అద్దానినెల్ల అప్పటి కప్పుడందరి కనహ్యాము దోచును. వారు జీవాట్లు బెట్టుటేగాక, హేళనచే త్రుళ్లుటేగాక, యీసడింపులతో యికయికలు సల్పుటేగాక పకపకలతో పడి పోవుటేగాక శత్రువుల దాడియొక్క వేడిమికి తాళజాలని యుద్ధభూమి యందలి రెండవ పక్షమువారివలె, విరోధులగుదురు. విరోధులుగ జేయబడి, వికారచేష్టలచే నూదరింపబడుదురు. కావున అటులనే రాముడుసహితము పైనజెప్పబడిన నాలుగైదు గ † ష్టములలో నిమగ్నుడై, నిస్సహాయుడగుటవలన నిర్బలుడని దెలిసికొని, దానినాధారముగ గైకొని. గయ్యాళిగంపలు గల్లుమనునట్లుండ రీతినిపై నుష్టి మూతివిరుపులతో ముఖములను ముట్టించుకొనుచుండిరి.

యెందఱెన్ని విధము లెప్పుడైన నీతని గుఱించి దలచుచున్నను రాముడు వృద్ధాప్య మూవహించిన చలికాల పహారోత్రినివలె, యేమియు చేయలేక, నెటులనో సోదరి సహాయమున దినములు వెళ్ళదీయుచుండెను. కొంతవడికావూరి స్మశాన దేవతకు క్షుద్బాధయంకురించినది. తద్బాధోపశమనమునకై యమపురికరిగి, ఆరాజుకు దండప్రణామం బాచరింపుచు తదేకమనస్సుతో స్వవాంఛాప్రాప్తి సిద్ధ్యర్థమె వేచియుండి దుదకు దన యాహుతికై ఒక వ్యక్తిని బలిగోరెను. వెం

† "కాలగతి యెంతవారికి, వాలాయము చులకదనము వచ్చుటయరుదా
కేలగిరెత్తిన కృష్ణుడు, తేలడె మజ్జాపమీద తెలియగ వేమా"

"ఈజగమందుఁ దామనుజుఁడెంత మహాత్ముఁడైన దైవ
మా, తేజము తప్పఁ జూచునెడఁ ద్రిమ్మరికోల్పడు నెట్లు
నన్మహా రాజకుమారుఁడైన రఘురాముఁడు గాల్నడఁగా
యలాపలున్, భోజనమై [illegible]గన్యనికిఁ బోయిచరింపఁడె?
మున్నుభాస్కరా"

"అక్కరపాటు వచ్చుసమయమునఁ జుట్టములొక్కరొక్కరి
న్మక్కువ నుద్ధరించుటలు మైత్రికిజూడగ యుక్తమేనుమీ.
యెక్కటనిటిలో కొరక । నోడల బండ్లును బండ్ల నోడలున్
దక్కగ వచ్చుచుండుటని । దానముగాదె తలంప భాస్కరా.

టనే రాముని,వాని తండ్రిని శల్యపరీక్షజేయ మనసుపడిన లీలామా నను డాతని సోదరిని వ్యాధిగ్రస్థురాలునిగ జేసి, వక్షము దిరుగక మునుపే, పట్టుకునిపోయెను, దన మాట చెల్లించుకొనుటకుగాను, రుద్ర భూమి కాహుతియొనర్చుట కీపెను.అప్పుడు దీనికి రాముడోర్చగలడా? సరియె కాని కన్నతండ్రి కడగండ్ల కేమనవలయు? ముదుసలితనమున భార్యావియోగమునకును, కోడండ్రి కాలమృత్యువుచే కబళింప బడుటయును, కుమార్తెలకు సంభవించిన దుష్కర్మకును తానొకప్పు డనుభవించిన రాజయోగ జాతకమునకు వాటిల్లిన దుర్దశకు వగచు చు, కాలమోరగిల బెట్టుకొని జీవితమెంతో దుర్భరముగ, ఎక్కువ బరువులున్నప్పుడు లాగబడు బండివలె, గడపుచుండగ కుమార్తెను కని పెట్టికొనియున్న ఆయనకు, ఆపెవియోగముగూడ సంభవించుటచే వారు పాప మధోగతిని జెందినారు.పరాత్పరుడీవిధమున మానవులను పరీక్షించుచుండును కష్టసుఖములను విధించి అనుభవింప జేయుటలో.

# 14 సంఘపరిస్థితులు

---

కుక్కలపై యనాదరణ-వాటికి సంబంధించిన యాచారము-ప్రజల ప్రగల్భములు-వల్లదనపు పలుకులు-పనులు-హింస-దేవుళ్ళ వెలియుట-వివాహ సందర్భములు-గ్రంథరచకులు-పూటకూలివారు-వర్తకులు-ఆరోగ్యము-బీదసాదలు-ధర్మాధర్మములు - వడ్డీ వ్యాపారము-బ్రాహ్మణులు-వారి మతాచారములు-సంఘ కర్తవ్యము-(శాస్త్రిగారి సందేశముతో) -వృద్ధులు-పడుచువారు-"ప్రేమ"-దాని ప్రశంస-స్త్రీల చర్యలు-మితిలేని రతివలన కలుగు కష్టనష్టములు-వీధినాటకములు-మతసంబంధపు విశేషములు-

ఆహా మన సంఘములో నెటువంటి దురభిప్రాయములు ప్రబలినవి! బొద్దలసంబరగువారు 'పారణపు ముద్దలవలె, తలలమీద చిన్నచిన్న పిలకలు పెట్టుకొనినవారు శ్రోత్రీయులును పండితోత్తములును అని చెప్పుచున్నారు. అదేమి మాయయో గాని కపటముగు మడి, శ్రోత్రీయము యెందులకో దోపకున్నది. ఒకదినమున రాముడు తనమిత్రునొకని వెంబడించుకొని, గర్తపురిలో కూరలమ్ము ప్రదేశములోనుంచి పోవుచుండ, ఒక బ్రాహ్మణు డక్కడక్కడంకురించిన ధవళకేశములతో, చిన్న గోష్పాదమంత పిలకతో, లౌకిక శబ్దమాయన కగోచరమేమో యనునట్లు జూపరులకు దోపగనుపట్టు విగ్రహమైనను, చేతిలో, ఒకటి రెండుదినముల క్రితము దగు శ్రద్ధతో పేనిన జనపనార త్రాటిపుచ్చులతో మెడకుగట్టి, దానిని చేతిలో బట్టుకుని, యెక్కువ కారముతినినపుడు మనుష్యులు రోజునట్లు, సహజసిద్ధమైన నలవాటుచొప్పున నాలిక వ్రేలాడవేసి ఆయాస

పడుచున్న కుక్క ‡ ను వెంబడించుకొని వచ్చెను. అప్పుడు వారిరువురికిని అత్యాశ్చర్యము సంభవించునటులుండ కొంతతడవు గొప్ప వాదన జరిగెను.

ఇక కొండవదానిని పేర్కొనెదను. మన వారిలో విపరీత యాచారములు అనుమానాస్పదములు. కొంతమంది బ్రాహ్మణేతరుల యజ్ఞగ త్రాగమనేరు. కొందఱు గొల్లమజ్జిగ నిషేధించెదరు. యింక కొంతమంది కమ్మ శూద్రమజ్జిగ పడుమనెదరు. తద్విధముగనె కొందఱు కోమటి చల్లకూడదందురు. కాని యీ తెనుగువారి దండన గడ్డపెరుగు మాత్రము ఎవ్వరును కోరుచున్నవారలు మనకు తెలియును. చూడండి చిత్రము అందుచేతనే మన సంఘము మిత్రులచే శిక్షణ రాంబందులచే పీకబడునట్లు, వ్యక్తుల దూషింపబడుచున్నది.

మఱియును, ఆనవాయితీ కొందఱు విసుకువిరామము లేక ప్రగల్భములు ముచ్చటించుచు వారికిని వినువారికని అసహ్యము కల్పించెదరు. మఱికొందరు తాంత్రిక వ్యవహారము

---

‡ ... కాలభైరవస్వామియని మన్నించి పూజా పునస్కారములు నేటికి ఆచారముకలదు. యిక్కడను కాశీ ప్రయాణము సమయమున ... సర్వ్యాయుమ మాత్రము పుక్కరము నకు బూజలు జేసి తిలకము దిద్ది మొదట మాష ప్రక్రియాముచే నలంకరింతురు. వీటి కప్పుడు తృప్తిగ, పైజెప్పిన భక్ష్యాదులచే పుష్టిగను సంతోషపెట్టుదురు. కాని తదితర సమయములలో నట్లుగాక, కుక్క తాకినంత మాత్రమున స్నానము చేయవలెనని యందురు. అది యన్నము ముట్టుకొనిన మన యిండ్లలో జేయు గందరగోళము, చిన్నవారి యజాగ్రత్తచే నది తటస్థించిన నోరు పారవేయు యాగభోగములు, అంకమ్మ జాతరలు చేసి, మిగిలిన కొంప, అంచులందు, కుక్కలచే నష్టపరచబడిన పదార్థములతోడు కొన్ని యపరాధ క్షమాపణలు, లౌకిక కర్మచక్కపెట్టను దాని నిజముగా స్పష్టపరచుచు, సమర్పించుట మొదలగు ఎవరికిని తెలిసినవే! ఇతరదేశములందు గాని, మనదేశమందే నీ సమాజముల్ల విదేశీయులు గాని, కుక్కలన్న యింత నీచముగా గాని నిర్లక్ష్యముగా గాని చూడరు. వాటిని ప్రాణమిత్రులవలె కాపాడి పోషింతురు.— అవియును సర్వసాధారణముగ యజమానుల మేలుకై కొండంత ఉపకారమును మనకు అవశ్యమగునట్లు సర్వదా అవిశ్రాంతముగ మనయందు నుంచుకొను మనుష్యులకంటె యెక్కువ విశ్వాసమును చూపును. యిదియు ఉత్తమజన్మ పొందిన సాధనుకొను మానవకోటికి గొప్ప నీతి.

లచే మోసముచేసి జీవనములు జేయుచుందురు. మఱియు ధన‡మువాడు విధమును తెలిసికొనక ఒడలుమఱచి, పేకాటలు, జూదములు, యిత్యాదులందు పాల్గొనుచుండిరి. ఇరువదవ శతాబ్దమందు నహితము, "అహింసాపరమోధర్మః" యను దానిని గుర్తెఱుంగక మోటవారివలె కోడి*పందెములను పరమ సంతోషముతో వేయుచుండిరి వయోవృద్ధులుగూడ యిక నట్టివారి కెట్లుగతులుండునబ్బా! "నాగరికత ప్రబలినది. దేశమభివృద్ధిగాంచిన దన్నివిషయములలో" అని అనుకొన్నట యెంత అజ్ఞానమబ్బా! దోషముచేసి తద్దోషనివారణ కేమిచేయవలెనో అని విచారింపవలెనా? పెద్దవారేకనుక చిన్నవారికి తగు భయభక్తులతో సకాల శిక్షాశిక్షల గఱపినచో, వారింకను తుమ్మెదలకు త్రాళ్ళుగట్టి గాలి పడగలవలె త్రిప్పుచు యానందముగు ఆటగా పరిగణించుదురా? అప్పుడెవ్వరైనను హైందవులు నిర్దయులని నూచీకృతముగనైన చర్చింపుచు మందలింప సాహసహృదయులగుదురా?

---

‡ "సర్ధనపురుషః శష్పసమానః" — భర్తృహరి సుభాషితము.

ధనముయొక్క విలువను గుర్తెఱుంగు కాల మెచ్చినను మదాంధతచే, పామరుసముచే కప్పబడినట్లు, సాగరు సారంచే ఒడలు దెలియక కర్చుపెట్టుచున్నారు.

* ఈ కోడిపందెములు వేయువారి యుద్దేశ్యమేమిటో వారెట్లులోక మెఱుంగబడుదురోగదా! వారి కెట్లుగతులుండునబ్బా! కోళ్ళపందెములనుటకంటె కోళ్ళహింసయనవచ్చును. నరమాంసము తినగలిగిన తటి కఠినహృదయులగు వారి జీవముల నన్యాయముగ ప్రాణముదీయుచుండగ ఆదియొకానందమగు విషయముని అసంఖ్యాకములుగ జనులు వచ్చెదరు. వచ్చినవారూరకుండక, పందెమును గుఱించిన గుఱుతులు చెప్పుచు వాటి బాధ నెంచ తాము ఋణ్యము కట్టుకుందురు గాబోలు హెచ్చుగుణటుల దోడ్పడుదురు. ఇప్పుడిచ్చట కొంచెయముగున దెక్కువ చూడవచ్చిన పరమసుందరులదేనుమా! ఈ హింసైనను, ఉత్తదినములందు కాదు. పర్వదినములందును పండుగదినములందును ఎక్కువగ జరుగును. ఈదేశములో ఈదురలవాటు పరిపాటైపోయినది. దీనికి వారికి కుదిరిన మంచిదిన మెక్క సంక్రాంతియే! ఆనాడుగాని యింతడబ్బు కాదనకుండ, కుడుచుటకు కూడులేకున్నను, కోళ్ళకొఱకు కొంత కొల్లగొట్టయైనను దెచ్చి, కర్చుపెట్టుటకున, వాటినపరిమితముగ, దయాశూన్యులై, తమనల్లెవరును కేయశేరను యూహతో, వధపట్టుదురు. [illegible] వారి జీవములు వ్యర్థమొందును. [illegible]

అక్కడక్కడ కొన్నియూళ్ళలో † "మహిమ" మాటలటుండనిచ్చి ధనాపహరణముచేసెదరేమో నాకైతె తెలియదు దేవుళ్ళు వెలియుట విషయము. అవి ఉడుకునుమెరుపులవలె ప్రజలను పలువిధముల ముప్పతిప్పలుబెట్టెను. యీ సమాచారములందెట్టికష్టమున్నను, గష్టమని యనిపించకయున్నది. దానికి కారణము వాటియందు ప్రజలకుగల నమ్మకమే. నాగరికతను దానికితోడు, మనోగోళమింత విస్తరించి వృద్ధిపొందినకొలదికొనునప్పుడే ఇటువంటి వాటియందు విశ్వాసమ్మకముతో బనిచేయుచున్న వెనుక

---

వప్పుడు గెలుపొందినను ఇక కొద్దిదినములలోనే, అవి తమ మిత్రులును బంధుగులును యమసదనము జేరగ, తామెందులకని ప్రాణత్యాగము జేయును. అయితే ఇచటొక వింతయున్నది. యీ కోళ్ళపందెముల జేయువారధోగతికి పోవుట నిశ్చయమైనను యీ కోళ్ళుమాత్ర మెంతో పుణ్యముజేసియుండని స్వర్గగవాక్షములు దెఱచియుండునని చెప్పుచు సంక్రాంతి సన్యాసులనువాడు వ్యాతినొందవు. ఇక వీరికో రాగవాది ఘోరనరకములకంటె యఘోరము తేయని వేరే చెప్పవలెనా! పందెములు ముగిసినవెంటనే నాటకములో ఒక రంగమయిన వెంటనే మరొకటి ప్రారంభమగునట్లు యీ పందెములను నాటకములో జయాపజయ నిర్ధారణైన వెంటనే, వీనుల విందుగా వినిపించును కోడినవారక్కడనే కోడినా కోడి ఏవోడిపోతివా ఉద్దువటి కోడిపోగా, బొడ్డునున్న ములుపోగు..........
సంతురాత్రిపండుగనాడు సుప్రపూంటనేసికొంటి..............................
అని పాడుచు. జయమొందినవారికి లేమి? వారును ఖ్యాత్యైశ్వర్యము గెలిచినవారివలె యింటికి పోయినదినువా యింతధనము వచ్చినదితిమేయుచునుండును, తుదకు పండుగనాడు సహితము పంచభక్ష్యపరమాన్నములు మానినను, నిత్యయుగాడే, భుజింపవలసెనదానవేయు, లోపలివారి పశ్చాత్తాపము మించుకగనిగినప్పుడు గుర్తించుచు యింటిలోని వారందఱితో తమ యింటిదెబ్బ సమాచారముల నన్నటి నెంతో బ్రహ్మాండముగ తమ పందెపు యుద్ధమునందు చాటుదురు. తామే ప్రశంసింపుచు అగచుచుందురంత దేవర్లవలె.

† 'మహిమ' - దేవుళ్ళు వెలియుటనుగురించి యొక సాదృశ్యమొసంగెదను. అదియొక నాగుబాము వృత్తాంతము. షుమారు సంవత్సరముమున్నర క్రిందట బాపట్ల తాలూకాలో పొన్నూరు ప్రాంతమందు 'అనమనదా' యను గ్రామములో ఒక పొలములోనున్న పుట్టలో పెద్దనాగులు గలదు. ఆయన పుట్టనుండి బయటికివచ్చి తిరుగుటెవరో కనిపెట్టి, అంతటా వ్యక్తిబాముకు గుడికట్టి చెన్నరాయ పురాణేతిహాసకథలుగా ప్రకటింపసాగెను. అవి వ్రాసినచో యొకస్మి గ్రంథములగునని చెప్పవలెవి

వింతకృత్యములక్రీత మార్యలు, బాల్పిడులు, చెట్లకును, పాముల కును, రాళ్ళకును మొక్కినారన్నచో హేళనగాని, ఆశ్చర్యముగాని యేముండును? గేవళముల విషయములో పడుపెట్టనవి నేవుగదా! యిప్పుడవి గబ్బిళములకు, దుష్ట సాంప్రదాయకుల దుష్కార్యములకు, అర్చకుల న్యాయపార్జనలకు యిత్యాదుల కుపయోగబడుచున్నవి. యీకాలపు యువతీ యువకులను పెద్దవారన్నను, † ముసలివారన్నను., యిందు యోగశాళ్లి, పిసుకు, హేళన పిరసన, అలక్ష్యము, అసహ్యము, యింక యేమనిన నేమి వారుపడు ముష్టి చీద

---

మూ! కొన్ని సహస్రశాబ్దులుగల మన్దిరములను యిత్యాది మహాపురుషుల గ్రంథ రాజములను దేనికిపోవునా! యికప్పుడు వినుముగ చెప్పెదను జెప్పుటకు మొదలిడిరి. ఆపాము నిజముగ దేవలోకమునుండియుండు, దానిదొద్ద స్వర్గతనుగు మహిమాగలదనియు, మహిమే తెలుసుకొనవలెనని పక్కైగమునకై పోసి పాలుదాగిపి పద్దెంగించి, చుట్టును చూడవచ్చిన వారిపైనాస్తి గురించి మాతి) ఉపకారబుద్ధిలేక నూరికకరు గదసియు, మడున్నచుండిరి. యీనాగులసంగతి అనేటయినెంటబడి పరిపంచు సమత మాయెను. ఇక యీపాముకొరకు (ఆ మిషలను) జనబాహుళ్యముతోను, సమ్మర్దముతోను మిక్కటముగనుండె ఆనందలాహిరితోను, పొగిడికలతోను, నిండినది. కొందఱు తాముకున్న పనులే పాముమహిమచే నెరవేరినను యెంతయో కట్నను, శ్రమయుపడి కానుకల సర్పించుచూ ఆపోకలను, పచ్చపులను పాపమీ కొలమునకంత భాగ్యవంతులుగ జేసిరి. యిక కొంతకుం దినదినము డబ్బు మొసలాయుపు లేనివారైనను, పాపమీ నాగయ్య వెలిసి నాడనుటంలోనే కొండకోయగుకొంతముల వద్దరాక పిల్లి షుమారొక నూనముసిమ్ములు బొటకన్నము సంపాదించుకొని సంతోషముగ కాలము వళ్ళగదిసికొనెను. యింత ధనమునగు అక్కవాసము లతో యీ సమాచారము తియు పురులలో సంబంధిత పిల్లపగిది, రెండుమాసము లన్న దినగకము నుప్పే తెలియు చమిసిపోయినది. ఆరైతు తనకాదే దుర్గతి నష్టమైనందుకు పామును, అర్చకులను, పిచ్చివేల యీ నాగేశ్వరుని దర్శింప వెంచేసిన స్వాములను వేనోళ్ల తిట్టిపోయుచు నష్టపడి,దిగులొందుచు యింటియొద్దనే యుండుచుండెను. పాముప్పటినుండి దానిమహిమను కొంతకాల మాపినదాయన్నట్లు యింతమాత్రము యెవరిచేతను పరిశంకింపబడుటలేదు.

† "Treasure of information and Source of guidance".

రను వాచికతో తగు భాషా పరిజ్ఞానముతో జెప్పిన సరిగ చెప్పి నవాడ నగుదును? యిది యెంత దురభిప్రాయము! పొరపాటు! సద్దుట కలవిగాని తప్పు! వారి వ్రాత యెట్లుండునో, వారికెట్టి చాకచక్యత యుండెడిదో, వారు బనిపాటలం దెట్లారితేరిరో, వారు జీవితము నెట్లు సార్థకము చేసికొనిరో, వారి సంబంధమగు దేశచరిత్రలను వళ్ళువంచి చదివి ఆకళింపుచేసికొనిన అర్థమగును. దీనికొక తార్కాణమిచ్చెదను. వారు పూర్వము తాళపత్రములపై వ్రాసిన విధమును పరీక్షింపుము. యెటువంటిదస్తూరి! ముద్దులమూటా! ముత్యముల గాసిహారా! కల్పవృక్షమునగు పక్షుల వరుసయా! లేక యే సుందరిమొక్క జక్కని పలువరుస! దానిమ్మఫలములో పరమాత్మ యేర్పరచిన గింజ లైకమత్యతా! రసికుల గాగలింతలను సూచించు కూర్మి హారా! లేక పూలమునగలో, పరుపబడినవా అన్నట్లు పరిశుద్ధముగ లిఖింపబడిన గ్రంథము నొకతూరియైన జూచి యానందించి అందలి భావ మెంతవఱకేమి చెప్పుట కాధారమగునో, గ్రహింపనేర్చియు నోచ్చుటాలనివారి కన్ను లేమి కన్నులబ్బా! నేనందులకే నా యిష్టదైవమగు నంజనాసుతయున కంజలిగావించెద. రాముని భాగ్యము పండినది. కృషి చేయుటనే సాఫల్యత నొందినాను. రాముని తండ్రి తనువలెగాక, వేదాధ్యయన మొనరించెను. ఉయ్యాలలో నూపబడుచు పసిపాపయైనపుడే తండ్రిని గోల్పోయినను, సకల కష్టములపడి, వేదవిద్య గఱించినప్పుడాయన తాటాకులమీద వ్రాసికొన్నారు. వేదపఠనతా. యిప్పుడా గ్రంథములన్ని రామునింట నున్నవి: రాముడప్పుడప్పుడు నాంతా కళ తాంది వియోగములకై వచ్చు దుఃఖశమనమునకై గ్రంథావలోకనము చేయుటకు నచ్చుమీదికెక్కి ఒకింతసేపు తాంగాని గ్రంథములందలి దస్తూరి జూచి ఆశ్చర్యమానసుడగుచుండును. పెద్దవార లెంతటివారుగదా! యెంతవారు కానిచో యింత శ్రమపడి, యింత శృంగారములొలుకు వ్రాతను మన కాదర్శప్రాయిగ చేసిరని నిట్టూర్పుతో ఆనందబాష్పములను కార్చుచుండెడివాడు.

‡బాల్యవివాహ, వితంతువివాహములు మున్నగు సమస్యలకు దోడు మఱొకటి గలదు మన సంఘములో. పాపము పురుషులకు చిన్నవయసులో కళత్రములు పోయినను అప్పుడు వారు పునర్వివాహముఁ జేసికొనుట కుద్యుక్తులైనను, "కడిగిన కాళ్లు కడుగము" అనుచు నెవరును పిల్లనిచ్చుటకు సిద్ధులు కాకుండిరి. యిట్టి యుద్వాహాలింక ప్రబలినచో కాలస్థితి ప్రజలస్థితి యెట్లు మారునో గదా!

వివాహాది సందర్భములలో గూడ జాల మార్పొందవలసిన ఆవశ్యకమున్నది. మన బాలికలను, స్త్రీలను పరిణయముల కట్టుబాట్ల నుండి విముక్తులనుఁ జేయవలెను. స్వేచ్ఛతో యేదో యొక భర్తను కోరికొనుట తప్పని మండిపడుదురు. కాని పూర్వాచారములను, స్వయం

‡ బాల్యవివాహములు:—"బాలికల కెనిమిదేండ్లకే వివాహము చేయుచుండ వారి మనఃప్రవృత్తి కనుగుణ్యమైన వరుని దేగలుగుట యసంభవము. తమ మనఃప్రవృత్తులు తామెరుగుండగని తల్లిదండ్రులు కుమారితల మనఃప్రవృత్తుల నెఱుంగఁజాలుదురా? ఇట్టివి నిర్బంధవివాహములే యగుచున్నవి. కనుక నాకమలమును సంపూర్ణముగ వికసింపనండు. దానికిదగిన భ్రమరుడు తనంతటతానే వచ్చి చేరును. ఆ కమలము యొక్క మనస్సంకల్పము కనుగుణ్యుడే రాగలడు...................... ఎవ్వడు నిర్బంధముగ నందుజేరినను నది ముకుళితమగుచో నాకమలబంధరు లిరువురికిని మరణమే పర్యవసింపగలదు. ఒకవేళ వాడనుభవించినను జీవరహితముగు నాశనమునే యనుభవింపగలడు. అసంగమము చే శవములే జనింపగలవు. పరస్పర మనస్సంకల్పము లేక సూతము గాని సృష్టి జీవకళారహితమై, శవాకార సదృశమై జాతీయ నాశనమునకు దోడ్పడుచున్నది. చిత్రకారుని హృదయము వానిమంచెతో నైక్యమొందదో యానాడు వానిచిత్రము భగ్నమైపోవును. అది కళాసృష్టి యెన్నటికిని గానేరదు. ఊరక రంగులు పులిమినంత మాత్రమున బొమ్మయగునా! భీష్ముడంతటి మహానుభావుడు జనించుటకు గంగాశంతనులవంటి సంకల్పైక్య ముండవలెను. అభిమన్యుడంతటి మహాశౌర్యవంతుడు సముద్భవించుటకు సుభద్రార్జునులవంటి ప్రేమైక్యముండవలయును. అంతటి మహోచ్ఛస్థితి నందుటకు మనస్సునకు సంపూర్ణవికాస మత్యావశ్యకము. అది పుట్టుకతోడ వచ్చునా? చిన్నతనములోనే మెడకొక బండకట్టి పెట్టినచో జన్మనాటితమైన యొక మహావ్యాధివలె నుండును గాని యందు ప్రేమోదయము లేదు. ప్రేమలేనా జీవనమునకు వికాసము లేదు. వికాసరహితమైన మనస్సునకు సంకల్పబలమేది? సంకల్పబలములేని దుర్బల దేహము నుండి మఱియొక దుర్బలజీవి జనించునే కాని మహాబలు డుదయింపడు."

వర వృత్తాంతములను జూచిన యందలి వాస్తవము తెలియగలదు. యిదేవిధమున మగవారు వివాహమునకు పూర్వ మాడుపిల్లలను జూడబోయిన మండలించి కసివడుదురు. పెద్ద లాక్షేపింతురు. పూర్వము నుంచి తమలో యిట్టి యాచారమే లేదందురు. కానసే యిట్టిది మనకు కూడదనసి తప్పుడుకూతలు కూయుచుందురు.

కాని 'అరుంధతీదేవి' చరిత్ర చదివినవారి కట్లుగాదని తెలియగలదు. ఆదెట్లనగా వశిష్ఠుడు పద్మినీజాతి స్త్రీ యెచట లభించునో యని జూడబోయెను. అప్పుడాయన కరుంధతి కనుపడగా నామెను పెండ్లాడెను. కటితో బాటు తిరుగుడు పెండ్లిండ్లు జరుగకుండ జూడవలయును.

ఈదేశమున గ్రంథరచకులకు, § కవులకు సరియగు ప్రోత్సాహము, పోషణ లేదు. మొదటినుంచి వేదశాస్త్రములందు మనము చూపుచువచ్చిన అలక్ష్యభావమే అశ్రద్ధయో వాటి నింతసిచదశకు తీసికొని వచ్చుటకు గారణము. ఆహేతువుచే యెవరును నిజమైన పూర్ణ విద్వత్తును బడసినవారు లేరు. యెప్పుడైతె దేశ మట్టివారిని పెట్టి పుట్టలోదో అప్పుడే నూతనముగ జనించు గ్రంధము ‡లెట్టివనిగాని వాటి రచకుల కెట్టి సన్మానములు గావింపవలెననిగాని యోచన తక్కువాయె. యిందులో భావము ప్రతిపాత్రము వ్రాయువానిని ప్రోత్సాహపఱుపుమనిగాని, పోషింపుమనిగాని, సన్మానింపుమనిగాని యున్నటికనిగాదు. యతిలేని కవిత పతిలేని వనితవంటిదని గుర్తెరింగియుండవలెను.

---

§ క. తగుపాటి కవులకియ్యని
మొగముండల కేలగల్గె మూతిని మీసం
బిగనూరగడాయె మంగలి
ఖగరాడ్వాహ మందపురపు కవిచౌడప్పా.

‡ "An author who speaks about his own book is almost as bad as a mother who speaks about her own children"—Disraeli.

కేవలము ధనాపేక్షచే ఘాటకూలి తీసుకొని యన్నము పెట్టువారు చేయుపనులును, వర్తకులు జేయు అపరిమితమగు మాయయును, ఆరోగ్యము విషయములో అలవాటైపోయిన అజాగ్రతయును గూడ ముచ్చటింపదగు మఱి మూడు ముఖ్యవిషయములు. ఇంకను మనదేశమున యితర దేశములందువలె బీదవారికి వసతిగృహములు, వారి పోషణ కేర్పాటులు మొదలగున వేవియులేని లోటుచే శక్తసామర్థ్యములు గలవారు సహితము భిక్షాటనమున కసంఖ్యాకములుగ వచ్చి బాధపెట్టుచుండిరి. ధర్మమునందు మాత్ర మధర్మమైనన్న భావ్యమా? కాదు. కావున దాతృత్వముగూడ కొన్ని నియామకములమీద జరుగుచుండవలెను.

వడ్డీవ్యాపారము లతిగా ప్రబలినవి. 'దురాశ దుఃఖంచేటు' అన్న దానిని మఱచి ఇతర దేశములందు జూజు (Jews) అను వారికంటె నెక్కుడు కఠినస్వభావములు దాల్చి వడ్డీవ్యాపారములు సాగించుచుండిరి. కాని పెక్కులు దివాళా‡ వ్యవహారములలో నికడగి సర్వభ్రష్టత్వముగ పరిణమిల్లుచున్నవి. దీనివలన వడ్డీ ఆశ మొదలు చెరుచునను సూత్రము బోధపడుచున్నది.

---

‡ప్రస్తుతకాల వ్యాపారకసమునకు స్వరూపముజేసికొనిన నేర్పరులగు గొందఱు, ఎరుకల వారు తమ జీవముల పెట్టుపోవుచే ముసల్లు ఋణములు దెచ్చి, దొంగతనము యింకొక రూపముగ మార్చి—కొంగిరద్దులవటి తమ బలిసిన పట్టెలను (భార్యలను) గజ్జెల పట్టెడ మొదలగువాటిచే దిగవేసి బంగారమునకు కళంకము దెత్తురు. కళంక మొచ్చుటకు కారణము లేకపోలేదు. చేసిన ముందున్న యొదవ తాపురంతయు వారి బండ చేతులతో రుద్దనమీదటను, రాకునిగోళ్ళతో గోకినమీదటను, ఒకవిధమగు నగ విగ బయలుదేరును దానిపైన అన్యాయమార్జనలతో దెచ్చిన నక్కుట్టను పెట్టుటచే, అప్పుడే బంగారుపై, తామసయొక్క నలుపుకిరణప్రసరణ గలుగుటచే, జీకట్లు కమ్మి పసిడితన వర్ణమును మార్చుకొన్నదా అన్నట్లుండును. యిట్లు గొంతకాలమగు సరికి, చిత్ర మొకటి జరుగును. తామకపై వివరించు శక్తి నీచుజేయు అక్రమకృత్యములకాగ్రహావేశులగుటే, వీరి యనాదరణ సహింపజాలక, లేచిపోయి (దివాలా ఎయితామన్నప్పుడా—మఱొకరివద్ద దాగియుందురు వీరినోట వచ్చి కాలవని మున్నుగొట్టుదురు.) తామర స్వాతేము మిగులును. అప్పటిదనుకఱవు తామరగాగు. శ్రీ భగవాన్లు కరుణించి అక్కిరపోయినని వారిని నడచిపెట్టను, యింత యున్నదానిలో నీ సూక్ష్మము తో సొంతముచిద్దామని యీ తామర నే పెద్దదగును మరద తామరగను చేసి, వారిని

సర్వకాలసర్వావస్థలయందు మరొక వ్యాపారమునకు మారు యీ వ్యాపారమందు నిమగ్నులుగ చేయును.

యిప్పుడదేమి మాయయోగాని ప్రతిపూరను, ఋణములుచేసి, దానినంత దాచికొని ఋణదాతలను మోసగించి, రెండక్షరములతో వారితో వీరు సంబంధములేకుండ చేసికొనుచుండిరి. అందుచేతనే మనవారు పిల్లనివ్వ వచ్చినప్పుడు, పిల్లవానికి వారసన్నతడవలెత్తుంచినాకో దివాలా (తమరు బాగుపడి) అని విచారణచేసి తుదకు 4, 5 పర్యాయములు వటిక్కైనాడని విని, ఇక పర్వాలేదు అమ్మాయికి అత్తారింటికి పోయిన, లేక అత్తారింటికి పోయి వెంటనే మరలపుట్టింటికొచ్చి శాశ్వత బ్రహ్మకల్పముగ నుండవలసివచ్చిన బహుదొడ్డ మనవర్తికి, అని నిశ్చితులై పిల్లనిచ్చెదరు. ఇట్టి ప్రశంసయేమను, గథలోక్కు ప్రత్యేక కులమందే గాక అన్ని వర్ణములలో నున్నవి హిందూదేశమున.

యిక నేనెఱిగిన వూరిలో ఒక సమాజముగలదు యీ సమాజము నరులది గాదు. దేవరుల సమాజమా, కనుక దానిని చాది సమాజము బిలుచుచుంటో బాగుండును. దీని యధ్యక్షుడొక బాకనదేవర. ఈయనే మార్గదర్శకుడు. అబ్బా యీ దేవర యిప్పుడిదిగాదు దానిచరిత్ర సవిస్తరించుటకు. అయితే ధన విదాహ విరహముబుట్టి జనులను తినుచున్నప్పటినుంచి చరిత్ర తెలియుచున్నద. యిప్పుడొక వత్సరమునుంచి సమాజమతి యభివృద్ధిలోనున్నది. కాని యీ దేవరలను రక్కసి స్వభావములగుటచే, క్రూర బుద్ధులుబుట్టి మంగళగిరి స్వామి పానకము త్రాగునట్లు డబ్బు మ్రింగుట ప్రారంభించినవి. దేవర్ల పేర్లు పేర్కొనక వారిని చర్చించుట యనుపాకము లేక దండిపెట్టినట్లుండును. షుమారు నలువది వర్షములనాడు వెలసినది అంకదేవర. ఈ దేవర పురాకృత సంచితమో, లేక యీదేవరను దర్శింపనున్న వారి భాగ్యమో, జననాది ఘనేయులనుండి, పెద్ద బొచ్చవటి బొడ్డుగల బొజ్జయొకటి గలదు. అద్దాని లక్షణస్వభావములన్నియు దొంగగొడ్డునకుండు నటువంటివే. ఎవరైన ధార్మికులై యీ బొజ్జానివతికి ఋణమనుపేరుతో డబ్బిచ్చినచో దానినంతయు పెట్టె చెక్కలగునట్లు మెక్కుచుండును. దీనికితోడొక ధగ్గులగుట్టతో దొంగ చూపులతో చావనున్న నాదముతో ఒడలంతా తామరతో, బట్టతలతో, ముక్క బట్టుచె సర్వదా ముసుగువేయబడి వ్రేడి కదుముకుని వంగియున్న వెధవలయొక్క చెవులతో, పిల్లి గడ్డముతో, సదా కపటయోగిభంగి, దీర్ఘవ్యాధిగ్రస్తుడైనట్లు చూపరులకు దోచునట్లుండు నుబ్బిదేవర యీ పైదేవర మదిటిలోనిదే. యిలాగే గొన్ని ఉప దేవరలుంగలవు. ఆదేవర్ల నెన్నని యభివర్ణించుట? రెండుమూడు మాత్రముచెప్పి చాలింతును. సాంబుదేవర? పోతురాజుదేవర. హనుమాన్లుదేవర, గడ్డముదేవర యిత్యాదులు. ఇట్టి సభ్యులే అప్పుడప్పుడు చాది సమాజసభ నలంకరించి సభయందు వారు మబ్బుగులతో ప్రజల నిరక తమబాధనివారణ (విత్తపరహము) కై డబ్బుమింగు యాలోచనలతోను, లోపల డబ్బుతో తిని పొట్టలుపెంచుకున్న దేవరలుగొందరు ధుమ ధుమలతో బుడబుక్కలవారి గొడుగులవలెను పెట్టుకుని చీకటి సమయములందు గుసగుసలతో సభ సమాప్తి చేయుచుందురు.

బ్రాహ్మణులు‡ గూడ చాల టక్కరుదనములు జేయ మొదలిడిరి. వారికి యిహపరము లుండవలెననియేనా యిట్లు సంచరించుట? మారదేశములందు "పిల్లి పాలు త్రాగుచు యెవరును చూడలేదను కొనునట్లు" ఎవరికిని తెలియనట్లు ఘోరకృత్యములు సల్పుచుండిరి. పితృకార్యములలో ఒకచోట ఒకరికి బ్రాహ్మడికి తూర్పుచ్చి మఱలాడిన దినమునే మధ్యాహ్నమని మధ్యాహ్నములు దిద్ది వారిండ్లకు పోదురు. అదే విధముగ వైష్ణవగృహములకు జనుచున్నారు. యీ కథ యీమాత్రము గోప్యముగాను జేయుచున్నారు. ఇట్లున్నయెడ దొంగసమాచార

---

యీ దేవరలను జూచిన రామున కతికోపము. రామునకే కాదందరికిని. కారణ మేమన యనేక సత్రకపురవాసులందరు బహుకాలముని ... ఖలు పడజాలనట్లు రాముడు, వాని ... వాండ్లు యీ మొక్కుబడి ... దేవరల ఘన వివాహమునకు పనికిరాక చేయి దేవర్కి ... ఎవరైనను లోకమునందు జరుగు కేనవేలు మోసము ... చేయుటకును, ప్రసు ... 'పంచి' వంటి యిల్లాలికి దుఘనో భీమ ... మహా పురుషుడయిండి, వీరి ... హీనులుగ చేసి, ... బహుగ ... వంటి, యీ పాడుదేవరల ... బగల ... కేకపట్టిన నేత్రో ... గాకుండ, వధ ... గలందులకును, యున్నదైన యిష్టదేవసుగ ... నేయు దాతడు రాముడు కనుక వానిపంపున (బంటునలె) ... యీ రాక్షస దేవరల దుడుకు ముదంచి, వీరి బహుద్ర భాగ్యములతో దులదూగు ... ఆ లక్ష్మి యను సీతతో పట్టాభిషేక మహోత్సవమున మహోల్లాసముతో ... చేయకుండునా? కామమ్ము రావణుడు జచ్చుటే కాక వాని యనుచరులును ... రాక్షసకోటియు నాశనము బొందినట్లిప్పుడీదేవరల ఘోరకృత్య ... పలకువారు గూడ సర్వభ్రష్టత్వము జెందుటకేవచ్చినది.

‡ పల్లెమారు వేణుగోపాల శాస్త్రిగారి సాంఘికోపన్యాసము (1930 సం॥ ఆగష్టు ... ది సోమవారమునాటి త్రిలింగ పత్రిక.

"బ్రాహ్మణసంఘుకర్తవ్యము."

"............. సృష్టిలో పశుపక్ష్యాదులకన్న మానవులు జ్ఞానముగలవారు గనున్నారు. ఆమానవసంఘములో నాల్గుజాతులు నిర్మితమైనవి.........బ్రాహ్మణసంఘములో రెండువిధములుగ నున్నారు. దైవాంశ సంభూతులు. అసురాంశసంభూతులు. వీరినే రమణీయాచరణులు, కపూయాచరణులు అందురు. రమణీయాచ

ములయినవి. పాపమతిగా పెరుగుచున్నది. యెక్కువ తీర్థవిదులు మున్నగు పుణ్యక్షేత్రములందును, పుణ్యనదులందును పాపముత్పత్తియైంది, పెరుగుచున్నది. కనుక యిట్టి వ్యవహారములలోను, వివాహాది విషయములందును నీతిధర్మములను జవదాటి ప్రవర్తించుటచే వర్ణసంకరమునకు హేతువగుచున్నది. సంకరవర్ణమునన దాగటి బయలు దేఱినపుడు మానముగాని గౌరవముగాని పీసమాత్రైన ఉండునా? యింక ఉత్తరహిందూదేశమం దనేక పేర్లుగల బ్రాహ్మణులు గలరు. అందొక తెగవారే "పండారీలు" వీరిని పిండారీలనిన బాగుండునేమో యని నేనూహపడుచుంటిని. కారణమేమన వారికిని వీరికిని గుణస్వభావములం దెట్టి భేదము గనుపట్టదాయె. వీరు మాంసమునుగూడ తిందురని తెలియుచున్నది. కేవలము సాత్త్వికా శాకాహారముపై నాధారపడియుండవలసిన బ్రాహ్మణ తెగవారు మత్స్యభక్ష్యుల

---

ణులు ఎల్లప్పుడును ధర్మమార్గ ప్రవర్తకులు. కపటాయాచరణులు అధర్మమార్గ ప్రవర్తకులు. ధర్మమార్గము ముక్తిహేతువు. అధర్మము బంధహేతువు. అసురాంశసంభూతులన శ్రౌతస్మార్తకర్మఫలానిది అనియు, కర్మనివృత్తిఫలానిది అనియు తెలియదు, వారికి అంతర్బాహ్యశుద్ధి, సదాచారము, సత్యము ఉండవు. నిఖిలప్రపంచము సత్యస్వరూపమని స్థాపించు వేదములను విశ్వసింపరు. ధర్మాధర్మప్రతిష్ఠ లేదని వాదింతురు. ఈజగత్తునకు నియామకుడైన ఈశ్వరుడు లేడని వాదింతురు. యీజగత్తులోకము స్త్రీపురుషసంబంధమువలన కలిగినదిఅనియు, కామహేతువనియు మఱియేమియు లేదని వక్కాణింతురు. ఇట్టి అభిప్రాయముగలవారై నష్టాత్ములై అల్పబుద్ధిగలవారై హింసాదిక్రూరకర్మలు చేయుదురు. ధర్మనాశనముకొఱకు ప్రయత్నములు చేయుచుందురు. అట్టివారు కోరికలుగలవారై డంబ, మాన, మదయుక్తులై క్షుద్రదేవతలనారాధించుచు అశాస్త్రనియమములుగలవారై ప్రవర్తించుదురు. మరియు మరణమునకపరిమితమైన చింతగలవారై కామభోగములే పరమార్థములని నిశ్చయించుదురు.................అట్టి అవివేకులు ఇతరుల సద్గుణములను సహింపక వారియందులేని తప్పులను చెప్పుచుందురు. తమ్ముతామే పెద్దలని నిరాకరించి ధనమానమదములతో గూడుకొని, డంబముకొఱకై శాస్త్రసమ్మతములుగాని యజ్ఞములు చేయుచుందురు. ఇందువలన వీరు నికృష్టజన్మములు ఎత్తుచుందురు.

మనుచు మాంసమును భక్షించుచున్నను అదియుక్తమా? బ్రహ్మ కులమువారి కదిచెల్లునా? మతాచారములకును ధర్మమునకును భిన్నముగాదా! యజ్ఞయాగాది క్రతువులందు మాత్రము దినవచ్చునన్నంతమాత్రమున యితర వర్ణస్థులవలె నిత్యము శాకాహార వర్జితులై మాంసాహారప్రియులై దానినాధారము చేసికొనుట బ్రాహ్మణ్యమతస్థుల కందరికి నమర్యాదగాదా?

ధనమున కాశపడి, యెగ్గులేక ప్రాణమునకన్న యెక్కువ విలువగల మానమును గోల్పోయి కొందరు భార్యలను సహితము నౌకరులు సంపాదించుటకును, యితరకార్యములను నెఱవేర్చుకొనుటకును

---

ఇక దైవాంశసంభూతులు, చిత్తశుద్ధి, జ్ఞాననిష్ఠ, దానముచేయుట, బాహ్యేంద్రియ నిగ్రహము, యజ్ఞముచేయుట, వేదాధ్యయనము, పరపీడావర్జనము, సత్యము క్రోధరాహిత్యము, ప్రాణులయందు దయ, ఓర్పు, ధైర్యము మొదలగు గుణములు గలిగి ప్రవర్తించెదరు.

గాన బ్రాహ్మణసంఘము యీపైన చెప్పిన దేవాంశకృత్యములు చేయుచు అసురాంశకృత్యములను విడువవలెను. మనము ఇతరజాతివారిం జూచి నిందించరాదు. వారు దుర్మార్గములను చేయుచున్నవో, కోపము చెందక బోధపఱచవలెను. మన సంఘముపై బ్రాహ్మణేతరులకు కోపము జనించుట మనయందలి లోపములను బట్టియే. ప్రతిమానవునికిని జ్ఞానము అనునది ఒకతీరుననే యుండును. గాని వారి సాంగత్యమును బట్టి ఆహారమును బట్టి గుణములు మారుచుండును. మనము చేయు రాలను దేవునిగా భావించి చేయుటకంటె, సర్వజీవరాసియు దైవమే అని భావించుట ఉత్తమపద్ధతి. ఏ జీవునియందును అసహ్యము జెందరాదు.

... ... ... ... ... ... ... ...

† బ్రాహ్మణులలో మూడు తెగలు — స్మార్తులు (శంకరాచార్యమతమువారు)
వైష్ణవులు (రామానుజాచార్యమతమువారు)
మధ్వులు (మధ్వాచార్యమతమువారు)

ఈపై ప్రతితెగలోను ఉపతెగలు గలవు.

అమ్మిరయో, లేక రమించుటకు పంపిరయో ఆపదఃపు కూడులచే కడుపు చక్కలుచేసి కొందరు వెరుశక్తిసామర్థ్యములు దెలివితేటలు లేక సంపాదనకు.

ఇక పడుచువారి పల్లదనముపై పలుకవలయును. విద్యావంతులైనను, కాకున్ననుగూడ ‡ ప్రేమాంధకార పాశములచే జిక్కి గొంతవఱకు గృహాభిద్రములకు గట్టువడి వర్ణధర్మముల నలక్ష్యముచేసి స్త్రీ పురుషులు తమ తమ వాంఛలను నెఱవేర్చుకొనుటకు సమయాసమయములనైన గుర్తెరుంగకుండిరి. ఇంటిలో మరణములు నొందినపుడును (అప్పుడప్పుడు శుభకార్యములందు సరే) చుట్టపక్కములొచ్చినపుడును, చాటుమాటుగ చకోర చక్రవాకపక్షులవగిది, గంపెడాశతో, కళత్రములను, ఒక్కొక్కప్పుడు తదితర పుష్పవతులైన బాలికలను స్వల్పముగ స్పర్శనాది కృత్యములచే యించుక తృప్తిజెందుచుండిరి.

---

‡ ప్రేమ సమస్తలోకముల కాదిశక్తి, అది వికాసింపనిదే సృష్టి యొక్కడి? ప్రేమ వికాసములేని సృష్టి పతితమగును. వివాహిత జీవనము నగ్నములే. గంట ఓ, న, మ ల దిద్దుటయుం భావింపవలదు. ప్రేమవికాసము గనుటకు నది యిదమిత్థమని యెఱుంగుటకు, దాని స్వరూపజ్ఞానము బడయుటకు బాలికలు పదునాలుగేండ్లను జాలవు. భారతజాతి ప్రేమస్వరూపము నెఱింగి జాతీయపునస్సృష్టి నున్ముఖత జెందునుగాక!

పరస్పర ప్రేమలేని యిరువురు వ్యక్తులు నడవిలోగొట్టిన మొద్దులరెంటి నేకము చేసి కట్టగట్టినట్లుగ గట్టి యీ సంసారవాహినిపై బడద్రోసినచో నవి యట్లే చలనములేక, కదలక, మెదలక, లోకవృత్తము నెరుగక, యెన్నటికి నేకముగాక తుదను సముద్రమువఱకును పోయి యచ్చట విడదీసినను విడివిడిగ నేయుండి యేకత్వములేక చిగుర్చుటను పుష్పించుటను ఫలించుటకు నశక్తములై, జగత్సృష్టి పరాఙ్ముఖములై పోయి బెట్టి కాల్చుటకు మాత్రము పనికివచ్చును. లేదా ప్రేమస్వరూపమగు రమణీరమణులు నివసించు గృహద్వారములను పట్టులై తమదురవస్థను దీర్ఘశ్వాసముల బుచ్చుచు జన్మానేకముల వాంఛితార్థము ఫలింపక పిశాచరూపములందు నరకప్రాప్తిని బొందగలవు. (కృష్ణాపత్రిక.)

మన దేశమున (చాల కొద్దిమందికి తప్ప), ప్రతివారికిని ప్రతి విషయములోను అర్ధజ్ఞానముతప్ప సంపూర్ణపాండిత్యము లేదు. "Half knowledge is dangerous." మనకు దెనుగన్నను సంస్కృత మన్నను, యింకేదన్నను (మృష్టాన్న భోజనాదులు దక్క) అపరిమితమైన నిరసన. యిప్పు డిచ్చట జెప్పినవి రెండును మన దేశమందనాదినుండియు వాడుక భాషలైయుండుటచే అవి మన వేగదా మన కొచ్చినవేగదా అని అలక్ష్యము, అశ్రద్ధతో మెలగుదుము. ఈ కారణముచేతనే ఆవాంజ్మయము లభివృద్ధి చెందకున్నవి. ఇక పోనీ యితరభాషలయందును, యితర వాంజ్మయములందును గల పట్టుదల ఆసక్తి పరికింతము. అప్పుడు వారు వాటిలోగూడ వెనుకంజ వేయుచుండిరని కనుగొందుము. కారణమవి పరదేశభాషలు గనుక.

నాగరికతనునది ప్రబలినకొలది కావలసిన కర్చులకు (గృహోపకరణములకు) కాక తదితరములకు గూడ నివ్వలేకగాని, నిచ్చగింపక గాని యివ్వకపోవుటచే, యిండ్లలోనివారు (ఎక్కువగ ఆడువారు) బియ్యము వగైరాలు జాటుగనమ్మి ఆ పైకము స్వంతఖర్చులు వాడుకొనుచు, దివాలాలు చేసి కాపురములు కూలిపోవుటకు హేతుభూతములగుచుండిరి. యింటిదొంగను ఈశ్వరుడైన పట్టలేడు అను దాని ననుసరించి యిట్లు చేయుటచేతనే ప్రత్యేకముగ ఒకరిద్దరినే కాకుండ దరిద్రావస్థ వేధించడము దేశమునంతను క్షోభపెడుతుంది ఆర్థిక క్షీణగతి, దుస్థితి, క్షామము. కాన ఓయీ హైందవ సోదర సోదరీమణులారా! యికనైన జాగరూకతతో అంగబలముకన్న పట్టుగల అర్థబలమును గోల్పోయి వ్యర్థులుగాక ప్రపంచము నుద్ధరింప యత్నించుటకు పాదు సేయుడు. యాడువారు తమ యపరబుద్ధులను బోగొట్టుకొనుట కెత్నింపవలెను. లేనిచో తమకును తమ భర్తలకును తమ గృహముల కేగాక దేశమున కంతకునుగూడ ముప్పువాటిల్లి యిప్పటి కంటెగూడ హీనస్థితి ననుభవింపవలసి వచ్చునని భయముతో ప్రవర్తింపనగును.

హిందూదేశములో స్త్రీపురుషులకందఱికిని కామబాధయెక్కువ.

చాలమంది రసికాభిలాషులే. రతియందు సహితము అతికిపోయి మతి పోగొట్టుకొనుటకన్న, మితిగానున్నచో సతీపతులకుండు సుఖము, శ్రేయస్సు, తేజస్సు, యింతంతయా? విరహామందెక్కువ యభిలాష కలిగి మెలగుటచేతనే, గొందరకాలమృత్యువులకు దోషగుణములు మున్నగువాటిచే, ఆయుఃప్రమాణ పరిమితిలోపలనే అల్పాయుర్దాయమునకును పిన్నవయసుననే స్త్రీలు గర్భిణులై అవసవ్యవవయవ నిర్మాణులౌరాండ్రై), సుఖప్రసవముగాలేకను లోనగుచున్నారు. మఱియు శరీర శాస్త్రజ్ఞులు చెప్పుదానినిబట్టి, కామసమాచారములందెక్కువ బాల్గొనుటచేతనే పిల్లలు బుట్టుటలేదనియు, అప్పుడు బిడ్డలులేనివారగుటచే దత్తతచేసికొని సర్వావస్థలకు దూరులగుచున్నారు. కాన 'అతిసర్వత్ర వర్జయేత్' అనుదానిని జ్ఞప్తికుంచుకొని కామశాస్త్రమును సారముగ వర్తిల్లుడు. లేనిచో చిరాయువులు కానేరక, మనోబలమునందు పసిపాపలై, దేశము నుద్ధరింపలేక యబలలవలె యసమర్థులై నధోగతి పాలుజేసినవారగుదురు సుండీ.

ఇంక మన దేశమున ముఖ్యముగ నాంధ్రపరగణాలో అనాగరికతా చిహ్నములు గలవు. దానికి తార్కాణము. వీధి † నాటకములు, తోలుబొమ్మలాటలు. యిట్టి వేనాది భాగవతులచేతను, కూచిపూడి భాగవతులచేతను జరిగింపబడుచున్నవి. వీటియందుగూడ అర్థముగాని భావముగాని లేకపోలేదు. వీటిమూలమున బొట్టుబోసికొనవచ్చును. యిదియేగాక జ్ఞానులకు, విద్యావంతులకు, పూర్వపు నాటకరంగమునకును, నటకులకును. యిప్పటివాటికిని గల వ్యత్యా

Translation from the original english article 'Primitive Drama.' by Rama (Author of tish work).

సముల గనిపెట్టుట కాధారమగును. అయితే జాలమంది నాగరికులేమి, సుకుమారులేమి కాలానుసరముగ నభివృద్ధి గాంచుచున్న వాటియందే యభిరుచి జూపుచుందురు. కావున బహు కొద్దిమంది మాత్రమే బూర్వకాలపు నాటక ప్రదర్శనములను జూచుటకు వచ్చెదరు. మరియు ఈవీధినాటకముల నాతురతతోను ఉత్సాహముతోను జూడవచ్చినవార లందరికి హేళనగను హాస్యాస్పదముగను ఉండును. నటకులు బూర్వశైలిపై తయారుతినిఉండి, నవీనపద్ధతుల నెఱుగని దోషముచే యీకాలపు వారిష్టానుసారముగ వారు మెప్పువడయునట్లు ప్రదర్శింపజాలక తుదకు వారికి విసుకును చీకాకును గోపమును పుట్టించుదురు. యిట్టి నాటకము లాడించువారికిగాని, ఆడువారికిగాని యీకాలపు రంగలక్షణములే దెలియవు. హార్మని, తవలాలు వాయించగల ప్రవీణులే ఉండరు. వారబోరి జనులకాలము నాటివారి దుస్తులను, నక్కట్టులను పెట్టుకొనెదరు. వివిధ పాత్రధారలు ముఖములను నలుపు మొదలగు రంగు బంకలతో మెత్తుదురు. తరువాత వీరి కాలపు నాటకరంగస్థల ముఖ్యమగు విషయమైన తెరను కట్టనేకట్టరెరి. వీరికికథ అసలు తెలియదు. నటకులందరు ఒక్కతూరి వచ్చుదురు. యెవరిభాగములను వారు కేకలు బొబ్బలు పెట్టుచు, బల్లలు పగలగొట్టుచు నాటకము జరుగుచుండ ఒక ముదుసలాయన చేతిలోని సిద్దెవంటి తాళముల కొట్టుచు, చేతులు ముందుకు వెనుకకు జాపుకొనుచు కీచుగొంతుతో, పాత్రధారులు పాడుపాటల్నిటిని వప్పగింత బెట్టునట్లు అరచుచుండును. యీ విధముగ బూర్వకాలపు నాగరికతా కళలతో నాటకములు ముగియును. ముసలివారందరును, వృద్ధవిధవలును దీనిబాగునుకూర్చి పొగడలేక పొర్లుచుందురు. సరిగ అట్టి తరుణములో యీఆటపై అయిష్టత గల్గి, విసుగుచెందిన వారొక పందికో, కుక్కకో త్రాడుకట్టి కూర్చొనినవారిమధ్యకు విడిచిపెట్టుదురు. అది ప్రజల పాదముల కడ్డముచ్చుచు త్రొక్కబడుచుండుటచే నటునిటు పరుగిడి తప్పించుకొనుటకు ప్రయత్నపడుటకు జేయుగోల, అరుపులు, దెలిసినవారినందరిని నవ్వులో

ముణుగునట్లు చేయును. ఇత్తెఱంగున విధి నాటకరంగములన్నియు హేళనకు కారణమైనవి. పైన నిద్రలేకుండ ఆరోగ్యభంగమునకు హేతువైనవి. ద్రవ్యనష్టము పరివ్యథ.

+ Translation from the original English "Primitive Drama" by Rama (author of this work).

ఇక మతవిషయము విచారించుదము. అదేమి అమాయకత్వమోగాని యెంతవిద్వత్తు గలవారైనను సర్వమతములందును సమానముతో సంచరింపవలెననిగాని, ఏమతమందైనను పేర్లుభేదమై పూజావిధులలో గొంచెముగ తారతమ్యమున్నను, దేవుడున్నాడనియును గుర్తింపక ఒకమతమువారింకొకమతమువారిని దూషించుచు పరిహాసము చేయుదురు. మహాదొడ్డ ద్వేషముతో దేవులాడుచుందురు. క్రైస్తవుల దేమిటో యెంత జదువుకొనిన వారైనను తమమతము కంటె గొప్పదింకొకటి ప్రపంచమున లేదనియు, తమ దేవుడగు క్రైస్తుకన్న మహాపురుషుడుగాని దేవుడుగాని వేఱు లేదనియు వాదులాడుచుందురు. ఇవ్విధముననే హైందవులు సహితము క్రైస్తవులను జూచిన నీచముగ జూచుటయు బైబిలు ‡ గ్రంథమందేదియు గమనింపవలసిన ముఖ్యవిషయములు లేవని మూతులు ముణుచుకొనుచుందురు. అది చాల బొరపాటు అభిప్రాయము. అన్ని మతములందును మంచిగలదు. నేర్వదగియున్నదున్నది. సర్వమతములు దేవుడున్నాడని జాటుచున్నవి.

---

‡ The Study of the Holy Bible An english essay by Rama (author of this work)

# 15 సంఘపరిస్థితులు.

శకునములు- తుమ్ములు- గౌళిగోవుట- చోపలు- ఆవులు- సుడిదూడలు-వివాహవిశేషములు- బాలసావ్యములవార్లు- బాలహరిదాసులు- లవిత్రంతువులు- రిక్షాలు- హింసాగృహములు-దయ్యములు- చల్దినవైద్యము- కండ్లకద్దికొనుట- దిష్టి- పున్నరాలు- కుటుంబాలు- తద్దిపండుగలు- విషజంతువులు- తిలకము- సూర్యోపాసకులు-పదుపందిముండ్లు- పేలాలు- నోముపస్తువులు- అశనవిధులు- వస్త్రవిధులు. నిర్దాక్షిణ్యత- స్త్రీలవైధవ్యావస్థలు-గేహదేహముల శుచివిధానము- సంక్రాంతిపండుగ- మాసనియమములు- పాకసమాచారము- మరణ సంబంధ పనుమానములు- విగ్రహారాధనలు-దేవాలయవిధులు- పర్వ దినవిధులు- వివాహసమయములు- వపనసమయములు- మరణవిధులు- ప్రతిష్టలు- శిశుసంబంధమగు యాచారములు - చిన్నతనపు విషయములు-వివాహ యాచారము - ప్రదక్షిణములు-పూజలు-వార దీక్షలు - కర్మిష్టులయొక్కయు మనోనిగ్రహవేత్తలయొక్కయు యాచారములు-యిత్యాదులు.

గడచుచున్న దిరువదవ శతాబ్దమైనను, యిరువదొకటవ శతాబ్దపు వారికుండు నవనాగరికతాకళలు తమయొద్ద మూర్తీభవించినవని యవ్యక్తముగ ననుకొనుచుండినను, వారి మనోబింబమందు బిచ్చి యపోహాలేల కుండపై మూకుడువలె యమరిపోయినవో దోచకున్నది. ఎలికలనుతిని వారికి గింజ పాలుబోకుండ కాపాడుటకు కావలసిన పిల్లులు, పాపమాహారనిమిత్తమై నిశాసమయమున దిరుగుచు యెదురొచ్చినచో దానిని జెప్పరానన్ని దిట్లు తిట్టుదురు. కొందరు దానిని చావమోదుదురు. నిష్కారణముగ నిదంతయు అదెదురొచ్చుటవలశకునమనియు కలహకారణమనియు పొరబడి తలచుటచేతనే. తుదకు రాత్రి సమయమున దానియరపు వినబడినను కసిపడుదురు. ఇటులనే పండుగ దినములందుపండుకూష్మాండము బుచ్చుకొనవలెనన్నను, పురాణము చెప్పవలెనన్నను నదియందు సంకల్పము జెప్పి

కాసులుబట్టవలెనన్నను, ఉపవాసముండి ఉద్ధరిణ్ణెడు గంగ వేసికొనవలెనన్నను, వర్జము తెలిసికొనవలెనన్నను, శుభాశుభ సమయములలో నక్షత్రమేమియో గనుగొనవలెనన్నను, పరమున సద్గతు లొందవలెనన్నచో ముక్తిదాయక హేతువగునట్టియు, గీతలో జెప్పబడిన విధమున, వర్ణము లన్నిటిలో అగ్రజాతి నాక్రమించినట్టి బ్రాహ్మణుడొంటిగ యెదురైనచో జీకాకుతో మండిపడుటే గాక దానెత్తింపనున్న కార్యములు విఫలములగునని వింతగునట్లను మానపడుదురు. ఎదురుపడి కసిగా పలుకబడు వారింకొకరున్నారు. పాపము భర్తలులేని పడతులు. పతిలేనట్టి సతికేగతియని యైన విచారింపక, విసుకులేక, విఱ్ఱవీగుచు వీరిని 'విధవలు' అని పిలుచుదురు. బంధుగులు కానివారు వీరెదురైనప్పుడు పనుకుట, యమంగళమని, పరిగణించు టటులుంచి, యింటిలోనివారు సహితము, కన్నకడుపులను, తోబుట్టినవారిని అంతకన్న యెక్కువ అధమముగ ఆదరించుచు, చచ్చినపామును చావగొట్టినట్లు, భగవంతునిచే వేయబడినశిక్షనే భరింపలేక దుస్థిరపరిస్థితులలో మునిగియుండగ మొగుడు కొట్టినందుకు గాదు తోడికోడలు నవ్వినందుకు దుఃఖమొచ్చుచున్న విధమున మరింత దుఃఖభూయిష్టములుగ జేయుచుండిరి వారి జీవితములనీ దేశమందు దయాశూన్యులై. ఇక యేకార్యమునైనను దలపెట్టినప్పు డెవరికైన శరీరస్థితినిబట్టి తుమ్మువచ్చినచో అది తమ కార్యభంగ సూచకమని వారిపై గోణుగ ప్రారంభించుదురు. రెండుతుమ్ములు తుమ్మినచో మఱల శుభమనియు, కార్యనిశ్చయానుకూలహేతువనియు జెప్పచుందురు. భోజనముచేయుచుండగ త్వరితముగ తినుటచేతగాని తదితర హేతువులచేగాని, శరీరశాస్త్రమునుబట్టి యేదో అవసవ్యమువలన కొరబోయినచో కొందఱు కొరబోయిన వారినెవరో తలచుకొనుచున్నారనియు కొందఱు వీరినెవరో కోపముచే తిట్టుచున్నారనియు చెప్పుదురు. తిట్టుచున్నారని చెప్పుట, నాలిక కొరికికొనుట తటస్థించినప్పుడుగూడ గలదు. ఇక ఈ తాకులచాపపై పరుండకూడదందురు. జ్ఞానమును

ప్రాణమును ప్రసాదింపబడి దాని నాచరణయందు బెట్టికొనజాలని మానవులే సరిగ ప్రవర్తింపక దోషములేదనుచున్నప్పుడు ప్రాణము లేని ఆ యీతాకుల దేమిదోషమున్నది వాటినట్లు బహిష్కరించు టకు? పాపమీహిందూసంఘమువారిచే యిట్లవి బహిష్కరింపబడు టజూచి, వాటికి దోడుపోయి యుంచుకోదార్పుటకుగాబోలు, తమ మంచిదనమును, సహనమును, మానవుల కఠినత్వమును జాటుచు తాటియాకులు సహితము బహిష్కరింపబడిన యీతాకులలో చేరి నవి. వీరి దారుణావశిష్ట పూరితమగు శాస్త్రనిర్ణయములకు తాటి యాకులు పెట్టి తయారుచేసిన చాపలును, బుట్టలును, పందెళ్లును, దళ్లు, పనికివచ్చును. తాటిదూలముల మచ్చులుగట్టుకొని వాటిపై మడిపచ్చళ్ళు పెట్టికొనుటకు పనికివచ్చును. కాని తాటియాకులతో నాలికలు గీచికొనరాదట. (దంతధావన సమయమున.) ఆలోచన సేయు డీ విషయమెంత బాగున్నదో!

దూలములక్రిందపరున్నచో పీడకలలొచ్చుననునదింకొక హంశము. ఇయ్యది వాస్తుశాస్త్రిను సరణముగ సరిగఉన్నదిగాబోలులేండి. తరువాత ఆవులకు సుడివున్నదూడలు బుట్టిన, వాటిని పెండ్లికాని వారికిచ్చినచో పెండ్లియౌనట. పెండ్లి అయినవారికిచ్చిన వారిభార్యలు మృతినొందుదురనియు మరల వివాహములు జరుగుననియు జెప్పుదురు. ఈ సిద్ధాంతము నిజమే! లోకములో పెండ్లికాని వారందరికిని సుడివున్న దూడలనివ్వక పోవుటచేతనే! పోనీ యింతసులభ మాత్రముండగ గయ్యాళి భార్యలు, అంధవికారభార్యలు గలవారీలాటి దూడలను, ఆవులను సంపాదించరాదా, వీరు చనిపోగనే మరలనిక్షేపమువంటి వారిని పెండ్లాడవచ్చునుగదా!

స్త్రీలకు విద్యలేనిదోషముచే, వారుతమకుగల నేర్పు లేరిక గోచరముగునని బింకములుగొట్టుచు, ఎంతటి ఘోరకృత్యములనైన చేయుచున్నారు. మరియు,

ఆడుదానిబొంక గోడబెట్టినయట్టు
పురుషవరుని బొంకు పూరిటడికె
స్త్రీలనేర్పులు భువి చీకురాయి తవము విశ్వ.

కనుక స్త్రీవిద్యయనునది ప్రథమమున గమనింప వలసిన విషయము. అప్పుడు స్త్రీలు విద్య నేర్చుకొనినంత మాత్రమున గృహకృత్యములు మానగూడదు. మానవలెననియు ఎక్కడను లేదు. పాకశాస్త్రమునందు ప్రవేశము ఉండ గూడదనిగాని దానికి శత్రువులుగ మారమనిగాని పతిపై సగ్రస్థానమును గోరుటగాని, పొరబడి చేయకూడదు. విద్యతోబాటు జరుగవలసిన పూర్వ వివాహములను గుఱించి. నదులన్నియు సాగరు జేరు చందమున భాగ్యవంతులు భాగ్యవంతులకే, బిల్లలనిచ్చి వారిని మఱింత తమ తమకట్నములతోను కానుకలతోను, ధనవంతులుగ చేయుటకుమాఱు, బీదవారికి తమతమ తనయలనిచ్చి వారినింత బాగు జేయరాదా తెలివిగల వారయినచో. ఇట్లదివరకు చేయకుండుటకు కారణ మీవిధముగనుండును.

పుణ్యముగలవాని పృష్ఠంబు పూండైతే
వసుధలోన చాలవార్దకెక్కు
పేదవానియింట పెండ్లైన నెరుగరు విశ్వ.

వీటితోబాటి కాలపుయువతీ యువకులు జాగ్రత వహింపవలసిన సందర్భములలో గొన్ని బాల వితంతువులకు సంబంధించినవి. బాల స్వాములవార్లు, దొంగస్వాములవార్లు, [కపటస్వాములవార్లు] మఱికొన్ని బాలయోగులకు, తదితరములు బాలహరిదాసులకును సంబంధించి యుండును.

పరిత్రాణాయసాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాప నార్థాయ సంభవామి యుగే యుగే.

అనిభగవద్గీతలలో జెప్పినట్లు, శిష్టరక్షణ [సార్థకపఱచుకొనవలసియుండి నిరర్థకముచేయబడుచున్న బాలవితంతువుల జీవితములను కాపాడుట] దుష్టశిక్షణం పైజెప్పబడిన లెగలవారిని పారద్రోబ్బుట, కఠినశిక్షలువిధించుట, సన్మార్గవర్తులుగ జేయుటకై మహానుభావులుదయించి సంఘసంస్కరణము గావించ గలందుల కాదయామయు నతిగావేడుచున్నాను.

† వివాహముల విషయము విచారింపవలసినదింక యున్నదిగనుక యించుక విస్తరించివిడిచెద. పాలఘాటువగైరా దేశములలో బ్రాహ్మణులమనిజెప్పెడి శూద్రాది స్త్రీల వివాహమాడినవారిని యొప్పుకొని సమ్మతించుదురు కాని బ్రాహ్మణులలోనే యిచ్చటొకశాఖవారింకొక ఉపశాఖవారితోగాని, నాడి భేదముగలవారితోగాని, సంబంధములు కూడదందురు.

మఱొక శోచనీయమగు హాంశముగల దీ దేశమున. ముఖ్యముగ పత్తనములలో రిక్షాలని మనుష్యులు గూర్చున్న బండ్లను మనుష్యులు లాగుచుండిరి. ఇదెంత అవ్యక్తతి. లాగువారికిని, మానవజన్మన్నిటికంటె గొప్పదనిగదా జెప్పబడుచున్నది! అట్టి మానవులు జంతుజాలములకంటె హీనముగ బానిసలై, ప్రవర్తింపజేయుట, ప్రవర్తించుటఆత్మగౌరవమునకును దేశగౌరవమునకు భంగమని యింకను గమనింపకుండు టెంతో హృదయవేదనకు హేతువగుచున్నది. జంతుజాలములు నహితమీజంతువుల (లాగుబడువారిని, లాగువారిని)జూచి హసించుచున్నవి. తమకన్న వీరెక్కువేమిటని, జ్ఞానము నుపయోగింపకుండుటచేతను తమవలెనే మాంద్యబుద్ధితో నుండుటవలనను, బానిసవలె ఆదరింపబడుట కుద్యుక్తులగుటచేతను.

ఇక కోడిపందెములు మొదలగువాటిలో జేయు హింసలేగాక దేశీయుల కెగ్గులేక, అక్కడక్కడ హింసాగృహములను గూడ బాటసారులకు వసతిగృహము లేర్పఱచి పుణ్యము గట్టుకొనుచున్నట్లు నిత్యము కొలుపులతోను, దీనమగు అరపులతోను నడిపించుచున్నారు. మాంసాహారమందలి కష్టనష్టములనింక గ్రాహ్యముజేసికొనక, శాకాహార యోగ్యతాలాభము లాకళింపుగాక, ప్రాణములను నిల్పకొను

---

† మనసంఘములో గొన్నియాచారములు గలవు పేర్కొనవలసినవి. వివాహములలో జరుగునవి. అట్టివి ఇలవేల్పులకు ప్రొద్దుటూరు కామేశ్వరి ఇత్యాదులు ఇటులనే వేంకటేశ్వర బ్రాహ్మణునికిని రామకృష్ణ బ్రాహ్మణునికిని మృష్టాన్న భోజనాదులచే సంతృప్తిపరచి వారిపేరున బ్రాహ్మణులకు నూతనవస్త్రములనుగూడ యిచ్చెదరు. గొందరు బ్రాహ్మణులకు పెట్టినట్లే అక్కల ముత్తైదువులకుపెట్టి భోజనముపెట్టి చీరె సారెలనిత్తురు.

చున్నారు యీపాపమంతయు ఒక్కతూరి బ్రద్దలగుటకు గాను. అయ్యో! కటికవారి కసాయితనమును శక్తిదేవతకింక నదివఱకు వలెనే యీదేశమందు ప్రతినిత్యము వేనవేలు జీవములు బలికావలసిన దేనా? ఆనోరులేని సాధువుల నకాలమృత్యువునకు ఒప్పగించకపోతే, యిట్టి ఘోరతమమగు కార్యము లాచరించువారిలో నొక్కరైన నెట్టి ముఖ్యమగు పనికిగూడ దేశమునకైగాని, సోదర సోదరీసంరక్షణార్థము, తమ ప్రాణముల నర్పించుదురా వెనుకంజవేయక తమ యసువులపై దీపిలేనివారై?

తరువాత దయ్యములు,† [ఉత్తరదయ్యములు, కొరివిదయ్యములు] తమకు కనుపడినవనియు, కనుపడు చుండుననియు, వేధించుకుని తినుచున్నట్లును కొందరెప్పుడును సద్దోష్టివలె జేయుచుండుట గమనించి యెప్పటికప్పు డూరకుండుట మన కలవాటైపోయినది. బఱ్ఱెలుగాని, ఆవులుగాని పాలివ్వకున్నను, పాలువిరిగిపోవుచున్నను, చల్దినైవేద్యములుపెట్టు యలవాటుగలదీ దేశమున. గోడకు వసుపు కుంకుమలతో అడ్డబొట్లు, వత్తిపత్తిచేసి, పెట్టి, వేపమండనుంచి.

మరియొకటి కండ్లకద్దుకొను హానినిగురించి. హైందవులు దేవునికి నైవేద్యము (స్వామికర్పించినా మన్నవస్తువులను) బెట్టిన పదార్థములను బెట్టినపుడును, పుస్తకము క్రిందపడినపుడును, తుదకు మనిషికాలు తాకినప్పుడును కళ్ళకద్దుకొనెదరు. దీనికిగారణము వారు దైవసమానులు గనుకను, పుస్తకము సరస్వతీ స్వరూపము గనుకను యని సమాధానము జెప్పెదరు.

---

† ఇతరసమయములందు చనిపోయిన చిన్నబిడ్డలొచ్చుచున్నారను భావనతో, ఆరోజున, ఉపనయనముగాని చిన్నవారికి భోజనములుబెట్టి దక్షిణ తాంబూలములను సమర్పించుదురు నమస్కారములతోసహా.

ఇకరోగము వచ్చినప్పుడు పున్నెరాలు (పుటుంబాలు) అని పెదుతారీదేశములో కొంతమంది ఇది. చేయుటెట్లనగా ఒకవిధవను కలంటిపోని (మొగుడుండగ యేనాడుపోవికొని నదోయనిగాబోలు) భక్ష్యాదులతో చక్కగ షడ్రసోపేతముగ భోజనముపెట్టి, వస్త్రములతో, తృప్తికరమైన దక్షిణయు సమర్పించవలె. వీటన్నిటివలన రోగము కుదురునని నమ్మకము. రోగముకుదురకున్నను తిక్కకుదురును డబ్బుపోయి.

ఇక సంఘములో ననుమానాస్పదమగు నమ్మకములు, యాచారములు చిట్టచివరకు పిల్లలలో సహితమెట్లు ప్రబలముగ పాదైనవో గ్రహింపుడు. పిల్లలలో నేదియైన తినుబండార వస్తువులకై తగవు వచ్చినచో ఒకరికొకరు పెట్టుగసని పెట్టకున్నచో కంటిమీద ఆకి కురుపులు లేచెదవని చెప్పుకొనెదరు. ఇటులనే కొంతమంది తమ నెవరైన జూచినచో, అందుచేత శరీర స్వస్థత తప్పినదని, దిష్టితీసివేయించుదురు మిరపకాయలచేగాని, ఉప్పుచేగాని, దానికిట్లు సమాధానం చెప్పుదురు. మెరపకాయలు కోరు రాకున్నచో దిష్టిదగిలినదని గుర్తు. ఉప్పుకరగగానే దిష్టిదోషము వదలునట. తుదకు కాయగూరల చెట్లకుగూడ దిష్టితాకకుండ దిష్టిపిడతలను, బొమ్మలను చేసిపెట్టుచుందురు.

హిందూసంఘపాచారవ్యవహారములు వ్రాయుటకు వేనవేలు గలవు. తద్దె పండుగలలో ఆడువారందఱును, (బహుకొద్దిమందితప్ప) కొంతమంది బాలురును చేతులకు గోరంటాకు పెట్టుకొందురు. తెల్లవారుజామున చద్దులదిందురు. పిమ్మట వెన్నెలలో ఆనంద మపరిమితమగునట్లాట లాడుదురు. ముత్యములవంటి పలువరుస గాలుచున్నట్లు ముద్దువచ్చుపాటలు పాడుచు. అందొకటి దొంగలదోపిడియాట. ఇక తెల్లవారినతరువాత దినమంతయు ఇంటిలోమాత్రమేగాక, వసివీధులందు సహితము చెట్లకో చేమలకో. ఉయ్యాల లేర్పాటుగావించి ఊగుట ప్రారంభించుదురు పెద్దపెద్ద యాడువారుగూడ వాయుదేవుని ప్రభావముచేతను, ఆడువారి యాధీనమైన మొగవారు కొండఱు పూవులు పెద్దవగునట్లు పూవుమండగను వారివారి కుచోపరిచేలాంచము లెగిరిపోవునట్లు. ఇది వారెంత మనోల్లాసమగు కార్యముగ గడింతురో, నాగరికతా చిహ్నమని చాటుదురో, వారిలో నొకరెవరైన చెప్పినగాని మనమెక్కువగ తెలియదు. నిజముగ శాస్త్రానుసారముగ స్త్రీలట్లు చరింపవచ్చునా? మఱియు విద్యయే యున్నచో అట్లాచరింపమనికోరినను వెనుదీయరా? ఇట్టి దురాచారము పల్లెటూళ్ళ యందేగాదు, పత్తనములందుగూడ మనకండ్ల కగపడుచున్నది.

చిన్నచిన్న గ్రామాదులలో సాధారణముగ ప్రతియింటికిని నీటివసతుండదు. కొన్నిండ్లలో బావులున్నను, ఉప్పునీటి వగుటచే మంచినీటిని దెచ్చికొనుటకైన ఎక్కడనో వున్న మంచినీటినూయికి గాని, చెరువుకుగాని పోవలెను. స్త్రీలు అప్పుడు రవికెలు (కంచుకములు) విడువవలెనట. ఇక యీవిధముగ స్త్రీలపాలిటిగల యన్యాయపు కట్టుదిట్టము, లిన్నన్ని గావు. జడ వేసికొనగూడదు. గూడకట్టు పనికిరాదు. పూలు పెట్టికొనగూడదు. పాపడసూటిగ నేయుడవలెనట! చెంపలు దువ్వికబోయినచో ముసలి మొగు డొచ్చునట.

పాచిమొగముతో [దంతధావనాత్పూర్వము] అన్నము విషయము విచారించినచో ఆరోజున భోజనమునకకాలమగునట.

ఇంటిలో విషజంతువులు వచ్చుటకు కారణము మశుచిశోకటయేనట. అనగా అమంగళమగునట్టియు, అనాచారమైనట్టియు అశాస్త్రీయపుకృత్యములాచరించుచుండుటచేతనే యనివారనుదురు. అట్టివన్నియు పంచిత(గోమూత్రము) ప్రోక్షణచేనివారణ యగునట.

ప్రస్తుత మీదేశమువారు కొందఱు దేదీప్యమానముగ ప్రకాశింపచేసి ముఖవర్ఛస్సును వృద్ధిగావించి, బొట్టుచే అలంకరింపచేయుట యందసహ్యము కనుగొనిరిగాని, తాంబూలములను వేసికొనక దంతధావళ్యతకు విఛ్ఛిన్నము కలుగకుండ జూచుట మాత్రమెఱుగరు. ఈ మొదటివిషయములో పాశ్చాత్యుల నవలంబించిరి గాని రెండవవిషయ మందట్లుగాదు. కారణము 'శిరియబ్బినా, చిలుమబ్బునుగాని' యని పెద్దలూరక జెప్పినారా! పాపము నైజాము దేశములోనివారు బొట్టు పెట్టుకొకుండుటయు ఎరుంగరు. దినమున కరువదిసార్లైనను, తములపాకులను దినకుండుటయు ఎఱుగరు.

మడివిషయములో ధావళి యనునది మాత్రము పుణ్యముచేసికొనినది దానినెవరుధరించినను, ఎప్పుడు ధరించినను, భోజనము చేయకుండ వుంచి విడల్చుచుండినచో, దూషింపబడుటలేదు.

మానికగాని, తవుడుకుందిగాని దొర్లించకూడదందురు. అటు చేయుటచే కఱవువచ్చునట, దరిద్రదేవత యావహించునట మనను

మన పెద్దలకు ఇదివఱకు కఱవులేల వచ్చెనని మనపిల్లలు సందేహింపనవసరముండదు. కారణము వారప్పుడు బహుళా మానికలును, కుంచములును బోర్లించియుండుటచేతనే. అది సరియే గాని, మన మిప్పుడీ రెండు వత్సరములనుండి క్షామముతో బాధపడుచుంటిమి. అది నివారణకావలెనన్నచో, యీ పై వాటిని నిలువబెట్టుట యావశ్యకము. ఆహా! యీవిషయమెంత హాస్యాస్పదమగు యనుమానము!

ఇక ఔషధసేవ చేయునప్పుడు తూర్పుదిక్కై తిరిగి"...... ... వైద్యోనారాయణోహరి." అని ఉచ్చరించుచు పుచ్చుకొనవలయును. లేనిచో అది గుణమివ్వదు.

పరుండునపుడు వాస్తునుబట్టియో, వేఱుదానిననుసరించియో, ఉత్తరమునను దక్షిణమునను తలయుంచగూడదు. అప్పుడు దాహము, త్రాగక నిద్రించినచో మాలవాని కుండలో నీరుత్రాగుదురని కొందఱును త్రాగినంత దోషమాపాదించునని కొందఱు జెప్పుదురు.

భోజనమునకు సంబంధించిన యాచారములలోని దొకటి సూర్యోపాసకులది. వారు సూర్యదర్శనముగాని దన్నముదినరు.

మఱియు వ్యాధితులైయుండగ యీ దేశమువారు, వ్యాధికుదిరినచో యేకోటప్పదేవునికో ప్రభలు కట్టించెదమని మ్రొక్కుకొనుట గలదు. ఇదివఱలో నియోగులలో, చుట్టలు త్రాగుట యెక్కువగలదని చెప్పుచుండిరి. ఇప్పుడట్లుగాక సర్వజనులు, అది యారోగ్యమును పాడుచేయుననియైన గమనింపక, ధనమున కిబ్బందిపడుచున్నప్పుడు గూడ వాటితో త్రికాలములందుమాత్రమేగాక యనుక్షణమగ్నికార్యములు సలుపుచుందురు.

ఏదు పందిముళ్ళనుగాని, యాకలనుగాని యిండ్లకు తీసికొని వచ్చినచో విభాగములు అపుదురట. పేలాలు యింటిలోనే తినవలెగాని బయటకు తీసికొనిపోయినచో దయ్యములు పట్టునని చెప్పుదురు. దాని నిజము మాటయేమోగాని, నైజాము దేశములో, వాటిని దుకాణములలో అమ్ముచుండినను, ప్రజలు వాటిని రూకలిచ్చికొని తీసి

కొని పోవుచున్నను దయ్యములుపట్టి బాధపడుచున్నట్లొక్కరును యనుకొనుటలేదు.

సందికేశుని నోమువస్తువులు (పప్పు, చిమ్మిరి, అటుకులు, మామచక్రములు వగైరాలు) సహితముచూరుదాటి పోగూడదందురు. ఇటుల నేపాలుపితుకుచుండగ, ఎవరైనను ఆవులదగ్గరకు పోయిన అవి పాలివ్వవందురు.

నెత్తిమీద చమురు పెట్టుకొనినపుడు(అభ్యంజనసమయములో) ఏమియు తినగూడదు. త్రాగగూడదు అనిచెప్పుదురు పైన పేర్కొనబడినవిగాక యింక కొన్ని అశనవిధులుగలవు. పితృదినములలో అగ్రముగల యరటాకులు ముఖ్యమందురు. వడ్డన పదార్థములలోగూడ విధానమున్నది. ముందు భక్ష్యములును క్షీరాన్నమును వడ్డించవలె. ఇతరదినములం దిండ్లలో ముందు కూర వడ్డించవలె. తుదకు పైన పేర్కొనినవి వడ్డించనిదింకేమియు వడ్డింపగూడదందురు.

కట్టువిడిచిన గుడ్డగాని, తడిగుడ్డగాని భుజములపై నిడికొనకూడదు. దారిద్ర మావహించును. ఇక కుడికాలు ముందుంచవలెనన్న దెట్లాచరింపబడుచున్నదో ప్రతి హైందవునకును, పెండ్లిండ్లు మొదలగు వాటిలో స్వానుభవమేగదా! ఇక మంచితీర్థము పుచ్చుకొనునపుడు రెండవచెయ్యి చెంబున కానించవలె. లేనిచో సురాపానము గావించినట్లగునట. నిలుచుని మంచినీరు త్రాగకూడదు.

మఱల యించుక హైందవుల నిర్దాక్షిణ్యతను గుఱించి బలుకవలసి యున్నది. ఈగ లెంతో కష్టపడి ప్రతి పుష్పమునకు తిరిగి తిరిగి, వేసారినను ఒక్కచుక్కమకరందమైనను చిక్కిచిక్కక దుర్లభముగ తెచ్చి కూడబెట్టుకొనిన తేనెనంతయు దొంగలవలె కొల్లగొట్టి వాటినోటిముం దన్నము తీసి యింత పాపము సెకట్టుకొనుచు, తాముతే నెల్ల ద్రాగుచు సుఖించుచుంటిమని హాసించుటయం దెంతయసహ్యము, యప్రశస్తత నిర్దాక్షిణ్యతగలదో కనుగొనలేరా?

స్త్రీలకు వైధవ్య మావరించినపుడు పుట్టినింట కొన్ని దినములుంచవలెనట క్రొత్తలో. అప్పుడు కృష్ణలోగాని తదితర పుణ్యనదు

డ్లపైకి విసరుదురు. మరియు పల్లేరుకాయలను (Thorny fruit) వాకిండ్లలో చల్లుదురు. ఇదియంతయు యొక సరససల్లాపముగు ఆటగా బోలు మన సంఘమందు!

పైన చెప్పిన సంక్రాంతిపండుగమాసములో మాత్రమాడువారు ఎక్కువగ కన్యలు రజస్వలకానున్నవారును రజస్వలై కాపురమునకు చిన్నవయసులోనైననుసరే పంపబడుటకును వెళ్లుటకును సిద్ధులైనవారును గొబ్బిదేవర నారాధించుచు అనుదినము వాకిళ్ళను శుభ్రపరచి ముద్దు మురియునట్లు ము*గ్గులచే నలంకరింతురు. ఇక పండుగ దినమున రథమును, స్వర్గమును వేయుదురు. గవాక్షము తెరచినట్లుగ ఇట్టి శృంగారపు పనులుచూడ నోచినవారిదే పుణ్యము భాగ్యము ఈ విషయమునకు హైందవులు ప్రశంసనీయులే. శ్లాఘార్హులే ఇది హైందవులకు గొప్పపుణ్యదినమును, పండుగయు గనుక, కూష్మాండములు సువర్ణము దానముచేయుదురు. మరియు యీపండుగ దినములలో ఆడువారు ముచ్చటకై బొమ్మలను పెట్టుదురు. వివిధ విధములుగ ఇంటనొక ప్రక్కబల్లపై వారిశక్తికొలంది బొమ్మలనమర్చుదురు కొందరు శక్తిలేక నూతనమైనవాటిని పిల్లలకు కొనలేక తమ చిన్నతనపుపేడబొమ్మలు, రంగు కొంతపోయి, నాసికము లంకలిక్రముక్కలు కనుపడుచుండ పెట్టుదురు. కొందరు నవనాగరికత నతిక్రమించుచు, జాతివారి బొమ్మలను, కొండవీటి బొమ్మలను, జంతుజాలములను యిత్యాదులను, వంటసామగ్రియు, బొమ్మలపెండ్లి పనిముట్లును పెట్టుదురు. వీటికి దగ్గరగాని, మధ్యలోగాని గొబ్బితల్లిని స్థాపించి పైన పాలవిల్లిగట్టి రేపుమాపు పూజా పునస్కారములుచేసి నైవేద్యాదులుబెట్టి ఒయ్యారముతో ప్రొద్దుపోయినదిగనుక ఆకలిబాధ కాగలేక ఎట్లాగో రెండు హారతిముక్కలంటే అంటారు.

ఇక హిందువులాచారములలోనివి కొన్ని మాసములకు సంబంధించినవి. అవి అప్ప చెల్లెళ్ళవంటివి. కార్తీకమార్గశిరములు.

---

* తద్దినములలోను, మరణసమయములలోను ముగ్గులు వేయరు హిందూసంఘమువారు.

ఈ మొదటి నెలలో హిందువులుపవాసములుందురు. అవిపలువిధములు నక్తములుచేయుట సాయంత్రముభోజనము. అనుదిన మభిషేకాదులు చేయుదురు దేవునకు ఈమాసమందు ప్రతి సోమ వారము పర్వదినము. పూర్ణిమచాల ప్రశస్తమైనది. ఈ కార్తీకమునకు మార్గశిరముతోడొచ్చు ననుకూలముగలసోదరివలె.సాధారణముగ యిందు ధనుస్సుప్రవేశమగునని ప్రమాణము.గనుకనే దీనిని ధనుర్మాసమందురు. ఈ*మాసములోప్రొద్దుననే నియమితకాల ఘడియలలోపల దధియోజనము, పులగము, యిత్యాది తినుబండారాదులతో శ్రీవిష్ణువునకు, నైవేద్యములుబెట్టి భోజనములు చేయుదురు. బ్రాహ్మణులకింత తీర్థముపేసికొని ఈమాసము చాలగొప్పదనవచ్చును. కారణమన్నిటియందు గొప్పదైన అన్నదాన మొసర్చితరింపచేయుటకవకాశముగలుగుచున్నది.

హిందూసంఘములో భోజనానంతరము తాంబూలములిచ్చు యాచారమొకటిగలదు అదిదక్షిణ సమేతమైనగాని భోక్తలకు తృప్తి యుండదొక్కొక్క సందర్భములో భోజనమెంతషడ్రసోపేతమైనదైనను

మడివిషయము, మడిబట్టలు విషయములో చాలవిధములుగ యాచరింతురు. కొందరికి గతదినము వస్త్రములు బనికివచ్చును. కొందరకెన్ని దినములక్రితపు పట్టువస్త్రము లైనను పసందే.మరికొందరికిమాత్ర మేనాటివానాడే బాగుండును. ఈ"మడి"అనునది కట్టుకొనినపుడు వీధిలోని కేగవలెననిన (యిది యెక్కువగ బ్రాహ్మణకులమువారికే - వైశ్యులకుబహు సూక్ష్మము) జలపూరిత పాత్రయుండవలెను హస్తమందు.

ఇక పాకసమాచారములో, కర్మిష్టులనంబడు వారిలో కొందరికి స్త్రీపాకము బనికిరాదు. కొందఱు విచారపడి విస్తారముగ పాటుపడతగి రక్షింపబడవలసినట్టి విధవవారు చేయు పాకము వలదందురు. అందు కొందరు భర్తలేనివారైనను, శిరోజములు లేకున్నచో పనికి వచ్చునని సిద్ధాంతీకరించుచుందురు. (వారి శిరోజము లన్నములోనికి

*శ్రీకృష్ణుని ప్రియతమమగునట్టి రోజులు-మాసానాంమార్గశీర్షోహం:—(గీతలో)

రావుగదా యని ధైర్యముచేత నేమో) కొందఱు స్త్రీలు బహిష్టలయి స్నానమాడిన దినమున పాకముచేసినచో పుచ్చుకొనరు, వైశ్య దేవాదిక్రతువు లాచరించిన మనువ రు.

మన దేశమున యింకెన్నియో దురభ్యాసములు గలవు. శోభన సమయములలో భార్యాభర్త లేకాంతముగ నుండినపుడు జూచిన పుణ్యమొచ్చునని గూడ జెప్పుచు తొంగిచూచుట, ప్రాయశ్చిత్త కర్మలు చేయబడుట యేమి బాగున్నవి? ఇదియే కాదు హిందువులు, (విద్యా వాసనలేనివారే - యెక్కువగ) వీధులందు చెట్లకుగాని, స్తంభము లకుగాని ఆవులను, బఱ్ఱెలను, మేకలను, కట్టివేసి, ఆబోతును, దున్న పోతును, మేకపోతును వాటిపైకి వదలి, ఆరతిప్రకృతి యతి జాగ్ర తతో, మొద్దులవలె, ముద్దనుచు జూచుచుందురు. యజమానులు మాత్రమేగాక, ఇతరజనులుగూడ గుంపులు గుంపులుగ కూడి పాపము వాటికిని మానవులకువలె పాడు నోరు లేకున్నను లజ్జగలదని గుర్తించక యిట్టి యంధకారమైన అవివేకతలో మునిగి సంచరించు చుండిరి.

ఇక పెద్దలనునట్టియు, కర్మిష్టులమను నట్టివారికిని కొందఱికి ఎముకలతో తయారు చేయుచున్నను శర్కర పనికివచ్చును కాని ఉల్లిగడ్డ పనికిరాదుట. పాపముల్లిగడ్డకు సహవాసముగ ఉల్లగడ్డగూడ బహిష్కరించబడినది కొందరిచే కొన్నిదినముల క్రితమువఱకు. మఱల యిప్పుడు (రుచి యెరింగిగాబోలు) వాటిని తినవచ్చు నని శెలవొసంగినారు (క్రొత్తగా దాని రుచి దెలిసికొనినవారు. మరణ సందర్భములలో వర్తకుల వక్రపాలోచన చూడండీ దేశములో మర ణము సంభవించిన గృహస్తులకు సరకులనమ్ముట కనుమానించుదురు. ఇతర సమయములలో కుండలను స్వయముగ తెచ్చికొనిన (కుమ్మరి తెచ్చిన తప్పు) తప్పందురు, నిచ్చెనగాని, వాసములుగాని వాకిటి కడ్డముగ వేసినచో అవాదకమని చెప్పుచుందురు.

విగ్రహారాధకులు దీపారాధనలు సలుపుదురు. దానికి బజారు నెయ్యి బనికిరాదట. వీరప్పుడప్పుడు దేవునికి ఉత్సవములు (జయం

తులు) నల్పుదురు. దేవాలయములవారు, స్వామిపాలవు ఆదాయము లారగించుచు, ఉత్సవములను చేయకూరకుందురు. చేసినపు డూరిలో ఊరేగింపు జరుగును బోయుటక్కుల భోగమువారొచ్చినను రాకున్నను భళేరణ పంపినతరువాత. కొన్ని సమయములలో స్వామి ముందు నిజమైన పండితులు చేరి మంత్రపఠన, భగవన్నామ స్మరణ చేయుట చూచియు వినియు యానందించవలె గాని చెప్పుట కలవి గాదు. అప్పు డందరు (భక్తిగాని, శ్రద్ధగాని గలవారు) హారతిచ్చు యాచారము గలదు.

పర్వదిదినములందు కృష్ణయందుగాని, తటాకమందుగాని, సముద్రమందుగాని స్నానముచేసివచ్చుట గలదు. వచ్చినతరువాత పాదప్రక్షాళన చేసినచో, గుడికరిగి ప్రదక్షిణము చేయకున్న వానివలెను, శెటగోపురము పెట్టించుకొనని వానివలెను, గుడిలో కొంతపడి కూర్చొననివానివలెను, ఫలితము ననుభవించునని (పుణ్యముండదని భావము) పెద్దలు చెప్పుదురు.

వివాహాది విషయములు శూన్యమాసములలో జరుపగూడదు. శారదాబిల్లములలోకొచ్చునన్నప్పుడు మాత్రము అమావాస్య నాడుగూడ పనికివస్తుంది శుభముహూర్తము సిద్ధాంతులే నిర్ధారణగావించుటకు. వెఱ్ఱి శాస్త్రములిన్ని విధములుగను, పాఠాంతరములతోను ఉన్నవిగాబోలు లేండి! ఇటులనే మహాళాయపక్షములలోను భార్య గర్భవతియైనప్పుడును మంగలిని ముట్టగూడదు (క్షురకర్మ గావించుకొనగూడదు)

మరణసమయములలో నక్షత్రము మంచిదికానిచో, యిల్లు పాడు పెట్టవలెనని చెప్పుదురు. సింహద్వారము బంధించవలె. (పల్లెటూళ్ళలో) వర్తనములలోని పండితులు మొదటిలోనే నక్షత్ర మంత చెడ్డదని చెప్పక, లౌకికులగుటచే ఒకవిధముగ నున్నదని సూచించుచు గోడకు కన్నము వేసి శవమును బయటకు తీసికొని పొమ్మని చెప్పి యింటిని వాడుకొనవచ్చునని అప్పుడు జెప్పి, కొలది దినముల కింటిలో మెట్టి అస్వస్థతసంభవించినను గతించిన బొంది కారణమని జెప్పి, నూతనవ్యాధి కుదుర్చుటకు మఱల గొంతధనము లాగుదురు.

ఆసమయములలో మనవారి లోభత్వము, మాత్సర్యము మూఢత్వము చూడండి సకలబాధతో చావనున్న వ్యక్తి యటులుండగ, యిండ్లలోనివారు వస్తుసామగ్రి మైలపడునని సర్దుకుందురు చచ్చినవారితో చావగలుగుదు మా' యనుచు ఇక మరణించినవారి వస్తువాహనములను [యెక్కువ విలువజేయునవి] వాడుటకు భయపడుదురు. అనుమానించుదురు. మరణము మంచముమీాద సంభవించిన నరకమనియు, క్రిందైనచో స్వర్గమనియు జెప్పుదురు.

ఈ దేశములో బావికట్టినను, దేవాలయము శిఖరము స్థాపించినను, ధ్వజముస్థాపించినను, నందినర్పించినను, ప్రతిష్టలు చేయుదురు.

రాత్రిపూట మంచము బిగించినను, వక్కలులేకుండ తాంబూలము నిచ్చినను ఆడుపిల్లలు పుట్టుదురనుట గలదు. ఇక ఆకులుగాని, వక్కలుగాని, పండ్లుగాని మంచివివ్వనిచో, మంచిపిల్లలు పుట్టరని యనుట కలవాటుపడినారు.

ప్రసవసందర్భముగూడ ప్రశంసనీయమే. గర్భిణీస్త్రీలకు ప్రసవకాలములో పరిస్థితులిట్లుండును. చీకటిగది [వీలయినంత చిన్నది.] కారముకూడు— కఠినపథ్యము, వెన్నెమ్మకథలు, కంటికింపుగ కలబందాది యలంకారములు గోడలకు, వాకిళ్లకు, పుట్టబోవు బిడ్డ బొడ్డుకోయుటకు తుప్పుపట్టిన మొక్కవిరిగిన పాతచాకు. కుసము విరిగిన నల్లుల కుక్కినులకమంచము. చిల్లులచెంబులు, పాతగోతపు చింపులు, మురికితో మెత్తనైయున్న తెల్లని మొద్దుకోకలు, పాతగుడ్డపీలుకలు క్రిమికీటకాదులు పడిచచ్చిన ఆముదపుసీసాలు, యింక యిట్టివెన్నియో అపభ్రంశహేతుభూతములు. వీనిమూలమున ప్రసవింపనున్న స్త్రీమనోల్లాస మెంతయుండునో, యిట్టివేర్పాటు చేయువారికే తెలియును. తొమ్మిదవనాడుగాని పదకొండవనాడుగాని బాలింతకు నీరుపోయుదురు. ఇక్కడ ఒక ఆచారము గలదు. ఆనాడూరిలో యమ్మలకందరికిని చమురు, కుంకుడు, పసుపుకుంకుమ, సున్నిపిండి, పంచిపెట్టుట గలదు. దీనికి తిరుగు కట్నముక్రింద వారీ బాలింతకు వేడినీరర్పించుదురు. వెంటనే శాంతి, భారసాల, నామ

కరణాదికర్మలు జరుగును, కట్నములు విషయములో తకరులతో, నిష్ఠూర్యములతో. ఇరువదియొకటవనాడునూతిలో చేదవేయు నీశాలింత. హిందూదేశములో మూడవనెలలో ముద్దకుడుములు చేస్తారు బిడ్డకు. ఆరవనెలలో అన్నప్రాశన. ఇకజననాదిపర్యంతము సామ్ములలో దిగవేయుదురని వేఱె చెప్పయువసరమా? పలుకులు రాగానే పంచదారచిలకలని, మాటలకు మామిడిపండ్లని చెప్పి పంచిపెట్టెదరు. (మొగుడ్ని మొట్టైనా మొహిరీలు దీసికొని) పారాడునప్పుడు పాకల్చలిమిడిగదా. వీటన్నిటిమాటటుంచి ముచ్చటవిషయమెుక్క పాటలదే! వీరిచిన్నతనమున తల్లులుపాడు జోలపాటల (Cradle Songs or Sweet Lullabies) యింపు వినసివారును అనుభవించనివారును లేరుగదా!

ఇక చిన్నతనమునుండియు, ముద్దులతో† యీచిన్ని పాపల మాతులను వేధించుదురు. బుగ్గల నదుముదురు. కొండఅముద్దు నకని చెప్పుచు బెల్లకాయలను [మూత్రాంగమును] సహితము ముద్దిడుదురు. దానినొక ఆటవస్తువుగ గడింతురు పరిహాసములాడుచు. అప్పటినుండియే, పెండ్లిసమాచారముల ప్రశంసింపుచుందురు.

ఇట్లు పసితనము బాల్యావస్థగ మారినపిమ్మట, హిందూసంఘమందు కన్యలు బొమ్మల పెండ్లిండ్లు చేయుచు సంతోషముగ కాలముగడుపుదురు. (షుమారు 10 వర్షములు సిందువఱకు) వారంతలో పెండ్లిచేయబడుదురు. అప్పుడు నోము†లు (సావిత్రిగౌరీదేవి నోమువారికి చాల ముఖ్యమైనది.) వ్రతములు సలుపుదురు. భక్తి శ్రద్ధలు మఱొక గాంభమందే పతివ్రతామతల్లినోవరించియుండగ. వీటిపైన గృహస్థాశ్రమ కృత్యములు.

---

† చిట్టిబొట్టునోము
మాగనోము
చాటలనోము
16 ఫలములనోము
నందికేశునినోము
యిత్యాదులు

హైందవులు కాశికేగినపుడు అచట తమయిష్టమున్నదాని నొకదానిని త్యజించితిమనిశపథముచేయవలె. అద్దాని నాజన్మాంతరమాచరింపవలె. దేహముపై బల్లిబడిన స్నానముచేయవలె ‹ వెండి బల్లి, వమిడిబల్లి' అని అనుకొనవలె పాపపరిహారార్థము.

వప్పగింతలతో పెండ్లిముగిసినతరువాత మనసంఘములో గృహప్రవేశముండును. ఈసందర్భములో గూడ అదివఱకువలెనే కట్నముల దగ్గిర పోరాట మొకయాటయే.

అప్పుడు వధువును, వారి చుట్టములను (తోడవచ్చినవారును) మూడు రాత్రములుండి, మఱల, వరునిగైకొని - తమ గృహమునకు వెళ్ళుదురు. అక్కడగూడ యీ త్రిరాత్ర†దీక్షతప్పదు - అనంతరము సమారాధన - రామకృష్ణ బ్రాహ్మడు - అక్కల ముత్తైదువలు - ఇవన్నియు గడచిన పిమ్మట 16 దినముల పండుగ - తరువాత పిల్లను పిల్లవాడింటికి తీసికొని పోవుటకును, పిల్లవాడిని పిల్ల యింటికి తీసికొని పోవుటకును, పట్టింపులు తక్కింపులు - పోరాటములు - ఎడబాట్లు యిత్యాదులు. హిందూసంఘములో వివాహమైనను రుక్మిణీదేవి చరిత్ర యిట్లుగాదని చెప్పుచున్నను, కాపురమునకు రాక పూర్వము భార్యాభర్తలు మాటాడుకొనకూడదు. ఉత్తర ప్రత్యుత్తరములను పెద్దలు మందలించుదురు. చిన్నలు సిగ్గుపడుదురు- ఇదంతయు విద్య లేకుండుటచేతను, అస్వతంత్రముచేతను. ఈవిషయమున ఆంగ్లేయులపద్ధతి ఆదర్శముగ గైకొని ఆచరింప వలయునని నాయుద్దేశ్యము.

రాత్రి సమయములో మజ్జిగ పోయకూడదు. పోసిన మెరపకాయ వేయవలెనందురు. ఇటులనే ప్రొద్దునను, సాయంత్రము నిప్పు పెట్టరు. మఱియు యీ దేశములో అశ్వత్థ వృక్షమునకు ప్రదక్షిణ

† త్రిరాత్ర దీక్షచాల పర్యాయములు సంభవించు నీసంఘములో. పెండ్లిలో వలెనే శోభనమందుగూడ - వ్యాధిచే గ్రుంకునపుడు, స్థలమూర్చి 3 నిద్రలు చేయవలెను-వైధవ్య మావహించినపుడా చిన్నదానికి శిరోజములు దీయించి, పరస్థలమునగాని, పుట్టినింటగాని 3 దివసములుంచవలె.

ములు గావించి పూజాపునస్కారములు చేయుదురు. స్త్రీలు ముఖ్యముగ పిల్లలు లేనివారు- ఇదే విధమున వారముల దీక్షలు పెక్కు విధములు - ఉపవాసము లుండుటకును - మంచము లల్లుటకును - కొందఱెడమ చేతితో యన్నము తినెదరు. (కుడిచెయ్యి మీఁదుట్టి) కొందరు గడ్డము పెంచుదురు - కొందరు తమ కార్యసాధనకై ముడుపులు కట్టుదురు.

ఇక నిజమగు భక్తులును, కర్మిష్టులును, అనుష్టాన పరులును యీవిధముగ జేయుదురు. నిద్దురలేవగనే, తెల్లవారు జామున మేలుకొలుపులు పాడుచు, భగన్నుతిచేయుచు ప్రార్థనతోనగరసంకీర్తనము చేయుదురు సకల సంపత్కరమగు మేళతాళములతో. త్రికాల సంధ్యావందనములను, అగ్ని కార్యములను, బ్రహ్మ యజ్ఞమున, వేద శాస్త్ర పారాయణలను గావించుచుందురు సకాలము లందెంతో మనోనిగ్రహాముతోను శ్రద్ధతోను, భగవంతునిపై భక్తితోను.

# 16. సుభద్రా నికేతనము.

సుగుణసుందరియగుసుభద్రజ్ఞాపకార్థమొక కుటీరనిర్మాణము- స్త్రీవిద్య-అద్దాని లాభనష్టములు-పురుషుల భారబాధ్యతలు- విగ్రహప్రతిష్ఠ- బయాగ్రాఫర్ పత్రిక- కుటీరారామందొంక తోట-సర్వజనోపకరమగు పనులు- కుటీరస్థాపనోద్దేశములు.

శాశ్వతగారీలోక ప్రాప్తినిబొందిన సుగుణరాసియగు సుభద్ర తన జీవితమంతో నీతిదాయకముగను, స్త్రీసంఘమును హారమున కొక కొలికి పూసవలెను గడిపి, మెప్పువడిసియుండుటంబట్టి, జ్ఞాపకార్థమొకకుటీర మొకదానినామె పేరనిర్మాణముచేయదలచినాడు రాముడు. అద్దాని స్థాపనోద్దేశము లివియే. ప్రథమమున స్త్రీవిద్యాభివృద్ధికి దగు నేర్పాటులు చేయువలెను స్త్రీలనువిద్యలేకుండ, కూపస్థమండూకములుగ జేసినచో, వారికి పుట్టుకతోడ జనించిన అవమానము, కొండెములు చెప్పుట, వ్యభిచారములుకుతర్కవాదములు, యిత్యాది గుణవైపరీత్యములున్నవనియనుకొనవలసిన యవసరమేలేదు. పైగావిద్యావంతురాండ్రుగనేయక గృహమునంబను బంధిఖానాయందు గృహిణి యని వర్తింపబడుచు ఖైదీగాను బానిసగను ఉంచి, గృహచార్యాభాగ్యము నింత పెంపొందింపజేయు భూతములుగ తయారుచేయుచుండిన వారగుచుండిరి పురుషకోటి. అట్లా వహింపనున్న విషమ పరిస్థితులలో బురదనీటిని శుభ్రముచేయు చిల్లగింజవలె, †విద్యయున్నచో, అనుగం

---

'It helps to kill what Tennyson calls 'the habits of slave' the sins of emptiness, gossip, and spite and slander. In short it is viewed to be essential to progress''

ధమే కల్మష పదార్థములను దు†ర్బుద్ధులను పాఱద్రోలి వారిని దేశోద్ధారకులుగ జేయును. అద్దాని భార బాధ్యతల నవశ్యము వహించి శ్రద్ధతో శ్రమజేయకపోవుట పురుషులదే లోపము.

స్త్రీల కాంధ్రగీర్వాణము లందుమాత్రమేగాక, ప్రస్తుత మెక్కువమంది హైందవులు మాట్లాడు వాడుక భాషయగు "హిందీ" యందు సహితము పాండిత్యముండవలె. తదుపరాంగ్ల భాష యున్నచో మఱింత సొబగుగనుండును. సంగీత సాహిత్యమెంతో స్వారస్యము గనుక దానికిగూడ ఏర్పాటుజేయవలె. ప్రాచీన హైందవౌన్నత్యమునకు హేతుభూతమైన వేదశాస్త్రాది విద్యలను మఱలపున రుద్ధారణ గావించి నభివృద్ధిచేసి దేశమున కెంతో మేటి కలిగించుట కత్నములు సలుపవలె. ప్రస్తుత మధోగతిపాలు జెందియున్న మన పూర్వపు శిల్పకళానైపుణ్యత, చిత్రలేఖనాచతురత, మొదలగు వాటిని మఱల నాయుఃపూరితములుగ జేయవలె కేవలము జ్ఞానమునకును, మనోవికాసమునకు, పాండిత్యమునకును యేవాఙ్మయమునైనను ప్రత్యేకముగ చదివి, దానిని స్వాధీన పఱచుకొన వచ్చును. లేనిచో పట్టభద్రులగుటకు నుద్దేశించినను సుజనకోటి వాత్సల్యముచే స్థాపింపబడు సుభద్రా విశ్వ విద్యాలయమున పరీక్షలు గావించబడును. ఇంతియగాదు స్త్రీపురుషాదు లందఱును, సర్వ

---

† Pandit Sivanath Sastri says:

"Mark also the Pettiness, the littleness and the mean jealousies which our women are subject owing to their ignorance and seclusion. The mean jealousies of our women have ruined the peace of many a household.

‡ The late Mr. Chenstal Rau's remarks on the responsibility of educated men in regard to female-education,

"Primarily I hold our educated men responsible for the ignorance of women. How many females are there not now, in which the men are highly educated, and the women left ignorant even of the alphabet-Every educated man.........should take a view to educate his wife, daughters and sisters and he should consider it a disgrace to be at the head of a family wherein the ladies are un-educated and are unable to participate atleast to some extent in his intellectual enjoyments.

వాఙ్మయముల కధిపతులగుట కేర్పాటు గావింపబడును. దేశా†టన నిమిత్తమై యీ యాశ్రమవాసులకు ప్రతివత్సరము గొంత ఏర్పాటు చేయవలె. అది జీవితములను భ్రష్టుగావించు దొంగ సన్న్యాసి యోగులు జేయుదానివంటిదిగాదు. అట్లు నియమితకాలము చేయు దేశ సంచారముచే మంచి చెడ్డలాకళింపగునవియు, కాలపరిస్థితులు గోచరమగుననియు, ఆచార వ్యవహారము లూహాకు బాడగొట్టుననియు, వేదాంత రహస్యముల నర్థముచేసికొనుట కవకాశ మేర్పడుననియు, కష్టసుఖము లిట్లుండుగదాయని బోధచేసికొని, జన్మసార్థకమగునట్లు సన్మార్గవర్తులై ప్రవర్తింపగలుగుటకు మార్గదర్శకమగునట్లును, ‡సత్సంగుల సహవాసముచేసి నిస్సంగులై, దేవునిదరిజేరి జన్మరాహిత్యము పొందుటకును, ఇది ఉద్దేశించబడినది.

మఱియు యీ కుటీరస్థాపనాముఖ్యోద్దేశము హైందవసంఘమువారు కొనియాడదగినట్టి నియమితాచార పద్ధతులపై సంచరించుచుందురని తెలియచేయుటకే. సక్రమ శిక్షావిధులనరిపి దేశము యొక్క యోగక్షేమముల కెంతో అనుకూలముగ దోడ్పడి పాటుపడుచుండున ట్లేర్పాటుచేయవలె.

కాలగతినొందిన రాముని జనని విగ్రహదర్శనముచే సర్వజన నేత్రోత్సవము గలుగునట్లా బిడ ప్రతిమ యొకటి యీ ఆశ్రమమున స్థాపిం

---

† 'Travel is a part of education?

† There are great advantages of female education.

‡ Upadesa ratnamala. 69

"According to the maxim that which is kept with the fragrant will attain fragrance, he who keeps company with the virtuous will attain virtue, by association.

ఆశ్రమముతో బాటా రామమందొక శృంగారములొల్కు జిన్నదోటయొకటి, సుభద్రానుస్వరూపమా ప్రకృతియందు మూర్తీభవించినదన్నట్లు నిర్మాణముఁ జేయవలె

ఇటులనే దేహపరిశ్రమకై యేర్పాటులుగావించి ఆరోగ్యభాగ్యమును వృద్ధి పొందించి హైందవులనిన పిరికిపందలని దలచుట కెంతయు నవకాశము గల్పించక హైందవసమాజము సింహస్వప్నము వంటిదని తెలిసికొనునట్లు చేయవలె. అప్పుడు దేహబలమును మనోబలమాపును లేగ తెంబడించున ట్లుండుననివేఱె చెప్పనవుసరమా?

చుట కొఱకు సంకల్పము. మరియు ఈతని భార్యవు సుభద్ర జీవించి యుండగ ఉండెడి వర్ణనాతీతమగు శోభ) నిత్యమంగళోత్సవములను సలుపుచు ఆమె పేరున నొక ఆశ్రమము లేక నికేతనము ("సుభద్రానికేతనము") స్థాపించిన భాగుండునని యిట్లొనర్చుచున్నాఁడీపె కన్నకుమారుఁడు. ఈనికేతనమున సుభద్ర సర్వైశ్వర్యములతో, సర్వకాల సర్వావస్థలయందును సర్వమంగళప్రదమై జనాహ్లాదకరముగ దుష్టులదూరుచు శిష్టులగాచుచు యీ నిరుపక్షములవారిని రెండు నేత్రములతో జూచుచు దిరుగాడుచు, తోటి స్త్రీసంఘమువారుగాని, పుత్రభావముగల పురుష బృందపువారుగాని యెట్టి అధర్మమైనట్టియు అపసవ్యమైనట్టియు, అన్యాయమైనట్టియు అక్రమమైనట్టియు యాచారవ్యవహారముల నాచరించిన మర్యాదకు లోనై మాత సుకీర్తికి సుమంతైన కళంక మేర్పరచుదురేమో యని ఖేదపడు నామె మనశ్శాంతికై యేఁటేటనొక్క సు†దినమున దేశమంతటా బాలగోపాలము పూజింపదగియున్న ఆదైవతుల్యమగు మాతృదేవత నారాధించి పూజా పునస్కారాది పుణ్యవిధులఁ జేయు నిమిత్తార్థ మీ సుభద్రను మనమున నిడుకొని శాంతముగ నిర్మలచిత్తులై ఒక గంటకాల మెట్టి కృత్యములనైన త్యజించి గడపుటకు తాను మనోనిశ్చితుఁడై, తన తోటి ఈ నికేతన సంబంధీకుల నీ పద్ధతిని చిరకాలశాస్త్ర ధర్మసూత్రముగ గుర్తించి యాచరణయం దనవరత ముంచమని ప్రార్థన సల్పుచున్నాఁడు రాముఁడు.

పరలోకగతురాలై నిర్మల శాంతి సముద్ర తరంగడోలికల నుయ్యాలలూగు సుభద్రజీవితమును వెలిబుచ్చితిమి. ఇంకొక విషయ ముగలదు. సుభద్రా కుటీరమందు జీవితచరిత్ర (బయాగ్రఫీ) అను పత్రిక నొకదానిని ప్రారంభించి, సుభద్ర వలెనే సత్సాంప్రదాయకములలోని వారై సుగుణములు గలిగి లోక విది

---

† 12 th of February is the day on which the hour of peace should be observed every year. It should be from 12 to 1 P. M. twelve being the precious hour when 'subhadra' had breathed her last.

తనకు పేరు ప్రఖ్యాతులవడసి, ఆదర్శ ప్రాయులైనచో అట్టి స్త్రీపురుషుల చరిత్రల వెలిబుచ్చుచు, భరత వర్షమున్నత దశకు తీసికొనివచ్చి, తుట్టతుద కా బరమేశ్వరునితో నైక్య మొందించుటకు బునాది వేయదలచినాడు రాముడు. ఆతని ఆశయముల కర్థబలము గలవారును విద్వద్బలము గలవారును, మిత్రకోటియు, బంధుబలగమును దోడుగావలెను. సచ్చిదానందుడు సదమలహృదయుడై తన యీ నిర్భాగ్యుడగు భక్తునిపై యించుక కృపారసము ప్రసరించగలందుల కెంతయో వేడికొనుచున్నాడు. ఈ సుభద్రాకుటీరోద్దేశములను, విశ్వవిద్యాలయ పర్పాటులను ఉత్సవములను, పత్రికను, బీదలకు వసతిగృహనిర్మాణము తదితర జనోపకరమగు బనుల జయప్రదముగ గావింపనున్న మహానుభావులెవరైననుసరే, స్త్రీపురుషవిచక్షణగాని, జాతిగాని, వయస్సుగాని దేశభేదముగాని యెట్టివిచక్షణయు లేక, సకల కళాపూరితమగు పున్నమరేయి చందురునివలె కళకళలాడుచు సుప్రసిద్ధమగు సుభద్రజీవిత మెన్నటికిని మఱపురా[illegible]ం గనుకను, ఆమె మనయందా సర్వేశ్వరునివలె ననుక్షణము దిరుగాడుచుండినందుచేతను, మనమామెకు మఱింతసంతోషకరమగు సీపై పేర్కొనబడిన సత్కార్యాచరణ చేయుటకై, వారివారి శక్తిసామర్థ్యముల కొలంది హృదయపూర్వకముగ విరాళములను బంపుట కెంతయో ప్రార్థేయ బడుచు, అట్టిమహోత్తములకు నాకృతజ్ఞతా పూర్వక వందనసహస్రములర్పించు చుంటిని. సర్వేజనా స్సుఖినోభవంతు !!!

ఓం తత్సత్ !